

ఆంధ్రసచిత్రవార
పత్రిక
17-2-67
40 పైసలు



టైగర్ ప్రొడక్షన్స్
సమర్పించు
నిర్మాతలు
నెల్లూరు కాంతారావు పహిల్వాన్
హుస్సేన్ . S.H
పూర్ణా రిలీజ్
NAV RANG

జంషెడ్‌పూర్
స్టీల్ నగరుల్కు 'శ్రమవీర్'
జాతీయ బహుమతులు పొందుట

భారత ప్రభుత్వమువారు మొట్టమొదటిసారిగా 1966 మార్చిలో మన దేశపు క్రొత్త నాయకులైన శిల్పులకు, పారిశ్రామికులకు 'శ్రమవీర్' జాతీయ బహుమతుల నిచ్చుటకు సమ్మానము చేసిరి. తక్కువ ఖర్చుతో హెచ్చు ఉత్పత్తి చేయుటకు సూచన లిచ్చువారికి ఏటేటా యీ బహుమతు లివ్వబడును.

ఈ సంవత్సరపు 27 బహుమతులలో, 2 ఉత్తమ బహుమతులతో కలిపి ఇందు కనబడు చిత్రములందున్న వారికి ఇచ్చిన 5 బహుమతులు టాటా స్టీల్ ఉద్యోగులకు లభించినవి—ఇన్ని బహుమతులు ఏ ఇతర పారిశ్రామిక సంస్థకును లభించలేదు.

గత 20 సంవత్సరములలో జంషెడ్‌పూర్ పనివాండ్రు 12,000కు పైగా సూచన లివ్వగా, వాటిలోనుండి సుమారు 1,000 సూచనలు ఆమోదింపబడినవి. ఉత్పాదన శక్తిని హెచ్చించుటకు, పనిని సురక్షితముగా చేయుటకు, దేశీయ దినుసులను, అనుభవమును, హెచ్చుగా వుపయోగించి స్వశక్తిని పెంపొందించుటకు, యీ సూచనలు తోడ్పడినవి.

సూచనలను ఆహ్వానించు సంస్థ (Suggestion Box Scheme)ను మొట్ట మొదట నెలకొల్పి పారిశ్రామికుల స్వశక్తిని పెంపొందించుటకు తోడ్పడినందుకు టాటా స్టీల్ వారు గర్వించుచున్నారు. ఈనాడు మన దేశమునందు యీ సంస్థను ప్రతి పరిశ్రమలో ఒక నియమముగా ప్రవేశపెట్టుచున్నారు.



R.C. భకత్
2,000 రూపాయల ఉత్తమ బహుమతి పొందెను.



M.M. మజుందార్
2,000 రూపాయల ఉత్తమ బహుమతి పొందెను.

టాటా స్టీల్



K.B. దూబే
500 రూపాయల బహుమతి పొందెను.



బలవంత్ సింగ్
500 రూపాయల బహుమతి పొందెను.



అఫ్‌జల్ హుసేన్
500 రూపాయల బహుమతి పొందెను.

The Tata Iron and Steel Company Limited

IWTTN 3274(A)


ఇది మీకు తెలియదా?

ఎవరూ చెప్పలేదా?

చదివే అలవాటు వల్ల అనేక కొత్త విషయాలు తెలుస్తాయి. అనుభవం, విజ్ఞానం ఎక్కువయి జీవితం ప్రతిభ ప్రజ్ఞలతో అనేక విధాల అభివృద్ధి అవుతుంది. అయితే నిత్యజీవిత తాపత్రయాలతో వందల కొలది ఖర్చుపెట్టి, ప్రతిదీ కొని చదివే తీరిక ఉండదు. దానితో తెలుసుకోవలసిన అనేక మంచి విషయాలు తెలియకుండా పోతాయి. మీకీ శ్రమ లేకుండా యీ లోటును భర్తీచేయటానికి ప్రతి సంవత్సరం అన్ని మంచి పత్రికలు, పుస్తకాలు, సంవత్సరమంతా అదే వృత్తిగా చదివి, వాటితో అనుభవాన్ని, ఆనందాన్ని, విజ్ఞానాన్ని, ఆశ్చర్యాన్ని ఎక్కువచేసే అనేక గొప్ప విషయాలు ఏరికూర్చి, "తెలుసుకోదగ్గవి" అనే పుస్తక రూపంలో సంవత్సరానికో భాగంగా తెలుగులో ప్రచురింపబడుచున్నది. చివరకు మిగిలేది, మనతో వచ్చేది, మనం చదివి తెలుసుకొనే విజ్ఞానం మాత్రమే. మొదటి భాగం తయారుగా ఉన్నది. ఇందులో మీరు వెంటనే తెలుసుకోదగ్గ అనేక రకాల అద్భుత విషయాలున్నాయి. పది సామాన్య జన్మలలో రాని అనుభవ ఆనందాలను, దీన్నొక్కసారి కాలక్షేపంగా చదివినంతలో పొందగలరు. కుటుంబంలో అందరికి ఉపయోగిస్తుంది. మీ యింట్లో విద్యార్థులకు కూడా ఎంతో లోకజ్ఞానం తెస్తుంది. చదవటం మొదలిడితే పూర్తి అయ్యేవరకూ మానరు. చదువులో యిదివరకు మీరు చవిచూడని ఎన్నో గొప్ప రుచులు చూపిస్తుంది. ఏనెత్తు బంగారం అయినాసరే యిచ్చి, కొని చదవదగ్గ విషయాలున్నాయి. ఒక సంవత్సర శ్రమ ఫలితం. రచన: **ఎ. యస్. మూర్తి**, ఎం.ఏ. 320 పేజీలు. ధర పోస్టు ఖర్చులతో సహా రూ. **5/-** ఇది మీరు చదివేక, మీ మనస్సాక్షిగా మీరనుకొన్నట్లు లేదనుకొంటే, మీకు పుస్తకం అందిన మూడు రోజుల్లో, తిరిగి పంపిస్తే, ధరలో పోస్టు ఖర్చు రూ. 1 పోను, మిగతా రూ. 4 యదార్థంగా మీకు వెంటనే తిరిగి పంపబడును. ప్రతి పేజీలోను రత్నాలలాంటి అనేక అమూల్య విషయాలున్నాయి. ఇవే మీరు స్వంతంగా తెలుసుకోవాలంటే అనేక వందల రెట్లు ఖర్చు శ్రమ అగును. అలాంటి శ్రమ లేకుండా యిది మీకు అమర్చిపెట్టినట్లు అందుబాట్లో ఉంది. ముందుగా డబ్బు పంపే పనిలేదు. **దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర** కు ఉత్తరం వ్రాస్తే పోస్టు ఖర్చులతో సహా రూ. 5 లకు వి. పి. పోస్టులో పంపబడును. ఇది మీరు త్వరపడవలసిన చక్కటి అవకాశం.

SWASTIK

కేశవర్ధిని



నిడుపైన నిగనిగలాడు కేశములకు

మా యితర తయారీలు

* కేశవర్ధిని రెడీ మిక్స్‌డ్ హేర్ ఆయిల్
* కేశవర్ధిని షాంపూ (రోజ్ & చందనం)
* సౌగంధిక ఫ్లవర్ డస్ట్ & బేతింగ్ పౌడర్

ఉత్తరాలు

కథ

"పల్లెటూళ్లో — బడిపంతులు" — కథ ఈ నాటి పంచాయితీ రాజ్యంలోని గ్రామాలను వాస్తవికంగా వర్ణించిన కథా రచయిత శ్రీ బంధ్యాల సూర్యనారాయణగార్కి పత్రికద్వారా ధన్యవాదాలర్పిస్తూ యున్నాను. పంచాయితీ రాజ్యం వచ్చిన తరువాత, బడిపంతులు పరమేశం మొదట్లో వూహించిన పల్లెటూళ్ళన్నీ చివరలో తెలుసుకున్న పార్టీ వూళ్ళయ్యాయి. అనే విషయాన్ని పాఠకులకు రచయితగారు బాగానే తెలియజేశారు.

ఎమ్. జె. రావు (కంబరపల్లి)

సీరియల్

'రావ్‌శాస్త్రి' సీరియల్ చాలా బాగావుంది. రచయిత వి. ఎస్. సుఖ్తాంకర్ గారికి నా హృదయపూర్వక ధన్యవాదములు.

కు. వి. శేషు, (విజయనగరం)

* * *

ఒక నాస్తికుడు వ్రాసిన వుత్తరం శ్రీకృష్ణగారిని దెబ్బ తీసిందని అనుకున్న పాఠకుల్లో నేనూ ఒకడిని.

కర్ కాటకం కడుపుబ్బ నవ్వించగా కిరణ్మయి కథలోని ప్రేమ కిరణాలు విజృంభించగా దీపావళి మనసి చుట్టుకుంది. మీ పత్రికకు థాంక్స్.

కాళహస్తి శివరామయ్య, (కొల్లూరు)

న్యూఢిల్లీ లేఖ

మీ పత్రిక చాలాకాలంగా చదువుతున్నాను. శ్రీ నెహ్రూ ప్రధానిగా వున్ననాడు గాని శ్రీ శాస్త్రి ప్రధానిగా వున్ననాడుగాని 'న్యూఢిల్లీ లేఖ' యింత అధ్వాన్నముగా లేదు. శ్రీకృష్ణగారు శ్రీమతి ఇందిరా గాంధిగారి ప్రధానిత్వమును యింతగాపొగుడుటకు కారణమేమి? గోవధనిషేధోద్యమమును యింత హీనముగా చూచుటకు కారణమేమి? వారికి వున్న అభిప్రాయాలు యింతచెప్పక బారువా? జగద్గురువులైన శ్రీశంకరాచార్యులను హీనముగా వ్రాయుట, వ్రాయుట మీ పత్రిక హోదాతగ్గి పోవుచున్నది. అమెరికా దేశవాసులు మైసూరువెళ్ళి శృంగేరిపీఠాధిపతులకు శిష్యులుగా చేర్చుకోమని అడుగగా పీఠాధిపతులు యిచ్చిన సమాధానమ ఎవరికీ తెలియదా? వారు మీరు యిదివరకే నా శిష్యులయిరి, అని చెప్పినారు. జగద్గురువులైన గురువులము, మాకు అందరూ శిష్యులే! అని పీఠాధిపతులుపలికిరి. శ్రీకృష్ణగారు చూడగా మేడిపండువాటముగా వున్నారు.

పే. దక్షిణామూర్తి (అమలాపురం)

సవరణ

3—2—67 సంచికలో ప్రచురించిన రాణీ రసమణివ్యాసంలో "గంగాధరునికి" బదులు గదాధరుడు అని, మధురనాథ్ బాబు రసమణి అల్లుడుగాను పాఠకులు గమనించకోరుతున్నాము. —సం॥

* * *

20—1—67 సంచికలోని ఆర్కిటిక్‌లో నా అనుభవాలు అనువాదకులు శ్రీ సత్యనారాయణమూర్తి. అని గమనించకోరుతున్నాము.— సం॥

ముఖ్య ప్రకటన

మా అదుపులో లేని కొన్ని అనివార్యమైన పరిస్థితులవలన, తేదీ 25 జనవరి 1967 నాటినుండి మా "మహారాజా బీడీల" మీద అతికించబడుతున్న యీ క్రింది గుర్తు "రింగ్ లేబుల్" వేయుట మానివేయవలసివచ్చినదని, యీ ప్రకటనద్వారా మాయొక్క క్రమమైన టోకువర్తకులకు మరియు చిల్లరవర్తకులకు ముఖ్యంగా మహారాజా బీడీలు వాడు ప్రజ అందరికీ, తెలియజేయడమైనది.

T.M T.M

మా ప్రఖ్యాత మహారాజాబీడీలు యిప్పుడు మార్కెట్టులో పై "రింగ్ లేబిల్లు" లేకుండా లభించుచున్నవి. కావున ఇదివరకువలెనే ఖాతాదారులు మాయందు ఆదరాభిమానములు చూప ప్రార్థించుచున్నాము.

—: జారీ చేసినవారు :—

టి. ఎం. హాజీ అబ్దుల్ రహీమ్ సాహెబ్ & సన్స్

మహారాజా బీడీ ఫ్యాక్టరీ

హెచ్. ఓ :—రాణిపేట (ఎన్. ఎ.)

సేల్సుడిపో :—బళ్లారి (మైసూరు స్టేట్)

Paramount

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 17—2—'67
పరాభవనామ సం॥ మాఘ మాసం॥ శుద్ధ సప్తమి.

సంపుటము : 59 సంచిక : 23

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

చందా వివరాలు : **10-2-1967** మొదలు
భారతదేశం

పోస్టుద్వారా


సంవత్సర చందా	22.40
6 మాసముల చందా	11.20
3 మాసముల చందా	5.60
విడిప్రతి	0.40

ఇతరదేశాలకు
ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	42.00
అర్ధసంవత్సర చందా	21.00

విషయానుక్రమణిక

ముఖచిత్రం: కొత్తపటి సుధామాల



రెండు దశాబ్దాల కాంగ్రెసుపాలన- అందుకున్న అభ్యుదయం

న్యూఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవాల హడావిడి అయిపోయింది. చారిత్రాత్మకమైన దినం జనవరి 26. 1929 జనవరి 26 వ తేదీన భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెడదామనే ప్రయత్నం జరిగింది. భారత జాతీయ కాంగ్రెసు చరిత్రప్రసిద్ధమైన తీర్మానాన్ని అప్పుడు ప్రవేశ పెట్టింది. అది లాహోర్‌లో జరిగిన సంగతి. మరో దురదృష్టకరమైన సంఘటన కూడా లాహోర్‌లోనే జరిగింది. భారతదేశాన్ని విభజించి తీరాలని ముస్లిం లీగ్ నాయకులు ఆందోళన లేవదీశారు. మళ్లీ, జనవరి 26 వ తేదీనే భారత రాజ్యాంగాన్ని నిర్మించుకున్నాం మనం. సర్వస్వతంత్ర ప్రజాస్వామ్య పరిపాలనకు సోపానాలు వేసుకున్నాం. అది భారత దేశ చరిత్రలో మహోత్కృష్ట పర్వదినం.

మహాత్మాగాంధీ జనవరి 30 వ తేదీన హత్య గావించబడ్డారు. ఆ రోజును 'స్మారకదినం'గా ప్రకటించారు. స్మారకదిన సందర్భముయిన వేడుకలూ పూర్తయినాయి.

డాక్టర్ బి. ఆర్. అంబెద్కర్ న్యాయశాఖకు మంత్రిగా వుంటూ వుండేవారు. ఆయన భారత రాజ్యాంగ విధానాన్ని తయారుచేశారు. ఆ బిల్లును మూడవసారి పరిశీలించిన తర్వాత ఆయన గొప్ప ఉపన్యాసం ఇచ్చారు. భారతదేశంలో ప్రజాస్వామ్య పద్ధతి పునాదిలేకుండా వూగిస లాడుతూ వుంది, అది పెళ్ళగొతుకుని దృఢంగా నిలబడి వుండేందుకు భారత ప్రజలు చేయూత నివ్వాలి, అన్నారు. ఒకసారి భారతదేశం అమ్ముడుపోయింది, అటువంటి ప్రారబ్ధం మళ్లీ కలగకుండా మాతృదేశాన్ని సంరక్షించుకునే బాధ్యత భారత పౌరుల మీద వున్నది, స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోడానికి శాయశక్తులా శ్రమపడాలి, అని ఆయన హెచ్చరించారు.

భారతదేశం, 1947 వ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీన సర్వస్వతంత్ర దేశమయింది. స్వతంత్రమొచ్చి ఇప్పటికి ఇరవై సంవత్సరాలు. కాంగ్రెస్‌కు 20 సంవత్సరాల ఘనవిజయం చేకూరింది. నిరాటంకంగా, ఎదురు లేకుండా ఇన్ని సంవత్సరాలూ ఏలుబడి సాగించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇంతకాలంగా పరిపాలనలోవున్న కాంగ్రెసు ఈదేశానికి ఏమి చేసింది?

మొదట, కాంగ్రెసు చేసిన మేలును పరిశీలించుదాం. ఒక విధంగా చూస్తే ప్రజాజీవితంలో స్థాయి నెమ్మది నెమ్మదిగా ఎక్కువవుతుందనే చెప్పాలి. దిగజారిపోవడం లేదు. ధనవంతులు మరీ ధనవంతులయ్యారు. ఒకటి మాత్రం నిజం, 1947 ఆగస్టుకు ముందున్న ప్పటికంటె ఇప్పుడు శ్రీమంతులు ఎక్కువగానే ఉన్నారు. పేదలు నిరుపేద లవలేదు. యదార్థం చెప్పాలంటే, సాధారణ పౌరుడి జీవితం ఆగస్టు 47 కంటె ఇప్పుడు అధ్వాన్నంగా ఏమీ లేదు. కాస్త కూడు-గుడ్డా సంపాదించుకున్నారు.

బెంగాల్‌లో సంభవించిన కరువు కాటకాల్లో సుమారు పదిహేను లక్షలమంది ఆకలితో చచ్చిపోయి వుంటారని బ్రిటిష్‌వారి అధికారయుతమైన అంచనాలద్వారా ద్యోతకమవుతూవుంది. భారతదేశంలో మూడు కరువు సంవత్సరాలు దొర్లిపోయాయి. అయినా ఇప్పటివరకూ ఒక్క ఆకలి చావు కూడాలేదు. భారతదేశంలో యింకా సగం పారిశ్రామికం అవ్వాలి. ఉన్నత విద్య కొందరికి మాత్రమే! అనే పద్ధతి ఇప్పుడులేదు. ఆ యోగ్యతను అందరూ సంపాదించుకుంటున్నారు. సరిపోకపోయినా, వైద్యసదుపాయాలు ప్రతి పేదవాడికీ అందుబాటులో వుంటున్నాయి. ఆయుర్దాయం ఎక్కువయింది. ఇదివరలో విదేశాలకు వెళ్లేవాళ్ల సంఖ్య కంటే ఇప్పుడు ఎక్కువయింది. అందులో చాలవరకు పేద వర్గానికి చెందినవారే. పత్రికా స్వాతంత్ర్యం లభించింది. కాంగ్రెసును విమర్శించినందుకు గాని, ముఖ్యంగా ప్రభుత్వాన్ని విమర్శించినందుకుగాని, ప్రభుత్వం ఏ ఒక్క పత్రికను, పాత్రికేయుడ్ని శిక్షించలేదు. లెజిస్లేచర్ యింటా బయటా కాంగ్రెసు మంత్రుల్ని దుయ్యబడుతున్నారు!

సేవకంటే స్వార్థం ప్రధానమనే విధానంమీద కాంగ్రెసు లక్ష్యం దెబ్బ తింటోంది. మహాత్మాగాంధీగారు పోయారు గనక భారత దేశం బ్రతకగల్గింది. బ్రతకాలి! గాంధీ నిర్వచనాల్ని ప్రజలకు బోధించడానికి కాంగ్రెసువారు ఇప్పుడు సాహసంచేయ నగత్యం లేదు. గాంధీ ఆదర్శజీవితాన్ని అందరూ విస్మరిస్తున్నారు. ఇవ్వాళ భారత దేశాన్ని అజేయమైన దానిగాను, గొప్పదానిగాను, పెద్దదిగాను చేసినంత మాత్రాన కాంగ్రెసు తన బాధ్యత తీరిపోయిందంటూ చేతులు దులిపేసు



దీక్ష విరమించిన పూరీ శంకరాచార్యులు.

కాంటే లాభంలేదు. చేయవలసింది ఇంకా ఎంతో వుంది. మూడోరకం మనుషుల ఆధిపత్యాన్ని అరికట్టాలి. మహాత్మాగాంధీ, పండిట్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ నాయకత్వాలతో పోల్చి చూస్తే నేటి కాంగ్రెసు నాయకత్వం అంత పటిష్ఠంగా కన్పించడంలేదు. పట్టు సడలిపోయింది. కాంగ్రెసు 'మూయబడిన దుకాణం'లా అవడమే ఇందుకు కారణం. అందులో చొరడానికి వివేకవంతులెవ్వరికీ స్థానం లేకుండా పోయింది. ఉదాహరణకు కావాలంటే, డా. జాన్ మథయ్, సర్ చింతామణి దేశ్ ముఖ్, శ్రీ కె. సి. నియోగి ఇందుకు నిదర్శనాలు. వీరిని ఆవలికి నెట్టేశారు. సాధారణ కాంగ్రెసు నాయకుడికంటె వీరి బుర్రలు పెద్దవడమే ఇందుకు కారణం!

ఇది ఒకవిధంగా పతనావస్థ. ఇరవయ్యేళ్ల నిరంతరమైన కాంగ్రెసు పరిపాలన తర్వాత కూడా అభ్యుదయము— అరాచకము అనే విరుద్ధమైన మార్గాలమధ్య ఎటూ తేలని స్థితిలో ప్రభుత్వం కొట్టుమిట్టాడుతూ వుందంటే, అది చాల విచారకరమైన విషయం. అసలు ఏ పరిస్థితిలో వున్నది? అని తరచి చూసేందుకు దృశ్యం చాల మసక మసకగా వుంది. అందుకు కారణం కాంగ్రెసు పూర్తిగా ప్రజాస్వామ్యం మీద కేంద్రీకరించలేకపోతోంది. భారత పౌరులందరు ఒకే ఒక సంయుక్త రాష్ట్రానికి చెందిన వారని నచ్చచెప్పలేక యమయాతన పడుతూవుంది. దేశాన్ని శోభాయమానం చేయాలని ప్రభుత్వం ఎప్పుడూ తాపత్రయ పడుతూనే వుంది. ప్రయోజనం మాత్రం కన్పించడంలేదు. భాషావాదం, జాతి మత విభేదాలు వున్నంతకాలం దేశం పురోగతి చెందదు. ఒక్క భారతదేశంలోనే, జాతి పేరుతో మనుషులు పిలువబడుతున్నారు!

* * *

గోవధ నిషేధాందోళన— వ్యాసాలపై విమర్శలు!

గోవధ నిషేధం మీద ఇదివరలో నేను కొన్ని వ్యాసాలు రాశాను. వాటిమీద కొన్ని విమర్శలు వచ్చాయి. నేను రాసిన ఏ ఒక్క వ్యాసంలోను గోవధ నిషేధానికి ఎదురు చెప్పలేదు. నేను విమర్శ చేసి వుంటే, అది ఎన్నికలతో ముడిపెట్టబడిన గోవధ నిషేధాందోళన మీదనే. నిరశన వ్రతాన్ని ఆధారం చేసుకుని నిశ్చయాల్ని వెల్లడించడంపై నా విముఖతను తెలియపర్చాను. ప్రజాస్వామ్యమనేది ప్రభుత్వ రూపంలో వుండదు, జీవిత విధానంలో వుంటుంది అని నేను చాలసార్లు చెప్పాను. ప్రజాస్వామ్యం యొక్క ప్రధానోద్దేశం ఏమిటి? ఇతరుల అభిప్రాయాల్ని గౌరవించి, పొరుగువాడి నుంచి తాను ఏమి ఆశిస్తాడో, పొరుగువాడూ తన నుంచి అదే కోరుకుంటాడని తెలుసుకుని అలా ప్రవర్తించడమే అఖిల జన సమ్మతమైన సేవ! లక్షలకొద్దీ ముసల్మానులకు, క్రైస్తవులకు, యూదులకు, బౌద్ధులకు, తదితర మతానురక్తులకు భారతదేశం మాతృభూమి. ప్రజాస్వామ్యమైన దృష్టితోనే, హిందీయేతర ప్రాంతాల వారిమీద హిందీని రుద్దుతున్నప్పుడు నా వ్యతిరేకతను తెలియపరిచాను.

ఒక విషయాన్ని గౌరవనీయులైన పాఠకుల దృష్టికి తీసుకువస్తాను. రవీంద్రనాథ్ టాగోర్, సర్ తేజ బహదూర్ సప్రూ మొదలైన సమకాలికులు మహాత్మాగాంధీగారిని హెచ్చరించారు. హర్తాళ్ళు, బంద్‌లు, విద్యార్థుల క్రమశిక్షణారాహిత్యాన్ని గురించి ఆయనకు సలహాలిచ్చారు. న్యాయాన్ని ధిక్కరించడం, నిరశనవ్రతాలవలంబించడం, నిర్బంధాలు, బలాత్కారాలు వంటివి ఆశయ సిద్ధికి మంచివి కావని బోధించారు. ఆ మహాత్మాగాంధీగారి శిష్యులే ఈనాడు హర్తాళ్ళు, న్యాయధిక్కారాలు, విద్యార్థుల క్రమశిక్షణారాహిత్యం, నిరశనవ్రతాల్ని, ఎదుర్కొంటున్నారు! మెజారిటీ వచ్చి ఒక రాష్ట్రములో జనసంఘం ప్రభుత్వాన్ని స్వీకరించింది అని మనం వూరికే అనుకుందాం. అటువంటప్పుడు ఒక కాంగ్రెసు నాయకుడు, లేదా శ్రీ నందాగారి సాధు సమాజంలో ఒక సాధు పుంగవుడే అనుకుందాం అధికారంలోవున్న జనసంఘం ప్రభుత్వం నుంచి తప్పుకోవాలని అతను నిరశనవ్రతం ప్రారంభించాడూ అనుకోండి, ఎన్నికల్లో మెజారిటీతో ప్రభుత్వస్థానాన్ని అలంకరించిన జనసంఘం ప్రతిచర్య ఏమిటి? అప్పుడు ఏం చేస్తుంది? పార్లమెంటులో వున్నవాళ్లలో అధికభాగం హిందువులే. గత అయిదు సంవత్సరాల్లోను భారత రాజ్యాంగ నిర్మాణం డజనుసార్లు సవరించబడింది. పదిహేడేళ్ల నుంచి గోవధ నిషేధాన్ని అమలు జరపాలంటూ ఎటువంటి ప్రతిపాదనా ఎందుకు జరగలేదు? రాజ్యాంగ నిర్మాణం సవరించాలని ఎందుకు పట్టుపట్టలేదు? ఇంతకాలమూ పార్లమెంటులోని హైందవ సభ్యులు, జనసంఘమూ ఏం చేస్తున్నట్టు? పండిట్ ప్రకాశ్ వీర్ శాస్త్రిగారు గోసంరక్షణమీద ఎటువంటి బిల్లునైనా ప్రవేశపెట్టారా? ఈ ఆందోళన ఎన్నికల్తో ఎందుకు ముడి పెట్టబడింది??

గోసంరక్షణ మీద రెండో వాదం లేచింది. టర్కీతోసహా నేను ప్రపంచమంతా తిరిగి వచ్చాను. భారత దేశంలోని హిందువులే జంతువుల్ని ఘోరంగా హింసిస్తున్నారు. ఇలాంటి మరో దేశమేదైనా వుంటే యింకా దానిని నేను చూడవలసి వుంటుంది!

లక్షను మించిన దినసరి ఆదాయంగల హైందవ దేవాలయాలు, మఠాలు మన దేశంలో వున్నాయి.

(64 వ పేజీ చూడండి)

లోకం పోకడ

—గోవాలో (మహారాష్ట్రలో) విలీనానికి ప్రతిగా పడిన వోటు మీకు వ్యక్తిగతంగా అవమానం. మీరు అంత అగౌరవంగా చూసిన పూర్వ పుణ్యపురుషుడి శాపమే దానికి కారణం అని తెలుసుకొన గలుగుతున్నారా?

—అంతరంగిక వ్యవహారశాఖమంత్రి **శ్రీ వై. బి. చవాన్‌కి 'ఆర్గనయిజర్' పత్రికలో శ్రీ ఎస్. శ్రీనివాస అయ్యర్ బహిరంగ లేఖ.**

* * *

—ముని సుశీల్ కుమార్ (గోరక్షణ ఉద్యమం నాయకుడు) శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ని బలపరుస్తూ ఒక ఉత్తరం రాశారు...... ఈ ఉత్తరంలో ఆయన శ్రీ మీనన్ 'వైరాగ్యాన్ని' శాకాహార నియమాల్ని, మద్యపానం అంటే పుచ్చుకోక పోవటాన్ని పేర్కొని ఇవి ఆయన పట్ల తనకి గౌరవ భావం కలిగిస్తున్నాయన్నారు.

—యు. ఎన్. ఐ. వార్త

* * *

—(నెల్లూరులో కాంగ్రెసు పార్టీ సమావేశం ఒకదానిలో మాట్లాడుతూ) టి. టి. కృష్ణమాచారి ప్రభుత్వం పోయినట్లయితే తను కోపం (శ్రీ రాజగోపాలాచారి కోపాన్ని) మింగనని అన్నారుట. తనకు సంబంధించినంత వరకూ బీదవారు కృతజ్ఞత కలవారూ, నమ్మదగిన వారూ అని ఆయన అన్నారుట.

—యు.ఎన్.ఐ.వార్త (31-1-67)

* * *

—శ్రీ వి. వి. గిరి మైసూరు గవర్నరు, 'సినిమా'లు కట్టటం సంఘసేవకింద పరిగణిస్తారు. (బెంగుళూరు పరిసరాలలోని) జయనగర్‌లో శాంతి అనే... థియేటర్ ఆవిష్కరిస్తూ ఆయన ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

—స్క్రీన్ (3-2-67)

* * *

—దాడిని మంజూరు చేసినప్పుడు వ్రాతలో ఒక ఆజ్ఞ కూడా లేదు. అంతేకాక, లక్నోలోని ఈస్టర్న్ కమాండ్ స్థానిక సేనానాయకులకి చైనా వారిని బయటికి గెంటమని నోటిమాట ద్వారా చెప్తూ వచ్చింది. వారు ఈ పనికి కావలసినటువంటి సరంజామా తమ వద్ద లేదని చెప్పుకున్నారు. ఈ స్థితిలో రక్షణమంత్రి ఐ. రా. స. ప్రదర్శన ఇవ్వటానికని న్యూయార్క్‌కి వెళ్లాడు.

సంపిద్ధిత లేపడానికి ముఖ్య బాధ్యులు అప్పటి రక్షణ మంత్రి. ఆయనకి తన ఉద్యోగం గురించి ఏమీ తెలిసినట్లు కనిపించదు, అధికారంలో ఉన్న కాలంలో నేర్చుకొనటానికి ప్రయత్నం చేసినట్టూ కనిపించదు.

—నీరద్ సి. చౌధరి (జనరల్ కౌల్ పుస్తకం 'ది అన్‌టోల్డ్ స్టోరీ' సమీక్ష టైమ్స్ ఆఫ్ ఇండియా 3-2-67)




బాండ్ తన ముందున్న భయంకరా కారుని చూశాడు. గోల్డ్‌ఫింగర్ స్వరంతో హాస్యపు ఛాయ లేవీ కనిపించలేదు...

'ఇతను నావోటే ఉంటూంటాడు. ఏదో తమాషాకి' ఆడ్‌జాబ్! ఏదీ నీ చేతుల్ని బాండ్ గారికి చూపించు...'

'అసాధారణం' వేళ్ల చివరలు, అంచులు గట్టిగా కొయ్యలా ఉన్నయ్యే!...'

'సరే, యిప్పుడు మనం యితని ప్రదర్శన నొకదాన్ని చూద్దాం...'



భయంకరాకారుడైన ఆ కొరియన్ టేకు కొయ్యలాంటి చెయ్యిని ఎత్తటం బాండ్ ఆసక్తికంగా చూస్తున్నాడు.

'కానీ, ఆడ్‌జాబ్!'

'అతని పాదాలు కూడ అలాగే వుంటాయి. చూడండి మిస్టర్ బాండ్! ఆడ్‌జాబ్!—మాంటిల్ పీస్'




గోల్డ్‌ఫింగర్ బాడిగార్డ్ అసాధారుణుడైన వ్యక్తనుకున్నాడు బాండ్...

'గార్చ్ ఎహార్'

'వర్నే కోటూ, టోపీ తీసేయి'

'పాపం అంగిలి చినిగిపోయింది. వాడి మాట చాలామందికి అర్థంకాదు.'

'వెనక్కి నుంచుందాం మిస్టర్ బాండ్. ఈ దెబ్బకి మనిషి మెడ పువ్వుకాడలా విరుగుతుంది.'



ఆడ్‌జాబ్ విరగగొట్టబోయే మాంటెల్‌పీస్ ఏడడుగుల ఎత్తుంది. అంత ఎత్తు అందటం ఎలా?

'మిస్టర్ బాండ్! జాగ్రత్తగా చూడండి...'

బాండ్ వళ్ళు జలదరించింది. సజీవంగా ఉన్న ఈ గద ఎదురైతే మోకరిల్లి ముక్తికోసం ఎదురు చూడడమే గత్యంతరం...



ఇంతకుముందు బాండ్ తను నిరాయుధ యుద్ధములో గట్టివాడ్నని అనుకున్నాడు. ఈ రాక్షసుడి ముందు తానెందుకూ పనికిరాడు.

'జాగ్రత్త ఆడ్‌జాబ్. అనుకోకుండా చేయి పచ్చడయేలా నలిపేయగలడు [illegible]

'అతనెప్పుడూ ఆ టోపీ పెట్టుకుంటాడు ఎందుకు?'

'ఆడ్‌జాబ్! టోపీ...'

'అదొక ప్రత్యేకమైన లోహంతో చేసింది చక్కటి ఆయుధం. ఒప్పుకుంటారా?'



ప్రదర్శన అయిపోయినట్లుంది. అందులో తనకొక హెచ్చరిక దాగి ఉన్నట్లు బాండ్ గ్రహించాడు— అనవసరంగా కలిగించుకోవద్దని.....

'చూశారా మిస్టర్ బాండ్? నేను మిమ్మల్ని తేలిగ్గా చంపటం లేక ఒళ్లు హూనం చేయించటం చేయగలను.'

'నిజమే. ఆడ్‌జాబ్ పనికొచ్చే మనిషే...'

'అంతే ఆడ్‌జాబ్. ఈ జంతువుని చూసి చూసి విసుగేస్తున్నది. తీసెయ్.'

'ఇక భోజనానికి వెళ్దామా?'

(ఇంకావుంది)

ఎప్పుడూ అందంగా కనిపించాలి!



శ్రీమతి విద్యా కనకతుంగం

ఇంటి దగ్గర మేకప్ చేసుకునే విధానం గురించి చాలమంది నాకు రాశారు. వివరంగా చర్చిస్తాను.

మీమీ శరీర వర్ణాలకు తగిన మేకప్ సాధనాలు మీదగ్గరుంచుకోవాలి. షాపులోకి వెళ్లి ఫలానాది కావాలని మీరు చెబుతారు. దానిని ఎన్నిక చేసుకోవడంలో అనుభవజ్ఞుల సలహా తీసుకోవడం మంచిది. మొదట మీది జిడ్డు శరీరమో లేపోతే పొడి శరీరమో తెలుసుకుంటేనే గాని ఎటువంటి క్రీమ్ వాడాలో తెలియదు.

మీరు ఉపయోగించే సౌందర్య సాధనాలు:

1. మీ శరీరఛాయ మామూలుగా వున్నట్టయితే ఒక మంచి 'స్కిన్ టానిక్ లోషన్', జిడ్డు శరీరమయితే 'ఎస్ట్రాన్‌జెంట్ టానిక్ లోషన్'. 2. విటమిన్ నరిషింగ్ క్రీమ్. 3. మీ శరీర వర్ణానికి సరిపోయిన 'ఫవుండేషన్ క్రీమ్' లేదా 'ఫవుండేషన్ లిక్విడ్'. 4. సహజంగా కన్పించడానికి అనుకూలంగా వుండే పవుడరు. 5. ఐబ్రౌపెన్సిల్ (కనుబొమలు దిద్దుకొనేందుకు) 6. లిప్‌స్టిక్. 7. చెక్కిళ్లు ఎర్రగా వుండటానికి అద్దుకునే 'రవుజ్'. 8. క్లెన్సింగ్ క్రీమ్ లేదా క్లెన్సింగ్ లోషన్.— ఈ ఎనిమిది సాధనాలతోను 'సయింటిఫిక్'గా మేకప్ చేసుకోవచ్చు.

మేకప్ చేసుకునే పద్ధతి:

1. సబ్బుతోను నీటితోను ముందుగా ముఖాన్ని శుభ్రపరచుకోవాలి. తుడుచుకున్న తర్వాత ముఖానికి, మెడకు, చెవులకు 'విటమిన్ నరిషింగ్ క్రీమ్' రాయండి. రెండు చేతుల్తోను బాగా పట్టించండి. తర్వాత తువ్వాలుతో తుడిచేయండి.

2. రెండు మూడు బొట్లు 'స్కిన్ టానిక్ లోషన్' ఎడమ అరచేతిలో వుంచుకుని కుడిచేత్తో ముఖానికి, మెడకు, చెవులకు రాసుకోండి. ఎక్కువ వుంటే తుడిచేయండి.

3. ఫవుండేషన్ క్రీమును తీసుకుని చుక్కచుక్కలుగా ముఖానికి రాసుకుని, తర్వాత వేళ్లతో అంతా ప్రాకించండి. క్రీము ఎంత తక్కువగా రాసినా పరవాలేదు. పగటిపూట అసలు ఎక్కువగా రాయకూడదు. సాయంత్రాలు, రాత్రిళ్లు ఎక్కువగా వాడొచ్చు.

4. 'వెల్వెట్ పవుడర్‌పఫ్'ను పవుడరు రాసుకోడానికి ఉపయోగించడం మంచిది. చేతుల్తో రాస్తే ఉండచెకుండా తేలిగ్గా అద్దుకోవచ్చు. గట్టిగా రాయడంవల్ల కొన్ని నష్టాలున్నాయి. మచ్చలు పడేందుకుకూడా అవకాశంవుంది. తర్వాత, మృదువుగా వుండే బ్రష్ తీసుకుని పౌడరును దులిపేయండి.

5. ఇప్పుడు 'రవుజ్' అద్దవచ్చు. బుగ్గల మీద ఎత్తుగావున్న భాగంమీదే దీనిని అద్దాలి. తర్వాత మళ్లీ తేలికగా కోటింగ్ కొట్టి బ్రష్ చేసేయవచ్చు.

6. కనుబొమల్ని దిద్దుకోవడానికి 'ఐబ్రౌ పెన్సిల్' ఉపయోగించుకోవచ్చు. సాధ్యమైనంత వరకు వెంట్రుక లున్నంతవరకే పెన్సిలుతో రాయడం మంచిది. పత్తుగావున్న వెంట్రుకల్ని ధనువాకారంలో చక్కగా తీర్చిదిద్దుకుంటే బాగుంటుంది. కాటుక దిద్దుకున్నా బాగుంటుంది, ఐబ్రౌపెన్సిల్ తోను దిద్దుకోవచ్చు. కళ్లు అందంగాను, శుచిగాను కనిపిస్తాయి. మన కాటుక దిద్దుకునే పద్ధతిని పాశ్చాత్యులు కూడా అనుకరిస్తున్నారు!

7. గులాబిరంగుగాని, నారింజరంగు లిప్‌స్టిక్‌గాని ఏ శరీరానికయినా నప్పుతాయి. ఎర్రరంగు చాల ముదురుగా వుండి మనము దాన్ని ఎందుకు ఉపయోగిస్తున్నామో దాని లక్ష్యాన్ని చెడగొట్టేందుకు అవకాశం వుంది. పెదవుల సహజ వర్ణం వున్నంత వరకే లిప్‌స్టిక్ పట్టించాలి.

ఇలా వరసగా పాటించినప్పుడు మీ అందం ఇనుమడిస్తుంది. పడుకోబోయేముందు రాత్రుళ్లు 'విటమిన్ క్లెన్సింగ్ క్రీమ్'తోగాని, లోషన్‌తోగాని శుభ్రం చేసుకోవడం ముఖ్యం. చర్మానికి కూడా గాలి పీల్చుకొనే అవకాశం ఇవ్వాలి. మేకప్‌తో ఎప్పుడూ నిద్రపోకూడదు.

శుభ్రమైన అలవాట్లు ఉన్నవాళ్లు సహజంగానే అందంగా వుంటారు. అందంగా వుండాలనుకున్నప్పుడు శుచి శుభ్రతలు కూడా ప్రధానం.

మీ సమస్యలకు సమాధానాలు

శ్రీమతి యమ్. యస్. పి. (కాకినాడ), పి. యస్. (గుంటూరు), యస్. సి. కె. (హైద్రాబాదు)

మీరే ప్రాంతాలకు వచ్చి అందంపైనా, అలంకరణపైనా సలహాలు ఇవ్వడానికి అవకాశంవుంటుందా? మేము మీకు కావలసిన సదుపాయాలు ఏర్పరుస్తాం!

* మీ ఆహ్వానానికి కృతజ్ఞురాలిని. నాకు యిక్కడ 'బ్యూటీ క్లినిక్' వుంది గనక కొంచెం కష్టం. ఎక్కువమంది ఆసక్తి చూపిస్తే తప్పకుండా వచ్చి సలహాలిస్తాను.

శ్రీమతి టి. టి. సి. (గుంటూరు), కె. యల్. (గూడూరు), యస్. వి. వి. (అనంతపురం)

నా గడ్డం రెండుగా వుంటుంది. మెడ మీద కూడా ముడతలుపడి గీతలుగా కన్పిస్తున్నాయి. నేనంత నలుపుకాకపోయినా, నా మోచేతులు, మోకాళ్లు నల్లగా వుంటాయి. ఏం చేయాలి?

* 'రెడ్యూసింగ్ క్రీమ్'ను రాయండి. బాగా మర్దన చేయండి దుర్మాంసం హరిస్తుంది. ఒకనెలయినా ఇలా చేయాలి. బాగా నోరు తెరచి మళ్లీ మూసి పళ్లు కొరకండి. ఈ రకం వ్యాయామము రోజూ ఉదయాన్నే పదిసార్లు చేసి చూడండి, గడ్డం చక్కగా వుంటుంది.

మోకాళ్లు మోచేతులు మామూలు శరీర వర్ణాని కంటే కొంచెం రంగు మారి వుండడం సహజం. ఆ నల్లగావున్న ప్రదేశంలో 'విటమిన్ బ్లీచింగ్ క్రీమ్' మర్దనా చేయండి. మరీ ముతకరంగులో వున్నప్పుడు 'మాస్క్' వేయండి. పది పదిహేను నిమిషాలు ఆరనిచ్చి తడితువాలుతో తుడిచేయండి. ప్రొద్దుటా, రాత్రీ యిలా చేసి చూడండి.

మీ మెడమీదున్న ముడతలకు, నుదుటిమీదున్న చారలకు, కళ్లక్రిందున్న చారలకు వెంటనే గుణం కన్పించాలంటే 'విటమిన్ నరిషింగ్ క్రీమ్'ను గాని, 'విటమిన్ ఏంటిరింకిల్ క్రీమ్'ను గాని వాడండి. రాత్రుళ్లు పడుకోబోయేముందు ఈ క్రీమును మర్దనా చేయాలి. నిద్ర కుపక్రమించే ముందు మాత్రం పొడితువాలుతో క్రీమును తుడిచి వేయాలి. దానితోనే నిద్రపోకూడదు. సబ్బుతోను, నీళ్లతోను కడిగితే క్రీము రాసిన ఫలితంపోతుంది.

శ్రీమతి డి. పి. (కడప), ఆర్. యస్. కె. (కాకినాడ), కుమారి టి. హెచ్. (హైద్రాబాద్)

మా తలిదండ్రులు సామాన్యమైన ఒడ్డు పొడుగుల్తోనే వుంటారు. ఆడపిల్లలం మాత్రం సన్నంగా వుంటాం. లావవడానికి అవకాశం వుంటుందంటారా?

* వుంది. 'విటమిన్ ఫేట్టరింగ్ క్రీమ్' చాలా చక్కని గుణం చూపిస్తుంది. శరీరమంతా రాసుకుని పడుకుంటే తెల్లవారేక స్నానంచేసి కడిగేసుకోవచ్చు. బట్టలు పాడవుతాయనుకుంటే పాత బట్టలు ధరించి పడుకోవచ్చు. స్నానం చేసేప్పుడు సబ్బు, చన్నీళ్లు వాడవచ్చు. అలా కాకపోతే క్రీము రాసుకున్న రెండు గంటలకే కడిగేయవచ్చు. ఈ చికిత్స పొందుతున్నప్పుడు రాత్రుళ్లు కనీసం ఎనిమిది గంటలు నిద్రన్నా వుండాలి. మధ్యాహ్నం ఒక గంట విశ్రాంతి కావాలి. క్రీమును కొన్నప్పుడు దానితోపాటు, వ్యాయామాన్ని గురించి, ఆహార నియమాలు గురించిన వివరాలు లభిస్తాయి. రెండు రకాలుగా క్రీములు లభిస్తాయి. ఒక నెల కయితే రు. 20. రెండు నెలలకు రు 35. మొదట చిన్నది వాడి చూడండి. బొంబాయి, మద్రాసుల్లో వున్న కొన్ని షాపుల్లో మాత్రమే ఇవి లభిస్తాయి.


శ్రీమతి సి. సి యస్ (గూడూరు), ఎ. టి. కె. (కాకినాడ)

మీరు నడిపే క్లినిక్ పూర్తి అడ్రసు తెలియపర్చ గోర్తాము?

* విద్యా బ్యూటీ క్లినిక్, 23, రాయపేట హైరోడ్, మద్రాసు— 14. నాతో నేరుగా సంప్రదించ దల్చుకుంటే ఇంగ్లీషులో రాయాలి.

వ్యక్తిగతంగా సమాధానాలు కోరేవారు పూర్తి అడ్రసు తెలియపరుస్తూ 15 పైసల తపాలా బిళ్లను జతచేయాలి. సమస్యలు శ్రీమతి విద్య బాక్స్ నెం. 1000, కేరాఫ్ ఆంధ్ర పత్రిక మద్రాసు— 1. కి పంపాలి.

జలుబులను నివారించే మరో దివ్యమైన శక్తి



అనోలియం

ఇతర ఔషధాలకంటె బహుధా ప్రయోజనకరమైనది.

శీఘ్రగతిని విముక్తి
శరీరంలోకి వేగంగా ప్రవేశిస్తుంది.
బాధాకరం కాదు
ఎక్కువగా అంటదు.
మెత్తనిది
పసిపిల్లల అతి మెత్తని చర్మానికికూడా ఉపకరిస్తుంది

అనోలియం ఎలా వాడాలి ?

1. గుండెమీద రాయటం
2. ముక్కుకు అటూ, యిటూ రాయటం
3. మెడమీద రాయటం
4. అనోలియంను వేడినీటిలో కరగించి, దాని ఆవిరి పీల్చటం.

జలుబు చేసేవరకు ఆగకండి. నేడే అనోలియం కొనండి

సీరియల్

రామశాస్త్రి

వి. ఎస్. సుక్తాంకర్

7

[రామ్‌(ప్రభూ శాస్త్రి) నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ స్వయంకృషివల్ల కాశీలో 'శాస్త్రి' బిరుదు సంపాదించుకుని త్వరలోనే మరాఠా సామ్రాజ్యానికి ప్రధాన న్యాయమూర్తి అవుతాడు. 'వేఠ్ బిగార్' అనే బలవంతపు బానిసత్వం పద్ధతి నిషేధం చేయిస్తాడు.]

ఆ ఉదయం రాజధాని కిటకిటలాడి పోతున్నది. పూనానగరం నలువైపులనుంచీ జనం న్యాయసభ వైపు తండోపతండాలుగా వెళ్ళిపోతున్నారు. న్యాయస్థానం లోపల కిక్కిరిసిపోగా, బయట మూగివున్న వారు కుతూహలంతో, ఆత్రంగా ప్రధాన న్యాయమూర్తి రాకకోసం ఎదురు చూస్తున్నారు.

ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన పది సంవత్సరాలలోనూ రామ్‌శాస్త్రి మంచి ప్రజాదరణ పొందాడు. పీష్వా మాధవరావు తర్వాత, మరాఠా సామ్రాజ్య మూలస్తంభం రామ్‌శాస్త్రి తప్ప వేరొకరు కారని అందరూ అనుకునేవారు. కాని ఇంత పేరు కల ఆయనపట్ల ఇప్పుడు పూనాలో ఎందరో ఆగ్రహం కాకపోయినా, అసంతృప్తి ప్రకటిస్తున్నారు. దానికి కారణం లేకపోలేదు. ఆయన ఒక సందర్భంలో మరీ కటువుగా ప్రవరిస్తున్నాడని వారి అభిప్రాయం. న్యాయం పాటించినా ఇంత కాఠిన్యం పనికిరాదని అనుకున్నారు. "లేకపోతే బస్సెయిన్ సుబేదార్ అయిన విస్సాజీ అంతటి వాడిని బహిరంగసభలో నుంచోపెట్టి న్యాయాన్యాయ విచారం చేస్తాడా!" అని కొందరు బయటికి కూడా అనేశారు.

"ఈ విషయంలో రాజమాత గోపికాబాయిగారు కూడా కలిపించుకున్నారు. ఆమె మాటనే వినిపించుకోడే ఈ రామశాస్త్రి! విస్సాజీ ఆమె దగ్గిరబంధువని ప్రధాన న్యాయమూర్తికి తెలీదా? ఈ బహిరంగ సభ చెయ్యకపోతే మాత్రం మించిపోయిందేమిటి? రాజమాత సాధారణంగా ఇటువంటి విషయాలలో కలిపించుకోరే?" అన్నారు మరికొందరు.

పురజనులతో, అందులో ప్రముఖులలో, ఈ అసంతృప్తిని గమనించిన పూనానగరం కొత్వాల్ ఉదయమే రామ్‌శాస్త్రి ఇంటికి వెళ్ళాడు. అప్పటికే ప్రధాన న్యాయమూర్తి సభకి వెళ్ళటానికి సిద్ధం అవుతున్నాడు. ఆయన కనిపించగానే కొత్వాల్ సంభ్రమంగా గుర్రందిగి "ప్రధాన న్యాయమూర్తిగారి ఉత్తరువు శిరసావహించటానికి ఈ భృత్యుడు సిద్ధంగా ఉన్నాడు! సెలవివ్వ ప్రార్థన—" అన్నాడు.

"సెలవిచ్చేందు కేముంటుంది కొత్వాల్‌గారూ!" అన్నాడు రామ్‌శాస్త్రి సగౌరవంగా.

పురజనులలో కొందరి భావావేశాన్ని గుర్తించిన కొత్వాల్ ప్రధాన న్యాయమూర్తికి ఆనాడయినా సాయుధ పరివారం ఏర్పాటు చెయ్యటం శ్రేయస్కరం అనుకున్నాడు. రామ్‌శాస్త్రి తన సూచనని ఆమోదించడనే అనుమానం కలిగి అంతకుముందే న్యాయస్థానం చుట్టూ నిర్ణీతస్థలాలలో అశ్వదళ సైనికులని ఏర్పాటు చేశాడు. అందువల్లనే ప్రధాన న్యాయమూర్తి సమాధానానికి అతను అంతగా చిన్నపుచ్చుకోలేదు. నడిచి వెళ్లి పోతున్న రామ్‌శాస్త్రికి వెనుక కొంచెం దూరంలో తన అనుచరులతో బాటే ముందుకి సాగిపోయాడు.

* * *

ఇక న్యాయస్థానం వద్ద ఎంతో గగ్గోలుగా వుంది. న్యాయస్థానం 'అమీనా' కనిపించగానే జనం అతనిచుట్టూ మూగి ప్రశ్నల వర్షంతో అతన్ని ముంచివేశారు.

"విస్సాజీమీద మోపిన నేరం ఏమిటి?"—

"పెద్ద నేరమేనా?"—

"నిన్న విచారణ జరిగిందిటకదా?"—

అమీనా ఉక్కిరి బిక్కిరి అయిపోయినప్పటికీ, "అవును బాబూ అవును! విస్సాజీది పెద్ద నేరమే. 'వేఠ్ బిగార్' శాసనాన్నే అతిక్రమించారు ఆయన! ఈ మధ్యనే కొన్ని గ్రామాలద్వారా వెడుతూ బీద రయితులని కొందరని బానిసలుగా తీసుకున్నాడుట!" అన్నాడు.

"అది సరేగాని, విస్సాజీ అంత గర్విష్ఠి కదా విచారణకి ఎలా ఒప్పుకున్నాడబ్బా!"—

అమీనాకి ఈ ప్రశ్న సంతోషం కలిగించింది. తన ప్రాముఖ్యత ప్రదర్శించటానికి ఇదొక గొప్ప నిదర్శనం అనుకున్నాడు. "చెప్తానుండండి బాబూ తొందర పడకండి! ప్రధాన న్యాయమూర్తిగారు విస్సాజీకి తాకీదు పంపించారు, నేను స్వయంగా వెళ్ళి దానిని జారీచేశాను! అంత గొప్ప సుబేదార్‌గారిమీదా జారీ చేసేశానంటే నమ్మండి!" ఇంత వరకూ చెప్పిన అమీనా ఆగిపోయాడు. ఆ తర్వాత ఏమయిందని అతని శ్రోతలు ఉత్కంఠతో అడిగారు. అమీనా సావధానంగా సమాధానం ఇచ్చాడు. "ఏమయింది, విస్సాజీ తాకీదుని లెక్కచెయ్యలేదు! న్యాయస్థానంలో హాజరు కాలేదు! కాని ప్రధాన న్యాయమూర్తిగారు సామాన్యులా? ఈ ప్రపంచంలో ఆయనెవ్వరినీ లెక్కచెయ్యరు! సుబేదార్లు కానివ్వండి, సేనా నాయకులు కానివ్వండి— మరో తాకీదుతో నన్ను మళ్ళీ పంపించారు! అందులో ఏముందో తెలుసునా? చెప్తా వినండి. 'మరాఠా సామ్రాజ్య న్యాయస్థానం బస్సెయిన్ సుబేదార్ విస్సాజీకి చెప్పేదేమనగా, వేఠ్ బిగార్ శాసనాన్ని అతిక్రమించిన నేరారోపణ నిమిత్తమయి ఆయన వెంటనే న్యాయస్థానంలో హాజరు కాకపోయినట్లయితే "ధఖాయిత్" అని పంపించి బేడీలు తగిలించి బలవంతంగా తీసుకురావలసివస్తుంది!' "

"నిజంగానా!"—

"అంత గొప్ప మనిషిని అలా జడిపించారా?"—

"నిజంగానే బాబూ, నేను చెప్పినదంతా నిజమే— ప్రధాన న్యాయమూర్తి రామ్‌శాస్త్రిగారికింద అమీనాగా పనిచేసే గౌరవం నాకు దక్కింది! ఇంకా చెప్తా వినండి! రెండవ తాకీదు పుచ్చుకున్న సుబేదార్‌గారికి జ్ఞానోదయం అయింది. న్యాయస్థానానికి చల్లగా వచ్చి చేరుకున్నారు! పాపం! జన సామాన్యులలో ఒకరిలాగ విచారణకి నుంచున్నారు. కానీ, ఎంత కాదన్నా పెద్ద అధికారి కదా, ఆయన గురించిన నిర్ణయం పీష్వాసాహెబ్‌వారికి ముందు తెలియజేసి తర్వాత ప్రకటిస్తారు!" ఈ కథ చెప్పటం అమీనాకి ఎంతో సంతృప్తి కలిగించింది. దానిని విన్నవారందరి దృష్టిలోనూ తన హోదా పెరిగిందని భావించాడు. ఇక లోపలికి వెళ్ళవచ్చునని అక్కడనుంచి కదిలి వెళ్ళిపోబోయాడు కాని జనం అతని వద్ద మరొక విషయం తెలుసుకోనిదే వదలదలుచుకోలేదు.

"అమీనాగారూ, రాజమాత గోపికాబాయి వారికి తమ కుమారుడు పీష్వా సాహెబ్ తమ మాట వినకుండా కేవలం రామ్‌శాస్త్రి మాటనే పాటించటం

కోపం కలిగించిందిట! నిజమేనా?" గుక్క తిప్పుకోనకుండా అడిగాడు ఒకవ్యక్తి.

ఈ ప్రశ్నకి ఎలా సమాధానం ఇవ్వాలో అమీనాకి వెంటనే తెలియలేదు. కొన్ని క్షణాలు మౌనంగా వుండిపోయి చివరికి ఇలా అన్నాడు: "నిజమేబాబూ, మీరు విన్నదీ నిజమే! విస్వాజీ రాజమాతకి దగ్గర బంధువు. ఆయనకి ఈ అవమానం తప్పించాలని ఆమె కోరుకోవడంలో ఆశ్చర్యంలేదు. కాని మన పేష్వా సాహెబ్ వారికి తల్లి అంటే ఎంత గౌరవం ఉన్నప్పటికీ న్యాయపరిపాలనకి సంబంధించినంత వరకూ రామ్‌శాస్త్రిగారి ఆజ్ఞ జవదాటరు కదా! అందుకనే గోపికాబాయివారు కోపగించుకుని రాజభవనం వదిలి నాశిక్‌వద్ద గంగాపూర్‌లో ఉంటున్నారు...... జీవితాంతం అక్కడే స్థిరపడిపోతానంటున్నారు!"

"సభాసదులారా వినండి! మరాఠా సామ్రాజ్య ప్రధాన న్యాయమూర్తి శ్రీ రామ్‌శాస్త్రి ప్రభూ న్యాయస్థానానికి అరుదెంచారు! సభాసదులారా వినండి! మరాఠా సామ్రాజ్య ప్రధాన న్యాయమూర్తి........."

పై ప్రకటనలు ఆ ప్రదేశంలో ప్రతిధ్వనించటంతో హితోచనగా మాట్లాడుతున్న అమీనా గాభరాగా న్యాయస్థానం లోపలికి వెళ్లిపోయాడు. అతను ప్రవేశించే సమయానికి రామ్‌శాస్త్రికోసం సభలోని వారంతా లేచినుంచుని ఉన్నారు. ప్రధాన న్యాయమూర్తి ఆసీనుడయ్యేదాకా ఎవరూ కూర్చోలేదు.

ప్రధాన న్యాయమూర్తి కాలం వృధా చెయ్యకుండా వెంటనే కార్యక్రమం ప్రారంభించాడు. న్యాయస్థానం నాజర్ వేదికముందు నుంచుని విస్వాజీ మీద ప్రధాన న్యాయమూర్తి రామ్‌శాస్త్రి తీర్పు చదవటం మొదలు పెట్టాడు. దాని సారాంశం ఇది: ఒప్పెయిన్ సుబేదార్ విస్వాజీ వేఠ్ బిగార్ పద్ధతిని చట్టవిరుద్ధంగా అవలంబించినట్లు రుజువు అయినందువల్ల ఆయనకి పదివేల రూపాయలు జుల్మానా విధించటం జరుగుతుంది. దానిలో కొంత భాగం విస్వాజీ బలవంతంగా బానిసత్వం విధించిన రయితు కుటుంబాలకి ఇవ్వటం జరుగుతుంది.

న్యాయస్థానంలో ప్రేక్షకుల ఆశ్చర్యానికి అంతలేదు. విస్వాజీ అంతవాడికి అందరూ ఒకప్పుడు చేసిన నేరం చేసినందుకు ఇంత పెద్ద శిక్ష విధించటమా! ఇక దీనిని గురించి చర్చించి కూడా ప్రయోజనం లేదన్నట్లు కొందరు నిశ్శబ్దంగా లేచి సభని వదిలి వెళ్లటానికి ఉద్యుక్తులయ్యారు. ఇంతలో నాజర్ ఇలా అరిచాడు:

"శిలేదార్ చంపాజీ! బానిస యువతి శ్యామా! ముందుకి రావాలి!" ఈసారి నేరస్థులు సాధారణ వ్యక్తులు కాబట్టి నాజర్ కంఠస్వరం దృఢంగా వుంది. న్యాయస్థాన మందిరంలో అతని మాటలు మారుమ్రోగిపోయాయి.

న్యాయస్థానం ఉత్తరువు ప్రకారం ఒక యువ



కుడూ, ఒక యువతీ వేదికముందు వచ్చి నుంచున్నారు. న్యాయస్థానంలోని ప్రేక్షకులు కొందరికి వీరు అపరిచితులుకారు. చంపాజీ శ్యామాని గుర్రం మీద ఎక్కించుకుని వెళ్లిపోవటం వారు కళ్లారా చూసిన వారే. ఉండబట్టలేక తమకి తెలిసినదంతా పక్కనే ఉన్నవారికి ఆ ఉదంతం గుసగుసలతో చెప్పటం ప్రారంభించారు. ఈ అలజడి వెళ్లిపోతున్న వారి కుతూహలాన్ని రేకెత్తించింది. ఇదేదో రసవత్తరమయిన సంఘటనకి సంబంధించిన తీర్పు అయి ఉంటుందని ఆగిపోయి ఆసక్తితో వినటానికి సిద్ధం అయ్యారు.

(సశేషం)


నూతనతార చిత్రానికి — పరిచయం
నిరాడంబరంగా ఉండటం అంటే ఈ నటికి చాలా ఇష్టం
చిన్నవయస్సులోనే పైకి వచ్చింది ఇప్పుడు 18 సంవత్సరాలు (10 ఏళ్ళక్రిందట - తనకు 20 ఏళ్ళే - అని చెప్పినట్టు గుర్తు)
భర్త అంటే ఈ నటికి చాలా ఇది
హోమ్లీగా ఉంటుంది(ట)
Pulicherla

'మనిషి లేకుండా జంతువులు జీవించగలవు కానీ జంతువులు లేకుండా మనిషి జీవించగలడా...?'

(ఇంతకుముందు 'వినిపించని మూగవేదన' ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించి కొని జంతువులకు జరుగుతున్న అన్యాయాల్ని వివరించటం జరిగింది. ఇటీవల శ్రీ శ్రీకృష్ణ కూడా తమ 'న్యూఢిల్లీ లేఖలో' నోరులేని మూగజీవుల పట్ల జరుగుతున్న నిర్దాక్షిణ్యమైన రీతులను వివరించారు.) —సం॥

ఇటీవల 'యానిమల్ వెల్ ఫేర్ బోర్డ్' వార జంతు సంక్షేమ వారాన్ని జరిపారు. ఆఖరిరోజున ఆసంస్థ అధ్యక్షులు శ్రీమతి రుక్మిణిదేవి అరండేల్ పత్రికాగోష్ఠి నొకదాన్ని ఏర్పాటు చేశారు. ఆవె విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ జంతువుల పట్ల ప్రేమాదరాలను పెంపొందించేందుకు ఈ సంస చేస్తున్న కృషిని వివరించారు. నేటి సమాజంలో జంతువుల పట్ల కరుణాదరాలుకరువై పోతున్నాయని వాటిని పునరుద్దీపింపజేయటానికి ఈసంస్థ పార్లమెంటరీ శాసనం ద్వారా ఉత్పన్నమైనది. ఇలా రూపొందింప బడిన సంస్థ ప్రపంచంలో యిదొక్కటే.

జంతు సంక్షేమం అన్నది జన సంక్షేమంతో విడదీయ రానిదిగా ముడివడి ఉంది. జంతువుబాధ పడితే మానవుడు కూడా తప్పనిసరిగా బాధకు గురి అవుతాడు. అసలు ఈజంతు సంక్షేమం అన్న దాన్ని 1754 లోనే రిచర్డ్ మార్టిన్ ప్రారంభించాడు. ఆయన జంతువులని, అసహాయమైన యితర జీవులని ఆదరించి ఆదుకున్నాడు. జంతువుల సంక్షేమార్థం అతను పోరాటాన్ని సాగించి దాన్ని బ్రిటిష్ పార్లమెంట్‌కు కూడా తీసి కెళ్లాడు. ఆయనే రాయల్ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు యానిమల్స్ (ఆర్. ఎస్. పి. సి. ఏ.) స్థాపకుడు. అతనికి నాలుగో జార్జి తమాషాగా హ్యూమేనిటీ మార్టిన్ అన్న పేరు పెట్టాడు. రాజుగారి అనుమతి లభించింది కనకనే దానికి 'రాయల్' అన్నపదం చేర్చ బడింది.

భారత దేశంలో హైందవ ధర్మశాస్త్రరీత్యా జంతుహింస నిషిద్ధం, పాపం అయినా మనవాళ్ళు యితర దేశీయులలా జీవకారుణ్యం ప్రదర్శించక జీవహింస పట్ల ఉత్సాహాన్ని చూపటం విచారకరం.

ముఖ్యంగా జంతువులన్నిటిలోనూ శ్రేష్ఠమైనది ఆవు కాబట్టి అనాదిగా గోహత్య హిందూదేశంలో నిషిద్ధంగా పరిగణింప బడుతూవుంది. అది నేడు రాజకీయ సమస్యగా పరిణమించి దేశంలో యింత విషమ పరిస్థితులకు, కల్లోలానికి దారి తీయటం దురదృష్టకరమైన విషయం. "నావరకు నేను ఏజంతువుని హింసించడమన్నా విముఖతను ప్రదర్శిస్తాను" అన్నారు శ్రీమతి రుక్మిణిదేవి అరండేల్ గోవధ గురించి ఓవిలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ. "ఆవు మనకు పాలిస్తుంది. మనిషికి అది ఎలాంటి అపకారం, నష్టం కలిగించదు. పెద్దదైన తర్వాత ఏజంతువూ పాలమీద ఆధారపడి జీవించదు. ఒక్కమనిషికే పుట్టింది మొదలుకొని గిట్టేంతవరకూ పాల అవసరం ఉంది. ముసలివారికి, రోగులకు ప్రాణదానం చేసేవిపాలు. అలాంటి పాలను మానవునికి అందించే జీవిని వధించటమేనా మనం వాటి ఎడల కనపరిచే కృతజ్ఞత? కొందరు ఆహార కొరతను దీనితో ముడిపెట్టడం ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది! బ్రతికివుండి పాల రూపంలో అందించినంత ఆహారాన్ని విగతజీవి సమకూర్చ గలదా?" అని కూడా ఆవె అన్నారు.

మనదేశంలోని కొన్ని రాష్ట్రాలలో గోవధనిషేధింప బడింది. కానీ ఆ ప్రాంతంతాలనుంచి నిషేధం లేని రాష్ట్రాలకు వాటిని తీసుకుపోయి వధించటం జరుగు తున్నది. ఉదాహరణకు: రాజస్థాన్‌లో ఈ నిషేధం ఉంది. కానీ అక్కడ్నుంచి వందలమైళ్ళ దూరంలో ఉన్న కలకత్తాకు ఈ జంతువులను నడిపించుకుని తీసికెళ్తారు. దారిలో రాళ్లలో కొండల మీదుగా అవి చేసే ప్రయాణంలో ఎన్నో జంతువులు కాళ్ళు విరిగి, నీళ్ళు, ఆహారం లేక అలమటించి ప్రాణాలు విడుస్తాయి. మిగిలినవి గమ్యం చేరింతర్వాత కసాయి శాలలలో కత్తులకు ఎర అవుతాయి. దేశవ్యాప్తంగా ఈ నిషేధాన్ని అమలు జరపటమే కాకుండా వాటిని నిషేధంలేని ప్రాంతాలకు తరలించడాన్ని కూడా అరికట్టాలి.

పెద్దపెద్ద పట్నాల్లో తప్పని సరి అయిన, వీధి కుక్కలను రూపు మాపటం గురించి ఆయా నగర పాలకసంఘాలకు వాటిని హింసించకుండా చంపే మార్గాలను తాము సూచించామని కూడా ఆమె అన్నారు. జంతు హింస తప్పనిసరైనపుడు వాటికి బాధ తెలీకుండా చంపటం కొంతనయం. కానీ యిప్పుడు నగర పాలక సంఘాలు వీధి కుక్కలను రూపు మాపటానికి అనుసరిస్తున్నపద్ధతులు దారుణంగా ఉన్నాయి. ఆపద్ధతుల వల్ల ఆ జంతువులు కొన్ని గంటలు విపరీతమైన వేదనతో అలమటించి చివరకు ప్రాణాలు విడుస్తాయి. ఇలాంటి హింసా కాండను వూహించుకుంటేనే సహృదయుల గుండెలు తరుక్కుపోతాయి.

మాంసాహారాన్ని భుజించేవారు అది తమ 'డైనింగ్ టేబిల్' మీదకు వచ్చేముందు ఆజంతువు పడిన బాధ, అనుభవించిన వేదనలను ఒక్కసారి వూహించుకుంటే వారిలో చాలామందిమాంసాహారం పట్ల విముఖత చూపుతారని శ్రీమతి రుక్మిణీ అరండేల్ అన్నారు. 'నామట్టుకు నేను పూర్తి శాకాహారిని. అలాంటి వారిని నేను అభినందిస్తాను' అన్నారావె.

ఇక సర్కస్‌లను గురించి: వాటిని చూసి అభినందిస్తాం, ఆనందిస్తాం, కానీ వాటివెనక ఎంతహింసాకాండ ఉందో మనలో చాలా మందికి తెలీదు. తెలిస్తే, సర్కస్‌లను చూచి ఆనందించం, పైగా సర్కస్‌కి వెళ్లడానికి ఉత్సాహాన్ని ప్రదర్శించం. జంతువుల్ని వాటివాటి నివాస స్థలాలనుంచి హింసించి తీసుకు వచ్చి శిక్షణ సమయంలోవాటిని మరింతగా బాధపెట్టి మనకి ఆనందాన్నిచ్చే ప్రదర్శనలను నేర్పుతారు. శిక్షణ సమయంలో వాటి యడల శిక్షకులు ప్రదర్శించే కాఠిన్యత, పెట్టే హింస ఒక్కసారి చూస్తే అవి మనకానందాన్ని ప్రసాదించే ముందు ఎలాంటి చిత్ర హింసలకు గురై మన ముందుకు వచ్చి ప్రదర్శనలను యిస్తున్నాయో అర్థమవుతుంది.

'దాదాపు మతాలన్నీ జీవహింస చేయరాదనే బోధిస్తాయి. మహమ్మదీయ మత ప్రవక్త అయిన మహమ్మద్ కూడా జంతువులపట్ల ఆదరణ, ప్రేమ, కరుణ ప్రదర్శించాడని కొన్ని వందల కథలు నిరూపిస్తున్నాయి' అని శ్రీమతి రుక్మిణిదేవి అరండేల్ అన్నారు.

జంతుసంక్షేమార్థం నెలకొల్పబడిన ఈ సంస్థ దేశంలోని జీవ కారుణ్య సంఘాలకు, బ్లూక్రాస్ ఆఫ్ ఇండియా మొదలైన గుర్తించబడినసంస్థలన్నిటికీ ప్రభుత్వం యిచ్చిన గ్రాంట్‌లో నుంచి కొంత భాగం యిస్తుంది. నోరు లేని మూగ జీవాలు ఎక్కడ బాధలో ఉన్నాయని తెలిసినా ఆర్. ఎస్. పి. సి. ఏ. వారు సంస్థకి బహూకరించిన మొబైల్ క్లినిక్‌లో ఆప్రదేశానికి తక్షణం వెళ్లి ఈసంస్థ డాక్టర్ ఆదుకుంటారు. బీదా సాదా తమ పశువులను పశువుల ఆస్పత్రికి తీసుకుపోలేరు. వారికి సమయం కూడా అందుకు సరిపోక నిర్లక్ష్యం చేస్తారు. అలాంటి జంతువుల కన్నిటికీ బోర్డ్ వెటర్నరీ డాక్టర్ మొబైల్ క్లినిక్‌లో వెళ్లి ఉచితంగా చికిత్స చేస్తారు. నిర్ణీత వేళల్లో మద్రాసులోని గాంధినగర్‌లో ఉన్న బోర్డ్‌కార్యాలయంలో ఉంటూ అక్కడికి తీసుకు వచ్చిన జంతువులకు చికిత్స చేస్తుంటారు. జంతుసంక్షేమ నిమిత్తం బహు ముఖంగా ఈ సంస్థ చేస్తున్న కృషి అభినందించగినది.

జంతువులపట్ల జరుగుతున్న అన్యాయాలను, నిర్దాక్షిణ్యమైన విధానాలను నలుగురికీ తెలిపేందుకు ఈసంస్థ 'యానిమల్ సిటిజన్' అనే త్రైమాసపత్రిక నొకదాన్ని వెలువరిస్తున్నది. ఈ పత్రిక జంతువుల యడల కారుణ్యాన్ని ప్రజలలో పెంపొందించడానికి, వాటికి మానవ సమాజం చేస్తున్న అన్యాయాన్ని అరికట్టానికి బొమ్మలతో, చక్కని వ్యాసాలు, కథలు, కవితలు, ప్రచురించి జంతుసంక్షేమానికి దోహదం కల్పిస్తున్నది.

—మాధవ్



మొగాళ్ళంటే ఎందుకలా క్కల్గిందో, ఎలాక్కల్గిందో కాని చాలా చవక అభిప్రాయం ఏర్పడిపోయింది స్వర్ణకి. ఆ అభిప్రాయం రాను రాను రైల్వే యాక్సిడెంట్లలా బలపడిపోయింది గాని తగ్గలేదు. ఇటీవల తనని పెళ్ళాడేస్తానంటూ వచ్చే మొగాళ్ళని చూసింతర్వాత ఆఅభిప్రాయం అలా వ్రేళ్ళు పాతుకుపోయింది. హఠాత్తుగా సంవత్సరం క్రితం తండ్రి చనిపోవడంతో కొన్ని లక్షల రూపాయల ఆస్థికి అధికారిణి అయిపోయిందామె.తల్లి చిన్నప్పుడే లేకుండాపోయింది. ఇక ఆ వూరంత మేడలో తనూ, బామ్మా, వంటవాడూ, మేడమీద వో మూలగదిలో వుంటున్న సారధి అనే కుర్రాడూ తప్పితే మరో పురుగ్గూడా లేదు. (ఎంచేతంటే మేడంతా మలేరియా డిపార్టుమెంటు వాళ్ళు డి. డి. టి. కొట్టేశారు.) ఈ సంవత్సరమే బి. ఏ. కంప్లీటుచేసి, ఆ టెక్స్టు పుస్తకాలు విసిరి అవతల పారేసి, వో రోజు వో కుర్చీలో, వో ఫోజులో కూచొని తరువాతేంజేయాలా అని ఆలోచిస్తున్న స్వర్ణకి వాళ్ళ బామ్మ సలహా ఇచ్చింది మారేజ్జేసుకోమని. పైగా స్వర్ణకి మారేజయితే చూడాలని తనకెంతో ఇదిగా వుందని చాలా ఇదిగా చెప్పింది. సరేనంది స్వర్ణ బామ్మ మీద దయ తలచి...... అక్కడితో కథ మొదలయింది, బామ్మ తనకు తెలిసిన అనేక మందికి టెలిగ్రాముల్లాంటి ఉత్తరాలు వ్రాసి పారేసింది. మా స్వర్ణన్జేసుకోడానికి ఫారిన్ పోయిన ఇండియా కుర్రాళ్ళుగాని, ఇండియాలోనేవున్న ఫారినర్ లాంటి కుర్రాళ్ళుగానీ తమ భూతద్దంలో కనబడితే ఇక్కడికి డైరెక్టు చేయవలసిందంటూ. అలా వ్రాసిన రెండో రోజున ప్రొద్దున్నే తొమ్మిది గంటలకల్లా వో టాక్సీని సరాసరి ఆ మేడ మెట్ల కానేట్లు ఆపించి అందులోంచి దిగాడో పెద్ద మనిషి. అతని వెనుకాలే వో ఫారినర్ లాంటి ఆంధ్రదేశపు తెలుగు చిన్నాడొహతను దిగాడు. వాళ్ళని చూడగానే బామ్మ పరుగెత్తు కొచ్చింది.

"ఏరా! రాజీ! బావున్నావా?..... ఈ చిరంజీవెవరు?" అంది బామ్మ ముచ్చటపడిపోతూ.

"హరినీ!..... వీడినే మర్చిపోయావుటే! విస్సిగాడే!....... మన బెజవాడ రాధమ్మ కొడుకు......"

"నా తెలివి ప్రొద్దుగూకనూ! విస్సిగాడా..... చాలా ఎదిగి పోయాడుస్మీ!" అంది నోరు తెరచి బజార్లో వస్తువుల ధరలను గుర్తుతెచ్చుకొంటూ!

"పెడనానా! వ్వాట్ షి ఈస్ టెల్లింగ్!"అన్నాడా ఫారిన్ చిన్నాడు పెద్దమనిషితో!

బామ్మ ఆ చిన్నాడిమాటలు, ఎలక్షన్లో వాగ్దానాల్లా అర్థంకాక తెల్లబోయింది.

"మరేంలేదు బామ్మా! వీడూ రెణ్ణెల్ల నుంచీ ఫారిన్‌లో వుండిపోడం మూలాన తెలుగు మర్చిపోయాడు. అంచేత గుర్తొచ్చింతవరకూ తెలుగూ, మిగతాదంతా ఇంగ్లీషూ రెండూ కలిపి ఇంగ్లీషులా మాట్లాడుతూంటాడు.!"

ఆ తరువాత వాళ్ళిద్దరినీ వో గదిలోకి సర్ది స్వర్ణ దగ్గరకు పోయి "నిన్జూడ్డానికి ఫారిన్ చిన్నాడొచ్చాడంది" బామ్మ.

"అయితే ఆ చిన్నాడితో నేను మాట్లాడాలి!" అంది స్వర్ణ.

"హవ్వ!..,..." అని నోరు నొక్కుకోబోయి బుగ్గలు అదివరకే లోపలకు నొక్కుబోయి వుండటం చేత వూరుకొంది.

ఆ సాయంత్రం ఫారిన్ చిన్నాడు వో పెద్దహాల్లో గోడలకున్న తైలవర్ణ చిత్రాలు చూస్తూంటే చప్పుడు గాకుండా లోపలికొచ్చి "హల్లో!" అంది స్వర్ణ.

"హలో! ఇహిహి........" అన్నాడతను.

"థాంక్ యువెరీ మచ్" అంది [illegible] [illegible].

"థాంక్యూ......... థాంక్యూ" అంటూ కూర్చున్నాడు అతను.........

"మీరు ఫారిన్‌లో ఏం చేస్తున్నారు?" అడిగింది స్వర్ణ.

"పెదనాన్నా! వాట్ షి ఈజ్ ఆస్కింగ్?" అన్నాడు ఫారిన్ చిన్నాడు పెదనాన్నతో.

"హిహి..... వీడూ తెలుగు మర్చిపోయాడండీ!.. అంతా ఇంగ్లీషే!" అన్నాడు పెదనాన్న స్వర్ణతో.

"అరెపాపం! అదేంజబ్బు..... మనలో చాలా మంది కుంది ఈ వ్యాధి..... ఆంధ్రదేశం దాటి వో వారం రోజులు బయట తిరిగొస్తే చాలు..... తెలుగంటే ఏవిటనిః...... హిందీలో అడుగుతారు. మా కజిన్ పాప తెల్సుకదా మీకు..... ఢిల్లీలో వుంటుంది....... వాళ్ళమ్మాయికి తెలుగు రాదని స్టైలుగా ఉత్తరం వ్రాశింది. ఉండేది తెలుగు పీపుల్ మధ్య........ పైగా తెలుగురాదట....... బుగ్గలు పిండితేసరి గట్టిగా....... 'అమ్మా' అని అరుస్తుంది గాని "మదర్" అని అరవదుగా......"

పెద్ద మనిషి చిన్నబోయాడు. కాసేపటికి మళ్ళీ పెద్దబోయి ఫారిన్ చిన్నాడికి ఇంగ్లీషు ట్రాన్సు లేషన్ మొదలెట్టాడు......... "షి ఈజ్ ఆస్కింగ్ వై యూఆర్ ఇన్ ఫారిన్..........."

"ఛీ తప్పు పెదనాన్నా! "వాట్ ఆర్ యూ డూయింగ్ ఇన్ ఫారిన్?" అని ఆవిడ అర్థం!" అనేసి తప్పు తెలిసికొని నాలిక తెగేట్లు కరుచుకొన్నాడు.

ఫారిన్ చిన్నాడు తెలుగు మాట్లాడ్డం చూసి స్వర్ణ ముందు తెల్లబోయి, తర్వాత అందుకు కోపముతో ఎర్రబోయింది.

ఫారిన్ చిన్నాడు, వెలగకుండానే ఆరిపోయిన చిచ్చుబుడ్డిలా, డివాల్యూ అయిన రూపాయిలా, మునిసిపల్ ఎలక్షన్‌లో డిపాజిట్టు దక్కని అభ్యర్థిలా అయిపోయి, అధిక వర్షంలా పట్టేసిన చెమటలు తుడుచుకొంటూ మెల్లగా లేచి నుంచొని వెనక్కి నడిచాడు......... అతగాడు ఎందుకు వెనక్కి తగ్గాడో అర్థంగాకపోయినా పెద్దమనిషి తనూ లేచి నిలబడి, వోడిపోయిన కాండేటు తరపు మనిషిలా బయటకు జారుకొన్నాడు. ఇద్దరూ గేటువరకూ మెల్లగా నడచి అక్కడనుంచి రన్నింగ్‌రేసు మొదలెట్టేశారు.

ఇలాటివి మరో నాలుగయిదు సంఘటనలు జరిగాకే స్వర్ణ ఆ పై అభిప్రాయాని కొచ్చింది. కాని అలా అని ఆ అభిప్రాయంతో ప్రతి మగాడ్నీ చవగ్గా చూస్తే, విలువగల కొంతమంది వూరుకోరు. అంచేతే సారథి వూరుక్కోలేదు. పోనీ వూరుకోనోడు వూరుకోనట్లుండలేదు. ఎదురు తిరిగి "మగాళ్లకంటే అలాటివాళ్ళు ఆడాళ్ళలోనే ఎక్కువ. కావాలంటే కమిటీవేసి ఎంక్వయిరీ చేసుకో"మన్నాడు. దాంతో స్వర్ణకి సారథిమీద బహు కోపం వచ్చేసింది. 'ఐసీ' అంది ముక్కు పుటాలెగరేస్తూ.

"యేస్! యూకేన్‌సీ!" అన్నాడు సారథి.... అసలు అదివరకే ఆవిడకి సారథిమీద బోలెడు కోపం చాకలి పద్దులా బకాయిపడి వుంది. ఎంచేతంటే.... సరిగ్గా ఆడాళ్ళందరూ ఏ విషయంలో మురిసిపోతారో....... ఆ విషయంలో ఆమె పట్ల చాలా ప్రోత్సాహంగా ప్రవర్తించే వాడు. ఆమె కాలేజీల్లో చదివే రోజుల్లో ఆమెని ఒకో కుర్రాడూ, ఒకో అందమయిన పేరెట్టుగొని, ఆమె అందాన్ని పిల్చుకొంటూ, మెచ్చుగొంటూండేవాళ్ళు. రోజుకు రెండు రీముల కాగితాల లవ్ లెటర్లొచ్చే వామెకి. అయితే ఇవాళ్టివరకూ ఆమె ఒక్కటీ విప్పి చూడలేదు. వంటవాడు వాటినన్నిటినీ చక్కని సైజులో కత్తిరించి బీడీలు వెలిగించుకోడాని కుపయోగించుకొనేవాడు. ఒకో లెటర్లో కవిత్వం మరీ బావుంటే, దానికి ప్రమోషనిచ్చి...... స్టౌ వెలిగించడానికి ఉపయోగించేవాడు. అంచేత స్వర్ణకి తనున్న దానికంటే ఎన్నోరెట్లు ఎక్కువ అందగత్తెనని అనుకొనేది. తనలా అనుకోడవే గాకుండా మిగతా వాళ్ళని కూడా అనుకోమనేది....... అక్కడే సారథి ఆమె కోపానికి జాలిలేకుండా, గురి తప్పకుండా, ఎర అయిపోయాడు. అసలు సారథి ఆమె కేమీకాడు. ఆ మాటకొస్తే అత నసలు ఎవరికీ ఏమీకాడు. ఎంచేతంటే అతనికొవలసిన వాళ్లెవ్వరూలేరు. సారథి తండ్రీ, స్వర్ణ తండ్రీ ఇద్దరూ సూరయ్యబళ్లో ఒకటోక్లాసునుంచీ స్నేహితులు. వాళ్ళ పరిచయం చిన్న 'మాట్లాట'తో ప్రారంభమయింది. మాట్లాట అంటే కొట్లాటకు ముందు స్టేజి అన్నమాట. ఆ తరువాత అది కొట్లాటవరకూ రాకుండానే ఇద్దరూ ఎలక్షనుకోసం ఒకపార్టీలో గ్రూపుల్లా కలిసిపోయారు. ఆ కలవడంలో ఎంత స్నేహమయిపోయిందంటే మానస సరోవరంనుంచి హంసను పార్శిల్‌లో తెప్పించినా, అది విడదీయలేనంతటి నీళ్ళపాల లాంటి స్నేహమయిపోయింది. సారథి తండ్రి బీదవాడు. స్వర్ణతండ్రి గొప్పవాడు..... ఇద్దరూ పెద్దాళ్ళయినా అలాగే వుండిపోయారు. సారథికి చిన్నప్పుడే తల్లి ఆ వూళ్ళో ధాన్యంలా కరువయి పోయింది. ఆ తరువాత అతని తండ్రి సారథిని పెద్దాడ్నిచేసి వో రోజు రేషన్‌కోసం క్యూలో జొరబడ్డ మనిషిలా భగవంతుని దగ్గరకు వెళ్ళిపోయాడు. మళ్ళీ తిరిగి రాలేదు. అంత హఠాత్తుగా చనిపోవడానికి ఆయనేం రైలుబండిలో మొదటి పెట్టెలో ఎక్కలేదు. ఎప్పట్నుంచో ఉన్న జబ్బే! తిరగబెట్టేటప్పటికి తట్టుకోలేక అప్పుడే యాక్సిడెంటయిన రైలు ప్రయాణీకునిలా 'కార్' మని అరచి డాక్టరొచ్చేలోగానే చచ్చిపోయాడు. కాని చనిపోయే ముందు సారథిని దగ్గరకు పిల్చి "ఒరేయ్ చిట్టీ! నేన్నీకోసం ఏమీ వుంచలేదు..... నీ డిగ్రీయే నీకు ఆధారం! ఏవయినా సహాయం కావాలంటే బందర్లో నా ఫ్రెండు సిమ్మావతారం వున్నాడు. వాడి దగ్గరకు పో" అని జెప్పాడు. ఎక్కడా ఉద్యోగం దొరక్క విసుగెత్తి సారథి సిమ్మావతారం గార్దగ్గరకు చేరుకొని తండ్రిపోయిం సంగజ్జెప్పి .... తనకుద్యోగం వేయించే సంగతేవిటో చెప్పమన్నాడు. పేరుకి సిమ్మావతారమేగాని నిజానికి గంగి గోవులాంటి సాధువాయన. కష్టాల్లో వున్న ప్రతివాడినీ చూసి వూరికే ఇదయిపోతూండే వాడు. బోలెడు మంది పేర్లున్న వాళ్ళకి తనపేరు తెలియనీకుండా తృణమో, పణమో, కిలోగ్రామో సహాయం చేశేడు. స్నేహితుడి కొడుగ్గదా అని సారథి మీద మరీ జాలి పడిపోయాడాయన. తను పడడమే గాకుండా కూతురు స్వర్ణని పిలిచి "ఆ కుర్రాడు నా క్లోజు ఫ్రెండ్ కొడుకు. నీ కళ్ళల్లో కాటుకలాగా, కష్టాల్లో పేరుకుపోయి వున్నాడు, నువ్వు కూడా జాలి పడమన్నాడు" సరేనంది స్వర్ణ. ఫలితంగా ఆ కుర్రాడు వాళ్ళింట్లోనే మేడమీద వో మూల గదిలో వుండి, వాళ్ళ తిండిలోనే వో పిడికెడు తిని, వాళ్ళ కొన్న బట్టల్లోనే తనూ వో గజం కట్టుకొంటున్నాడు. అయితే అతగాడికి ఉద్యోగం వేయించకుండా తన స్వంత పనులమీద తిప్పుతూండేవాడు సిమ్మావతారం. సంవత్సరం క్రితం ఆయన చనిపోయిన దగ్గర్నుంచీ తిరిగి తనే ఉద్యోగం కోసం ఇవాల్టి వరకూ సికిందరాబాదులో అద్దె ఇల్లుకోసం వెదికినట్లు వెదుకుతూనే వున్నాడు. కాని ఆదివారాల్లో సిటీ బస్సుల్లా ఒక్క ఉద్యోగమూ దొరకలేదు.

అతనెక్కువగా స్వర్ణతో మాట్లాడేవాడు కాదు. అంచేతే స్వర్ణ కతనంటే ఎక్కువ కోపం. ఆమె గర్వం చూస్తే అతనిక్కోపం. ఎప్పుడయినా ఏది అయినా ఇంటర్వ్యూకి పోవాలంటే డబ్బులు బామ్మ నడిగేవాడు కాని స్వర్ణ నడిగేవాడు కాదు. అంచేత ఇదీ అతన్మీద కోపాలలిస్టులో వో ఐటెమ్‌గా చేర్చుకొంది స్వర్ణ. ఆ రోజు బెజవాడలో వో ఇంటర్వ్యూ వుంది. ప్రొద్దున్న కాఫీ తాగుతున్నప్పుడు బామ్మతో ఆ సంగజ్జెప్పాడు సారథి. బామ్మ మామూలుగానే ఆ సంగతి స్వర్ణ చెవినేసి వో ఇరవయి రూపాయిలిమ్మంది. కాని స్వర్ణ ఈసారి మొండికేశింది. "నన్నడగమన్జెప్పు! నన్నడుగుతాడేం?" అంది. ఆ మాటలు తనే స్వయంగా విన్నాడు సారథి. ఆమె నడగడానికి అతని అభిమానం కిరసనాయిలు క్యూలా పొడుచుకొచ్చింది.

"పోతే పోనీ ఇంటర్వ్యూ. రాపోతే రాపోనీ ఉద్యోగం" అనుకొన్నాడు. ఎక్కడికీ పోకుండా తన గదిలోనే సిగిరెట్టు వెలిగించి ఆలోచిస్తూ కూర్చున్నాడు. వో అరగంట తరువాత దగ్గరకు వేసివున్న తలుపులు ధబేల్‌మని తెరచుకోవడం చూచి ఉలిక్కిపడ్డాడు.

స్వర్ణ వచ్చింది.

ఎక్కడికయినా వెళ్ళబోతుందేమో! అందంగా అలంకరించుకొంది. సారథి ఆమెవంక వో క్షణం చూసి 'గుడ్‌మాణింగ్!' అన్నాడు తల వంచేసుకొని. అయితే ఆమె అతనిమీద పెద్ద ఆఫీసరులా తిరిగి విష్ చేయలేదు. "నేను మా ఫ్రెండ్ ఇంటికి వెళ్తున్నాను. సాయంత్రంవరకూ ఇంటికిరాను. ఏమయినా పనివుందా?" అంది.

"థాంక్యూ! ఏమీలేదు! మీరు వెళ్ళిరావచ్చు!"

ఆమె ముఖంలో కోపం, ఉక్రోషం రెండూ దెబ్బలాడుకొన్నాయి. నే నెక్కువంటే నేనెక్కువని. కాటుక రెప్పలు క్రిందకీ, పైకీ రెపరెప కొట్టుకొన్నాయి. లిప్‌స్టిక్ పెదిమలు వో అందమయిన వూళ్ళో భూకంపం వచ్చినట్లు అదిరినయి.

"అట్లాయితే మరి......." అని ఇంకేదో అనబోయి వాక్యం బ్రేకు పడినట్లు ఆగిపోయింది.

"మీ మారేజి విషయం ఎంత వరకూవచ్చింది? ఇంతవరకూ వచ్చిన వాళ్ళల్లో ఎవరూ నచ్చలేదా?" అడిగాడతను.

"ఇడియట్స్...... ఒక్కడికీ మేనర్స్ లేవు...... పైగా నేనంటే ఎవడికీ ఇంట్రెస్ట్‌లేదు..... అంతా నా ప్రాపర్టీ గురించే..... ఆ ప్రస్తావన లేకుండా మాట్లాడిన వాడొక్కడుకూడా లేడు..... డబ్బంటే పడి చచ్చిపోయేట్లున్నారీ మగాళ్ళు......" సారథి

తూకే చూస్తూ వ్యంగ్యంగా అందామె.

కాఫీ హోటల్లో రెండోసారి పొయ్యి మీద పెట్టిన డికాషన్‌లా ఉడికిపోయాడు సారథి. "అక్కడే మీరు చాలా పొరబాటు పడుతున్నారు. నిమ్మడి కాయలు తీస్‌లా మీరు అనవసరంగా భుజాలు తడుముకొంటున్నారేమో...... ఎందు కంటే.........."

"వాకు టయిమయింది!" అందామె విసుగ్గా వాచీ చూసుకొంటూ.

"వెళ్ళిరండి!" అన్నాడతను.

కాని ఆమె వెళ్ళలేదు. వో నిముషమాగి "మీరు ఏదో ఇంటర్వ్యూకి వెళ్ళాలను కొంటా"నంది.

"అవును. కాని వెళ్ళ దలచుకోలేదు."

"ఎందుకవో అడగొచ్చా?"

"క్షమించండి. స్వవిషయం!"

"ఓహో!" అందామె అతని స్వవిషయం అటూ వోటుందని తనిప్పుడే గుర్తించినట్లు.

"ఒకవేళ డబ్బులేక మానేశారేమో అను కొన్నాను!"

ఉక్కిరి బిక్కి రయ్యాడతను.

"అయితే అవ్వచ్చు!" పెళ్ళయి రెండ్రోజులయి పోయిన అమ్మాయిలా గడుసుగా జవాబిచ్చాడతను.

"దాన్ని గురించి మానెయ్యడ మెందుకూ?...... అప్పడగొచ్చు కదా?"

"చెప్పానుగదా! స్వవిషయం!"

"హు!" అని కోపంగా అక్కడి మంచి విసవిసా వెళ్ళిపోయిందామె.

తనని కూడా అందరిలా జమకట్టి మాట్లాడు తాను కొంది పాపం! అనుకొన్నాడు సారథి ఇంకో

వెచ్చని కన్నీరు

సిగరెట్టు వెలిగించుకొని కుర్చీలో కూర్చుంటుండ గానే స్వర్ణ స్నేహితురాలు భారతి అక్కడకు వచ్చే సింది.

"నమస్తే!" అన్నాడు సారథి.

"నమస్తే! స్వర్ణ ఇక్కడలేదా?" లేదని తెలు స్తుండే అడిగింది.

"ఇప్పుడే వెళ్ళిపోయిందండీ! అయిదు నిమిషాలవు తోంది. బహుశా మీకోసమే అయ్యుండొచ్చు...."

"అవును..... వస్తుందో రాదోనని...... నేనే బయల్దేరేను......." ఆమె వెళ్ళలేదు. గదంతా కలియచూస్తోంది.

"కూర్చోండి!" అన్నాడతను కుర్చీ చూపిస్తూ. కూర్చుందామె.

కొద్ది క్షణాలు నిశ్శబ్దం.

"మీ రెప్పుడూ సీరియస్‌గా వుంటారెందుకూ!' మెల్లిన నవ్వేశాడతను. "బావుందండీ మీ ప్రశ్న. ఎప్పుడూ నవ్వుతూండటానికి నేను టూత్ పేస్టు కంపెనీ ఎడ్వర్‌టయిజ్‌మెంట్‌ననుకొన్నారా?"

"ఒహ్హో!........ నేననేదదికాదండీ!..... .. ఎప్పుడూ ఏదో విషయం ఆలోచిస్తున్నట్టు వుంటారు."

"......................." ఆధునిక పెళ్ళికొడు కులా తలవంచుకొన్నా డతను.

"సారీలెండి! చెప్పకూడందయితే..... బలవంతం లేదు!"

"ఉహు! అదేంకాదు." అని కాసేపాగాడతను "ఇన్నాళ్ళూ జరిగిన జీవితం గురించి ఆలోచిస్తూ ఉండేవాణ్ణి. ఇప్పుడు భవిష్యత్తు గురించి ఆలో చిస్తున్నాను."

"ఐసీ! భవిష్యత్తులో ఎంతదూరం వరకూ ప్రయాణం చేస్తుంటారు?......" చిలిపిగా అడిగిం దామె.

"వో!నో! ఊహాగానాలు చేయటంలేదు..... ఎప్పుడు ఈ ఇంట్లోంచి బయటపడి స్వతంత్రంగా బ్రతుకుదామా అని........." హఠాత్తుగా ఆగి పోయాడతను.

భారతి ఆశ్చర్యంగా అతని వంక చూస్తోంది.

"ప్లీస్! పొరపాటయింది...... ఈ మాటలేవీ స్వర్ణ దగ్గర అనకండి!" బ్రతిమాలుతున్నట్టు చూశాడతను.

రోడ్డుమీద ఆర్‌టిసీ బస్సు గుండె అదిరేట్టు రొద చేసుకొంటూ పోయింది. చుట్టు ప్రక్కల ఏ ఇంట్లోనయినా బ్లడ్ ప్రెజర్ పేషెంటుంటే తక్షణ చచ్చిపోతాడేమోతకి.

కొద్ది క్షణాలాగి అతనే అన్నాడు మళ్ళీ "మీకు నా గురించేమీ తెలిసుండదు..... నిజానికి ఈ ఇంటికీ నాకూ ఏవీ సంబంధం లేదు..... ఇప్పటికే స్వర్ణగారికి చాలా ఋణపడిపోయాను..... ప్రస్తుతం ఉద్యోగంకోసం ప్రయత్నిస్తున్నాను..."

"మీ కభ్యంతరం లేపోతే...... రేపోసారి మా యింటికి రండి! మా నాన్నగారి నడుగుదాము. ఆయనేమయినా ఉద్యోగం ఇప్పించగలరేమో!"

అనుకోకుండా లభించిన చేయూతకి కొద్దిగా తొంగారు పడ్డాడతను.

"మీకు శ్రమ ఇస్తున్నానేమో!"

"భలేవారే మీరు.....నిజంగానే శ్రమ ఇచ్చి నట్లు మాట్లాడేస్తున్నారు."

"క్షమించండి...... మీకు 'ఆఫర్' చెయ్య డానికి 'టీ' కూడా లేదు......"


"చాలా పెద్దనేరం చేస్తున్నారు పాపం!"

ఇద్దరూ నవ్వేశారు.

"రేపుదయం వస్తారు గదూ!" అంటూ లేచి నుంచుందామె.

"వో! తప్పక వస్తాను ......" అన్నాడు సారథి ఉత్సాహంగా.


ఈ సంఘటన జరిగిన రెండ్రోజుల తర్వాత సారథి డైనింగ్‌హాల్లో భోజనం చేస్తూంటే రుస రుసలాడుతూ, తెలుగు సినిమా విపరీకంటూ చూసిన ప్రేక్షకునిలా, కోపంగా వచ్చి అతని ప్రక్కన నిల బడింది స్వర్ణ. భారతికీ స్వర్ణకీ ప్రాణాలు ఇచ్చు కొనే స్నేహం లేకపోయినా, మనసులో మాట దాచుకోలేనంత స్నేహముంది. తనకీ సారథికీ జరిగిన సంభాషణ భారతి అంత క్రితంరోజే స్వర్ణ చెవి నేసింది. సారథి ఉద్యోగంకోసం తన తండ్రిని కలుసు కోడమూ..... ఆయన నాల్రోజులాగమన్జెప్పిన వైనమూ...... అంతా వివరంగా చెప్పింది. వాళ్ళ సంభాషణ భారతి ఉన్నదున్నట్లు చెప్పడం చేత, స్వర్ణకి అందులో కొన్ని చాలా అభ్యంతరకరంగా అనిపించింది. ముఖ్యంగా "క్షమించండి! మీకు ఆఫర్ చెయ్యడానికి 'టీ' కూడా లేదు." అని సారథి అనటం...... "చాలా పెద్దనేరం చేస్తున్నారు పాపం!' అని భారతి (తన స్నేహితురాలయినాసరే) అనడం..... తరువాత ఇద్దరూ నవ్వడం.... ఇటు



"మిగుల పరిశుభ్రమైన వంట ఇళ్లు తేలికగా రావటం నేను చూడగలను"

"ఆహా! అవును, లీకోకి కృతజ్ఞతలు-అది పొగరాని వంటచెరకు"


లీకో-స్వల్పమైన ధర. ఉపయోగించటం తేలిక. పొగలేని గృహసంబంధమైన వంటచెరకు, ఏ రకమైన వంట పాత్రకైనా తగినట్టిది.



లీకో

కాలాన్ని మరియు ధనాన్ని పొదుపు చేస్తుంది.

LECO నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్, లిమిటెడ్, నైవేలి-1.



హెడన్సా



మూల వ్యాధులకు.

ప్రతి చోట దొరుకును

క్లియరెన్సు అమ్మకం

నవీన, అందమైన డిజైనులలో, రంగులలో కాశ్మీర్ బ్యూటి ఆర్ట్ చీరలు, పెద్ద సైజు స్పెషల్ డిస్కౌంటు రు. 10/- రెండు రు. 19/- మూడు రు. 27/- నాలుగు రు. 35/- ఒకే పార్సిల్‌లో రెండు లేక ఎక్కువ చీరలు కొనువారికి బ్లౌజ్‌పీసు మరియు ఒకజత ఇయిర్ టాప్స్ ఉచితం. స్టాకు పరిమితం. ఆర్డరు వెంటనే పంపండి. అడ్రసు యింగ్లీషులో వ్రాయండి.



L. D. AHUJA & SONS (WAP)
Post Box No. 1346 Delhi-6,


తెల్ల మచ్చలకు ఉచిత వైద్యము

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము "Swetari" తెల్ల మచ్చలను కొద్ది రోజులలో తొలగించును. ప్రాంతీయ సంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్క పాకెట్ ఉచితంగా యివ్వబడును. వెంటనే వ్రాయండి.

Sri Krishna Chandra Vaidya
(A. P.) P. O. Katrisarai (Gaya)

35 ఎం. ఎం. హోమ్ సినీ ప్రొజెక్టర్

మీ యింటిలోనే సినిమా చూచి ఆనందించండి. మీరు కోరిన చిత్రమును మీ గదిలో తెరమీద టార్చి లేక ఎలెక్ట్రిసిటీ సహాయంతో చూడవచ్చును. సినిమాలోవలె పూర్తి సైజు చిత్రములు ఆట,నాట్యం చూడవచ్చును. స్లైడ్స్ కూడ ప్రదర్శింపవచ్చును. ధర: రు22—50.



వి.పి.చార్జి రు4—50; 20 అ॥ ఫిలిం [illegible] గజం2 [illegible] స్క్రీను [illegible] రు. 4

JAPAN AGENCIES (WAPT-27)
Beat No. 13. Aligarh.

వెచ్చని కన్నీరు

వంటి సంభాషణలు సాధారణంగా తెలుగుసినిమాల్లో ప్రేమికులనుకోడం ఆమెకి గుర్తు.

"అంత అభిమానం వున్నోళ్ళు..... నా స్నేహితు లారినెందుకు అడగాల్సొచ్చింది ఉద్యోగం?" తీవ్రంగా ఉందామె గొంతు.

తెల్లబోయి వెంటనే తేరుకొన్నాడతను.

"నే నడగలేదు....... ఆవిడే......."

"పిలిచి ఇస్తోందన్నమాట!........"

కోపంగా ఆమెవంక చూశాడు సారథి.

"మీరేం అడగదల్చుకొన్నారో నా కర్థం కావడం లేదు..........."

"ఉద్యోగం కావాలని నన్నే ఎందుకడగరాదూ?"

"పొరపాటు బడు తున్నారు..... నేనెవర్నీ అడగ లేదు".

"ఎందుకని?"

"నాకిష్టంలేదు .. ఒకళ్ళనడగడం......."

"మాయింట్లో వుండడం..... మాయింట్లోనే భోజనం చేయడం...... ఇవన్నీ ఇష్టమేనా?"

హఠాత్తుగా లేచినుంచున్నాడు సారథి.

"స్వర్ణా! మీరింకేమీ మాట్లాడవద్దు..... తప్పు యింది...... ఒప్పుకొంటున్నాను. మీరు నాకు చాలా సహాయం చేశారు..... ఎప్పటికయినా మీ ఋణం తీర్చుకొంటాను...... వస్తాను..... ఇవాళే మీనుంచి సెలవు తీసుకొంటాను......" కంచంలో చెయ్యి కడిగేసి వడివడిగా వెళ్ళిపోయాడతను.

స్వర్ణ ఆవేశం చల్లబడిపోయింది.

ఏమనాలో తెలియక అలాగే చూస్తూ నుంచుండి పోయింది.

మరో గంటలో రెండు పెట్టెలు, ఓ బెడ్డింగ్ రిక్షాలో సర్ది ఆమె గదిలోకి వచ్చాడతను.

"నేను వెళ్తున్నాను..... మీకు నావల్ల ఏమయినా కష్టం కలిగివుంటే క్షమించండి...... నమస్తే!"

ఆమెకి పిచ్చెక్కిపోయేట్టుంది. అతనెందుకిలా చేస్తున్నాడు. తను ఆవేశంలో ఏదో అంటే పట్టించుకోవాలా?....... ఇలా వెళ్ళిపోతే తను వద్దని బతిమాలుతుందను కొన్నాడేమో!...... తన కంఠంలో ప్రాణం వుండగా అలా జరుగదు.....

ఆమె ఏమీ మాట్లాడలేదు...... కనీసం అతని వంక చూడనూలేదు........

వెళ్ళిపోయాడు సారథి.

బామ్మగారు ఇదంతా చూస్తూనే వుంది..... కాని స్వర్ణంటే, ఆమె కోపమంటే, భయం ఆవిడకి. అంచేతే సారథి "వెళ్తున్నామ్మగారూ!" అన్నప్పుడు కూడా మౌనంగా కన్నీరు తుడుచుకొని వూరుకుండిపోయింది.

సారథి వెళ్ళిపోయిన దగ్గర్నుంచీ స్వర్ణ ఏదో గిల్టీగా ఫీలవుతోంది. ఆ పూటయితే అసలు భోజనమే చెయ్య బుద్ధికాలేదు. వంటవాడొచ్చి "భోజనం వడ్డించమంటారా?" అనడిగితే లోపలికి పోయి ఆ సెంజీతం తెచ్చి వాడిచేతిలో పెట్టి "గెటవుట్" అంది. వాడదిరిపోయి "పొరపాటయింది బాబోయ్. ఇంకెప్పుడూ అలా అడగనని" మొఖ్ఖం మంటే పరే పోయి పమ్మాసుకోమంది.

సాయంత్రం క్లబ్‌కి వెళ్ళబోతూంటే తలుపులు బార్లా తెరచివున్న సారథి గది బోసిగా కనిపించింది. రోజూ ఈ టయిముకి సారథి..... ఆ కిటికీముందు కుర్చీలో కూర్చొని..... ఏవో చిత్రాలు గీస్తూండే వాడు...... అనుకోకుండానే గదిలోకి నడిచిందామె.. గోడకి వేమూరా అతని ఫోటో ఒకటి మిగిలిపోయింది. ఆ ఫోటోవంకే చూసిందామె. అందమయిన మొఖం. విశాలమయిన నుదురు..... మరి కాసేపు చూడాలని పించిందికాని చూడలేదు.

సారథికావెళ్ళిపోయి రెండ్రోజులయింది. "ఎక్కడ వున్నాడో? ఏం చేస్తున్నాడో? పాపం దగ్గర డబ్బు కూడా ఎక్కువలేదు....." అనుకొంటూంది స్వర్ణ. హఠాత్తుగా ఆమెకో అనుమానం మొలచింది. "భారతిద్వారా ఉద్యోగం సంపాదించాడేమో....."

వెంటనే ఫలానా కారణం అని తెలియకుండానే 'ఈర్ష్య' అనే పదార్థం మొలకెత్తిందామెలో.

తనూ సారథిలో ఆ రోజు చాలా అనుచితంగా ప్రవర్తించినట్లనిపించిం దామెకి. ఎదుటి వాళ్ళని తనకంటే తక్కువగా చూడటం, వాళ్ళు బాధ పడుతూంటే తను ఆనందించటం..... అలవాటయి పోయింది తనకి. ఆ అలవాటుకి అనేకసార్లు సారథిని నిర్దాక్షిణ్యంగా గురి చేసింది.

ఆలోచిస్తూంటే ఆమెకు తెలికుండానే కన్నీళ్ళు కారిపోయినయి. కన్నీళ్ళు గుండెలకి వెచ్చగా తగిలి నప్పుడు ఉలిక్కిపడి తెలుసుకుందామె..... అరె..... తనేడుస్తూంది..... అదీ సారథి గురించి..... ఎందుకు..... అతను లేపోతే తను జీవించలేదా?.... ఒకవేళ......... ఒకవేళ....... తనతనిని ప్రేమించిందా?...................

పూరి చివర నో పెంకుటింట్లో తన గదిలో కూర్చున్న సారథి ఇద్దరు మనుషులు లోనికి వచ్చి తన సామాను బయటకు మోసేస్తుంటే చూసి అదిరిపోయాడు. "పట్టపగలు దోపిడీలు చేసే గజదొంగల్లా వున్నారే" అనుకొని.......

"ఏయ్! ఎక్కడికి సామాను?" గట్టిగా అరిచాడతను.

"అమ్మగారి నడగండి!" అందులో ఒకడన్నాడు.

ఒక్క ఉదుటున గదిలోనుంచి బయటకు వచ్చాడు సారథి.

స్వర్ణ వసారాలో నుంచొని ఇల్లంతా కలియ చూస్తోంది.

"మీరన్నమాట! ఏమిటీ దౌర్జన్యం?"

స్వర్ణకి మళ్ళీ కోపం వచ్చేసింది. మొఖం ఎర్రబడిపోయింది.

"ఏం? ఈ యింటికంటే తీసిపోయిందా మా యిల్లు. పూహా! మీరిక్కడుంటానికి సిగ్గేయ్యడం లేదండీ!" అంది కటువుగా.

"నేను రాదలచుకోలేదు!"

"ఎలారారో నేనూ చూస్తాను. వాళ్ళిద్దరూ ఆ సామానుతోపాటు మిమ్మల్నీ కారులో పడేస్తారు."

హఠాత్తుగా అతనిచేయి పట్టుకొని కారు దగ్గరకు లాక్కుపోయిందామె.

ఆమె చొరవకు విస్తుపోతున్నాడతను.

వెనుకసీట్లో అతని ప్రక్కనే కూర్చొని కారు స్టార్టవగానే అతని గుండెలమీదకి ఒరిగి పోయి "ఏం? మీరులేందే నే నొక్కర్తినీ ఎలా వుండగల ననుకొన్నారు?........ రేపు మన మారేజి అయినా ఇలాగే పోట్లాడి వెళ్ళిపోతాం టారా?......"

ఆమె చేతిని అందుకొని అప్యాయంగా తన పెదాలకు హత్తుకొన్నాడు సారథి. ●

జంధ్యాల రుక్మిణీరామకృష్ణ

ఇంగ్లండ్‌లో పిల్లల పెంపకం


"నేటిబాలలే రేపటి పౌరులు" అన్నది అందరికీ తెలిసినదే. కానీ దాన్ని ఆచరణలో పెట్టేవాళ్ళు మనదేశంలో నూటికి, కోటికి ఒకళ్ళు వుంటారేమో. పిల్లలవిషయంలో అశ్రద్ధ, నిర్లక్ష్యం ద్వారా మనం మన దేశానికి ఎంత అపకారం చేస్తున్నామో మాటల్లో చెప్పలేము. పిల్లల విషయంలో కనిపించే, నిర్లక్ష్యానికి ముఖ్యకారణం తల్లి దండ్రులు, డాక్టర్లు. మనదేశంలో పిల్లల పెంపకం ఇంగ్లండులో పిల్లల పెంపకంతో పోల్చి చూస్తే మనదేశంలో తల్లిదండ్రులు, డాక్టర్లు ఎంత బాధ్యతారహితంగా ప్రవర్తిస్తారో బోధపడుతుంది.

పాపాయి పుట్టబోతుందని తెలియగానే ఆవిషయాన్ని ఎవరికీ తెలియకుండా దాచేస్తారు. ఎందుకని? దిష్టి తగలకుండా ఎప్పుడో అయిదారు నెలలు వచ్చిన తర్వాత నలుగురికీ తెలుస్తుంది. పుట్టింటివారు, అత్తింటివారు పసుపు కుంకుమ లివ్వటం, సీమంతాలు చెయ్యటం, ఆతర్వాత పిల్లని పుట్టింటికి తీసుకువెళ్లటం, ఇవి పురిటికి ముందు సాధారణంగా మనం తీసుకునే జాగ్రత్తలు.

ఇంగ్లండులో పాపాయి పుడుతుందనుకోగానే డాక్టరుకి చెబుతారు రెండవ నెల నిండినప్పటి నుండీ ఆహారము, ఆరోగ్యము జాగ్రత్తగా కనిపెడుతూ వుంటారు శరీర తత్వాన్నిబట్టి ఐరన్ టాబ్లెట్స్, విటమినులు యిస్తారు. ప్రతినెలా యూరిన్, రక్తము, బరువు వగైరా విషయాలు పరీక్షిస్తారు ఆరు, ఏడు నెలలు నిండేదాకా వంటికి తగిన పని చేసికోమంటారు దీనివలన బద్దకము, అతిబరువు రాకుండా వుంటాయి తర్వాత తగు మాత్రం పని చేసుకుంటూ వీలయినంత విశ్రాంతి తీసుకోమంటారు చివరి నెలలో రెండువారములకొకసారి తర్వాత ప్రతివారము అన్ని విషయాలు పరీక్షిస్తారు ఇలా మొదటి నుంచీ తగిన జాగ్రత్తలు తీసికోవటము వలన పురిటి సమయములో ఏరకమైన యిబ్బందీ లేకుండా వుంటుంది.

ఇక్కడ సాధారణముగా మొదటి పురుడు ఆస్పత్రిలో పోసుకుంటారు పురిటి సమయంలో ఎక్కువ బాధపడకుండా ఇంజక్షన్లు యిస్తారు. ఇలా మనదేశంలో యిస్తారో యివ్వరో నాకుతెలియదు ఇక్కడ ఏరకమైన పత్యమూ వుండదు. అందుచేత ఎనిమిది రోజులు అయ్యేటప్పటికి ఇంట్లో కొద్దిగా తిరిగి పాపాయి పని చూసుకొనేందుకు కావలసిన ఓపిక వస్తుంది ఆస్పత్రిలోనే పాపాయికి నీళ్ళు పొయ్యటం, పాలుపట్టటం, బట్టలు మార్చటం వగైరా అన్నీ నేర్పుతారు ఇక్కడ పిల్లలకు టైము ప్రకారము పాలు యిస్తారు. ఆరువారములు నిండినప్పటినుంచి పాపాయికి పాలతో పాటు సెరియల్స్ పెట్టడం మొదలు పెడతారు. ఆహారం వంట పట్టుతున్నదీ లేనిదీ వారం వారం డాక్టరుకి చూపించి బరువు చూపిస్తారు. నెమ్మదిగా ఘనపదార్థములు పెట్టటం పెంచుతారు యాపిల్సు అరటిపళ్ళు వగైరా రకరకాల పళ్ళు వుడకపెట్టి జావ్వగా చేసి పెడతారు. క్రమముగా అలవాటు చెయ్యటం మూలంగా షుమారు ఏడాది వచ్చే సరికి ఆ పాపాయి మామూలు భోజనం చెయ్యటానికి అలవాటుపడుతుంది. ఇక్కడ పాపాయిలకు దూదివేసి పైన టర్కిష్ గుడ్డ వేసి లంగోటీమాదిరిగా కట్టుతారు. ఈ లంగోటీపైన ప్లాస్టిక్ లాగూ తొడుగుతారు పైన మామూలు బట్టలు వేస్తారు. ఇందువలన పాపాయిలు చూడటానికి శుభ్రంగా ఉంటారు ఇల్లు, వళ్ళు ఖరాబు చెయ్యరు. తల్లులు జాగ్రత్తగా కనిపెట్టి యీ లంగోటీలు మారుస్తూ వుంటారు. ఈ విషయాలన్నీ, మనదేశంలో పిల్లలు పెంచే పద్ధతిలో పోల్చి చూస్తే మనయొక్క అశ్రద్ధ, నిర్లక్ష్యం తెలుస్తాయి. ఏడాది వచ్చేదాకా నీళ్ళు కలిపినపాలు తప్ప యింకోటి యివ్వము. పిల్లలఆరోగ్యం యింటికి ముసలమ్మలు చూడవలసినదేకాని ఒక పట్టాన డాక్టరు దగ్గరకు పోము.

మనకీ, ఇంగ్లండుకీ మధ్య యీ తేడా వుండటానికి ముఖ్యకారణం ఏమిటంటే ఇంగ్లండులో అందరికీ ఉచిత వైద్య సౌకర్యమున్నది. మనదేశంలో డాక్టర్లు అప్పుల వాళ్లకన్నా అన్యాయం. దీనికి తోడు 'మనకి తెలియదు, ఇంకోళ్ళు చెబితే వినము.' అనే తత్వం మనలో చాల ఎక్కువ డబ్బున్న వాళ్ళు కూడా ఎంతో అశ్రద్ధగా, నిర్లక్ష్యంగా వుండటానికిదే కారణం. మనడాక్టర్లను విమర్శించటం యిక్కడ నాపుద్దేశ్యం కాదు. మన సమాజానికి రాజకీయ నాయకులతో సమానంగా అధికారం కనిపించటం లేదు. దీనికి తోడు మనదేశంలో కుటుంబ నియంత్రణను చాలామంది ఒక పాపంగా చూడటంతో శక్తికి మించి పిల్లలను కనటం, సరిగా పెంచలేక పోవడటం జరుగుతున్నది కనీసం మనదేశంలో యువతరం వాళ్ళయినా వారివారి బాధ్యతను తెలిసికొని పరిమితకుటుంబాలను తయారుచేసుకుంటె మనం కొంత బాగుపడటానికి అవకాశం వుంటుంది.



పండిత్
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5-50
(1) కొక్కోకశాస్త్రం (2) మహాగ్రంథ్ (3) మంటప పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS,
WAT-7) .Beat No. 13, Aligarh

అధైర్యపడవద్దు
శాస్త్రీయమైన, విజ్ఞానమైన SEX-ADVICE పొందవచ్చును. మీకు ఉన్న లక్షణములు వ్రాయుమా, యింకా వివరాలకు కవరు పంపేది
డా. రత్నం&సన్స్, (Estd 1904)
మలకపేట బిల్డింగ్స్, New
(అజంపూరా మార్కెట్ వద్ద)
హైదరాబాద్—36 ఆం. ప్ర.

ఉచితము! ఉచితము!!!
తెల్లమచ్చలు
మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌సాఫా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం|| నుండి ప్రఖ్యాతి వహించియున్నది. గూ దురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం, ఆపైన కొన్నిరోజుల్లో నేపూర్తిగా బాగుచేయు శక్తిగలదు. ఉచితంగా ఒక పాకెట్ మందుఇవ్వబడును నకలును చూచి మోసపోకండి.
Bengal Ayurved Bhawan
P. O. Katri Sarai (Gaya) India

వారఫలం

17-2-1967 శుక్రవారం మొదలు 28-2-1967 గురువారం వరకు.

మేషం వృత్తివ్యాపారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు తొలగిపోతాయి. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అవసరానికి యేదోఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు— స్వల్ప అనారోగ్యం వేయవచ్చును. సంతోషకరమైన వార్తలను వింటారు

వృషభం : వ్యాపారంలో పోటీదారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించగలరు సాహసముతో కూడిన వ్యవహారాలు వారాంతంలో లాభించగలవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం : వారం ప్రారంభంలోనే వృత్తివ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి మీాతాలాకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది అధికవ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. నూతన వ్యాపారాలు వారాంతంలో లాభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో శ్రమపడినా, మాట దక్కదు.

కర్కాటకం : వృత్తివ్యాపారాల్లో మీారు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికివస్తుంది. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వారం మధ్యలో చికాకులు యేర్పడుతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

సింహం : వృత్తివ్యాపారాల్లో కొంచెం శ్రమ కలిగినా, దానికి తగిన ప్రతిఫలం లభించగలదు కొంతమంది మిత్రుల వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం వలన కార్యభారం పెరుగుతుంది. వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

కన్య : ఇప్పుడు మీారు జరిపే వ్యవహారాలవల్ల తాత్కాలికమైన లాభమేకాకుండా ముమ్మందు కూడా ఉపయోగం ఉంటుంది రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. అనుకూలవార్తలను వింటారు

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

తుల : వారం ప్రారంభంలోనే అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది వారం మధ్యలో అనుకూలత లభిస్తుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. కోర్టు వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది ప్రయాణాలోచనలు చేస్తారు.

వృశ్చికం ఆదాయం మాట యెలాగఉన్నా, అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు ప్రయాణాలు శ్రమమీాద ఫలించగలవు

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు కొన్ని వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం వలన కార్యభారం పెరుగుతుంది. మీారు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి సాటివారితో మాటపట్టింపులు తగవు ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది మానసికాందోళన కలుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండక పోవచ్చును. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

మకరం వ్యాపారంలో మీారు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు కార్యరూపాన్ని ధరిస్తాయి. సాహసముతోకూడిన వ్యవహారాలు కూడా లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది సాంఘిక వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరుతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కుంభం : మీా ఆలోచనలు మీా స్వంత వ్యవహారాల్లో కంటే యితరులకు సలహా రూపంలో బాగా ఉపకరిస్తాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు అధికారులవలన జరుగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. అధిక వ్యయం చేస్తారు

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి

మీనం . వృత్తివ్యాపారాల్లో మీా కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి వృత్తిలో అనుకూలవార్తలను వింటారు రాజకీయ వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

—మహేష్

సృష్టి సూత్రాల కథ



వైజ్ఞానిక గాథావళి-92

—డ్యాష్దా....


'బ్రహ్మ సత్యం జగన్మిథ్యా' అంటారు వేదాంతులు. రాసాయనికులు— జగత్తు మొత్తము సంగతి ఏమోగాని, పృథివ్యాపస్తేజో వాయువులు మిథ్య కాదంటారు. 1609 ప్రాంతాలలో రసయోగాలూ రసాయనాలూ చేస్తూండిన వాన్ హెల్మెంటు రాసాయనిక ప్రక్రియలలో తాను వాడిన వస్తువుల్ని తూచి మరీ వాడేవాడు. పదార్థము మారుతుందిగాని మాయము కాదన్న నమ్మకము తన రాతలవల్ల స్థిరంగా నెలకొల్పాడు వాన్ హెల్మెంటు. ధాన్యపు గింజంత పరశువేది నలుసు, తన బరువుకి రెండువేల రెట్లున్న పాదరసాన్ని బంగారంగా మార్చేసింది అని రాసి, తయారైన బంగారానికీ, మొదట తీసుకున్న పాదరసానికీ గల బరువు తేడా ఎక్కడినుంచో వచ్చిపడింది అన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చినా, వాచ్యంగా బరువు అన్నది దాని కదే పెరుగుతుందని గానీ తరుగుతుందనికానీ అతను విశ్వసించలేదు. విశేషించి, లోహములు ద్రావకాలలో కరిగిపోయినప్పుడు, వినాశము మాత్రము కావనీ, తిరిగి వేరే క్రియలవల్ల వాటిని పొందవచ్చుననీ వ్రాశాడు. "శూన్యములోంచి వస్తువు రాజాలదు, బరువులు రాసాయనిక సంయోగాలలో తరగవూ పెరగవూ" అని వివరంగా రాశాడు వాన్ హెల్మెంటు. పాదరసాన్ని గంధకద్రావకంతో మరిగిస్తే తెల్లని అవక్షేపము (Precipitate) దిగుతుందనీ, దాన్ని శుద్ధిచేస్తే మొదట తీసుకున్నంత పాదరసమూ వస్తుందని నిరూపించాడు. కొవ్వత్తి కాలినప్పుడు కొవ్వులోని తైలపదార్థము ఆక్సిజనుతో సంయోగించి అంగారామ్ల వాయువుగానూ ఆవిరిగానూ మారుతుందేగాని, కొవ్వు మాయము కాదని తరువాతి కాలపు రసాయనికులు నిరూపించారు.

"బరువు పెరగదూ తరగదూ" అంటే సామాన్యులు కూడా ఒప్పుకుంటారు గాని, శక్తి అన్నది కూడా పెరగదూ తరగదూ అంటే అదేమిటో అర్థముకాక తెల్లబోతారు. ఎర్రగా కాల్చి వేళ్లాడగట్టిన లోహపు గుండు చల్లారిందీ అంటే దాని వేడిమి గాలి కణాలకు అందుతూ తగ్గింది గాని మాయము కాలేదు. అరచేతుల్ని ఒకదానితో ఒకటిని నొక్కి గబగబా రాస్తే వేడిమి పుట్టుతుంది. చేతుల్ని రాసిన 'పని'యే ఉష్ణమైంది. సర్ల్ అనే వైజ్ఞానికుడు, పడే బరువుకి తాడుకట్టి, ఆ త్రాటిచేత బిగుతుగా పట్టి వున్న ఇత్తడి కప్పులలో వెలుపలిదాన్ని తిప్పించి, 'బరువు ఇంతదూరము పడితే లోపలి కప్పులోని నీరు, ఈ కప్పుల రాపిడికి ఇంత వేడెక్కుతుంది' అని నిరూపించాడు. అంటే ఏంచేశాడన్న మాటా?— బరువు, కిందికిపడుతూ రాపిడి కెదురుగా చేసిన పనివల్లనే వేడి పుట్టిందని కాదు— ఆ వేడిమి, బరువు చేసిన పనిని బట్టి ఉంటుంది అనీ, పని ఎక్కువైతే వేడిమి ఎక్కువ అవుతుందీ, తక్కువైతే వేడిమి తగ్గుతుందనీ నిరూపించాడన్నమాట. పనీ, వేడిమీ అన్నవి శక్తి యొక్క రెండు రూపాలు. ఎంతపనికి అంత వేడిమి. పని చేస్తేగాని వేడిమి పుట్టదు. అంటే శక్తి అన్నది దానంతటికే అది పుట్టదూ, ఉన్నది తరగదూ అన్నమాట.

"ద్రవ్యము (అనగా పదార్థము) కొత్తది పుట్టదూ, ఉన్నది తరగదూ, శక్తి కూడా ఉన్నది పోదూ, లేనిది పుట్టదు" అన్నవి పదార్థ—, శక్తి—, పరిరక్షణ సూత్రాలు. వీటితోపాటు కోణ ఆవేగ పరిరక్షణ సూత్ర మొకటి ఉన్నది. సర్కసులో గొలుసును పళ్లతోపట్టి వేళ్లాడుతూ గిర్రున తిరుగుతుంది బాలిక. అలాగ తిరుగుతూ పట్టినే చేతులూ, కాళ్లూ చాపితే ఆమె యొక్క తిరుగుడు వేగము తగ్గడమూ చేతులూ, కాళ్లూ ముడిచేస్తే ఆమె తిరుగుడు వేగము ఎక్కువవడమూ చూచి— పైనుంచి ఎవరూ తొయ్యకుండా పట్టకుండానే ఆమె వేగము ఎక్కువవడమూ, తగ్గడమూ చూచి— ఆశ్చర్యపడతాము. ఆమెను మొదట ఎవరో తిప్పి వదిలేస్తారు. ఆమె 'కోణీయ ఆవేగము' (Angular momentum) ఆమె యొక్క (విస్తరింపు × వేగము) అనే లబ్ధము మీద ఆధారపడుతుంది. ఆమెను తిప్పి వదిలినప్పుడు ఈ లబ్ధపు విలువ ఎంతో కొంత వుంటుంది కదా? ఆ విలువే నిలిచి వుంటుంది. అంటే పరిరక్షింపబడుతుంది. ఆమె చేతులు చాచినప్పుడు విస్తరింపు ఎక్కువైందీ, వేగము తగ్గుతుంది. చేతులు ముడుచుకున్నప్పుడు విస్తరింపు తగ్గింది. లబ్ధము ఒకే విలువతో వుండాలంటే వేగము ఎక్కువ అవాలి కదా? అవుతుంది. (రూపాయికి నాలుగు పావలాలు. దీనిలో నాలుగు అన్నది సంఖ్యా, పావలా 'నాణెమూ'ను. ఇప్పుడు చిల్లరను మార్చి, 'నాణెము'ను రెండు రెట్లు పెంచితే, సంఖ్య సగమౌతుందీ, నాణెమును నాలుగో వంతుకు దింపితే సంఖ్య నాలుగురెట్లు పెరుగుతుంది.)

పరిరక్షణ సూత్రాలు అయిపోలేదు. ఇంకొకటి ఉంది. నిష్పాక్షికత (Parity) పరిరక్షింపబడుతుంది. ఎలక్ట్రాను అన్నది కనీసపు కణమూ విద్యుదావేశమూ కూడాను. దాని విద్యుదావేశము ఋణము (Negative). పాజిట్రాను అనేది దీనికి ప్రతికణము. ఋణావేశిత కణము మాత్రమే ఉంటే ప్రకృతిలో పాక్షికత ఉన్నదన్న మాట. అయితే మరి ప్రోటాను, న్యూట్రాను, మీసాను వంటి కణాల మాట ఏమిటి? అంటారేమో. వాటన్నిటికీ ప్రతికణాలు కనుక్కున్నారు. వెలుతురుని కుడివైపు తిప్పే రాసాయనిక పదార్థముంటే, ఆ పదార్థమే రెండోరకముది కూడా కనబడుతోంది. కాని 1957వ సంవత్సరంలో ఛియన్‌షియుంగ్‌వూ అన్న వైజ్ఞానికురాలు రేడియో కోబాల్టును శక్తివంతమైన అయస్కాంతపు ధ్రువముల నడుమ నుంచి దాని ఉష్ణతను బాగా— మరి తగ్గించలేనంత నిరుష్ణస్థితికి దింపేసినప్పుడు రేడియో కోబాల్టు— అన్ని వైపులకూ ఎలక్ట్రానులను చిమ్మవలసినట్టిది— అయస్కాంతపు ఉత్తర ధ్రువమువైపు ఎక్కువ ఎలక్ట్రానులు చిమ్మింది. ఇక్కడ— అతి చల్లని రేడియో కోబాల్టులో అసామరస్యము ఉన్నట్లు కనిపిస్తోంది. కాని, ఎలక్ట్రానులను కాక పాజిట్రానులను చిమ్మే రేడియో మూలకాలతో—'వూ' ప్రయోగము పోలెండులో చేస్తే చల్లని దశలో దక్షిణ దిశవైపు చిమ్మాయి అవి. మొదటి ప్రయోగములో ఎలక్ట్రానులతో న్యూట్రినోలూ, రెండో ప్రయోగములో పాజిట్రానులతో యాంటీ న్యూట్రినోలూ వచ్చినవి. అంటే ఏమన్న మాటా? ఎక్కడేనా ప్రకృతిలో ఒక వైపు మాత్రమే పాక్షికత కనిపిస్తే దానికి వ్యతిరేక పరిస్థితులలో దీనికి వ్యతిరేక పాక్షికత వుంటుందీ, మొత్తము మీద నిష్పాక్షికత పరిరక్షింపబడుతుంది.

మరొక్క సూత్రము సంగతి చెప్పేగాని ఈ చిన్న వ్యాసమేనా పూర్తికాదు. సృష్టిలో ఎల్లెడలకు శక్తి వెలుతురుగా, వేడిమిగా మారుతోంది. ఎత్తులలో వున్న నీరు పల్లానికి పారి, తన స్థాన బలాన్ని (Potential Energy) నీటి కణాల గతి బలము (Kinetic Energy)గా మార్చుకుని కొసాకి వేడిమిగా మారుతోంది. మనకు అందుబాటులో ఉన్న శక్తి (Available energy) రికామీతత్వము (Entropy)వల్ల నిరుపయోగము అయిపోతుంది. సూర్యాది ఖగోళాలలో వస్తువు శక్తిగా మారిపోతోంది. విశ్వమంతా ఈ లెక్కని శక్తిగా మారిపోతుందా? అని ప్రశ్న పుట్టుతుంది. భౌతిక విజ్ఞానులు ఒప్పునంటున్నారు. అయితే పాక్షికత ఉండరాదు కదా? విశ్వములో ఎక్కడో— మనము ఇంకా గుర్తించని చోట్లలో శక్తి వస్తువుగా మారుతూ ఇదంతా అనాదీ అనంతమూ గా వున్నదా? అన్నా.



అంతస్థులు అభిమానాలు

ఉన్నవ విజయలక్ష్మి

జ రి గి న క థ

భర్త స్థారధి ప్రోత్సాహంతో ఇందిర వయిపేటుగా చదివి బియ్యే పాసయింది గిరి, త్న ఇద్దరు పిల్లలు కలిగారు ఒకరోజు సారధి ్వరంతో హఠాత్తుగా కన్ను మూశాడు ందిర ఉద్యోగం చేయడానికి నిశ్చయించుకుంది ంటదగ్గర పరిస్థితులు నచ్చక, స్వర్ణసహాయంతో హై(దాబాద్‌వచ్చి స్వశక్తిమీద లెక్చరరు కాగల్గింది రి ఎమ్మెస్సీ పూర్తి చేశాడు అతను వ్యాపారం యడానికి సమ్మతించింది తల్లి ఇందిరకు ట్ఫాయిడ్ రావడంతో పిల్లలిద్దరూ ఆందోళన ందా ఇందిర జ్వరం నయమవుత ంది అను మ మీది తను అన రాగాన్ని వ్యక్తంచేస్తాడు గిరి మనమను గిరికి చేసుకోడానికి నిశ్చయించుకుంది ఇందిర

12

రిక్షా దిగుతున్న వ్యక్తిని కిటికీలోంచి చూసి, "అమ్మా, మామయ్య," అంటూ తలుపు తీయ డానికి పరుగెత్తింది పద్మ

పద్మమాట విని, గదిలో పడుకున్న ఇందిర, చేస్తూ చేస్తూ వున్నపని వదిలి పెట్టి కామేశ్వరమ్మ గారు ఇవతలకి వచ్చారు

"మంచి ముహూర్తం చూసి బయలు దేరినట్లు న్నావే ఇవాళ అన్నయ్యా పుట్టినరోజు పిండివంట లతో భోజనం వేళ్టికి అందుకున్నావు" అంది పద్మ అతనితో పాటు లోపలికి వస్తూ

"శుభం—ఏడీవాడు?" అన్నాడు సూర్యం.

"ఇప్పుడే వచ్చేస్తాడు. ఈలోగా నువ్వు స్నానం అదీ చెయ్యి" అని "మామయ్యకి కాస్త కాఫీకలిపి ఇయ్యమ్మా" అని కూతురుకి పురమాయించింది ఇందిర.

"కులాసాగా వున్నావామ్మా—పాడు జ్వరం మరీ పిప్పి చేసేసింది" అప్యాయంగా చెల్లెల్ని పలక రించాడు సూర్యం

"ఉత్తరం ఏం లేదు — ముహూర్తం పెట్టు కుంటే పెళ్ళిబట్టలు కొన్నట్లూ వుంటుంది, ఇందుమ చూపినట్లూ వుంటుందని ఏకంగా నువ్వే బయలు దేరి వచ్చేస్తావేమోనని అనుకుంటూనే వున్నాను. మొన్నటి మంచి కాకి ఒకటే అరుపు. ఇంతకీ ముహూర్తం ఎప్పుడు?" అంది, ఇంతమోహం చేసుకుని సంబర పడుతూ కామేశ్వరమ్మగారు

సూర్యం ఆవిడ మాటలు వినిపించుకున్నట్లు లేదు బ్యాగ్ లోంచి తువ్వాలు తీసుకుంటూ, "అయితే గిరి బాబు పని చాల బాగుందన్న మాట కారు కొన్నట్లున్నాడు" అన్నాడు.

"అ ఈమధ్యేలే ఏదో పాతకారు" నసిగేసింది ఇందిర, రాగానే అన్నగారికి ఆవిషయం ఎలాతెలి సిందా అని ఆశ్చర్యపోతూ

"పాతేమిటి, కొత్తేమిటి? అసలు కారంటూ కొన్నాడని వ్రాస్తే అందరం సంతోషిద్దుముగా వాడింతటివాడయినందుకు. చిన్న సుబ్బారాయుడు మామయ్య చెప్పిందాకా మాకు ఆవిషయమే తెలి యదు" అన్నాడు కొంచెం నిష్ఠూరంగా

"సుబ్బా రాయుడు మామయ్య వచ్చారా. గిరిని చూశారా మరి ఇంటికి రాలేదేం వాడూ ఏం చెప్పలేదు నాకు"

చెల్లెలి వంక జాలిగా చూసి పేలవంగా నవ్వాడు సూర్యం "చెప్పడానికి వాడు చూడందే మామయ్యే వాడిని చూశాడు నాలుగు రోజుల క్రిందట ఆయన ఏదో పని మీద ఈవూరు వచ్చాడు మిమ్మల్ని అడిగి మీ ఎడ్రసు తీసుకుంటామనుకుం టూనే మరిచి పోయాడుట మిమ్మల్ని చూడటం పడదేమో నమకుంటూంటే, ఆయనకి బజారులో గిరి కనుపించాడుట వెంట ఓ అమ్మాయికూడా వుందిట ఆ అమ్మాయికి వీడికి ఏం సంబంధం లేదేమో మామూలుగా బజారుకి వచ్చిందేమో అని సరిపెట్టుకుందామన్నా వాళ్ళిద్దరూ ఒకటే నవ్వులూ కబుర్లూనుట. అసమయంలో వెళ్ళి పలకరించటమా మానటమా అని ఆయన అను కుంటూండగానే వీడు ఆ అమ్మాయిని కారులో ఎక్కించుకుని తీసుకు పోయాడుట......"

రాలేకున్న నవ్వుని పెదవుల మధ్య బిగపట్టి గదిలోకి వెళ్ళిపోయింది పద్మ

"ఈసంగతి చెప్పి హెచ్చరించడానికి ఇప్పుడు నువ్వు పరుగెత్తుకు వచ్చావు" అనుకుని తను చెప్పదలచుకున్నది ఎలా మొదలు పెట్టాలాఅన్నట్లు ఆలోచిస్తూండగానే మళ్ళీ సూర్యమే అందు కున్నాడు చెల్లెలు మీద సానుభూతి కురిపిస్తూ.

"ఎవరైనా చూస్తే ఎంత అ(పతిష, సుబ్బా రాయుడు మామయ్య కనక వూరూ వాడా చాట కుండా రహస్యంగా నాతో చెప్పాడు, చేతనయితే పరిస్థితి చక్కబెట్టుకోమని— ఎన్నేళ్ళు వచ్చినా ఎంత సంపాదించినా నువ్వు ఎట్టి అమాయకురాలివే. అందుకే వాడు అలా నీకళ్ళు కప్పి ఆడగలుగు తున్నాడు అది చిన్నదగ్గరనుంచీ నా(పాణం ఒక్కక్షణం నిలవ లేదనుకో "

ఇందిర ఖంగారు పడుతూ గబగబా చెప్పబో యింది "గిరిని గురించి నువ్వు చెప్పిందంతా "

"అబద్ధమంటావు. మరొకటయితే ఏమో అనుకోవచ్చును కాని, ఆయన అలా లేనిపోనివి కల్పించి ఎప్పుడూ చెప్పడు —నీకుఏమీ తెలియదని మేమనుకుంటూనే వున్నాము"

ఇందిర ఏదో చెప్పబోతుంటే,

"నీకుకోపం వస్తుందని ఏమీ అనకుండా వూరు కున్నాను కాని, పిల్లలిద్దరికీ పెళ్ళిళ్ళు చేసేస్తేనే నయం అని నేను రాగానే అనుకున్నాను" అంది కామేశ్వరమ్మగారు

"అదేకదూ నా ఆదుర్దా అందుకే పరుగె త్తుకు వచ్చాను నువ్వూఇక్కడే వున్నావు అందరి తోటి సం(పతించి ముహూర్తం పెట్టిం చుకు వెళ్ళాలని"

"అంటే?" అయోమయంగా అడిగింది ఇందిర కామేశ్వరమ్మ గారుకూడా తెల్లబోయింది

"కామేశ్వరిని గిరికివ్వాలని "

(శోతలు ముగ్గురూ ఒక్కసారే వులిక్కిపడి నట్లయారు అతని మాటలు నమ్మగలగటం వాళ్లలో ఎవ్వరికీ సాధ్యం కాలేదు అదేదో తేల్చు కుందా మన్నట్లు,

"నువ్వు అంటున్నదేమిటి? అక్కడ ముహూ ర్తం పెట్టించుకు వస్తానని వెళ్ళినవాడివి మళ్ళీ గిరికి ఇస్తానంటావేం, అసలక్కడేం జరిగింది? బావా నువ్వూ పోట్లాడుకున్నారా?" అంది కామే శ్వరమ్మగారు గొంతుకాస్త చించుకుని

"చూడమ్మా, గుప్పెడి మూసివున్నంత సేపు ఎన్ని మాటలయినా చెప్పి ఎదుటివాళ్లని నమ్మించ వచ్చు అది అలా వున్నంత సేపు అందులో వున్నది బంగారపు కాసో వెండి రూపాయో ఎవరూ తెలుసుకో లేరు అందుకే బంగారమే వుందనే నీమాటలని నమ్మేస్తారు. కాని అందులో వున్నది ఆరెండూ కాదు పట్టి రాగినయాపైసా అనే రహస్యం బయట పడినప్పుడు ఇంక అమనిషికి ఎంత విలువ వుంటుందో నువ్వే ఆలోచించు"

కామేశ్వరమ్మగారి నెత్తిన పిడుగు పడినట్లే అయింది నోటమాట రాక అలాగే కూర్చుండి పోయింది ఇందిరా పద్మా కూడ కొయ్యబారి పోయినట్లే వుండిపోయారు

"తండ్రి వున్నన్నాళ్లు ఆయన ఎంతో జాగ్రత్తగా ఖర్చు పెడుతూ మిగిలిన దాంతో మళ్లీ పొలం కొంటూ వున్న దానిని రెట్టింపు చేశాడు. ఆడపిల్ల లందరికీ కొద్దో గొప్పో పొలం ఇచ్చి పెళ్లిళ్లు చేశాడు. భార్యకి విడిగా ఆస్తి వుంది. ఎవరి బాధ్యత బావ నెత్తిమీద లేకుండా బోలెడు పొలం, బ్యాంకిలో మూలుగుతున్న డబ్బు అప్ప గించి చచ్చిపోయాడు ఆయన. అది చూసుకుంటూ హాయిగా సంసారం గడుపు కోవచ్చు. కాని అదేం జరగ లేదు. తెలుసుగా బావకి మొదటినుంచీ కాస్త పేకాట పిచ్చివుందని. సరదాగా కాంక్షేపానికి మొదలు పెట్టిన ఆ ఆట, అలవాటుగా చివరికి వ్యసనంగా మారింది. కలవారి అబ్బాయి కదా అని స్నేహితులు ఇక్కడా అక్కడా అప్పు ఇప్పించారు. తండ్రిపోయేసరికి అతనికి వున్న పరపతి అయిదు వేలరూపాయల అప్పు......"

"ఏమిటి సూర్యం నువ్వంటున్నది. బావ డబ్బు పెట్టి పేకాడేవాడా. నేను నమ్మను. ఎవరో కిట్టని వాళ్లు పుట్టించి వుంటారు." అంది కామేశ్వరమ్మగారు ఎలాగో గొంతు పెగల్చుకొని రోషంగా.

"నువ్వు నమ్మినా నమ్మక పోయినా జరిగిందది ఇంకా విను. సరే ఆస్తి చేతిలోకిరాగానే ఎలాగో అది తీర్చేశాడు. అయినా అలవాటుని వదులుకో లేదుగా. తండ్రి భయంకూడ లేక అదీమరీ ఎక్కువయి పోయింది. ఇంతలోనే పెళ్లి తలపెట్టారు. దానికో పదిపన్నెండు వేలు ఎగిరిపోయింది. తరువాత వరసగా నలుగురి పెళ్లిళ్లు చేశాడు. అతను చేసిన వన్నీ మేనరికాలే. కట్నం ఇవ్వలేను అంటే ఏం జరిగేదో కాని మానాన్నగారు చేసినంతగానూ నేనూ చెయ్యాలని కిందామీదా నిలవకుండా బోలెడు ఖర్చు చేశాడు. ఈ కృష్ణుడి చదువొకటి అందరూ నాలుగేళ్లు చదివేది వీడు ఎనిమిదేళ్లు చేశాడు. అక్కడ వాడు వెలిగించిన ఘనకార్యాలు ఏముండేవో కాని ఎంత డబ్బు పంపించినా చాలదనే వాడుట — ఏదైతేనేం ఖర్మ అన్నివేపులనుంచీ అలా తోసుకు వచింది......."

"అయితే ఆస్తి అంతా పోయినట్లేనా." ఇంచుమించు ఏడుస్తున్నట్లు అంది ఆవిడ.

"అంతా పోలేదులే. కొంతవుంది కూర్చుని తింటే కొండలే కరిగి పోతాయంటారు. ఇంక ఇలాంటి దురలవాట్లు కూడా వుంటే చెప్పక్కర్లేదు. ఆ వున్న దయినా అతడు నిర్వాకం చేసుకుంటాడని నాకేం నమ్మకం లేదు.—

అసలు అంతా తుడిచి పెట్టుకు పోయే దాకా ఎవరికీ తెలిసేది కాదేమో. ఏదో అవసరం వచ్చి తనకు ఇవ్వవలసిన డబ్బుకి ఒత్తిడి చేశాడు ఒక తను. ఇవాళ రేపు అంటూ తిప్పాడుట బావ. దాంతో అతనికి అనుమానం వచ్చింది. వాకబు చెయ్యగా తనలాంటి వాళ్లు చాలమంది వున్నారని తెలిసింది. అందరికీ చెప్పినట్లున్నాడు. అంతా కలిసి ఒక్క సారిగా ఇంటిమీద పడ్డారుట. ఇంక ఆరోజు బావ పరిస్థితి చూసి అతనే అఘాయిత్యం అయినా చేస్తాడేమోనని భయపడి పోయి వేయి కళ్లతో అతన్ని కాపలాకాస్తూ మనకి వుత్తరం వ్రాసింది సావిత్రి — ఏముంది మేం వెళ్లేసరికి అత్తా కోడలు వెలో మూల విడుస్తూ కూర్చున్నారు. పిల్లలంతా బెదిరి పోయారనుకో— కాస్సేపు అందరికీ ధైర్యం చెప్పి నేనూ నాన్నగారు వూళ్లో పెద్దమనుష్యుల్ని నలుగుర్ని పిలిచి వ్యవహారం పరిష్కరించాం. హడావిడి పడితే పొలానికి ధర ఏమీ రాలేదు. ఇంక బావ ఆవూళ్లో తలయెత్తుకు తిరగలేను, ఎక్కడికైనా వెళ్లిపోతాను అని కూర్చున్నాడు. సరే, మొగపిల్లల చదువులకి ఎలాగూ ఇబ్బంది అవుతోందికదా అందరూ వెళ్లి అక్కడే వుంటే బాగుంటుందని సలహా ఇచ్చాం. టౌనులో ఇల్లు అద్దెకి చూశాం. నాలుగు రోజుల క్రిందటే అంతా అక్కడికి వెళ్లి పోయారు. సావిత్రి అత్తగారు మాత్రం పల్లెటూరు విడిచిరానంది. తన ప్రాణం అయింట్లో తప్పమరెక్కడా పోకూడదుట. నాకెవరూ పెట్టక్క



ర్లేదు. నామొగుడే ఇచ్చి పోయాడు. ఇన్ని గింజలు వుడకేసుకు తింటూ ఇక్కడే పడివుంటాను అంది. అసలు ఆవిడికిప్పుడు బావ అన్నా సావిత్రి అన్నా పడటం లేదు. తండ్రి ఇచ్చిన ఆస్తి అంతా పాడు చేశాడని కోపం. సమయం కనిపెట్టి ముసిలి ఆవిడికి సాయంగా వుంటాను అంటూ ఓ దూరపు బంధువు తయారయింది. సావిత్రికి కాని బావకు కాని ఆవిడ్ని చూసిన గుర్తుకూడా లేదేమో. అయినా సావిత్రి అత్తగారు మాత్రం అప్యాయంగా ఆవిడ్ని కౌగలించుకుని తనదగ్గరే వుండమంది. వాళ్లిద్దరి కోసం ఓ గేదె, ఓ పాలేరు—మరి అడగకు చివరికి ఆసంసారం గతి ఏమవుతుందో ఆలోచిస్తుంటేనే కంపరం వేస్తోంది.'' గ్లాసులో మిగిలిన కాఫీ గొంతులో పోసుకుని మూతి తుడిచేసుకున్నాడు సూర్యం.

అతనికి అది అంతా పాతబడి పోవటం వల్ల అంత బాధ అనిపించడం లేదు. కాని కొత్తగా వింటున్న ఇందిర మనస్సు మాత్రం విలవిలలాడి పోతోంది. అందరిలోకీ తనూ సావిత్రి చిన్నప్పటి నుంచి ఎక్కువ చనువుగా వుండే వారు. కలిసి స్కూలుకి వెళ్లారు. అనుకోకుండ పెళ్లిళ్ళు కూడ ఒక్కసారే అయాయి. అయితే సావిత్రి కలవారి కోడలు కావటం, తన అదృష్టం ఇలా అయి పుట్టింటికి చేరటం అక్కడి గొడవలు వాటితో మనస్పర్థలు రాకపోయినా ఆ అభిమానం కాస్త పలచబడిపోయింది. తను ఇలా వచ్చేసింది. ఎప్పుడోకాని అక్కని పిల్లల్ని చూడటమే పడటం లేదు. అమ్మ వాళ్ళు తనని పిల్లల్ని చులకన చేస్తున్నారని బాధ పడిందే కాని అక్క ఐశ్వర్యం చూసి తనేనాడూ ఈర్ష్య పడ లేదు...

ఇంక కామేశ్వరమ్మగారు సరేసరి. సూర్యం చెప్తున్నది వింటూ ఎహీనంగా కన్నీళ్ల ఓడుస్తూనే వుంది. తన పిల్ల లందరిలోకీ సావిత్రి అదృష్టవంతురాలని ఎంతో మురిసి పోయింది. అల్లుడు

అంతస్తులు - అభిమానాలు

బుద్ధిమంతుడని పొంగిపోయింది. ఇలా జరుగుతుందని ఒక్కనాడయినా అనుకోలేదు.

''ఇంక వాళ్లకి మంచిరోజులు రావంటావా?''అంది చివరికి ఆశని పూర్తిగా చంపుకోలేక.

''చెప్పానుగా ఇంకనైనా జాగ్రత్తగావుంటే ఫరవాలేదు. అదే అనుమానం— చేతికి అందిన కొడుకు వున్నాడన్న మాటే కాని కష్టం సుఖం ఏమీ అక్కర్లేదు వాడికి. వాళ్ల నాన్న లాగే దర్జాగా ఇస్త్రీ బట్టలు వేసుకుని వూరు మీద తిరుగుతాడు. ఉద్యోగం చూసుకోరా అంటే రిజల్ట్సు రానీ అంటాడు. అనడమేకాని అదివచ్చినా వాడి నెంబరుండదని వాడికీ తెలుసు. అదృష్టం బాగుండి ప్యాసవుతాడనుకో అప్పుడయినా వాడికి ఇలాంటి అలాంటి ఉద్యోగం పనికి రాదుట. కనీసం మూడు వందల రూపాయల జీతం కావాలిట. వీడి తల దన్నే వాళ్లు అక్షమంది వుండగా అటువంటి ఉద్యోగం వీడికెవరిస్తారు— తోచిన సలహా ఇచ్చి ఎవరిఖర్మ వాళ్లదని వచ్చేశాం. జరిగిన దానికే మనస్సులు కుదురు లేక అయోమయంలో పడికొట్టుకుంటూంటే సుబ్బారాయుడు మామయ్య ఈసంగతి చెప్పాడు. అందరికీ మతులు పోయాయనుకో. పరిస్థితి మరీ చెయ్యి దాటి పోకుండా చూసుకోవాలని వెంటనే వచ్చేశాము.''

''అయితే దాన్నింక అలా వదిలేస్తారా. చిన్నప్పటి నుంచీ అల్లుడు అల్లుడు అని నలుగురికీ చెప్పుకొని ఇప్పుడు నువ్వే పిల్లనివ్వనంటే అది ఎంత బాధ పడుతుంది.''

'' అందరి బాధలను గురించి ఆలోచించే ఓపిక నాకు లేదమ్మా. అలాంటి అల్లుడిని భరించే శక్తి నాకు లేదు. నేను చూసుకునేది నా కూతుర్ని సుఖం ఒక్కటే. ఇప్పుడు మాత్రం సుఖపడతుందా అంటావేమో. గిరిసంగతి నాకు బాగా తెలుసు. వాడినడతలో ప్రయోజకత్వంలో నాకెలాంటి అనుమానం లేదు. ఏదో చిన్నతనం చేతినిండా డబ్బు, ఇక్కడి సరదాలూ, నాగరికతా......''

''అన్నయ్యా! నువ్వు పొరపాటు పడుతున్నావు. అదృష్టవశాత్తు నాపిల్లలు అలాంటి నాగరికతకి అలవాటు పడలేదు. ఆ అమ్మాయి నా కాబోయే కోడలే.''

''ఆ,'' సూర్యం తెరిచిన నోరు తెరిచినట్టే వుండి పోయింది.

కామేశ్వరమ్మగారు ఒక్కక్షణం తెల్లబోయినా మరు క్షణంలో తేరుకుని, ''అయితే మొన్న చూపించిన అమ్మాయేనా'' అంది మొహం ముడుచుకుని.

''అవును. ఇవాళ గిరి పుట్టినరోజు సంతోష సమయంలో ఆ అమ్మాయిని పరిచయంచేసి వాళ్లిద్దర్నీ ఆశీర్వదించమని అడగాలనుకున్నారు. సమయానికి అనుకోకుండా పెద్దవాడు అన్నయ్య కూడా వచ్చాడు.''

వ్యవహారం చాలా దూరం వచ్చిందని తెలుసుకున్న సూర్యం ఆశని చంపుకోలేక ఆఖరి అస్త్రంగా చెల్లెల్ని బ్రతిమాలుకోడం మొదలు పెట్టాడు.

''ఆలోచించు ఇందూ. కామేశ్వరి నీచేతుల్లో పెరిగింది—గిరి నావడిలో ఆడుకున్నాడు. ఆమేనల్లుడే అల్లుడవుతాడని మనకుటుంబాలు ఎప్పటికీ కలిసే వుంటాయని గంపంత ఆశతో వచ్చాను. నన్ను నిరాశ పరచకు.''—

చేయి చేయి కలుపుకుని నవ్వుకుంటూ వస్తున్న గిరి అనుపమ ఆ మాటలు విని పులిక్కిపడి వరండాలోనే ఆగిపోయారు.

బెదురుగా తన కళ్లల్లోకి చూసిన అనుపమకి, నీకేం భయంలేదు అన్నట్లు కళ్లతోనే సంజ్ఞ చేశాడు గిరి. —

ఆ క్రితం రోజు అందర్నీ పిలవడానికి గిరి పద్మా వెళ్లినప్పుడు ''నేనుకూడా ఏమిటెప్పుడు భోజనానికి. మరోసారెప్పుడైనా వస్తాను. ఏమీ అనుకోవద్దని అమ్మకి చెప్పు. ఆవిడ నాపరిస్థితి అర్థం చేసుకుంటారులే.'' అంది యశోద పద్మతో.


''మా ఫ్రెండు వడుగు. సరదాగా స్నేహితులం అందరం కలుసుకోవాలనుకున్నాం. రేపునేను అక్కడికి వెళ్లాలి. ఏమీ అనుకోకండి. ''అన్నాడు శశి.

''నీకా ఫ్రెండు ఎక్కువా, మా అన్నయ్య ఎక్కువా?'' అందిపద్మ.

''నిజమే అనుకోండి. కాని, అక్కడికి వెళ్తేసరదాగా ఖబుర్లు చెప్పుకోడానికి వచ్చానని వాడు సంతోషిస్తాడు. —ఇక్కడ పానకంలో పుడకలా వీడేమిటని మాబావగారు.....'' మాట పూర్తిచేయకుండానే అందరూ నవ్వుతూంటే వాడూ నవ్వేశాడు.

చివరికి అనుపమ ఒక్కతే వచ్చింది ''మా అమ్మమ్మ ఏమన్నా నువ్వేమీ అనుకోకు'' అని దారిలోనే హెచ్చరించాడు గిరి. కాని ఎదురు చూడని విధంగా మామయ్య గొంతు వినడం అతనికీ ఆశ్చర్యంగానే వుంది.

''కుటుంబం అన్నాక అనేకం వస్తానేవుం





యుద్ధమునకు సిద్ధము

సురక్షితుడు. తలకు యినుప టోపీ,
శరీరానికి కవచము. పళ్ళకు ఫ్లోరైడ్ రక్షణ.

ఫ్లోరైడ్ పళ్ల ఎనామిల్ గట్టి పరచి దంత క్షయాన్ని
నిరోధిస్తుంది. మీ పళ్ళకు ఫ్లోరైడ్ రక్షణ యివ్వండి.
రోజూ బినాకా ఫ్లోరైడ్ తో మీ పళ్ళు తోమండి.



పళ్ళ ఎనామిల్
క్షయాన్ని నిరోధిస్తుంది

అంతస్తులు - అభిమానాలు

టాయి. అదిమనస్సులో పెట్టుకుని, తెంచుకుందా మన్నా తెగని రక్త సంబంధం మనది—ఇవాళ నీకొడుకు రెండు చేతులా గడిస్తున్నాడని మమ్మల్ని దూరం చేసుకోవాలను కోడం న్యాయం కాదు.' సూర్యం గొంతులో కోపం రాజుకుం టోంది ఇందిర మౌనంగా వుండి పోవడంతో.

"మాటకి మాట సమాధానం చెప్పటం వల్ల మనసులు నలిగిపోవటం తప్ప మరేం వుండదు. ఒక్క సారి ఆలోచిస్తే నువ్వనే మాటలలో న్యాయా న్యాయాలు నీకే తెలుస్తాయి—

మన జీవితాలలో కలిమిలేములు ఎంత చంచల మైనవో మీరు ఇప్పటికయినా తెలుసుకుంటే బాగుంటుంది. అంత అస్థిరమైన వాటికోసం మనుష్యులనీ బంధువులనీ దూరం చేసుకోడం న్యాయంకాదు. మరో విషయం— చిన్నప్పటి నుంచి వాళ్ళిద్దరి మనస్సులలో ఎన్నో ఆశలు, కోరి కలు అల్లుకు పోయేలా చేశారు మీరంతా. ఇప్పుడు మీలాగే వాళ్ళని మనస్సులు మార్చుకోమనటం భావ్యం కాదు. నువ్వా పెళ్ళి జరిపిస్తేనే బాగుంటుంది— లేకపోయినా ఇప్పుడు నా మనస్సు మార్చుకోటం మాత్రం జరగదు." అంది ఇందిర స్థిరంగా.

"ఏం? ఇప్పుడు నీ హోదాకి తగినట్లు ఈ కోడలు లక్షరూపాయల మూట తెస్తోందేమిటి?" సూర్యం కోపం అంతకంతకి ఎక్కువయి పోతోంది.




పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ,మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకుఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ,మీరు వ్రాయుతేదీ, వేళవివరములున్నూ, మీసరియైన చిరునామా, వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిశ్శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసినతేదీ అగాయతు 12 సంవత్సరములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వ్యవహారములో మీకు జయముకలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధిపక్షేపములు,లాటరీ,అకస్మాత్ద్రవ్య లాభముమొదలగువానిని గురించి స్పష్టముగా వివరమువారిగా వ్రాసి రు. 1.25పై.లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహములేవైనాఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు వాపూచీపై పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసుచేయబడును. ఒకసారిపరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTISHI,
(A. W. P.) Post Box No. 86, JULLUNDUR CITY.

చంటిపాపలకు,
చిన్న బిడ్డలకు
కడుపునొప్పి పోగొట్టును
బెంగాల్ కెమికల్స్
గ్రైప్ మిక్స్చర్



బెంగాల్
కెమికల్

కలకత్తా * బొంబే
కాన్పూర్

కామేశ్వరమ్మగారు మొహం చిట్లించింది విసుగ్గా. ఇందిర జాలిగా నవ్వింది. "డబ్బుకి నేనెంత విలువ ఇస్తానో నువ్వింకా గ్రహించకపోవడం నా దుర దృష్టం— డబ్బు వున్నప్పుడు అనుభవించడం నేరంకాదు కాని అది లేని వాళ్ళని చులకన చేయటం మాత్రం అన్యాయమే— మా కోడలు వాళ్ళూ నాలాగే బీదవాళ్ళు. డబ్బు అనేది మనుష్యుల విలువల్ని ఎలా మార్చేస్తుందో అనుభవ పూర్వకంగా తెలుసుకున్న వాళ్ళు. సరేలే. ఇప్పుడదంతా ఎందుకు— బాబు మనసుపడి కోరుకున్న అమ్మాయి. ఇలా జరిగితే బాగుంటుంది అని నేను చాల రోజులక్రిందటే ...." ఇందిర మాటలు పూర్తి కాకుండానే గిరి అతని వెనక మెల్లిగా అనుపమ లోపలికి వచ్చారు.

కొత్త పంచ షర్టు వేసుకుని అచ్చం పెళ్ళికొడుకు లాగే వున్న మేనల్లుడిని చూడగానే సూర్యం మనసు ముచ్చటపడింది కాని, ఆ ప్రక్కనేవున్న అమ్మాయిని చూడగానే మళ్ళీ ముడుచుకుపోయింది.

"అమ్మమ్మకీ, మామయ్యకీ నమస్కారం చెయ్యండి." అంది ఇందిర గిరితో.

"పొద్దున్న అయిందిగా." అంది కామేశ్వరమ్మ గారు ముభావంగా.

"ఇప్పుడు ఇద్దరూ పెడతారు." ఇందిర మరో సారి కొడుకుకి సౌంజ్ఞచేసింది.

"కాస్సేపు వుండు వాసు కూడ వస్తాడు." అన్నాడు గిరి, గదిలోంచి వస్తున్న చెల్లెలివంక చూస్తూ. మనస్సులోనే వులిక్కిపడినట్లయిన పద్మ అన్నగారి మొహం చూసి సిగ్గు పడిపోయింది.

క్షణం తెల్లబోయిన ఇందిర, ఏదో అనబోయే లోపునే.

"వాడెవడు?" అన్నాడు సూర్యం వుడికిపోతూ.

"వాడు కాదు మామయ్యా, అతను— అత నెవరో నువ్వింకా గ్రహించుకోలేకపోతే చెప్తాను. ఎదిగిన చెల్లెలికి పెళ్ళి చెయ్యకుండా నేను పెళ్ళి కొడుకునై కూర్చుంటాననుకున్నావా? ఇద్దరికీ ఒక్కసారే అవుతాయిలే." అన్నాడు గిరి.

గదిలోకి పారిపోతున్న కూతుర్ని దగ్గరికి తీసు కుని, అసలే సిగ్గుతో కందిపోయిన బుగ్గల్ని ఇంకా గట్టిగా ముద్దు పెట్టుకున్న ఇందిర, "అన్నా చెల్లెలూ కలిసి నాకు తెలియకుండా ఎంత నాటకం ఆడార్రా?" అంది ఆపేక్ష అభిమానము రంగ రించి ఆ ఇద్దర్నీ చూస్తూ.

"పద్మకి ఏం తెలియదమ్మా పాపం. తను జీవి తాంతం నాకు కృతజ్ఞురాలై వుండేటని ఏదైనా చెయ్యాలని పించింది. వాళ్ళతో సంప్రతించి అన్నీ ఏర్పాట్లు చేసేశాను." అన్నాడు గిరి.


మాటలోనే వచ్చాడు వాసు. అంత పెంకిపిల్లా తన చేతులలో అలా మొగ్గలా ముడుచుకుపోతుంటే ముసి ముసిగా నవ్వుకుంది ఇందిర.

ఒంగి తన పాదాలకి నమస్కరించిన రెండు జంటల ని ఏమని దీవించాలో తెలియ లేదు సూర్యానికి.

కామేశ్వరమ్మగారు మాత్రం, "మా ఇందిర పిల్లలు ఎప్పుడూ బుద్ధిమంతులే. బంగారంలాంటి కోడలు, రాజులాంటి అల్లుడు ఇందిర అదృష్టం." అంది.

"భగవంతుడు మిమ్మల్ని ఎప్పుడూ చల్లగా చూడాలి." అంటూ పద్మని అనుపమని చెరో చేత్తోనూ దగ్గరికి తీసుకుంది ఇందిర.

(అయిపోయింది)



మధ్యాహ్నం 12—30 అయింది. ఆంధ్రా యూనివర్సిటీలో గంట గణగణమని మ్రోగింది. స్టూడెంట్సందరు క్లాసు రూముల్లో నుంచి బయటకు వస్తున్నారు. రాజా, రాంబాబు కూడా క్లాసు రూములోనుంచి బయటకు వచ్చారు. ఇద్దరూ ఎం. కామ్. చదువుతున్నారు. ఇద్దరూ బి. కామ్. లో కూడా క్లాస్‌మేట్స్. అదృష్టము కొద్దీ యూనివర్సిటీ జీవితము కూడా కలిసే గడుపుతున్నారు. రాజా సొంతవూరు రాజమండ్రి. రాంబాబుది కొవ్వూరు. ఇద్దరూ రాజమండ్రిలో బి. కామ్. చదివారు.

హాస్టల్లో రూముకి వచ్చారు. అన్నట్లు చెప్పటం మరిచాను. ఇద్దరూ ఇప్పుడు రూమ్‌మేట్సు.

"రాజా! త్వరగా పద మెస్సుకి! మాట్నీకి వెళ్దాం. అలంకార్‌లో మంచి సినిమా ఆడుతోంది!"

"బాబూ! రాత్రి తెల్లవార్లూ చదివి ఎల్లాగో ఈ పరీక్షలు పూర్తిచేశాము. మంచి నిద్ర వచ్చేటట్లున్నది. పైగా వసంత ఫస్టు షోకి వెళ్దామంది."

"అలా అయితే మధ్యాహ్నం చక్కగా నిద్రపోయి, సాయంత్రం నాలుగున్నరకే బయల్దేరదాం. చక్కగా కొంచెంసేపు టవున్లో తిరిగి, పిక్చరుకి వెళ్దాం" అన్నాడు రాంబాబు.

ఇద్దరూ మెస్సుకి చేరుకున్నారు. మీల్సుచేసి అవుట్ గేటు దగ్గిరకు వెళ్లారు. రాజా రెండు కిళ్ళీలు కట్టమన్నాడు అక్కడి కిళ్ళీకొట్టులో. అవి, కొన్ని వీక్లీ పత్రికలు తీసుకొని మళ్ళీ రూముకి బయల్దేరారు.

వచ్చి, చెరో మంచంమీద పడుకున్నారు.

"ఏరా! చదువు అయిపోయింది కదా! ఏ భవిష్యత్తు గురించి ఏమాలోచించావు." అని రాంబాబు ప్రశ్నించాడు.

"ఆలోచించటానికి ఏముంది. ఏదో ఒక ఉద్యోగంలో ప్రవేశించటమే."

"నీకేమోయ్, మంచి ఉద్యోగమే వస్తుంది. మీ నాన్నగారు తల్చుకుంటే పది నిముషాలలో ఉద్యోగం సంపాయించగలవు."

రాజా చిరునవ్వు నవ్వి వూరుకున్నాడు. నిజానికి రాజా తండ్రి ఆనందరావుగారు అంతటివారే. లక్షాధికారి. రాజమండ్రి దగ్గిర పల్లెటూళ్లో కొబ్బరి తోటలు, మామిడి తోటలు, 50 ఎకరాల మాగాణీ పొలము, ఇవిగాక రాజమండ్రిలోనే రెండు మేడలు ఉన్నాయి. పోగా, బోలెడంత 'పొలిటికల్ ఇన్‌ఫ్లూయన్స్' ఉంది.

రాంబాబు, రాజా నిద్రపోయారు. గణ గణ మని అలారం టైమ్‌పీస్ నాల్గు గంటలకు మ్రోగింది. ఉలిక్కిపడి లేచి రాజా లాపివినొక్కాడు. రాంబాబుని కూడా నిద్రలేపాడు.

మొహం కడుక్కొని ట్రిమ్ముగా బయల్దేరారు రూముకి తాళం తగిలించి. యూనివర్సిటీ ఇన్‌గేటు దగ్గిరకు వచ్చేటప్పటికి, అప్పుడే బస్సు వచ్చి ఆగింది. ఇద్దరూ ఎక్కారు.

బీచ్ ప్రక్కనించి అంటే రామకృష్ణా మిషన్ దగ్గిరకు వచ్చి, ఆగింది. అక్కడ ఇద్దరూ దిగారు.

అక్కడనుంచి టవునుకు నడిచివెళ్లారు.

రాజా వసంతను గాఢంగా ప్రేమించాడు. వసంత యూనివర్సిటీ ఆర్ట్సు కాలేజీలో ఎమ్. ఏ. ఫైనలు చదువు తున్నది. విజయవాడ సొంతవూరు. వారి ఇద్దరి పరిచయము కొద్ది తమాషాగా జరిగింది......

క్రిందటి సంవత్సరం యూనివర్సిటీలో ఇంటర్ కాలేజియేట్ డిబేట్స్ పోటీ జరిగినపుడు, రాజా ప్రథమ బహుమతిని సంపాదించాడు. రాజాకి చిన్నప్పటి నుంచి వీటియందు ప్రవేశమున్నది. అంతా అయిపోయిన తరువాత రాజా, రాంబాబు బైటికి వస్తూంటే "కంగ్రాట్యులేషన్స్" అనే ఒక కోమల కంఠ ధ్వని వినపడింది. ఎవరా అని వెనక్కు తిరిగి చూశాడు రాజా. ఆకుపచ్చచీర, అదే రంగు జాకెట్టు ధరించి, అందముగా నిరాడంబరముగా నున్న ఒక స్త్రీని చూసి, "థాంక్స్" అన్నాడు రాజా.

"మీరెంతో బాగా మాట్లాడారు. మీరు విజయం పొందుతారని ముందే అనుకున్నాను."

కొంచెం గర్వం కలిగింది. చిరునవ్వు నవ్వుతూ "మీరెలా ముందు వూహించార"ని ప్రశ్నించాడు.

"ఇదివరకు మీరు డిబేట్స్‌లో మాట్లాడుతూ ఉంటే వినేదానిని. అబ్బ! మీరు చాలా చక్కగా మాట్లాడుతారు. ఇచ్చిన ప్రతి విషయము చక్కగా, అన్ని కోణాలనుంచి పరిశీలించగలరు."

"ఏవమ్మోయ్ వసంతమ్మా! నువ్విక్కడ ఇలా మాట్లాడుతూ ఉంటే, బస్సు మనకి దొరకదు. హాస్టల్‌దాకా నడిచిపోవాల్సిందే. అయినా యూనివర్సిటీ స్టూడెంట్సే కదా. ఎక్కడికిపోరు. పద..... పద.....!" అని వసంత స్నేహితురాలు జలజ తొందర చేసింది. జలజ గడుసు స్వభావము కలది.

ఈ సంఘటన జరిగినప్పటినుంచి వారిరువురి స్నేహం ప్రారంభమయి క్రమక్రమముగా పెరిగి ప్రేమలోకి దిగింది. ఇద్దరికీ తెలుగు సాహిత్యమంటే

తిరలేని ప్రీతి. రాజా చిత్రకారుడు. ఆమె, తనకు ఆ కళయందు ప్రవేశము లేకపోయినప్పటికి, మంచి చిత్రాలను చూసి ముగ్ధురాలు కాగలదు. వసంత చక్కటి కథలు వ్రాయగలదు. ఒక సంవత్సర సాహచర్యం వలన ఇరువురు ఒకరిని విడిచి మరొకరు ఉండలేనంత దగ్గిరగా అయిపోయారు......

టవున్లో కొద్దిసేపు తిరిగిన తర్వాత వసంతా, జలజలు కనపడ్డారు వారికి. పరీక్షలు ఏలా వ్రాశావని వసంత వారిని ప్రశ్నించింది.

"క్వైట్ వొకే! మరి మీరెలా వ్రాశారు. మీవి

జీవవాహిని

విన్నవే అయిపోయాయను కుంటాను." అని రాజా అన్నాడు.

"ఆ! మేము కూడా బాగా వ్రాశాము. రండి! టిఫిన్ ఎక్కడన్నా హోటల్లో చేసి సినిమాకువెళ్దాం" అన్నది వసంత.

అరగంట తరువాత సినిమాకు వెళ్లారు. రెండవ రోజే రాజా, రాంబాబు, వసంత ఒకే రైల్లో వెళ్లిపోయారు. రాజమండ్రి దగ్గిర రాజా దిగుతూ, తమ వివాహం గురించి తన తండ్రితో సంప్రదించి ఉత్తరం వ్రాస్తానని వసంతతో చెప్పాడు.

* * *

రాజమండ్రిలో రాజా తండ్రితో తన విషయము చెప్పాడు. తన భార్య రాజా పుట్టిన రెండవ ఏడాదికే మరణించినది. కాబట్టి ఆనందరావుగారు కుమారుని అతి గారాబముగా పెంచారు. అతని మాటను కాదు అనరు. వెంటనే ఒప్పుకున్నారు. రెండు నెలల తరువాత ఒక మంచి శుభముహూర్తాన వివాహము అతి వైభవముగా జరిగింది. వసంత తల్లితండ్రులు తమకు ఇంత మంచి సంబంధము దొరికినందుకు చాలా ఆనందించారు. ఇక వసంత, రాజాల ఆనందమునకు అంతులేదు.

వివాహమయిన వారం రోజుల తర్వాత పరీక్షా ఫలితములు తెలిశాయి. ఇద్దరూ ప్యాసయ్యారు. రాంబాబు ప్యాసయ్యాడు కాని జలజ పరీక్షపోయింది. తరువాత కొన్ని రోజులకు మద్రాసులో ఒక బ్యాంకిలో రాజాకి నెలకు ఆరువందల రూపాయల ఉద్యోగం దొరికింది. రాజా, వసంత మద్రాసు వెళ్లిపోయారు. ఆనందరావుగారు మాత్రం రాజమండ్రిలోనే స్వంతమేడలో ఉండి, పొలం, తోట చూసుకుంటున్నారు.

* * *

మద్రాసులో రాజా త్యాగరాయనగర్‌లో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నాడు. ఒక కారు కూడా కొన్నాడు. రోజూ కారులోనే బ్యాంకికి వెళ్ళి వచ్చేవాడు. ఇద్దరూ హాయిగా కాలం గడుపుతున్నారు. రెండు సంవత్సరాలు గిర్రున తిరిగిపోయాయి. ఒక రోజు సాయంత్రం........

"వసంతా త్వరగా రెడీకా! సినిమాకు వెళ్దాం." అప్పుడే బ్యాంకి నించి ఇంటికి వచిన రాజా అని, మొహం కడుక్కోటానికి బాత్‌రూమ్‌కి వెళ్లాడు.

వసంత కాఫీ తీసుకుని వచ్చి హాల్లో టేబిల్ మీద పెట్టింది. రాజా టవల్‌తో మొహం తుడుచుకుంటూ హాల్లోకి వచ్చాడు.

"మీరు కాఫీ త్రాగుతూండండి. నేను ఈ లోపల తయారవుతాను" అని చెప్పి వసంత వెళ్ళిపోయింది.

అరగంట తరువాత సినిమాకు బయల్దేరివెళ్ళారు. రాత్రి ఇంటికి తిరిగి వచ్చిన తరువాత వసంత భోంచేయలేదు. తల నొప్పి వచ్చింది. తెల్లవారేటప్పటికి జ్వరం తీవ్రంగా వచ్చింది. వెంటనే రాజా ప్రక్కవీధిలో ఉన్న డాక్టర్ రామారావు గారికి ఫోన్ చేసి పిలిపించాడు. ఆయన వచ్చి, ఇంజక్షన్ ఇచ్చి, మందు తర్వాత పంపిస్తానని చెప్పి వెళ్ళిపోయారు. రాజా నాలుగు రోజులు బ్యాంకికి సెలవుపెట్టాడు. వసంత జ్వరం తగ్గటంలేదు. డాక్టరుగారు అది విషజ్వరమని తేల్చారు. పదిహేను రోజుల తర్వాత దురదృష్టవశాత్తు వసంత మరణించింది.

వసంత మరణము రాజా హృదయము మీద సమ్మెట పోటులా తగిలింది. ఏమి చేయటానికి తోచలేదు. అనుకోని సంఘటన. జ్వరంవస్తే రెండు మూడు రోజులకో, లేక తరువాత తగ్గుతుందని అనుకున్నాడు కాని ఇలా జరుగుతుందని అనుకోలేదు. తండ్రి వసంత మరణించిన రెండవ

ఐటెక్స్

అలంకరణ సామగ్రి

* ఐటెక్స్ కాటుక

* ఐటెక్స్ బింది

* ఐటెక్స్ కుంకుం పేస్టు



తయారు చేయువారు

అరవింద్ లేబరేటరీస్

పోస్టు బాక్సు నెం. 1415, మద్రాసు-17.

ఓం! తత్! సత్!



సుఖ జీవిత సేవ

"సిద్ధవైద్యమహిమ"

సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము

కే. టి. కృష్ణమూర్తి ఆచార్యారి గారి

'మేల్ మాయిల్ మందు'

(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొట్లు, గజ్జి (చర్మసంబంధము) పొడలు గల చోట్లలో తిమురు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పుపడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్‌నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతివ్రేళ్లు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదము నందు వల్లవు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు (వేళ్ళు) తగ్గుట, ముక్కు సొట్టపడుట, చూచుటకు విసుగు పుట్టించు రణములు (అగ్ని సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 10/- తపాల ఖర్చు రు. 2/-

8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు. 4-50 తపాల ఖర్చు రు. 1-50

సిద్ధ డాక్టర్

కే. టి. కృష్ణమూర్తి ఆచార్యారి & సన్సు

తి/2లు, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)

రోజా అక్కడకు చేరుకున్నారు. రాజాని ఓదార్చుట ఆయనకు అలవి కాలేదు. కన్నీరు మున్నీరుగా విల పిస్తున్నాడు. అంత్యక్రియలు తండ్రి దగ్గరుండి జరిపించాడు. రాజాని తనతోపాటు రాజమండ్రికి తీసుకొని వెళ్ళిపోయారు.

*   *   *

రాజమండ్రిలో తాము ఉంటున్న మేడలో పైభాగాన్ని రాజారావు గారనే ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్‌కి అద్దెకిచ్చారు. ఆయన భార్యపేరు విమలమ్మ. ఒక కూతురు, కొడుకూ ఉన్నారు. పేర్లు సావిత్రి, రఘు. సావిత్రి బి. ఏ. ప్యాసయింది. సుమారు 21 సంవత్సరాలు ఉంటాయి. తెల్లగా, సన్నగా, నాజూకుగా ఉంటుంది. అందకత్తెనే చెప్పవచ్చు. సోషల్‌గా తిరిగే స్వభావము. రాజారావుగారు కూతురికి మంచి సంబంధము కోసం ఆ అమ్మాయి బి. ఏ. ప్యాసయినప్పటినుంచి వెదుకుతున్నారు కాని కుదరలేదు. క్రిందటేడే సావిత్రి బి. ఏ. ప్యాసయింది. రఘు ఫిఫ్త్‌ఫారం చదువుతున్నాడు. విమలమ్మ హృదయము నవనీతము. దైవభక్తురాలు. ఆనందరావుగారిని అన్నగారని పిలుస్తుంది. వారి మంచితనం గ్రహించి, తనకెవ్వరూ తోడు లేకపోవటం వల్ల ప్రతిరోజూ కొంత భాగము గడిపేవారు రాజా, వసంత మద్రాసులో ఉన్నప్పుడు.

రాజా దాదాపు పిచివానిలాగా అయిపోయాడు. ఆనందరావుగారు అతనిస్థితికి చాలా బాధ పడుతున్నారు. ఇదివరకటి కథంతా రాజారావుగారింట్లో చెప్పారు. వారు కూడా రాజాస్థితికి జాలిపడ్డారు. అతనిని మళ్ళీ స్వస్థునిగా చేయాలని వారందరు నిశ్చయించుకున్నారు.

సావిత్రి అతని దగ్గిరకు కాఫీ, టిఫిన్ ప్రతిరోజూ తెచ్చియిచ్చేది. ఎవరిస్తున్నారో కూడా తెలియకుండా యాంత్రికంగా తీసుకునేవాడు. సావిత్రి చాలాసార్లు అతనిని మాటలలోకి లాగాలని ప్రయత్నించింది కాని ఏవో రెండు, మూడు మాటలు తప్ప ఎక్కువ మాట్లాడటం లేదు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తున్నట్లుండేవాడు. ఎప్పుడూ వసంత, ఆమె చేష్టలే మనసులో మెదిలి అమిత దుఃఖ పడేవాడు. అప్పుడప్పుడూ నిద్రలో కలవరించేవాడు కూడా.

రాజా వచ్చి నెలా పదిహేను రోజులయ్యాయి. ఒక రోజు కాఫీ ఇస్తూంటే, సావిత్రితో రాజా తనంతటతనే పలుకరించాడు. సావిత్రి ఆరోజు గులాబీరంగుచీర ధరించి చాలా ఆకర్షణీయంగా, అత్యంత అందంగా ఉంది. రాజాకి ఎందుకో వసంత ఎదురుగా నుంచున్నట్లు తోచింది. కొద్దిసేపు ఆమె చదువు గురించి, తదితర విషయాల గురించి మాట్లాడాడు. కొద్ది ఉత్సాహంగానే కనపడ్డాడు. అతనిలో ఈ కొద్ది మార్పుకే సావిత్రి సంతోషించింది. ఒకరకంగా ఆమె అతనిని ఆరాధిస్తోందేమో కూడా!

తరువాత నించి రాజా మెల్లిగా కోలుకోసాగాడు. రోజులో చాలా గంటలు అతని దగ్గరే ఉంటున్నది సావిత్రి. రాజావేసిన చిత్రాలని అనేకం చూసి మెచ్చుకుంది. ఆమె సాహచర్యంలో వసంతను మర్చిపోవటానికి రాజా ప్రయత్నిస్తున్నాడు.

రాజాకి ఒకరోజు ఉన్నట్లుండి జ్వరం తీవ్రంగా వచ్చింది. డాక్టర్ రోజూ మందిస్తూ, చాలా జాగ్రత్తగా చూడాలని చెప్పారు. ఆనందరావుగారికి మతిపోయినంత పనయింది. రాజారావుగారు, విమలమ్మ అనేక విధాల ఆయనకు ధైర్యం చెప్పారు. "రాజాని మా కుటుంబములోని వ్యక్తిగా మేము భావిస్తున్నాము. అతనిని తిరిగి మామూలు మనిషిగా చేయటానికి మేము శక్తివంచన లేకుండా కృషి చేస్తాము"ని ఆయనను ఓదార్చారు.

సావిత్రి ఎప్పుడూ అతని దగ్గిరే ఉంటోంది. విమలమ్మ అతనికి కావలసిన రొట్టె, పాలు అన్నీ సావిత్రిచేత తనే చేసి పంపిస్తున్నది. వేళ తప్పకుండా సావిత్రి అతనికి మందు ఇస్తున్నది. సావిత్రి చేస్తున్న పరిచర్యచూసి డాక్టరుగారు ఈవిధంగా ముందు కూడా కొనసాగితే త్వరలో కోలుకుంటాడని ధైర్యంచెప్పారు. జ్వర తీవ్రతలో రాజా రోజులో చాలా భాగము స్పృహలో ఉండటంలేదు. సావిత్రి పాపం చాలా కష్టపడుతున్నది. ఆనందరావుగారు ఆమె నిస్వార్థసేవను చూసి ఆశ్చర్యపోయారు.

పదిహేను రోజుల తరువాత రాజా జ్వరము తగ్గుముఖము పట్టినది. తండ్రి చాలా సంతోషించి, సావిత్రితో, "అమ్మా! నీ దయవల్లనే వాడు నాకు దక్కాడు. నీ సేవకు మేము ఆజన్మాంతము కృతజ్ఞులమై ఉంటాము." అన్నారు. రాజా కూడా కృతజ్ఞతా పూర్వకంగా ఆమెవంక చూశాడు. ఓరగా సావిత్రి అతనివంక చూసింది.

రోజు రోజుకి రాజాలో మంచి మార్పు కనిపిస్తున్నది. వసంతను మర్చిపోలేనప్పటికీ, ఇదివరకటంత బాధపడటం లేదు. సావిత్రితో చాలా ఉత్సాహంగా ఉంటున్నాడు.

సావిత్రిని తన కోడలిగా చేసుకుంటే తప్ప, తాము ఋణ విముక్తులము కాలేమని ఆనందరావుగారు అనుకున్నారు. ఈ విషయమే రాజారావుగారితో సంప్రదిస్తే, ఆయన సావిత్రిని పిలిచి ఆమె అభిప్రాయము అడిగారు. సావిత్రి సిగ్గుపడి, మౌనంగా లోపలికివెళ్ళిపోయింది. విమలమ్మ నవ్వుతూ సావిత్రికి ఇష్టమేనని వారితో చెప్పింది. ఆనందరావుగారు ఆనందపడిపోయారు. ఇకపోతే రాజా అభిప్రాయమే మిగిలింది. "నేను వసంతను మరువలేకుండా ఉన్నాను. సావిత్రికి అన్యాయం చేయలేను"ని అన్నాడు రాజా. కాని తండ్రి ఎలాగైనా అతనిని ఒప్పించదలుచుకున్నాడు. సావిత్రి అతనిని మార్చగలదనే ధైర్యం ఆయనకు వుంది.

ఆనందరావుగారు ఒక స్థిరనిశ్చయానికి వచ్చారు. చిన్నప్పటినుంచి రాజాకి దైవభక్తి ఉంది. రాజాతో తిరుపతికి అందరం కలిసి వెళ్దామని చెప్తే, అతను దానికి వెంటనే ఒప్పుకున్నాడు. మరుసటిరోజే తిరుపతికి వెళ్ళారు ఒక పెద్ద కారులో. ప్రయాణము చాలా చక్కగా జరిగింది. కొండమీద ఒక కాటేజీని అద్దెకు తీసుకున్నారు.


ఆనందరావుగారు వెంకటేశ్వరస్వామికి కల్యాణము చేయించారు. అది అయిన తరువాత స్వామి దర్శనానికి వెళ్ళినపుడు, హఠాత్తుగా ఒక డబ్బా పంచెలోనుంచి బైటకు తీశారు. రాజాతో, "రాజా! స్వామికి నమస్కరించి దీంట్లోనుంచి ఏదో ఒక చీటి తియ్యమని" అన్నారు. ఆ డబ్బాలో మడతపెట్టిన చీటీలు చాలా ఉన్నాయి. రాజా కిదేమీ అర్థంకాక పోయినప్పటికీ తండ్రి చెప్పినట్లుచేశాడు. సావిత్రి వాళ్ళు కూడా అర్థంకాక, ఆశ్చర్యపోయారు. ఆ చీటీ తీసి చూస్తే "అవును" అని ఉంది. ఆనందరావుగారు కూడా దేవుడికి నమస్కరించి బైటికి వచ్చారు. అప్పుడు రాజాతో ఇలా చెప్పారు.

"రాజా! నీ భవిష్యత్తు గూర్చి నేను చాలా భయపడ్డాను. అంతా దేవుని మీద భారంవేశాను. నాకీ ఉపాయము తట్టింది. ఇందులో కొన్ని చీటీలు ఉంచాను. సగం చీటీలలో "అవును" అని, మిగిలిన వాటిలో "కాదు" అని వ్రాశాను. "అవును" అని వస్తే నువ్వు సావిత్రిని వివాహమాడుట భగవన్నిర్ణయమని అనుకున్నాను. రెండవది వస్తే ప్రయత్నించటము అనవసరము అనుకున్నాను. ఇది ఇలా వచ్చినందుకు నువ్వు సావిత్రిని వివాహమాడాలి."

రాజా దీనికి వ్యతిరేకించలేదు.


వారిరువురి వివాహము తిరుమలలో అతి నిరాడంబరముగా జరిగిపోయింది.

కానీ, ఆ డబ్బాలో ఉన్న చీటీలన్నిటిలో "అవును" అనే వ్రాసి ఉన్నదని ఆనందరావుగారికి తప్ప మరెవ్వరికీ తెలియదు. ఆయన స్వామి విగ్రహము ఎదుట తన తప్పు క్షమించమని మనసులో ప్రార్థించారు. ●



జాహ్నవీ హైమవతులు

సి ఆనందారామం



"కాదు! కాదు! ఇది నిజంకాదు. కావటానికి వీల్లేదు."

హైమవతి ఉన్మాదినిలా భర్త గదిలోకి పరుగెట్టింది. "ఇది నిజం కాదు,,నిజంకాదు." గట్టిగా అరిచింది.

రెండు చేతులతో ముఖం దాచుకుని లేచాడు. హైమవతి రెండుభుజాలూ పట్టు వీసెతో కూలబడ్డ ఉమాపతిరావు దిస్క్వ కున్నారు.

కొత్త సీరియల్ ప్రారంభం

"ఏమన్నావ్? నిజంకాదూ? ఇది నిజం కాదూ?"

హైమవతి వెలవెలపోతూ భర్త ముఖంలోకి చూసింది.

"అయితే, నిజమేనన్నమాట!"

"నిజమా?"

"ఇది నిజంకాదని చెప్పవలసిన వ్యక్తి మీరొక్కరే! మీకా శక్తి లేనప్పుడు ఇక ఇది నిజం కాకుండా ఉండే అవకాశంలేదు."

ఉమాపతి ముఖం పాలిపోయింది. హైమవతి భర్త ముఖంలోకి సూటిగా చూసింది.

"మీరు...మీరు..."

ఆ తరువాత మాటలు పెగలక వెక్కివెక్కి ఏడ్చేసింది. మూఢుడిలా ఆమెను చూస్తూ కూర్చున్నాడు ఉమాపతి. చాలా సేపటికి హైమవతి కళ్ళు తుడుచుకుంది.

"సరే! ఇప్పుడేం చేద్దాం?"

"ఏమో?" నిస్పృహతో అన్నాడు ఉమాపతి. హైమవతికి వల్లమాలిన కోపమొచ్చింది.

"ఏమోనా ఏమిటి? ఆలోచించకుండానే ఇంత జరిగిందా? నాకు విడాకు లిస్తారా?"

అకస్మాత్తుగా కోడెత్రాచు మీద పడినట్టు అదిరిపడి నిల్చున్నాడు ఉమాపతి.

"విడాకులా?"

"అవును. నేను మీకక్కర్లేకపోయాక..."

"నువ్వు నాకక్కర్లేదా?"

హైమవతి భర్త ముఖంలోకి పరిశీలించి చూసింది. ఏ కోశానా కల్మషపు ఛాయలేని పసిపిల్లవాడి ముఖంలా నిర్మలంగా ఉంది. ఈ వ్యక్తి కింతటి దారుణం ఎలా సాధ్యమయింది?

"ఇద్దరు భార్యలను చేసుకోవడానికి వీల్లేదని సిక్షే ఉంది తెలుసా?"

"తెలుసు—"

"అందుకని మీరు జాహ్నవిని చేసుకోవడానికి వీల్లేదు." ఉమాపతి ముఖం సంతోషంతో వెలిగిపోయింది. ఆ సంతోషం చూసిన హైమకు తల తిరిగినట్లయింది. ఏమిటిది?

"అవును. వీల్లేదు." స్థిమితంగా అన్నాడు ఉమాపతి.

"అందుకని మీరు నాకు విడాకులియ్యాలి. ఆ తరువాత జాహ్నవిని చేసుకోవాలి."

వెనక్కు వాలి కూర్చున్నవాడు ఆందోళనగా ముందుకు వంగాడు ఉమాపతి.

"నీకు విడాకు లెందుకు? జాహ్నవిని ఎందుకు చేసుకోవటం?"

హైమ భర్త ముఖంలోకి చురచుర చూసింది.

"ఎందుకో మీకు తెలుసు—"

హైమ రాకతో తాత్కాలికంగా క్రిందకు దింపుకున్న పెద్ద బరువు మళ్ళీ తల మీద పడినట్లయి ఉమాపతి తల రెండు చేతులతో పట్టుకుని సోఫాలో వెనక్కు వాలిపోయాడు.

కళ్ళు తుడుచుకొని మనసు దిటవు పరచుకొని కర్తవ్యాన్ని ఆలోచించసాగింది హైమవతి.

*   *   *

ఉమాపతి ఒక జమిందారీ వంశానికి చెందినవాడు. జమిందారీ బిల్లు వచ్చి జమిందారీ అంతా పోయినా, స్వంత వ్యవసాయం నూరెకరాల పొలమూ, జమిందారీ దర్జాలూ మాత్రం మిగిలిపోయాయి. ఉమాపతికి పదిహేడేళ్ళ వయసులోనే పన్నెండేళ్ళ హైమవతితో వివాహమయింది. హైమవతి వివాహం నాటికి జమిందారీ బిల్లు రాలేదు. అందేత హైమావతి వివాహం చాలా వైభవంగా జరిగింది. తర్వాత జమిందారీ బిల్లు రావటంతో హైమవతి పుట్టింటివారు ఆర్థికంగా చాలా చితికిపోయారు. ప్రభుత్వం వారిచ్చిన నష్టపరిహారం, జమిందారీ దర్జాలో చేసిన అప్పులు చెల్లించడానికే సరిపోయింది. స్వంత వ్యవసాయం అయిదారెకరాలు మాత్రం మిగిలింది. హైమకు తండ్రి చిన్నతనంలోనే పోయారు. హైమ తల్లి సీతమ్మకు హైమవతి, జాహ్నవి—ఇద్దరే సంతానం. మొగపిల్లలు లేరు.

తన పదహారవ ఏట కాపురాని కొచ్చింది హైమవతి. ఆ రోజుల్లో వెలమల కుటుంబాల్లో స్త్రీలు పాఠశాలలకు కళాశాలలకు వెళ్ళేవారుకారు. పురాణ కాలక్షేపాలే వాళ్ళకు ప్రధానమైన చదువు. హైమవతి చిన్నతనంలోనే కుమారీ శతకం చదువుకుంది. ఎప్పుడూ మనసులో అదే మననం చేసుకునేది. జ్ఞానవృద్ధు, వయోవృద్ధు కూడా అయిన తమ పురోహితుడు వెంకటావధాని గారి ద్వారా పురాణ గాథలూ, పతివ్రతల గాథలూ అనేకం వింది. ఆ పురాణ వనితల్లాగ తనూ ఒక పతివ్రత కావాలనేది హైమ జీవితంలో ఒక పెద్ద ఆశయమై కూర్చుంది. (ముఖ్యంగా సుమతి కథ చదువుతున్నప్పుడంతా హైమ పులకించి పోయేది. ఆ సహనం ఆ ప్రేమ, ఆ త్యాగం తన జీవితం కూడా అలా తీర్చి దిద్దుకోవాలని పించేది.)

లావణ్యంతో మెరిసిపోయే మేలిమి ఛాయతో, ఆకర్షవంతమైన ముఖంతో, సౌష్ఠవవంతమైన శరీరంతో తన ఇంట్లో అడుగుపెట్టిన హైమ చేతుల్లో పసిపిల్లాడిలా ఒదిగిపోయాడు ఉమాపతి.

ప్రతి చిన్నదానికీ తన మీద ఆధారపడిన ఉమాపతిని చూసుకొని ప్రేమతో పొంగిపోయేది హైమవతి. హైమ లేకపోతే అతనికే మేజోళ్ళు వేసుకోవాలో తెలియదు. ఎప్పుడే బట్టలు వేసుకోవాలో తెలియదు. ఏ వేళప్పు డెక్కడకు వెళ్ళాలో తెలియదు. చివరికి తనకు ఆకలేస్తోందో లేదో కూడా తెలియదు. ఉన్నది నూరెకరాల పొలమయినా, ఉమాపతికి వస్తున్నది పాతికెకరాల ఆదాయం మాత్రమే. రైతు లెప్పటి కప్పుడు తమకష్టాల జాబితాతో సిద్ధంగా ఉంటారు.

వాళ్ళు తమ కష్టాలు వివరిస్తుంటే ఉమాపతికి కళ్ళలో నీళ్ళు తిరిగిపోతాయి. వాళ్ళు పొలాల నుండి ఏవో కూరలు, పళ్ళూ, ఇంకా ఏవో చిన్నచిన్న బహుమానాలు తీసుకొస్తారు. తన మీద వాళ్ళకు గల ప్రేమకు పొంగిపోతాడు ఉమాపతి. వాళ్ళు ఇచ్చింది పుచ్చుకుంటాడు. ఇంకా రావాలని అడగడు.

'ఉమాపతి దొరగారు ధర్మరాజ'ని వాళ్ళందరూ పొగుడుతారు. ఉమాపతి సంబరంతో కొండెక్కిపోతాడు. ఇదంతా హైమవతికి కాస్త చికాగ్గానే ఉంది. ఏ ఏటి కాఏడు ఆదాయంతో సగానికి పైగా నష్టం వస్తూంటే ఎలా? కానీ సహించేది. భర్త మాటకు ఎదురు తిరగటంకాని, భర్త అభీష్టానికి వ్యతిరేకంగా కనీసం సలహా ఇవ్వటానికి కానీ, ఆమె మన సంగీకరించేది కాదు.

ఉమాపతి తల్లిదండ్రు లిద్దరకూ విపరీతమైన దైవభక్తి. పూజలకూ పూజారులకూ విపరీతంగా ఖర్చు చేసేవారా దంపతులు. ఆశ్రితుల సంఖ్య తక్కువలేదు. ఎప్పుడూ కనీసం పదిమంది బంధువులు—దూరపువాళ్ళు, దగ్గరవాళ్ళు— అతిథులుగా ఉండని రోజుండదు. ఇంట్లో ఇద్దరు వంటవాళ్ళు నలుగురు మొగనౌకర్లు, ముగ్గురు ఆడ దాసీలు.

ఇంతమంది నౌకర్లు అనవసరమని పించేది హైమకు. అటు అత్తమామలకూ, ఇటు భర్తకూ చెప్పలేక ఉరుకునేది. పూజలకు, ఆశ్రిత వర్గానికీ అయ్యే ఖర్చులకు మామగారు అప్పులు చేస్తున్నారని విని కటకటలాడింది. అయినా మౌనం వహించింది. ఎట్లాంటి పరిస్థితులలోనైనా సరే భర్తకు కానీ, అత్తమామలకు కానీ ఎదురు చెప్పకూడదనేదే హైమ ఆశయం.

ఉమాపతికి సినిమా అంటే తగని పిచ్చి. వచ్చిన ప్రతిసినిమాకీ వెళ్తాడు. అందులో హాస్య సంభాషణ అన్నీ నెమరేసుకుని ఇతరులకు చెప్పి ఆనందిస్తాడు. ఆ సినీ నాయకీ నాయకుల ప్రేమలు చూసి పులకరించి పోతుంటాడు.

"హైమా! నువ్వూ నాతో సినిమాకి రా!"

అన్నాడు ఒక రోజున.

"ఛీ! మీతో ఏమిటీ?" సిగ్గుపడుతూ మృదువుగా మందలించింది హైమ. అప్పుడప్పుడే ఘోషా పద్ధతి కొంచెం కొంచెం పోతుంది. అయినా జమీందారీ ఇళ్ళలో స్త్రీలు నిప్పులవిడిగా బయటకు రావటం, భర్తతో కలిసి మొగవాళ్ళలో కూర్చుని సినిమాలు చూడటం, ఏదో ఎబ్బెట్టుగా అనిపించింది హైమకు. హైమ కసలు సినిమాలతో ఆసక్తిలేదు. ఒకవేళ ఎప్పుడైనా చూస్తే సిదాముఉన్న కారులో బంధువుల ఆడవాళ్ళతో కలిసి వెళ్ళి ఆడవాళ్ళలో కూర్చుని చూస్తుంది.

"ఏం నష్టే? ఎంతమంది వస్తారో తెలుసా? అక్కడ సినిమా హాలులో భార్యాభర్తలు గుసగుసలు కబుర్లు చెప్పుకుని నవ్వుకుంటూంటే ఎంత బాగుంటుందో తెలుసా?"

పకాలున నవ్వింది హైమ.

"కబుర్లు చెప్పుకోవడానికి సినిమా హాలే కావాలా? మన తోటలో కూర్చుని కబుర్లు చెప్పుకుందాం."

"అదికాదు. సినిమా చూస్తూ కబుర్లు చెప్పుకోవాలి."

"కబుర్లు చెప్పుకుంటూంటే, సినిమా ఎలా చూస్తాం?"

"అదంతేలే! రారాదూ?"

భర్త అంతగా ముచ్చటపడుతుంటే రానవలేక పోయింది హైమ.

తయారయింది అత్తగారికి చెప్పింది. ఏదో జరగరాని మహాపచారం జరుగుతున్నట్టు విలవిలలాడి పోయిందావిడ.

"అమ్మా! మా ప్రాణాలింక ఎంతో కాలం నిలవ్వు. కనీసం మేం బ్రతికున్నంతవరకూ వంశ మర్యాద కాపాడండి." అందావిడ కన్నీళ్ళతో. హైమ ప్రాణం చివుక్కుమంది.

"క్షమించండి. నేను రాలేను."

ఆత్రుతతో చూస్తున్న భర్తకు చెప్పింది.

"అదేం?" కోపమూ, నిరుత్సాహమూ కలగలిసి అన్నాడు.

"అత్తగారి కిష్టంలేదు."

"నా కష్టం."

"అవుననుకోండి. కానీ, పెద్దవాళ్ళను కూడా కనుం గౌరవించాలిగా ఆవిడ కష్టం పెట్టుకుంటు న్నారు."

"అయితే రావా?"

"ఎలా రాను?"

విసురుగా అడుగులు వేస్తూ వెళ్ళిపోయాడు ఉమాపతి. హైమ మనసంతా ఎలాగో అయిపోయింది. పెళ్ళి అయి వచ్చాక మొదటిసారిగా జీవితంలో ధర్మాధర్మా లనేవి గుడ్డిగా గీసుకున్న గీతల నడుమ ఒదిగి ఉండేవి కావేమోననిపించింది కానీ, ఆమె ఆలోచనలన్నీ వ్యక్తా వ్యక్తంగా గజిబిజిగా అల్లుకుని ఏ విషయమూ నిర్ణయించుకోలేకపోయింది. ఆరోజు తల్లి దగ్గర నుండి ఉత్తరం వచ్చింది హైమకు.

"చిరంజీవి సౌభాగ్యవతి యగు హైమవతిని,

మీఅమ్మ అనేకముగాఆశీర్వదించి వ్రాయునది— జాహ్నవి మెట్రిక్ పాసయినది. కాలేజిలో చదివెదనని అంటున్నది. ఇప్పుడిప్పుడు మన కుటుంబములలో స్త్రీలు కూడా చదువుకొను చున్నారు. కట్నముల బాధతో వివాహము కుదురుటలేదు. కావున కొంత కాలము చదువు చెప్పించవలయునని నిర్ణయించితిని. వచ్చే ఆదివారమునాడు దాసి కనకమ్మతో జాహ్న వమ్మను మీ ఇంటికి పంపుచున్నాను. అల్లుడు గారితో చెప్పి జాహ్నవమ్మను కాలేజిలో చేర్పించి హాస్టల్లో పెట్టించవలయును. మీ అందరి క్షేమమూ వ్రాయుచుండగోర్తాను.

ఆశీర్వచనములు,"
సీతమ్మ.

ఆ ఉత్తరం భర్తకు చూపించింది హైమ. "మనం ఉండగా హాస్టల్లో ఏమిటి? మనింట్లోనే ఉంటుంది." అన్నాడు ఉమాపతి.

ఉమాపతి అలా అనటంలో ఆశ్చర్యంలేదు. ఏదో బీరకాయ పీచు సంబంధం కల బంధువులకు కూడా మర్యాదలన్నీ సక్రమంగా జరుగుతున్నాయా? లేదా, అని స్వయంగా దగ్గిరుండి కనుక్కునే స్వభావం ఉమాపతిది. అవతల అప్పులు పెరుగుతున్నాసరే! పదిమందీ వచ్చి తనింట్లో తినటమే అతనికి సరదా!

జాహ్నవీ హైమవతులు

ఆదివారంనాటికి దాసి కనకమ్మను తోడు తీసుకుని వచ్చింది జాహ్నవి. హైమ కంటె జాహ్నవి అయిదేళ్ళు చిన్నది. బాగా పొడుగ్గా ఉంటుంది. వస్తూనే తనతో బోలెడు ఉత్సాహాన్ని వెంట తీసుకుని వచ్చింది. జాహ్నవి కబుర్లతో ఎక్కడి పనులక్కడ ఉండిపోయాయి హైమకు.

గడియారం మూడుగంటలు కొట్టేసరికి, ఉలిక్కి పడింది హైమ. అప్పటికి తన భర్తకు కాఫీ ఇవ్వలేదని గుర్తుకొచ్చింది. ఉమాపతి ఇల్లు పాత కాలపు జమిందారీ పద్ధతిలో కట్టింది. మొగవాళ్ళ గదులు వేరు, ఆడవాళ్ళ గదులు వేరుగా బాగా ఎడంగా ఇంచుమించు వేరువేరు ఇళ్ళలా ఉంటాయి. వాటిని కలుపుతూ రాతి అరుగులు సన్నగా బాటల్లాగా ఉంటాయి. గబగబ కాఫీ తయారు చేసి దాసిని పంపింది ఉమాపతి కోసం.

"బాబుగారు లేరమ్మా, వెళ్ళిపోయారు" అంది దాసి హైమకు కళ్ళలో నీళ్ళు తిరిగిపోయాయి.

జాహ్నవికిదంతా చిత్రంగా అనిపించింది.

"అదేమిటక్కా! కోపం వచ్చి వెళ్ళిపోయారా?"

"ఛా! ఆయనకు కోపం రాదమ్మా! రోజూ రెండు వ్వరకు నేనే కాఫీకి పిలుస్తాను. ఇంటి కెవరైనా ఆడవాళ్ళు బంధువులొస్తే ఆయన లోపలికి రారు. నేనే పంపిస్తాను. ఇవాళ నీతో మాటల్లో పడిపోయి పంపలేదు."

"పోనీ, బావే అడగొచ్చుగా! కబురు చెయ్యొచ్చుగా!"

"ఆయనకు గుర్తుండదు."

పకపక నవ్వింది జాహ్నవి.

సాయంత్రం ఉమాపతి రాగానే "కాఫీ తాగకుండా వెళ్ళిపోయారా?" అంది బాధగా.

"తాగలేదా?" అన్నాడు ఉమాపతి ఆశ్చర్యంగా. జాహ్నవి ఆపుకోలేక కిలకిల నవ్వింది.

"అదేమిటి బావా! తాగారో లేదో మీకు గుర్తు లేదా?" ఉమాపతి సిగ్గుపడ్డాడు.

"మీ అక్కయ్య నాకు కాఫీ పంపటం మరిచి పోదు. అందుకని నేనే త్రాగేసి మరిచిపోయాననుకుంటున్నాను."

జాహ్నవి మళ్ళీ నవ్వింది.

భర్త అమాయకత్వానికి జాలితో హైమ మనసు కదిలి పోయింది. అతనికి తన మీద ఉన్న విశ్వాసానికి గర్వంతో పొంగిపోయింది. నుదురు కొట్టుకుంటూ "పాపిష్టిదాన్ని. దీంతో కబుర్లు చెప్తూ మీ మాట మరిచిపోయాను, గుర్తొచ్చి కబురు చేసే పటికి వెళ్ళిపోయారని తెలిసింది" అంది గద్గదికంగా. హైమ బాధపడటం చూడలేకపోయాడు ఉమాపతి.

"కాదు. కాదు నువ్వు పాపిష్టిదానివి కాదు. నాకే బుద్ధిలేదు చూడు! నేనొచ్చి అడగలేదు. తాగేసాననుకున్నాను పాపం. నువ్వూ తాగలేదు కదూ! అరెరె! నా మూలంగా ఇవాళ నీకు కాఫీ లేదు."

"లేదులెండి. నేను తాగాను."

"నువ్వు అబద్ధాలాడినా నిజం నాకు తెలుసులే"

ఆ దంపతు లిద్దరినీ ఆశ్చర్యంగా గమనించింది జాహ్నవి. అక్క తనకిచ్చిన కాఫీ తాగేసింది కానీ అక్క తాగిందో లేదో గమనించలేదు. అదంత గమనించవలసిన విషయంగా తోచలేదు. ఇప్పుడాలోచిస్తే అక్క అసలు కాఫీ త్రాగనట్లే గుర్తొచ్చింది.

"సరే! ఇప్పుడు తీసుకోండి పోనీ!" కాఫీ కప్పు అందించింది హైమ.

"నువ్వూ తెచ్చుకో!"

"నేను తాగేసాను."

"అయితే, నేనూ తాగే ఉంటాను"

"అబ్బబ్బ! పోనీ. మళ్ళీ తాగండి."

"నువ్వూ తాగు మళ్ళీ."

"ఒక్క కప్పే తయారు చేయించాను."

"ఇదే ఇద్దరం తాగుదాం."

చెల్లెలి ముందు భర్తతో కలిసి తాగటానికి సిగ్గుపడింది హైమ. ఆ భావం గ్రహించలేని జాహ్నవి అక్కడే కూర్చుని ఇద్దరినీ చిరునవ్వుతో గమనించసాగింది.

కనుబొమ ముడిచి ఓరగా జాహ్నవిని చూపిస్తూ సైగ చేసింది హైమ. ఉమాపతి సిగ్గుపడి, గబగబ కాఫీ తాగేసి వెళ్ళిపోయాడు.

ఉమాపతి జాహ్నవిని కాలేజిలో చేర్పించాడు. జాహ్నవి హాస్టల్లో ఉంటానంటే, హైమా ఉమాపతు లిద్దరూ ఒప్పుకోలేదు.

హైమ ఎన్నిసార్లు రానన్నా తను సినిమాకు వెళ్ళినప్పుడల్లా హైమ నడగటం మానడు ఉమాపతి.

"ఏం హైమా! ఈ సారైనా రావా?"

మామూలుగా అడిగాడు ఉమాపతి.

"ఎలా రాగలనండీ?" మామూలు సమాధానమే చెప్పింది హైమ.


"పోనీ, నేను రావా బావా?" ఉత్సాహంగా అడిగింది జాహ్నవి.

ఉమాపతి బెరుగ్గా హైమ వంక చూసాడు.

"ఏమో! మీ అక్క నడుగు. ఆవిడవన్నీ అపురూపమైన సిద్ధాంతాలు."

"ఏం. అక్కా, వెళ్ళనా?" పసిపిల్లలా అడిగింది జాహ్నవి.

"వెళ్ళు" అనేసింది చటుక్కున హైమ. జాహ్నవి



ఉత్సాహంగా ఉమాపతితో బయలుదేరగానే ఎందుకో మనసంతా కలత బారినట్లనిపించింది హైమకు. కానీ, ఆ కలత స్వరూపమేమిటో, ఆమెకే అర్థం కాలేదు.

* * *

ఉత్తరమైనా లేకుండా అకస్మాత్తుగా వచ్చిన సీతమ్మను చూసి ఆశ్చర్యపోయింది హైమ. ఎవరూ లేకుండా చూసి తలుపులు బిగించి హైమను కౌగిలించుకుని బావురుమంది సీతమ్మ.

"ఏవిటమ్మా!" కంగారుగా అడిగింది హైమ.

"ఇప్పుడేం దారి హైమా! జాహ్నవి కడుపుతోనే!"

హైమ చతికిలబడిపోయింది.

"నిజమా! ఛా! ఇంత మరీ తెలియని తనమేమిటి? ఎలా జరిగింది? కాలేజిలో ఎవరినైనా ప్రేమించిందా? వెంటనే అతనికిచ్చి పెళ్లి చేసెయ్యి." ఆందోళనగా అంది హైమ.

"కాలేజిలో ఎవరినీ ప్రేమించలేదు."

"మరెవరు? స్నేహితురాలి అన్నా?!"

"అయ్యో! హైమా! నా తల్లీ! నీతో ఏం చెప్పనమ్మా?"

"ఏవిటమ్మా?"

"మన ఉమాపతి..."

"నోరుముయ్యి." గట్టిగా అరిచింది ఎన్నడూ పెద్దలను తిరస్కరించటం ఎరగని హైమ. నోట్లో పైట చెంగు కుక్కుకుని కుళ్ళి కుళ్ళి ఏడ్చింది సీతమ్మ. హైమకు తల తిరిగిపోతూంది.

దేవతలాంటి తన భర్త పసిపిల్లలాంటి జాహ్నవి. ఛీ! ఛీ! ఛీ!

ఆలోచించటానికే మనసొప్పటంలేదు. ఎలా సంభవమయింది?

నెమ్మది నెమ్మదిగా గతమంతా గుర్తు రాసాగింది హైమకు.

మొదట్లో తన వడిగే సినిమాకు వెళ్ళినా, రామనాను అడగటం కూడా మానేసింది జాహ్నవి. వచ్చినా రాకపోయినా, తన భర్త తనను సినిమాకు రమ్మని ప్రాధేయపడుతూంటే ప్రాణానికి హాయిగా ఉండేది. రానురాను ఉమాపతి అలా అడగటం మానేసేసరికి మనసుకి కష్టంగా వేసేది. అయినా సరిపెట్టుకుంది. క్రమక్రమంగా జాహ్నవి ఉమాపతుల నడుమ పెరుగుతూన్న చనువు తనకు 'అదోరకంగా' అనిపించక పోలేదు. కానీ "భర్త మీద అనుమానమా?" అని తనను తనే అదిలించుకొంది.

"ఎబార్షన్‌కు ప్రయత్నించాను కాని..."

"ఎబార్షనా?"

"అవును. ఏంచెయ్యను? నా కిద్దరూ కూతుళ్ళే, నీ గుండెల్లో ఇదెంత చిచ్చో నాకు తెలియదా? ఏం చెయ్యను హైమా?" -

"కానీ, ఇది నిజంకాదు."

"అయ్యో! పిచ్చితల్లీ! వాళ్ళే స్వయంగా చెప్తుంటే నిజం కాకపోవటం ఏవిటమ్మా!"

"దేవుడు దిగొచ్చి చెప్పినా, నేను నమ్మను."

సీతమ్మకు కొంచెం కోపం కూడా వచ్చింది.

"ఇదుగో! ఈ పిచ్చి నమ్మకమే ఇంతకు తెచ్చింది. ముందే ఒక కంట కనిపెట్టి ఉంటే ఇంత ముని గేదా?"

"నమ్మకమే పొరపాటయిందా? నా భర్తను నేను మనసారా విశ్వసించటమే అపరాధమయిందా?"

తనను తను ప్రశ్నించుకుంటున్నట్లు చిన్ననాటి నుండే తను నేర్చుకున్న ధర్మసూత్రాలను ప్రశ్నించినట్లు మానవత్వాన్నే నిలబెట్టి అడుగుతున్నట్లు అంది హైమ.

"ఏం చెయ్యమంటావు హైమా? ఎక్కడైనా గుక్కెడు విషం తెచ్చి దానికిచ్చేద్దామా?"

తనేం చెప్పగలదు? ఏం చెప్పాలి?

"అదే మంటుంది?"

"సిగ్గుమాలినది. నోటి కొచ్చినట్లు పేలుతుంది. నువ్వే అడుగు."

హైమ లేచి నీరసంగా అడుగులు వేస్తూ ఒక మూలగా కూర్చుని చదువుకుంటున్న జాహ్నవి దగ్గర కొచ్చింది. చెల్లెలి ముఖం చూడగానే ఎందుకో దుఃఖం పొంగుకొచ్చింది హైమకు. జాహ్నవి పక్కన కూలబడి గుండెలు పగిలేలా ఏడ్చింది. ఒక్కమాట కూడా లేకుండా తలవంచుకు కూర్చుంది జాహ్నవి.

ఎంతో సేపు ఏడ్చి చెల్లెలి ముఖమైనా చూడకుండా లేచొచ్చేసింది హైమ. అది కోపంకాదు. అసహ్యం కాదు. తిరస్కారంకాదు. జాలి.

అలా బొమ్మలా కూర్చున్న చెల్లెలు పతిత అనిపించలేదు హైమకు. తనకు కలిగిన ఆపదను కూడా గ్రహించలేని పసిపిల్లలా అనిపించింది.

దాచటానికి వీల్లేని దశలో ఈ విషయం బహిరంగం కాక తప్పలేదు.

హైమ తరఫు బంధువులందరూ ఉమాపతి దగ్గర కొచ్చారు. ఉమాపతి అందరినీ గౌరవంగా ఆహ్వానించాడు.

"ఇప్పుడే మంటారు?"

"ఏవిటి?"

"అదే! జరిగినదానికి"

"ఏం జరిగింది?"

బంధువులంతా ముఖముఖాలు చూసుకున్నారు.

"డబాయించబోకండి. మీకు తెలియకుండానే జరిగిందా?"

"ఏం జరిగిందసలు?"

"జాహ్నవి కడుపుతోవుందని మీకు తెలియదా?"

సంతోషంతో ఉమాపతి ముఖం వెలిగిపోయింది.

"అరె! నాకు చెప్పలేదు. జాహ్నవి కడుపుతోనా? చాలా సంతోషం. లేడీ డాక్టర్ దగ్గరకు తీసికెళ్తాను. ఇంకమీదట ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండాలి. రాత్రిళ్ళు ఎక్కువ సేపు మేలుకోకూడదు. చలిగాలిలో..."

"ఇందుకు కారకులు మీరేనని ఒప్పుకుంటారా?" మధ్యలో విసుగ్గా అడిగా డొకాయన.

"అవును. నేనే! నేనే తండ్రిని కాబోతున్నాను. వాడికి ఏం పేరు పెడితే బాగుంటుంది? బెంగాలీ పేర్లు చాలా బాగుంటాయి. మనోజకుమార్, కిశోర్‌కుమార్, కిరణ్ కుమార్."

బంధువులు మళ్ళీ ముఖముఖాలు చూసుకున్నారు.

"అది సరేనండీ! మీరు ముందు వెంటనే జాహ్నవిని పెళ్లి చేసుకోవాలి."

"పెళ్ళా? నేను హైమను పెళ్ళి చేసుకున్నాను."

"జాహ్నవిని కూడా పెళ్లి చేసుకోవాలి."

"ఎలా? లా ఒప్పుకోదు."

"ఈ సంగతి ముందు తెలియదా?"

"తెలుసు."

"మరెందుకిలా చేశారు?"

"ఎలా చేశాను?"

బంధువులకు నవ్వూ కోపమూ కూడా వస్తున్నాయి.

"అదేనండీ! జాహ్నవిని...."

"అవును. జాహ్నవిని ప్రేమించాను. మనసారా ప్రేమించాను. గాఢంగా ప్రేమించాను. నా ప్రాణాలతో సమంగా ప్రేమించాను. ఇంకా..."

"ఇంకా అక్కర్లేదు. మాట్లాడక జాహ్నవిని పెళ్లి చేసుకోండి."

"పెళ్లి..నేను..హైమను.."


"మరి. మీ ప్రేమ ఏం ప్రేమండీ?"

"నా ప్రేమను శంకిస్తున్నారా? ప్రమాణం చేస్తాను. త్రికరణశుద్ధిగా.."

వచ్చిన వాళ్ళ తలలు పగిలిపోతున్నాయి. అందులో హైమ మేనమామ విసురుగా లేచి నిల్చొని తీక్షణంగా అన్నాడు:

"ఇంక అనవసరం మాటలొద్దు. మీరు జాహ్నవిని పెళ్లి చేసుకుని తీరాలి. తప్పదు. పరిస్థితి మాటలు కతీతమయిపోయింది." అంటూ బయటకు నడిచాడు. మిగిలిన వాళ్ళూ వెళ్ళిపోయారు. అప్పటికి ఉమాపతికి తన స్థితి అర్థమయింది. రెండుచేతులతో తలబట్టుకుని సోఫాలో కూలబడ్డాడు.

(సశేషం)



తెల్ల గులాబి

అప్పాజీ



"ప్రియమైన తెల్ల గులాబికి!..............

వేసవి రోజుల్లో నిన్ను - చూస్తుంటే నాకెంతో జాలిగా ఉంటుంది సరోజా! బిగువైన గౌను.. గాలి చొరకుండా కాళ్లకు మేజోళ్ళు... రోజుకుపది గంటలు రోగులకు సేవ చేస్తూ ఆసేవలో ఎంతో ఆనందాన్ని అనుభవిస్తుంటావు......ఇంటికి వచ్చి గౌనువిప్పి దేహాన్ని తేలికైన చీరలో ఇముడ్చు కున్న తర్వాత నీకు ముందుగా సాక్షాత్కరించేది ఎవరో చెప్పనా? నీవు ముద్దుగా పెంచి పెద్ద చేసిన తెల్లగులాబీ మొక్కలు—వాటికెదురుగా ఎంతో ఎత్తుల్లో పెరిగిన మాపెరటి లోని ఎర్రగులాబీ మొక్కల్ని తవివి తీరా చూస్తూ పుల్లోనే వాటికి స్నేహం నేర్పి స్నేహంతోనే పిట్టక ప్రణయ మంత్రం కూడా నేర్పిస్తుం టావుకదూ!... నన్ను తెల్ల గులాబి అని జాబుల్లో ముద్దుగా పిలుస్తుంటారే! ఆపేరుకు నేను తగిన దాననా మోహన్ బాబూ? అని మొన్న వ్రాసిన జాబులో ప్రశ్నించావు. ఎంత ఆలో చించినా అంతకన్నా ముద్దు పేరు మంచిపేరు మరొకటి లభించలేదు సరోజా! తెల్లటి ముద్దు ముఖం తెల్లటి పలువరుస ఎంతో తెల్లగా వున్న తెల్లని దుస్తులు అంతకన్న నిర్మలమైన తెల్లని నీమనసు— తెల్ల గులాబీకన్నముద్దొచ్చే పేరు మరేముంది సరోజా! నన్ను ఎర్రగులాబీ అని కూడా పిలుస్తుంటావు? ఆపిలుపులో ఎంతఆత్మీ యత వుంది సరోజా! పెరిగి పెద్దదవుతూన్న మన స్నేహ స్వరూపము ఆఖరుకు ఎలా మారుతుం దంటావు? అటు మీ అమ్మ—ఇటు మాఅన్నయ్యా మనల్ని ఒకకంట కనిపెడుతున్నట్లే వుంది. మనిద్దరినీ చనువుగా వుండమని చెప్పే ఆకిటికీమీద అన్నయ్యా కెంత కోపమనుకున్నావు? ఆదివారం ఆగిపోకుండా రామకృష్ణా బీచిలో కలుసుకోవాలి— అమ్మను మాత్రం నీ వెనుకని తీసుకు రాకు

—నీ ఎర్రగులాబి."

సరోజ మోహన్‌బాబు వ్రాసిన జాబును ఎన్నో మార్లు చదువుకుంది— హృదయానికిచంటి పాపలా అదుముకుంది. దానికి కొద్దిపాటి సెంటు పూసి డ్రాయర్లో ఓమూల పదిలంగాపెట్టిదాని మీద ఓ తెల్ల గులాబీని దాని ప్రక్కనే ఓఎర్ర గులాబీని అమర్చింది.

ఆదివారం రానే వచ్చింది. అమ్మతో అబద్ధం చెప్పింది. ఒంటరిగానే బీచికి పోయింది. జనసమూ హము లేనిచోట మోహన్‌బాబుని కలుసుకుంది.

"సరోజా! మూడు ఎర్రగులాబీల మధ్య ఓతెల్ల గులాబీని ఎంత చక్కగా అమర్చి జడలోపెట్టు కున్నావు.........దీనికి ప్రత్యేకమైన అర్థం ఏమైనా వుందంటావా?"

"వుంది మోహన్ బాబు! ఎర్రగులాబీలు ప్రతినిధి మీరేగా! మీహృదయ సీమలో పొందికగా భక్తితో ప్రేమతో అత్యంత అణుకువతో తెల్ల తెల్లగులాబీ పదిలమైన చోటు చూసుకుంది మోహన్ బాబూ!..... కాదంటారా?" ఆమాటను అంతముద్దుగా అడగటములో సరోజ ఎంతోనేర్పు చూపింది.

అలాంటి అవకాశము మరి లభిస్తుందో లేదో అన్న ఆత్రుతతో ఎన్నెన్నో విషయాలు మాటలాడు కున్నారు. అప్పుడప్పుడు చంద్రుడు వాళ్లబాధచూడలేక నల్లటి మబ్బుల వెనుక చాలసేపు దాక్కునే వాడు. అలాంటి సమయాన్ని సద్విని యోగం చేసుకుని మెల్లగా లేచారు.

"మోహన్ బాబూ! మెల్లగా ఇంటికి పోదాము. నే వెళ్లిన అరగంటగ్గాని మీరు ఇంటికి రాకండి. ఇద్దరమూ కలిసి వెళ్ళినట్టు వెళితే మనవాళ్ళు అనుమానించడానికి అవకాశముంటుంది కనుక.... మరీ మరీ హెచ్చరించి చెపుతున్నా మోహన్‌బాబూ! చదువుమాత్రం ఏమాత్రం అశ్రద్ధ చేయకండి ఈ ఏడుకూడా మంచి మార్కులతో పాసవాలి."

బరువు బాధ్యతలు మోస్తున్న వాళ్ళు చెప్పినట్లు చెప్పింది. ఉజ్జ్వలమైన భవిష్యత్తు కోసము వెలుగు బాట వైపుకు చేయి పట్టుకుని లాక్కు పోయే స్నేహితురాలిలా చెప్పింది.

"నామీద విశ్వాసముంచు సరోజా!,,

ఇద్దరూ చంద్రుడికి కృతజ్ఞత చెపుతూవిడి పోయారు.

రంగనాయకులు నాయుడు కుర్చీలో కూర్చుని ఎప్పటిలానే తమ్ముడి భవిష్యత్తు పిల్లల అభివృద్ధి గురించి దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. సరోజ తల్లి కాంతమ్మ మోహన్ బాబూ వదిన సీతమ్మ వాకిట్లో కబుర్లు చెప్పుకుంటున్నారు. సరోజ గేటు తెరచుకుంటూ వచ్చి తనగదిలోకి వెళి ముందు నాయుడు గారికి పిత్ర సమానునిగా

కొండంతని అయిన తాను పనిచేస్తున్న ఆఫీ సర్‌కి హెడ్‌క్లర్కుగా ఉంటుంచేతను నమస్కారం చేసింది.

కూతురు రాగానే శాంతమ్మలోనికి వెళ్ళిపోయింది.

"సినిమా మైనా కాలేదు అప్పుడే వచ్చేశా వేమమ్మా?"

"వెళ్ళాలనే అనుకున్నానమ్మా!... రేవతి లేదూ! వాళ్ళింటిదగ్గర కాసేపు గడిపి ఇలా వచ్చేశాను."

నాయుడుగారి పెద్దకుర్రాడు అప్పుడే వచ్చి తండ్రి చెవిలో ఏదో చెప్పి లోనికి పోయాడు. నాయుడు గారి ముఖం ఎరుపెక్కింది. ఎప్పటికప్పుడే దెబ్బ తింటూన్న తన ఆరోగ్యం—అరడజను ఆడపిల్లలు వాళ్ళ భవిష్యత్తు— మోహన్ బాబు చదువుమీద పెట్టుకున్న గంపెడాశ— లక్ష్మీ సంపన్నులైన జోగారావుగారితో సంబంధము— తద్వారా వచ్చే ఆస్తిపాస్తులతో తనకుటుంబ రక్షణ —వీటన్నింటినీ ఒక్క చిలిపి నవ్వుతో సరోజ కాజేయాలని చూస్తోంది.

అప్పటికప్పుడే నాయుడుగారు బలహీనులై పోయారు. అప్పుడే వచ్చిన తమ్ముడి సహాయంతో మెల్లగా లోనికి వెళ్ళారు భోజనానికి. తమ్ముడి నోటిని విడిచిపెట్టే ముందు తృప్తిగా ముద్దు పెట్టుకుని మరీ విడిచిపెట్టారు. ఆముద్దులో ఏదో బాధ— ఏదో ప్రాధేయ పూర్వకమైన ప్రార్థన ఇమిడి వున్నాయి. మోహన్ బాబుకి అయో మయంగా వుంది అన్నయ్య ప్రవర్తన. అటు సరోజ గదిలోను ఇటు తన ఇంటి వాతావరణములోను అంతా ప్రశాంతంగానే వుందే! వదిన ముఖంలో గాని, అన్నయ్య పిల్లల ముఖంలో గాని ఏమాత్రం అనుమాన చిహ్నాలు లేవు—.

రాజబాబు వెనుకనున్న గదిలో మవునంగా చదువు కుంటున్నాడు. మోహన్ బాబు ఏదో పనున్నట్టు ఆగదిలోకి వెళ్ళి పుస్తకాలవి సర్దుతూ—

"సాయంత్రం ఎక్కడికి వెళ్ళావ్?" అని అడి గాడు.

"అలా రామకృష్ణా బీచి వైపు ఓ పావుగంట తిరిగి వచ్చా చిన్నాన్నా!"

మోహన్‌బాబు చేతిలో వున్న పుస్తకం ద్వారా విద్యుచ్ఛక్తి ప్రసరించి నట్టయింది. అన్నయ్య లానే తాను కూడా బలహీనుడై పోయాడు.

నాయుడుగారికా రాత్రి నిద్ర పట్టటము లేదు. తాను చదివిన పుస్తకాల్లో ఇల్లాంటి సంఘటన లెన్ని లేవు? పెంచి పెద్దచేసినందుకు వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు పట్టెడన్నం పెట్టకుండా పరాయి స్త్రీలతో కులుకుతూ విలాసంగా తిరిగేవాళ్ళెందరు లేరు! సరోజ మోహన్ బాబుకూ తనకూ వున్న శాశ్వత బంధాన్ని త్రుంచదు కదా! సరోజ మోహన్ బాబుని తప్పుత్రోవలో నడిపిస్తోంది. ఆపిచ్చి కోపంలో నాయుడుగారు బ్రహ్మాండమైన నిర్ణయానికి వచ్చారు. తమ్ముడి పురోభివృద్ధికి తన పిల్లల భవిష్యత్తుకు ఎవరూ అడ్డురాకూడదు. సంవత్సరం క్రితం సరోజ మీద వచ్చిన కాగితమ్మీద ఏచర్య తీసుకో కుండానే ఆవిడ పర్సనల్ ఫైల్లో పెట్టారు. అది మళ్ళీ పైకి తీయాలి. అదే ప్రతీకారంగా ఉపయోగించాలి. ఒక్క అడుగు ముందుకు వేసిందో ఉద్యోగం వూడ గొట్టింపజేసి ఆస్తి తన కలానికి తేవుడిచ్చాడని నాయుడు గారు హూంకరించారు.....

"సీతా! మోహన్‌బాబు స్నేహితుల దయా భిక్ష మీద ఆధారపడి రెండేళ్ళు పూర్తిచేసి మూడో ఏడు చదువుతున్నాడు. బిక్షగాడిలా స్నేహితుల మీద ఆధార పడటము నాకేమా త్రం ఇష్టం లేదు. జోగారావుగారి సంబంధాన్ని మోహన్ బాబు వూఁ అంటే చాలు. అడ్వాన్సుగా డబ్బిస్తారు. చదువునిర్విఘ్నంగా సాగుతుంది. మోహన్ బాబు గొప్పింటివారి అల్లుడవుతాడు. వాడు సుఖపడి మనల్ని సుఖపెడతాడు."

"నిజమేలెండి! అమ్మాయి బాగోదని బాబు ఆవిషయం ఎత్తే సరికి ఆమడదూరం పారిపోతు న్నాడు. ఇంతకూ పెళ్ళయాక ఇంటల్లుడ్ని చేసు కుని పూర్తిగా వాళ్ళవశం చేసుకుంటారేమో అని నాకు భయంగా వుందండీ!"

"వాడాడుతున్న ఆటకు నువ్వు కూడ అండ వేస్తున్నావన్న మాట!"

"అబ్బే! నాకలాంటివేమీ లేదండీ! నామీద విశ్వాసముంచండి— మోహన్‌బాబు నా పెద్దకొడుకు. త్వరగా చదువు ముగించి ఉద్యోగంలో చేరి మన కుటుంబాని కెంతో సహాయం చేస్తాడని వేయి కళ్ళతో చూస్తున్నానండీ!"

"వాళ్ళా నమ్మకం సన్నగిల్లి పోతోంది సీతా!" కంఠం బాధతో ధ్వనించింది. అంత అధైర్యంగా భర్త నెప్పుడూ చూడలేదు సీతమ్మ. అక్కడక్కడ అమాయకంగా నిద్రపోతున్న గంపెడుపిల్లల్నిచూశాడు నాయుడుగారు. తన అనారోగ్యం యీ పిల్లల్ని ఎప్పటికైనా మోసం చేస్తుంది. అలానే తమ్ముడు కూడ మోసం చేస్తేనో! వాళ్ళన్నమో రామ చంద్రా! అని అడుక్కు తినరూ? అంతులేని అశాంతి పట్టుకుంది.

ఒకరోజు వదిన సీతమ్మగారు అన్నయ్య అభిప్రాయాన్ని చూచాయగా మళ్ళా చెప్పింది. అంతే! మోహన్‌బాబు ముఖంలో చెక్కితే నెత్తురు లేదు.

"వదినా! యీ ఇంటి భవిష్యత్తు నానెత్తిని వేసుకుంటున్నాను. నామీద పూర్తి విశ్వాస ముంచండి. నేనేదో చదువుకుని సుఖమయ జీవి తాన్ని గడుపుతూ అన్నయ్య ఆశించిందానికి భిన్నంగా ప్రవర్తిస్తాననుకున్నారా? .... ఆఖరు మాటగా చెపుతున్నాను. నాకిష్టం లేని పెళ్ళి చేసుకుని జీవితాంతం బాధ పడలేను .... అందు కనే నే పెళ్ళి లేకుండానే వుండి పోతాను"....

"పెళ్ళిలేకుండానే జీవితాంతం వుండి పోవ టము సాధ్యమంటావా సీతా! .... వాడి ఉడుకు రక్తం ఎన్ని అబద్ధాలాడిస్తోందో చూశావా....!"

మళ్ళా సరోజ మీద వచ్చిన కాగితాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు నాయుడుగారు. ఆ పిచ్చి కోపంలో దానికి పని కల్పించారు. ఒక్క కాగితం వంద కాగితాలుగా తయారయాయి.

సరోజనాటిన తెల్ల గులాబి మొక్కలు పూస్తు న్నాయి. ఎవరికోసమో పూసి పూసి విరక్తితో వాడిపోతున్నాయి. ముచ్చటగా ఒక్క పూవుతీసి ముడుచుకోలేక పోతోంది.

"అన్ని పువ్వులూ అలా వాడి పోతున్నాయి. విహారినుంచి ప్రత్యేకంగా తెచ్చి మరీనా టావు తెల్లగులాబి మొక్కల్ని. సెలవు రోజులేగా మొగ్గ టగా జడలో పెట్టుకో పిల్లా" సీతమ్మగారు చెప్పగా చిన్న నవ్వు నవ్వి వాళ్ళ పాపల్ని పిలిచి ఎన్నో పువ్వు లిచ్చింది సరోజ.

"వాటి ప్రక్కనే ఎర్ర గులాబీలు పెట్టుకుంటే ముచ్చటగా వుంటాయి కదక్కా!" అంది సీతమ్మ గారి పెద్ద పిల్ల రమణి.

సరోజ ఏమీ అనలేదు. అనుమానం పడ కుండా మాటమార్చి "చూడండి! ఒక నెలరోజుల సెలవులో మావూరు పోతున్నాను. జడిపిస్తాలు గోడమాకి మొక్కల్ని పాడు చేస్తారు. యీ మొక్కల్ని జాగ్రత్తగా తీసి మీమొక్కల దగ్గర నాటించండి" అంది.

"అలాగే లేమ్మా! మాపెద్ద పాపకు మొక్కల పోషణమంటే మహా సరదా! దానికాపని అప్ప చెప్పు— ఎంత ఏపుగా పెంచుతుందనుకున్నావు."

సరోజ ఆమాటలో అన్నాళ్ళ మంచి వుంది గాని ఏమాత్రం సామాను కూడా కొనుక్కోలేదు. పెట్టె బెడ్డింగు వంట పాత్రలు రెండు మంచాలు మర్నాడే ప్రయాణము, పైని మడత మంచంమీద రమణి సరోజ పడుకున్నారు. రమణి ఆకాశంలో చుక్కలు లెక్క పెడుతోంది. మధ్య మధ్యను "ఏమైనా కథలు చెప్పక్కా!" అని సరోజనడుగుతోంది. రమణిని సరోజ ఎన్నో సార్లు ముద్దు పెట్టుకుంది. ఆపలేని దుఃఖం కన్నీటి జల్లులుగా మారింది.

"రమణి! నే ఏడ్చినట్టు ఎవరికీ చెప్పకు. ఏడు స్తూనే పుట్టాము. ఏడుస్తూనే బ్రతికాను. యీ యీమధ్య మనసు వూరడింపుకు నవ్వటంమొదలు పెట్టాను. ఆ ఆశను నిరాశగా మారింది. కలిసి మెలిసి వున్నామేమో వెళ్ళలేక వెళ్ళలేక ఏడు స్తున్నాను."


అమాటల్లోని బాధను రమణి గ్రహించలేదు. పైపెచ్చు ఆవులింతలు తీస్తోంది.

"నేమళ్ళా తిరిగి రాను రమణి! మా వూళ్ళోనే వుండిపోతాను. యీ రెండు మంచాల్ని మోసుకు పోలేను. మీరే తీసికోండి. యీ విషయం మాత్రం నేవెళ్ళి పోయిన తర్వాత చెప్పు. ఇప్పుడు మాత్రం వద్దు................"

సరోజ తల్లిలో వ్యగ్రామం తెల్లవారుఝాము బండికి బయలు దేరి పోయింది. వెళ్ళేముందు ఓ సారి వాళ్ళకు చెపితే బాగుంటుందేమో అని తల్లి సూచాయగా అందికాని నిద్రాభంగమని సరోజ చెప్ప తప్పించుకుంది. బాదం చెట్టు మీద కాకులు బ్రహ్మాండమైన గోలచేస్తున్నాయి. ఖాళీగావున్న గదిలోకి పిల్లలు పోయి రెండు మంచాల్ని తెగ త్రొక్కు తున్నారు.

మోహన్‌బాబు పరధ్యాన్నంగా వున్నాడు. వెళ్ళే ముందు సరోజ ఒక్క మాట చెప్పిందికాదే అని మథన పడి పోతున్నాడు. నాయుడుగారువరండాలో పచార్లు చేస్తూ ఓప్రక్క తమ్ముడ్ని కనిపెడుతూ మరో ప్రక్క పిల్లల్ని కసరు తున్నారు ఆ మంచాల్ని అలా త్రొక్కవద్దని.

"సరోజక్క యీ రెండు మంచాల్నీ మనల్ని తీసికోమంది నాన్నా! ....వాళ్ళి రానేరాదట!..... నన్నుముద్దు పెట్టుకుంటూ రాత్రి ఎంత ఏడ్చిం


అమృతాంజనం
వాడి శీఘ్రంగా నివారణ పొందండి
స్థానికంగా ఉండే బాధను నివారణ చేసుకోడానికి ఊరికే మందులు ఎందుకు పుచ్చుకుంటారు? నొప్పి ఉన్నచోటుమీద అమృతాంజన్ రాసి అమోఘంగా శీఘ్రంగా నివారణను పొందండి. ఏ అపాయం లేకుండా బెణుకులకు కండరాల నొప్పులకు తలనొప్పికి ఇంకా కీళ్ల నొప్పులకు అమోఘంగా గుణమిచ్చే అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు. అమృతాంజన్ గుండెజలుబుకు సాధారణ జలుబులకు కూడా మంచి మందు. కొంచెం కొంచెమే ఉపయోగించవలసి ఉంటుంది. కాబట్టి ఒక సీసా మీ కుటుంబానికంతా కలిసి నెలల తరబడి వస్తుంది. అవసరానికి ఎప్పుడూ అమృతాంజన్ ఉంచుకోండి. అమృతాంజన్ 70 ఏళ్ల ప్రసిద్ధిని పొందిన నమ్మకమైన గృహ ఔషధం.
అమృతాంజన్ నొప్పుల జలుబుల నివారణకు 10 రకాల ఔషధాలు చేరిన మందు
బెణుకుడు నొప్పి
ఎంత ఎక్కువగా ఉన్నా
బెణికినచోటే కదా!
AMRUTANJAN
Pain Balm
AMRUTANJAN
PAIN BALM
AMRUTANJAN LTD
అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

తెల్లగులాబి

దనుకున్నారు" రమణి అమాయకంగాచెప్పుకు పోతోంది.

మోహన్ బాబు హృదయము బాధతోనిండి పోయింది. "ఒక్కసారి చెపితేగాదూ! ఎంత కఠి నంగా తయారయావు సరోజా!" అని లోలోన దుఃఖాన్ని దిగమ్రింగుతున్నాడు.

"సరోజా! బహుశా సరోజ తిరిగి రాదను కుంటాను." అన్నారు నాయుడు గారు.

అందరూ ఆయనవైపు ఆతృతగా చూశారు.

"ఇవాళో రేపో ఉద్యోగంనుంచి తొలగిస్తున్నట్లు జారీచేసిన ఆర్డర్లు వాళ్లవూరికి చేరవచ్చు. అందు కని మరి తిరిగివచ్చే అవకాశంలేదు."

సీతమ్మ ఏమీ అనలేదు. ఆగదివైపు జాలిగా మాత్రం చూసింది.

"మళ్లీరాదా అన్నయ్యా?" అన్నాడు మోహన్ బాబు. అంతసేపూ ఆపుకున్న కన్నీళ్లు బిలబిల రాలాయి.

"చూడు మోహన్! దానివల్లోపెడి మంచి సంబంధాన్ని కాదనేస్తున్నావు. ఎప్పుడో ఆవిడమీద వచ్చిన ఫిర్యాదును పైకితీశాను...నేరం రుజువైంది."

"నేరమా?"

"ఆ. సరోజ స్కూలు సర్టిఫికెట్లో కొంత కాపనివుంది......తాను నిజంగా అశాఖకు చెందింది కాదని ఎవరో వాళ్లవూరివాళ్లు ఫిర్యాదు చేశారు."

"ఎంతపని చేశావన్నయ్యా! సరోజ నన్ను వలలో వేసికొందా! లేదన్నయ్యా లేదు, ఆరోజులు గుర్తున్నాయా! నాకు మెడిసన్లో సీటు వచ్చి నప్పుడు ఇంట్లో డబ్బులేక వచ్చిన అవకాశాన్ని కాళ్లతన్నుకుని ఏ గుమస్తాగానో ఎక్కడైనా చేరా లనుకున్నాను—నాకు ధైర్యంచెప్పి యీ రెండేళ్ల నుంచీ సరోజ నాకు ధన సహాయంచేసి చదివిస్తోం దన్నయ్యా! తానూ, నేనూ నీలంటే జీవితభాగి స్వాములమై నీ కుటుంబాన్ని నాలుగుచేతులతో సాకి పిల్లలకు ఉజ్జ్వలమైన వెలుగుబాటచూపా లని ఎన్నోసార్లు ప్రమాణం చేసుకున్నామన్నయ్యా! నీవు తనమీద కత్తికట్టినట్లుగాని ఏపాటి సహా యం కావాలనికాని ఒక్కనాడైనా నోరువిడిచి అడగటంకాని జాబుల్లో వ్రాయటంకాని చేయలే దన్నయ్యా!"

నాయుడుగారు నిశ్చేష్టుడైపోయారు

భార్య సీతమ్మ సహాయంతో మెల్లగా మంచం మీద కూర్చోగలిగారు.

ఆ పరిస్థితుల్లో అన్నయ్య ప్రాణంపోయిన వాడిలా అయిపోతున్నాడు—వదిన సీతమ్మ గడగడ లాడిపోతోంది.

పిల్లలందరూ "నాన్నా!" అంటూ చుట్టు ముాగారు. వదిన పవిత్రమైన నుదుటి తిలకాన్ని చూశాడు మోహన్‌బాబు. పిల్లల అమాయక ముఖాల్ని చూశాడు.

సిగ్గుల పెళ్లికూతురిలా ఎర్రగులాబీమొక్కల ప్రక్క నిల్చున్న తెల్లగులాబీ మొక్కల్నిచూస్తూ "జోగారావుగారి సంబంధాన్ని చేసుకుంటానన్నయ్యా" అన్నాడు.

శుభమో అశుభమో ఎక్కడో తీతువ పిలిపి శబ్దం చేసినట్లయింది. ●

ఉచితము!

అమూల్
బేబీ పుస్తకము



అమూల్ బేబీ పుస్తకము ఇప్పుడు ఉచితంగా తల్లులకు ఇవ్వబడుతుంది. గర్భధారణ, ప్రసవానికి ముందర జాగ్రత్త. ప్రసవము, తల్లి పాలు, ఇతర ఆహారములు. మిశ్రమ ఆహారమును అలవాటు చేయుట. పిల్లవాని దినచర్య. పిల్లవాని అభివృద్ధి. జబ్బులను అరికట్టుట. ప్రధమ చికిత్స పశితనమందలి సాధారణ రోగములు మరియు జబ్బుతో నున్న పిల్లవాని యొక్క సంరక్షణను గురించి వాస్తవికమైన అధ్యాయములు గల ఈ 48 పేజీల పుస్తకము సులభశైలిలో అగ్రగణ్యుడైన ఒక స్పెషలిస్టుచే వ్రాయబడినది.

ఈ క్రింది కూపన్‌ను నింపి
పోస్ట్ బ్యాగ్ 10124,
బొంబాయి-1కు,
ఖర్చుల నిమిత్తమై
60 పైసల స్టాంపులతో పంపండి.

పోస్టు బ్యాగ్ 10124కు, బొంబాయి-1

తెలుగులో వ్రాయబడిన అమూల్ బేబీ పుస్తకము యొక్క ప్రతిని ఉచితంగా నాకు పంపండి

స్పష్టమైన పెద్ద అక్షరములలో పేరు మరియు ఎడ్రెస్ } ____________

TL 108

ASP/AMF/33 TEL

సప్తభాతం

(సీరియల్)

రంగధామ్

జరిగిన కథ

సత్యమూర్తి, ప్రకాశం చిన్ననాటి స్నేహితులు. చాలాకాలానికి అనుకోకుండా కలిశారు. సత్యమూర్తి ప్రకాశం సుగర్ ఫ్యాక్టరీలో అకౌంటెంటుగా చేరాడు. ఆ ఫ్యాక్టరీ వ్యవహారాల ప్రకాశానికి ఎక్కువ నరపతి వున్నట్టు గ్రహించాడు సత్యమూర్తి. ప్రకాశం, రామదాసుకు సంబంధించిన జాడ తెలియని ఒక అమ్మాయికోసం వెదుకుతున్నాడు. ఆమెను వశపరచుకుంటే కావలసినంత ఆస్తి దక్కుతుంది. ఆ అమ్మాయి భానుమతి. దామోదరం భానుమతిని మంచిచేసుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. సత్యమూర్తి, భానుమతి పరస్పరం ఆకర్షించుకున్నారు. సత్యమూర్తిద్వారా దామోదరం గురించి తెలుసుకుంటుంది భానుమతి. ప్రకాశం వ్యవహారాలపై దర్యాప్తు జరిగినా విజయం అతనికే దక్కింది.

16

మాలతి ఎదురు చూస్తున్న వ్యక్తి రానేవచ్చింది. ఆమెను చూడగానే వికసించిన మొహంతో ఎదురొచ్చి, "హల్లో! భానుమతీ నీకోసం ఇందాకటి నుండి ఎదురు చూస్తున్నాను." అంది, లేచి నుల్చుని భానుమతి చేతిని పట్టుకుని. భానుమతి చిరునవ్వుతో మాలతిని, "నువ్వు రమ్మన్నావని కబురు తెలియగానే ఏదో ముఖ్యమైన పని అయి వుంటుందనుకున్నాను." అంది.

"నాకు ముఖ్యమే. నీకు ముఖ్యమైన పనిమాత్రం కాకపోవచ్చు. అన్నట్టు ఇతను మా అన్నయ్య. పేరు సురేంద్రనాధ్ బెనర్జి."

"నమస్తే." అంది భానుమతి అతనిని చూసి.

"నమస్తే." అన్నాడు బెనర్జి, అంతవరకు న్యూస్‌పేపరు ముఖానికి అడ్డంపెట్టుకున్న వాడల్లా అది తీసేసి, అతివినయంతో. భానుమతి ముఖంలోని గంభీరత కొద్దిగా అతణ్ణి ఆశ్చర్య పరిచింది కాని, మనసులో 'పట్టితే ఇలాటి పిట్టనే పట్టాలి' అనుకున్నాడు, ఆమె అందాన్ని గమనిస్తూ. "కూర్చోండి" అని తను లేచి, ఆమె సోఫామీద కూర్చున్నాక మళ్ళీ కుర్చీలో కూచున్నాడు.

"మొన్న కొంచెంసేపు మనిద్దరం కలిసి సముద్రపు టొడ్డున కాలం గడిపిన దగ్గర్నుండీ, మళ్ళీ అలా కాస్సేపు కూచుని మాట్లాడుకోవాలని తెగ ఆత్రుతగా వుంది. అందుకని ఇవాళ ఎలాగైనా నీలు చేసుకుని రమ్మని నీకు కబురంపాను. నువ్వు సాధారణంగా ఎక్కడికీ వెళ్ళవని నాకు తెలుసు. అయినా నా విషయంలో ప్రత్యేకత చూపిస్తావనుకున్నాను." అంది మాలతి.

"సాయంకాలం ఎక్కడికైనా షికారు వెళ్ళా అంటే నాకూ ఇష్టమే. మునుపు రోజూ విధిగా అనంతరావు మాష్టారింటికి వెళ్ళేదాన్ని. కాని ఈ మధ్య వాళ్ళమ్మాయి ఊరు వెళ్లడం వలన, అక్కడికి వెళ్లటంలేదు. మా యిల్లు కొద్దిగా దూరమవటం వలన కాలేజీనుండి సాయంకాలం ఇంటికి నడిచివెళ్ళేసరికి చీకటి పడుతుంది. అందువల్ల ఎక్కడికీ వెళ్లకుండా తిన్నగా ఇంటికి వెళ్ళిపోతూంటాను." అంది భానుమతి.

"పోనీ ఇవాళ అలా షికారు వెళ్దాం పద." అంది మాలతి.

"మంచి పిక్చరొకటుంది వెళ్లాయి, సరస్వతిలో. దానికి వెళ్తే బాగుంటుందేమో." అని బెనర్జి సలహా ఇచ్చాడు.

"ఏమిటది?" అని ఆత్రుతగా అడిగింది మాలతి.

"కాశ్మీర్‌కి కలి"

"ఓ. తప్పకుండా వెళ్ళాలి." అంది మాలతి ఉత్సాహంగా.

"నాకు సినిమాలంటే అంత మోజులేదు. పైగా దానివలన నా దైనందినకార్యక్రమం దెబ్బతింటుంది!" అంది భానుమతి అయిష్టంగా.

"అహహ. అలా అంటే ఎలా. అప్పుడప్పుడు సినిమాలు కూడా చూస్తూండాలి. అవి కూడా విజ్ఞానంలో ఒక భాగమే." అన్నాడు బెనర్జి.

"రోజూకన్నా రెండు గంటలు ఆలస్యంగా ఇల్లు చేరతావు. అంతేగా. నిన్ను సినిమా అయినవెంటనే మీ యింటి దగ్గర డ్రాప్‌చేస్తాను. ఈ పిక్చరులో సుందరమైన కాశ్మీరు దృశ్యాలు చూపించారట. తప్పక చూడాలి." అని మాలతి ప్రోత్సాహపరుస్తూంటే, భానుమతి సందిగ్ధంలో పడింది.

అది గమనించిన బెనర్జి, "నేను ఫోనుచేసి టిక్కట్లు బుక్‌చేస్తా" నని లేచాడు. భానుమతి మౌనాన్ని అర్ధాంగీకారంగా భావించిన మాలతి "అలాగే ఫోను చెయ్యరా అన్నయ్యా." అని, 'ఇప్పుడే వస్తా ఒక్క నిముషంలో' అని లోపలికి వెళ్ళింది మాలతి. భానుమతి హాలులో వున్న పెయింటింగ్‌ల కేసి చూస్తోంది. ఫోను చేసి వచ్చిన బెనర్జి, "ఈ పిక్చరులో హీరోయిన్ కూడా మీలాగే చాలా అందంగా వుంటుంది." అని మెల్లగా అన్నాడు తన దృష్టంతా భానుమతి మీద కేంద్రీకరించి.

గోడమన్న ఆయిల్ పెయింటింగునుండి తన దృష్టిని మరలుస్తూ, "ఏమిటన్నారూ?" అంది భానుమతి, అతని మాటలన్నీ వినిపించక.

"అహ! ఏమీ లేదు. మీ అందం సినిమాల్లో హీరోయిన్ల అందాన్ని మించి వుందని అంటున్నాను" అన్నాడు బెనర్జి, వలవిసిరే కళ్ళతో.

"మీరు సౌందర్యోపాసకులులా వున్నారే." అంది భానుమతి చిరునవ్వుతో, అతనివైపు సూటిగా చూస్తూ.

"నేను నిజంగా సౌందర్యోపాసకుణ్ణే. సౌందర్యం నా హృదయాన్ని కదిలిస్తుంది. మీలాటి అందమైన అమ్మాయిని నిజంగా నేనెక్కడా చూడలేదనుకోండి. అసలు స్త్రీ యొక్క అంద మంతా కళ్ళల్లో వుంటుంది." అని బెనర్జి అంటుంటే మాలతి లోపల్నుంచి, నాయ్‌చేత కాఫీ ఫలహారం పట్టించుకు వచ్చింది. మూడు ప్లేట్లలో, పళ్ళూ, బిస్కట్లూ, జీడిపప్పూ వున్నాయి. ముగ్గురూ ఫలహారం చెయ్యనారంభించారు.

"మీకు మల్లే నా అందాన్ని ఇంతవరకూ ఎవరూ పొగడలేదు. ఒక్కసారి కాబోలు ఒక స్టూడెంటు ఏదో ఇదే ధోరణిలో అనబోతే నేను కొంచెం గట్టిగా బుద్ధి చెప్పాను. నీకు జ్ఞాపకముందా మాలతీ." అని మాలతివైపు చూసింది భానుమతి. "అవునవును." అంటూ మాలతి గాభరాగా అన్నవైపు చూసింది.

"నేను మామూలు దృష్టితో మీ అందాన్ని పొగడటం లేదు. నాలో ఒక ఆర్టిస్టు వున్నాడు. అతన్ని నిజమైన అందం మాత్రమే మేలుకొల్పగలదు. ప్రకృతిలో రమణీయ దృశ్యాలను చూసినప్పుడూ, మానవులలో, ముఖ్యంగా స్త్రీలలో, నిజమైన సౌందర్యం కనిపించినప్పుడూ అతను విజృంభిస్తాడు. కళాభిరుచితోనే నేను మీ అందానికి జోహారు లర్పిస్తున్నాను." అన్నాడు కొంచెం కృత్రిమ నటనతో బెనర్జి.

"నన్నంత ఉన్నత స్థాయిలో పొగడుతున్నందుకు కృతజ్ఞురాల్ని." అంది భానుమతి చిరునవ్వుతో. ఆమె చిరునవ్వు బెనర్జికి కొంచెం ధైర్యమిచ్చింది. కాస్త కవిత్వధోరణిలో మాట్లాడితే, తప్పక బోల్తా పడగలదని అనుకున్నాడు. ఆమె తన శరీరాన్ని ఎంత ఒబ్బిడిగా చీరతో కప్పుకున్నా, బెనర్జి ఆమె శరీరపు వంకరలను కళ్ళతో అమిత దాహంగా చూడసాగాడు.

ఫలహారం పూర్తయి ముగ్గురూ సినిమాకి బయల్దేరారు. బెనర్జి ముందు సీటులో కూర్చుని డ్రైవ్ చేస్తూంటే, కారులో వెనకసీటులో ఇద్దరూ కూర్చుని మాలతీ, భానుమతులు మాట్లాడుకో సాగారు. బెనర్జి స్టీరింగ్ చేస్తున్నాడన్నమాటే గాని, ఎదురుగా అద్దంలో కన్పిస్తున్న భానుమతినే చూస్తున్నాడు.

హాలువద్ద ముగ్గురూ దిగారు. సినిమా థియేటరులో వాళ్ళు కూర్చోడంలో, భానుమతికి ప్రక్క సీటులో బెనర్జి కూచున్నాడు. మాలతి అతనివైపు చురచురా చూసింది, కాని బెనర్జి అది గమనించనట్టు నటించాడు. భానుమతి గమనించనట్టు కూర్చున్నది. ఆమెప్రక్కన కూర్చోడం బెనర్జికి మహదానంద కరమైంది. లైట్లు ఆరిపోయేదాకా ఎలాగో వోపిక పట్టాడు. లైట్లు ఆరిపోగానే మెల్లిగా తనచేతిని ఆమెచేతికి తగిలేటట్టు జరిపాడు. అతనిచెయ్యి తగలగానే భానుమతి తనచేతిని వెనక్కి తీసుకుంది. అలా అతను తనచేతిని రెండు మూడు సార్లు ఆమె చేతికి తగిలించ బోవటం, ఆమె వెనక్కి తీసుకోవటం జరిగింది.

సినిమాలో లీనమైయున్న మాలతి ఇదేమీ గమనించలేదు. భానుమతికి, బెనర్జిని చూసినప్పుడే అసహ్యమూ, చిరాకూ కలిగాయి. అతని మాటలు కావలసినంత వెగటు కల్పించాయి. ఇవన్నీకాక ఈ చొరవ మరింత చికాకు కలిగించింది. ఎలాగో తనను తాను అదుపులో ఉంచుకుంటోంది. కాని బెనర్జికి బుద్ధి వచ్చేటట్టు ఎలా చెయ్యాలా? అని ఆలోచిస్తోంది. ఇంటర్వెల్‌దాకా ఎలాగో వోపిక పట్టి, ఇంటర్వెల్‌లో బెనర్జి బయటికి వెళ్ళగానే, మాలతిని తన సీటులో కూర్చోమని, తను మాలతి సీటులో కూర్చుంది.

బయటికి వెళ్ళిన బెనర్జి, ఇంటర్వెల్ పూర్తయి సినిమా ప్రారంభమయ్యాక, చీకటిలో కావాలనే వచ్చి, తన సీట్లో కూచుంటూనే, తన చెయ్యి, ప్రక్కసీటులో భానుమతి వుందన్న వుద్దేశంతో,

ఆమెకు తగిలేటట్లు తిరిగాడు, సినిమాన్నే చూస్తూ, "అబ్బ! చెయ్యి తియ్యరా." అంది మాలతి, చిరాకుగా.

బెనర్జీ ఎగిరి గంతెయ్యబోయి ఆపుకున్నాడు. భానుమతి, మెల్లిగా మాలతి చెవులో, "కూచున్నది వేనము కున్నారులే పాపం!" అంది. మాలతి తెల్లబోయింది. అప్పటినుండీ ముగ్గురూ సినిమా శ్రద్ధగా చూడసాగారు.

సినిమా పూర్తయిన తరువాత మామూలుగా ముగ్గురూ కారెక్కారు. బెనర్జీ ముందుసీటులో కూచుని కారు నడుపసాగాడు. వెనకసీటులో కూచున్న మాలతీ, భానుమతీ సినిమా గురించి విమర్శించడం అయ్యాక, మాలతి, "రేపు తప్పక నువ్వు మా యింటికి రావాలి." అంది.

"వూహూ. వీలుండదు." అంది భానుమతి.

"ఏం?" అని అడిగింది మాలతి భయపడుతూ. ముందుసీటులో కూచున్న బెనర్జీ, సినిమా జనాన్ని తప్పించుకుంటూ, కారు మెల్లిగా నడుపుతూ, వీళ్ళిద్దరి సంభాషణా జాగ్రత్తగా వింటున్నాడు. భానుమతి ఏం చెప్తుందోనని ఆత్రుతగా వున్నాడు.

"కారణం గ్రహించుకోవడం అంత కష్టంకాదు. ఎక్కడ క్లిష్ట పరిస్థితులు ఎదురవుతాయో, అక్కడికి మనం వెళ్లకపోవడమే మంచిదని నా ఉద్దేశం."

మాలతి చిన్నబుచ్చుకున్న మొహంతో ఏమీ అనలేక పోయింది.

తనమీద దెబ్బ కొట్టిందని గ్రహించిన బెనర్జీ, వినీ విననట్లు వూరుకున్నాడు. తను దిగవలసిన చోటుకు వచ్చాక కారాపించి భానుమతి దిగి తన ఇంటికి వెళ్లిపోయింది. మాలతి, ఇంటికెళ్లేదాకా బెనర్జీతో ఏమీ మాట్లాడలేదు. బెనర్జీమాత్రం "ఎక్కడో పురాణకాలపు పతివ్రతలా కబుర్లు చెప్తుందే." అన్నాడు తన హాస్యానికి తనే నవ్వుకుంటూ, మాలతి జవాబివ్వలేకపోయింది, మిత్రురాలు తన గురించి ఏమనుకుంటుందో వూహించుకుంటూ, ఇంటివద్ద కారాగేదాకా మాలతి అలాగే సీటు కతుక్కుపోయి ఆలోచిస్తూనే వుంది.

రెండురోజులు గడిచాక ఒకనాడు జగ్గారావుగారు సాయంకాలం క్లబ్బు కెళ్లబోతూ, కూతుర్ని పిలిచి, "నీ స్నేహితురాలు వస్తోందికదా పాపా?" అని అడిగారు.

"లేదుడాడీ, అన్నయ్య ఆమెను బెంగారుపెట్టేడు."

"అరెరె! ఎంతపనయింది. ఏదీ వాణ్ణిలా పిలు." అన్నారు ఆయన కొద్దిగా గాభరాగా, క్లబ్బుకు వెళ్లడంకన్నా ఇదేముఖ్యమైన విషయం అన్నట్లు నిల్చుని.

"ఇంట్లోలేడు. నేను ముందర 'వార్నింగి'చ్చాను. కాని నామాటలు లెక్కపెట్టలేదు. మీతోచెప్తే మీరు ఫీలవుతారని చెప్పలేదు."


"అలాఎందుకయింది? నేను ఆ అమ్మాయి విషయంలో జాగ్రత్తగా ప్రవర్తించాలని చెప్పానే." అన్నారు అసలేపెద్దవైన తనగుడ్లను మరింతపెద్దవి చేస్తూ, తనచేతికర్రను వూపుతూ, సోఫాలో కూర్చున్నారు.

"మీరెప్పుడూ మాతో చెప్పలేదే. ఆ అమ్మాయిని మనింటికి తరచూ పిలుస్తూండమని చెప్పారుగాని ఇంకేం చెప్పలేదే!" అంది మాలతి తెల్లబోతూ.

"చెప్పలేదా? చెప్పలేదా? ...చెప్దామనుకొని మర్చిపోయానేమో! మరిప్పుడెలా? మనకి ఆఅమ్మాయితో చాలా అవసరం వుందే." అని ఆయన ఆలోచనగా మొహం పెట్టారు.

"ఆ అమ్మాయితో అవసరం ఏమిటి డాడీ."


"రేపు ప్రొద్దున్న ఆ అమ్మాయి యింటికి మనం ఒకసారి వెళ్లాలి." అంటూ ఆయనలేచారు. మాలతి 'సరే' నంది. ఆయన మెల్లిగా, చేతికర్రను వూపుకుంటూ ఆలోచిస్తూ, క్లబ్బుకు వెళ్లడానికి సిద్ధంగా వున్నకారులోకి వెళ్లి కూచున్నారు.



"అదంతా చాలా వుందిలే! సరే అయిందేదో అయింది రాత్రికి అన్నయ్యతో మాట్లాడుదాంలే! ఆ అమ్మాయి ఇల్లెక్కడో నీకు తెలుసుగా."

"తెలుసు." అంది మాలతి, ఆయన మాటలు అర్థంకాక

మర్నాడు తమ యింటి ముందు ఆగిన కారులోంచి ముగ్గురు వ్యక్తులు దిగడం చూశారు కూర్మనాథస్వామిగారు, అప్పుడే ఆయన తన భగవదారాధన పూర్తి చేసుకుని కూచున్నారు. వచ్చినది జగ్గారావుగారూ, బెనర్జీ, మాలతీ. ముగ్గురూ



తెల్ల వెంట్రుక లుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని "మా కేశ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగ మార్చును. మొదటతెల్ల వెంట్రుకలునల్లవిగ మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధి పరుచును. లాభంపొందినవారు 1000 పైగ మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/-.

Bengal Ayurved Bhawan (56)
P. O. Katri Sarai, (Gaya) India

3 నెలలు ఉచిత బహుమతి



అందమైన స్త్రీలకు మిక్కిలి నూతనమైన ఆకర్షణీయమైన డిజైనులలో రంగులలో సరిక్రొత్త కాశ్మీర్ ఆర్ట్ చీరెలు వచ్చియున్నవి పెద్ద సైజులో మాత్రమే లభించును. 1 డీలక్సు-చీరెరు. 11లు; 2 రు.20లు; 3 కి రు. 28లు; 4కు రు. 36/- రెండు లేక అంతకు పైచీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం.

మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.

ARVIND AGENCIES (WAPT-22)
P B 1408 Delhi 6.

సుప్రభాతం

స్వామిగారికి నమస్కరించారు.

"ఓహోహో ఎంత ప్రశాంతమైన ప్రదేశం! సాక్షాత్తు భగవంతుడు నివసించే చోటులాగేవుంది" అన్నారు జగ్గారావుగారు ఆయింటినీ, తోటనీ, లోపల దైవమందిరాన్ని చూసి.

వాళ్ళనాహ్వానించి కూర్చోనాథస్వామిగారు, "ఏదో చిన్నపు రిల్లు. దైవసన్నిధిలో కాలంవెళ్ళ బుచ్చుతున్నాం." అన్నారు చిరునవ్వుతో. ఆయన పరిచిన చాప మీద కూర్చుని జగ్గారావుగారు కొద్దిసేపు దైవభక్తిగురించి పొగడారు ఇంతలో భానుమతిలోపల్నుండి వచ్చింది ఆమెను చూడగానే "అమ్మా నీ కోసమే వచ్చాను. మావాడు చేసిన వెధవ పన్లకు క్షమార్పణ కోరుకొనడానికి వచ్చాను. ఒరేయి, వెళ్ళి ఆ అమ్మాయి కాళ్ళమీద పడరా." అని బెనర్జీని శాసించారు. భానుమతి, "అరెరె! అదేమిటలా అంటున్నారు." అని అంటూంటే, బెనర్జీవచ్చి ఆమెవద్ద నిల్చుని, "చెల్లాయి, నన్ను క్షమించు నిన్ను సరిగ్గా అర్థం చేసుకోలేక పోయాను." అన్నాడు తలవంచుకుని.

"అరె! ఫరవాలేదులెండి. నేనూ కటువుగానే మాట్లాడాను." అంది భానుమతి, బెనర్జీని చూసి కొద్దిగా జాలిపడూ.

"ఆడపిల్లలు కటువుగానే మాట్లాడాలి. నన్నడిగితే ఇలాటి కుర్రాళ్ళను పాచిలెంపకాయ కొట్టాలి." అన్నారు జగ్గారావుగారు.

అందరూ నవ్వారు. ఆనవ్వుల్లో తనపనియొక్క స్మృతిచెరిగిపోయినట్లే అని గ్రహించాడు బెనర్జీ. తరువాత జగ్గారావుగారు తనకుగల దైవభక్తి గురించి మాట్లాడారు. గీత గురించి తనకు తెలిసింది చెప్పారు. ఇంకా స్వామిగారిలాంటి పెద్దల దగ్గర్నుంచి నేర్చుకోవాలని వుందన్నారు. మాలతి, భానుమతిని తమ యింటికి రమ్మంది. అదేసమయంలో జగ్గారావుగారు, "ఇదిగో చూడమ్మాయి, నేనెన్నో పాపాలు చేసాను. ఎంతోడబ్బు బ్లాకు మార్కెటులో గణించాను. డబ్బుకోసం చేయరాని పాపాలు చేసాను. మోసాలు చేసాను. అబద్ధాలు ఆడాను. అమాయకుల్ని బాధించాను. నా మాట వినని వాళ్ళని, వాళ్ళపైపగబూని సర్వనాశనం చేసాను. నేను దొంగని, త్రాగుబోతుని, పరమలుచ్ఛాని, దగాకోరుని, మానవత్వంలేని దానవుణ్ణి— కొన్నిసంవత్సరాల క్రితంవరకూ! కాని కొన్ని సంవత్సరాల క్రితం మాయింట్లో ఒకదేవత అవతరించింది. అదిపుట్టి మూడేళ్ళు పెరిగేవరకూ దేవత అనిగ్రహించలేక పోయాను. మాటలు వచ్చిన దగ్గర్నుంచీ, నాకెన్నో నీతులు బోధించసాగింది. అది ఒక్కొక్కమాట మాట్లాడుతే ఎంతో గంభీరంగా భావయుక్తంగా, అర్థ సహితంగా వుండేది. అలాటిది, నాలుగేళ్ళు మాయింట్లో ఆడుతూ, పాడుతూ తిరిగి, మామనసుల్ని దోచుకుంది. ఆపిల్లను చూసినప్పుడల్లా ఏదో ఆనందంలో తేలిపోతూండేవాడిని. ఆపిల్లకు అకస్మాత్తుగా జబ్బుచేసి, మమ్మల్ని విడిచి వెళ్ళిపోయింది. నేను తీరని దుఃఖంలో మునిగిపోయాను. అప్పుడు తెలిసింది జీవితమంటే ఎంత అస్థిరమైనదో. అప్పటినుండీ నాదీఅనే భ్రాంతి పోగొట్టుకున్నాను. నా పాపాలన్నిటికీ నిష్కృతి కోసమని పరితపించాను. ఆపిల్లమీద తీరని మమకారంతో పరితపించే నేను, భార్యాబిడ్డలకే దూరమవ్వాలనీ, శాంతికోసం ఎక్కడికో హిమాలయాల్లోకి వెళ్ళిపోవాలనీ అనుకున్నాను. కాని కొందరు మహనీయులు నన్నావని చెయ్యనియ్యక, 'కర్మపరిపక్వం కావాలిరా మూర్ఖుడా' అని నన్నిక్కడే కట్టి పడేశారు. అప్పటినుండి మనసులో శాంతిలేకపోయినా, పైకి అన్ని పనులూ చేస్తూ తిరుగుతున్నాను. అలాటి నాకు నిన్నుచూడగానే, ఆదేవత జ్ఞాపకం వచ్చింది. నిన్ను చూసినప్పుడల్లా నాకు మనకన్నుకు చల్లగా వుంటుంది. అందుకు, నామీద దయయుంచి నాయింటికి తరుచూరావాలని నిన్ను కోరడానికీ, నిన్ను పంపమని మీ నాయనగారి నర్థించడానికి వచ్చాను" అన్నారు జగ్గారావుగారు ఆర్ద్రమైన కనులతో. ఆయన మాటలు విన్నవారందరి మనస్సులూ ద్రవించాయి. ఆయన ఆశగా భానుమతివైపు చూశారు.

"ఎంతమాట! తప్పకుండా వస్తూవుంటుంది. వారింటికి తరుచూ వెళ్తూండమ్మా, నీ స్నేహితురాలుందికా. లేదంటే, మీరు మాయింటికి వచ్చినా మాకేమీ అభ్యంతరం లేదు." అన్నారు స్వామిగారు చిరునవ్వుతో

"వారానికి ఒకసారి తప్పకుండావచ్చి, ఇక్కడ కొంతసేపుండి ఈప్రశాంతత ననుభవించి వెళ్తాంటాము. ఏవారం మీకు అనుకూలంగావుంటుంది" అని ప్రశ్నించారు జగ్గారావుగారు.

"ఏవారమైనా ఫరవాలేదు. నిత్యం దైవప్రార్థన జరుగుతునే వుంటుంది చాలామంది వస్తూంటారు"

"అయితే ప్రతిశనివారం వస్తూంటాము. అన్నట్లు మీకు కృష్ణాబాయిగారు తెలుసా. సాక్షాత్తూ శ్రీ బాబాగారి శిష్యురాలు. ఆమె విశాఖపట్నం వచ్చిందంటే, మాయింట్లోనే వుంటారు." అన్నారు జగ్గారావుగారు

"ఆమె గురించి విన్నానుగాని, నాకంతగా తెలియదు"

తరువాత కొద్ది నిముషాలు సంభాషణ అనేక విషయాలపై సాగింది చివరకు జగ్గారావు, భానుమతిని మరీమరీ తమయింటికి రమ్మని చెప్పి, ఆమె తప్పక వస్తానని చెప్పాక, మాలతి బెనర్జీలతో బయల్దేరి తమకారుఎక్కి వెళ్ళిపోయారు. వాళ్ళు వెళ్ళిపోయాక, స్వామిగారూ, జగదాంబా, భానుమతీ, జగ్గారావుగారు చాలామంచివారనీ, తామంతకు ముందు ఆయన నపార్థం చేసుకున్నామనీ అనుకున్నారు.

అప్పటినుండీ ప్రతిశనివారం పళ్ళూ, ఫలాలతో సహా జగ్గారావు, స్వామిగారింటికి వచ్చి, స్వామిగారి దైవారాధనను తిలకించి మరీ వెళ్తూండ సాగారు. భానుమతికూడా, సాయంకాలం కాలేజీనుండివస్తూ, కొద్దిసేపు మాలతి యింట్లో గడుపుతూండేది. ఉమ పూరికి వెళ్ళి రాకపోవడంవలన భానుమతికి మాలతితో ఎక్కువకాలం గడపటం అలవాటయింది.

బెనర్జీ సాధారణంగా కన్పించేవాడుకాదు.

జగ్గారావుగారింట్లో వుంటే ఏవో వేదాంత విషయాలు మాట్లాడేవారు. ఆయన పుస్తకాలు చాలా చదివిన మనిషి. ప్రతివిషయాన్నీ విమర్శించడం గూఢార్థం వెతకడం ఆయనకు సరదా. మొత్తానికి కబుర్లతో బాగానే కాలక్షేపం అయ్యేది.

సైంటిస్టులు
నొప్పిని అతి శీఘ్రంగా తొలగించునట్టి విధానమును
కనుగొన్నారు
క్రొత్త మైక్రొఫైన్డ్ 'ఆస్ప్రో'

ఇప్పుడు, మొదటిసారిగా భారతదేశంలో ప్రవేశపెట్టబడినది

బాధ మా సమస్య: "ఆస్ప్రో" యొక్క పరిశోధన సంస్థలో, బాధ యొక్క సమస్య మీద పని చేస్తున్న సైంటిస్టులు ఇప్పుడు, క్రొత్త మైక్రొఫైన్డ్ ఆస్ప్రోను కనుగొన్నారు – ఇది బాధను అతి శీఘ్రంగా పోగొట్టే సాధనము.

మైక్రొఫైన్డ్ అంటే ఏమిటి: మైక్రొఫైన్డ్ అంటే, ఆస్ప్రోలోని నొప్పిని పోగొట్టే పదార్థము మునుపటి రెట్లు సన్నగా క్రొత్త ప్రత్యేకమైన పద్ధతిలో చెయ్యబడినది. ప్రతి మాత్రలోను ఇప్పుడు ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. అందువలన, రెండింతల కన్నా ఎక్కువగా నొప్పిని పోగొట్టే శక్తి అతి శీఘ్రంగా పని చేసి, మూడు రెట్లు శీఘ్రంగా నొప్పిని తొలగించును.

అతి శీఘ్రంగా పని చేస్తుంది-చాలా సేపు వుంటుంది: క్రొత్త మైక్రొఫైన్డ్ ఆస్ప్రోలోని చురుకైన, పదార్థము అనాయాసంగా, అతి త్వరగా ఇమిడి శరీరమందు 5 నుండి 7 గంటల దాకా వుంటుంది. ఇందువల్లనే, మైక్రొఫైన్డ్ ఆస్ప్రో అతి శీఘ్రంగా నొప్పిని తొలగిస్తుంది, మరియు చాలా సేపు వుంటుంది.

తీసుకోవడం చాలా సులభము: క్రొత్త మైక్రొఫైన్డ్ ఆస్ప్రోను మీకు ఇష్టమైనట్లు తీసుకోవచ్చును. అలాగే కాని, నీళ్లలో కలిపి కాని, ఒక గ్లాసుడు నీళ్లలో కాని, లేక వేడి పానీయముతో కాని తీసుకోవచ్చును.


వీటికోసం క్రొత్త మైక్రొఫైన్డ్ 'ఆస్ప్రో'ను వాడండి: నొప్పి, తల నొప్పి, ఒళ్లు నొప్పి, పంటి పోటు, కీళ్ల నొప్పి, జ్వరముతో కూడిన జలుబు, ఫ్లూ, కీళ్ల నొప్పులతో కూడిన జ్వరము, గొంతుగనొప్పి.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్లలు, అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ల, లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకోవలెను.

క్రొత్త మైక్రొఫైన్డ్ 'ఆస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది




బిళ్లలోని అణువు ఎంత పెద్దదిగా వుంటే అంత నెమ్మదిగాను అది ఇముడుతుంది–అందువల్ల మీరు, నొప్పి తగ్గడానికి చాలా సేపు ఆగాలి.



ఇది మైక్రొఫైన్డ్ చెయ్యబడుట వలన, ప్రతి, క్రొత్త మైక్రొఫైన్డ్ ఆస్ప్రో, బిళ్లలోను ఇంచుమించు 15 కోట్ల అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. అందువలన, ఇవి అతి త్వరగా ఇమిడి, అతి శీఘ్రంగా నివారణ చెయ్యును.

క్రొత్త మైక్రొఫైన్డ్ 'ఆస్ప్రో', నొప్పిని, నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.





క్రొత్త
మైక్రొఫైన్డ్
'ఆస్ప్రో'

అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

నికొలస్ (N) ఉత్పత్తి.

A.G.A.67 TE

సుప్రభాతం

ఒకసారి రోజులు గడిచాక ఒకనాడు మాలతి భానుమతితో, "ఇవాళ మాయింటికి దామోదరంగారని మానాన్నగారి స్నేహితులు వస్తున్నారు ఆయన చాలా మంచివారు" అంది

"దామోదరంగారా?" అంది భానుమతి ఆశ్చర్యంతో

"అవును ఆయన గురించి నీకుతెలుసా? ఆయనంటే మా డాడీకి ఎంతభక్తో చెప్పలేం అటువంటి త్యాగ స్వభావాన్ని మనం ఎక్కడా చూడలేమంటారు ఆఖరుకి తనవంటిమీద బట్టైనా ఇచ్చేస్తారు ఇతరులకి"

"అలాగా. నేననుకున్న దామోదరంగారు కాదు. ఆయనపేరు." అంది దామోదరాన్ని తల్చుకుంటూ.

"మా డాడీ, ఆయన భద్రాచల రామదాసు వంటి మనిషిఅంటారు, ఎందుకంటే ఆరామదాసు, నవాబు గారి దగ్గర వుద్యోగం చేస్తూ నవాబుగారి డబ్బంతా ఖర్చుపెట్టి రామాలయం కట్టించాడు. అలాగే ఈయన ఆయిల్ కంపెనీలో పనిచేస్తూ, ఆకంపెనీ డబ్బంతా బీదవాళ్లకు దోచిపెట్టేరు. వారుట. ఆఖరుకి ఈయన్ని కంపెనీ వుద్యోగంలోంచి తీసేస్తే, కట్టుబట్టలతో మిగిలారు. మళ్లీ జీవితం మొదటి నుంచీ ప్రారంభించవలసి వచ్చింది. అయితే ఆయన మంచితనమే ఆయనను కాపాడింది. ఆయన స్నేహితులంతా ఆయనను నిలబెట్టారు. ముఖ్యంగా ప్రకాశంగారని, ఈయనను తనవద్దే వుండమని కోరారు." అని మాలతిఅనగానే భానుమతి ఉలిక్కిపడి, "ప్రకాశమా?" అంది.

"ఏం? నీకుతెలుసా?" అనడిగింది మాలతి

"రామవరమేనా, ప్రకాశంగారంటే?"

"అవును చాలా పలుకుబడి గలవారు"

"అయితే దామోదరంగారు నాకు తెలిసినవ్యక్తే"

"మరీమంచిది ఆయనతో నీకెలా పరిచయమయింది?"

"అదంతా ఒకకథలే కాని ఆయన అంతమంచి వ్యక్తని నాకు తెలియదు ఆయనను గురించి అనేక రకాలుగా విన్నాను."

"చాలామంచి వ్యక్తి. రాజకీయాల్లో తిరుగుతారు కాబట్టి అనేకమంది అనేకరకాలుగా, చెడ్డగా చెప్పవచ్చు కాని, స్నేహితులకోసం ప్రాణమైనా ఇచ్చే వ్యక్తి ఆయన. అసలు ఆయనకున్న పలుకుబడికి ఆయ లోకసభ్యాధికారి కాగలరు, కాని తనస్వంతానికి ఆయన ఏమీ చేసుకోరు. అసలు తనగురించి ఆయన ఆలోచించనే ఆలోచించరు. సుమారు పదేళ్లనుండి నాకాయన తెలుసు. మా డాడీకి ఎన్నిసార్లు ఉపకారం చేశారో చెప్పలేను."

"నేను ఆయనను ఎరుగుదును కాని, ప్రస్తుతం ఆయనను కలుసుకో దల్చుకోవటం లేదు. నేను వెళ్లొస్తా" అని భానుమతి సోఫామీదనుండి లేవబోయింది మాలతిఆమెను, "అయ్యో, అప్పుడే వెళ్లిపోతున్నావా?" అని వెళ్లవద్దని వారిస్తున్న సమయంలో, జగ్గారావుగారూ, దామోదరం ప్రవేశించారు

ఇదిగో ఈ అమ్మాయి గురించేనే చెప్పేది. ఇలాటి స్త్రీలు ఈరోజుల్లో చాలా అరుదనుకో. అటువంటి అమ్మాయికి, మనమహిళాభ్యుదయసమాజంలో ఒకగురుతర బాధ్యత నొప్పగించాలి అందుకు అని ఇంకా జగ్గారావుగారు, భానుమతిని చూపిస్తూ చెప్తుంటే దామోదరం, "హాహో! భానుమతా!" అని పలకరించడం, భానుమతి, మాలతి ఇద్దరూ ఆయనకు నమస్కరించడం జరిగింది అదిచూసి జగ్గారావుగారు, "మీకీ అమ్మాయి ఇంతకుముందే తెలుసా?" అని అడిగారు దామోదరాన్ని

"అవును మనం కలుసుకొని చాలా నెలలయింది అనుకుంటాను" అన్నారు ముందు జగ్గారావుగారినీ, తర్వాత భానుమతినీ, ఉద్దేశించి

భానుమతి జవాబుగా తలూపింది ఆమె ఎలాగైనా అక్కడనుండి వెళ్లిపోవాలని ప్రయత్నిస్తోంది. దామోదరం మనియార్డరు విషయంలో తనను మోసగించినట్లు తెలుసుకున్న దగ్గర్నుండీ అతనంటే ఆమెకు చాలా అసహ్యమూ, కోపమూ కలిగింది. తను తప్పించుకుందామనుకున్నా, దామోదరం తనననుసరిస్తున్నాడనీ, తనను వదిలేటట్లు లేడని అనుకుంది.

జగ్గారావుగారు, ఇద్దరినీ పరిశీలిస్తూ, "మీ యిద్దరికీ ఎలా పరిచయం అయింది?" అని అడిగారు. దానికి, భానుమతి వూరుకున్నది గాని దామోదరం జవాబు చెప్పాడు. "ఈమె నా ప్రాణస్నేహితుడి కుమార్తె. ఈమె తండ్రి చనిపోతూ ఈమె బాధ్యతంతా నా కప్పజెప్పాడు. కాని ఈమెను కొద్దినెలల క్రిందటే, లెక్చరరు అనంతరావుగారింట్లో కలుసుకున్నాను. తరువాత మళ్లీ నేను ఢిల్లీ వెళ్లిపోదల్చుకోవడం, ఆమెను కలుసుకోలేక పోవడం జరిగింది.

"హాహా! అలాగైతే మరీమంచిది. మనకు కావలసిన పిల్లేనన్నమాట. అయితే ఈమెను తప్పక 'ట్రైనింగు'కు పంపాలి." అన్నారు జగ్గారావుగారు.

"ఏ ట్రైనింగు?" అని అడిగింది భానుమతి.

"ఏమీలేదమ్మా. మనదేశంలో స్త్రీల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. ముఖ్యంగా మధ్యతరగతి మహిళలు అనేక అగచాట్లకు లోనవుతున్నారు. పెళ్లికాక వయస్సు మీరిపోయినవారూ, పెళ్లయినా సంసార సుఖానికి, భర్త పోవడం వలనో భర్త సరిగా చూడక పోవడం వలననో, నిరాధారులైనవారు తమ జీవితాన్ని బాగుచేసుకునే మార్గాన్ని సూచించి వారికొక ఉత్తమ జీవితాన్ని కల్పించే ఆశయంతోనూ, ఇంకామరికొన్ని గొప్ప ఆశయాలతోనూ, మహిళల కోసం ఒక అభ్యుదయ సంస్థను ఈవూరిలో ఏర్పాటు చేయదల్చుకున్నాం. అందుకు రాష్ట్రప్రభుత్వమూ. కేంద్రప్రభుత్వమూ కూడా సహాయం చేస్తోంది, అందుకో సంస్థ నిర్వాహకులుగా వ్యవహరించేముగ్గురు స్త్రీలను, బొంబాయి మహిళాభ్యుదయ సంస్థకు పంపి శిక్షణ నిప్పించాలని చూస్తున్నాం. నీకభ్యంతరం లేకపోతే నువ్వు అందుకు సిద్ధపడాలి" అని జగ్గారావుగారు భానుమతి నుద్దేశించి చెప్పారు.

"నాకటువంటి సంస్థలంటే చాలా ఇష్టం అందుకు నాకేమీ అభ్యంతరం లేదు. అసలు సంఘసేవకోసం నాభవిష్యత్తు వినియోగించాలని నేనేనాడో తీర్మానించుకున్నాను." అంది ఉత్సాహంతో భానుమతి.

"అదీ! అలా ముందుకు వచ్చే స్త్రీలే మాకు కావాలి."

"నాకు అనంతరావుగారు కూడా భానుమతి తెలివితేటల గురించి గొప్పగా చెప్పారు" అన్నాడు దామోదరం

"ప్రొ అనంతరావుగారు?" అని [illegible] తిరిగి అడిగారు జగ్గారావుగారు

"కాలేజీలో సైన్సు లెక్చరరు విజ్ఞానానికీ మతానికీ సన్నిహితత్వం వుందని ప్రతిపాఠంలోనూ చెప్తుంటాడూ ఆయన" అన్నాడు దామోదరం.

"ఓహో! ఆయనా వచ్చేదిగాకోరు ఆడపిల్లల గొంతుకలు కొయ్యడంతో సిద్ధహస్తుడు సైన్సనీ, మతమనీ, నలుగురు కుర్రాళ్ళని పోగుచేసి లెక్చరు దంచుతాడు ఆడపిల్లల నాకర్షించడానికి అదొక ఎత్తు" అని జగ్గారావుగారనేసరికి భానుమతి దిగ్భ్రాంతి చెందింది

"ఆయన చాలామంచివాడు. మమ్మల్ని, తండ్రిలా చూస్తారు" అంది భానుమతి, జగ్గారావుగారి మాటలు సహించలేక.

"ఆయనగురించి నీకేంతెలుసు. నేను మ్యునిసిపల్ చైర్మన్నికదా. ఆయనమీద నాకెన్ని పితూరీలు వచ్చాయో లెక్కలేదు. అన్నీ ఆకాలేజీలో చదివే ఆడపిల్లల దగ్గర్నుంచే. ఆతన్ని ఉద్యోగంలోంచి తీసెయ్యాలని కూడా చూశాం. కాని కొందరు వ్యక్తుల మొఖాన్నిచూసి వూరుకోవలసి వచ్చింది. ఒకసారి దామోదరంగారే కనుక కలుగజేసుకోకుండా వుంటే జైలు కెళ్లేవాడు. అది జరిగి చాలా కాలమైంది. ఇప్పుడు బుద్ధిమంతుడయ్యాడంటే నేను నమ్మను కాని, చాలావరకు మారాడంటారు."

"ఆశ్చర్యంగా వుందే!" అంది భానుమతి, మెల్లిగా, మనసులో బాధపడుతూ. జగ్గారావుగారు, లోకం బహుచెడ్డదనీ, మంచేదో చెడేదో తెలుసుకోవడం కష్టమని అన్నారు. దామోదరం ఆయనతో ఏకీభవించాడు.

కొద్దిసేపు ఎవరూ మాట్లాడలేదు. భానుమతి వెళ్దామని అనుకుంటూ ఆమాట పైకనబోతూ వుంటే, దామోదరం, "అన్నట్టు, నీకు ఎందుకైనా అవసరముంటుందేమోనని మరికొంచెం ఎక్కువ డబ్బు పంపిస్తే, తిప్పి పంపేశావేం?" అన్నారు భానుమతితో.

ఆవిషయం జ్ఞాపకంవచ్చేసరికి ఆమెకు కొంచెం కష్టం కలిగింది. దానికి కొంచెం కటువుగా జవాబిద్దామని నిశ్చయించుకుంది. "అంతకుముందు రోజే రావలసిన మనియార్డరు వచ్చేసింది." అంది. అందుకు మీసమాధానమేమిటన్నట్లు? అతనివైపు చూస్తూ.


ఆమెను గమనించనట్లుగా, "అవును. నా ప్రమేయంలేకుండా, సరిగ్గా నియమిత తేదీకి నీకు మనియార్డరు అందేటట్లు ఏర్పాట్లు ఏనాడో జరిగిపోయాయి. అవెల మళ్లీ పంపాలనే పంపాను. కాని నువ్వుతిప్పి పంపేశావని తెలిసింది."

"అయితే మీకప్పే తెలుసు నన్నమాట. మనియార్డరు పంపుతున్నది మీరేకాదేమోననుకుని, తిప్పి పంపాను. ఇదినాకొక తెగని సమస్యగా వుండి పోయింది అంది." భానుమతి, ఇంకా తన సందేహం తీరలేదన్నట్లు.

"సరే అయితే తొందరలోనే నీ సందేహం తీరుస్తాను." అన్నాడు దామోదరం, చిరునవ్వుతో.

తరువాత భానుమతి వాళ్లిద్దరివద్దా సెలవు తీసుకుంది. జగ్గారావుగారు. ఆమె తనయింటికి రోజూ తప్పకవస్తూండాలని చెప్పి, మాలతిని తోడిచ్చి కారులో ఆమెను ఇంటివద్ద దిగబెట్టమని చెప్పి పంపారు

(సశేషం)





ఎలిమెంటరీ స్కూలులో చరిత్రపాఠం జరుగుతోంది. బహమనీ సామ్రాజ్యం బిజాపూరు, బీదరు, బీరారు, అహమ్మదునగరము, గోలకొండ అనే అయిదు చిన్న చిన్న రాజ్యాలుగా చీలిపోయిందని మేష్టారు పాఠం చెప్తున్నారు. ఇది పరీక్షల్లో వచ్చే ముఖ్యమైన అంశం కనుక ఆ పేర్లు జ్ఞాపకంపెట్టుకోడానికి తంటాలు పడుతున్నాం. టీచరు మా అవస్థ కనిపెట్టి, వాటిని గుర్తుంచుకోడానికి సులువైన మార్గం ఉపదేశించారు.

"B A G అనే ఇంగ్లీషు మాట గుర్తుంచుకోండి చాలు. B అనేది బిజాపూరు, బీదరు, బీరారు అనే మూడింటికీ గుర్తు. A అహమ్మదు నగరుకి గుర్తు. G గోలకొండకి గుర్తు."

ఇది జరిగి ఇరవై సంవత్సరాలు కావస్తోంది. నాకు చరిత్రతో సంబంధం పోయి చాలా కాలమైపోయింది. అయినా ఇప్పటికీ సంచిని చూస్తే ఈ అయిదు రాజ్యాంపేర్లూ గుర్తుకు వస్తాయి.

ఇటువంటి చిత్రమైన కొండ గుర్తులు (లేక గోలకొండ గుర్తులు అందామా?) ప్రతివారూ ఉపయోగిస్తూనే వుంటారు. ఈ పద్ధతివల్ల బహు క్లిష్టమైన విషయాలు చాలా సునాయాసంగా గుర్తుంచుకోవచ్చు.

మరొక్క ఉదాహరణ: ఆకాశంలో కనబడే అనంత నక్షత్ర సముదాయాన్ని ఉష్ణోగ్రతను బట్టి (లేదా వర్ణ మాలలనుబట్టి) వేరు వేరు తరగతులుగా విభజించారు. ఖగోళ శాస్త్రజ్ఞులు. ఆ తరగతులకు O,B,A,F,G,K,M,R,N, అని గుర్తులు పెట్టుకున్నారు. వీటిని ఈ వరుసలో జ్ఞాపకం పెట్టుకోడానికి చక్కని మార్గం కనిపెట్టేరు. Oh! Be A Fine Girl Kiss Me Right Now అనే వాక్యాన్ని తయారుచేశారు. ఇందులోని ప్రతిమాటకు మొదటి అక్షరాన్ని తీసుకుంటే నక్షత్రాల తరగతులు ఒక వరుసలో వస్తాయి. యువకులెవ్వరూ ఈ వాక్యాన్ని మరిచిపోరు.

ఇటువంటి గోలకొండ గుర్తులు అంకెలకు కూడా అవసరమే. భౌతిక గణిత శాస్త్రాలలో e, π అనే గుర్తులు తరుచు వాడుతూ వుంటారు. వాటి విలువలు గుర్తుంచుకోవడం కష్టం. పుస్తకాలలో ఉంటాయి కానీ అవసరమైనప్పుడల్లా పుస్తకం వెతకడం చాలా ఇబ్బంది. కనుక అంకెలను ఒక వరుసలో గుర్తుంచుకునే పద్ధతి ఏదైనా సృష్టించగలిగితే బాగుంటుంది కదూ?

తెలుగులోని అక్షరాలకు కొన్ని ప్రత్యేకమైన విలువలు ఇచ్చి, ఆ అక్షరాలతో మాటలు తయారు చేసి, జ్ఞాపకం ఉంచుకోవడం చాలా సులభం. దీని కోసమై నాకు తోచిన సంకేత పద్ధతిని ఇక్కడ వ్రాస్తున్నాను. ఇది కనక నలుగురికీ నచ్చితే, దీనిని సానబట్టి, ఇంకా బాగా అభివృద్ధి చేసుకోవచ్చు.

అక్షరాలు	వాటి విలువలు	వాటిని గుర్తుంచుకోడానికి చిట్కాలు
క, ఖ, గ, ఘ	ఒకటి	ఇది మొదటి వర్గు. 'ఒకటి'లో 'క' ఉంది కనుక క వర్గానికి గుర్తు.
చ, ఛ, జ, ఝ, ఞ	రెండు	ఇది రెండో వర్గు.
ట, ఠ, డ, ఢ	మూడు	ఇది మూడో వర్గు.
త, థ, ద, ధ	నాలుగు	ఇది నాలుగో వర్గు.
ప, ఫ, బ, భ	ఐదు	ఇది ఐదో వర్గు. 'పాంచ్' అంటే ఐదు, పాంచ్‌లో 'ప' ఉంది కనుక ప వర్గుకి గుర్తు.
య, ర	ఆరు	'య ర'లో 'అరు' ధ్వనివల్ల సూచితం
ల, వ	ఏడు	——— ———
శ, ష, స	ఎనిమిది	'అష్ట'లో 'ష' ఉంది.
మ, ణ, న	తొమ్మిది	'తొమ్మిది'లో 'మ' ఉంది. 'నవ'లో 'న' ఉంది.
హ, ళ, క్ష	సున్న	'హాళక్క' అంటే సున్న. ఇందులో 'హ, ళ'లు ఉన్నాయి.

[illegible]: సంయుక్తాక్షరాలంటే మొదటి హల్లుకే విలువ ఇవ్వాలి.

అచ్చులకు విలువలు లేవు.

గుణింతాలతో పనిలేదు. అంటే క,కా,కి,కీ,కు,కూ .... లలో ఏ అక్షరమున్నా దాని విలువ ఒకటి మాత్రమే.

ఉదాహరణకు: "సర్వజ్ఞ సింగ భూపాలుడు" అనే మాట తీసుకుందాం. ఇందులో ఉన్న అక్షరాలన్నింటికీ విలువలు ఇస్తే 862815573 వస్తుంది.

తరుచు వాడుకునే కొన్ని సంఖ్యల విలువలు అక్షరాల రూపంలో ఎలా ఇవ్వవచ్చునో ఉదాహరణలు ఇస్తాను.

(1) $\pi = 3.141592\ 6535$.......

ఇక్కడ 'పై' విలువను పది దశాంశస్థానాల వరకే వ్రాశాను. నిజానికి ఈ దశాంశస్థానాలు అనంతం. మామూలుగా పది దశాంశస్థానాలపైన ఉపయోగించవలసిన అవసరం ఉండదు. నిత్య వ్యవహారంలో మొదటి మూడు స్థానాలేచాలు. ఈ పదకొండు అంకెలనూ వరుసగా గుర్తుంచుకోడానికి

'పేకిదాకా ప్రాణాధారంపత్తే పై'

అనే వాక్యాన్ని గుర్తుంచుకుంటేచాలు. మొదటి అంకె తరువాత దశాంశ బిందువు ఉన్నదని వేరే [illegible]. అవసరమైనప్పుడు ఇందులోని అక్షరాలకు బదులు వాటి విలువలు వరుసగా వ్రాసుకోవాలి.

(2) 'పై' తరువాత తరుచుగా వాడబడే గుర్తు e.

$e = 2.718281828$......

ఇది కూడా అనంతమైన దశాంశస్థానాలు కలదే.

'జలకాష్ఠ చషకం'

అనే మాటను గుర్తుంచుకుంటే 2.718281 వరకూ గుర్తుంటుంది. అటు తరువాత 828 అనే మూడు అంకెలూ పునరావృతం అవుతున్నాయని గమనించే ఉంటారు. ఇది గుర్తుంచుకుంటే తొమ్మిది దశాంశస్థానాలవరకూ వ్రాయవచ్చు.

(3) మైలుకి కిలోమీటర్లు 1.609 ఇది తరుచు అవసరమయే సంఖ్య. దీనిని "గ ర ళ మే" అనే నాలుగు అక్షరాల మాటతో జ్ఞాపకం ఉంచుకోవచ్చు. గరళం పాములో ఉంటుంది. పాము పొడుగ్గా ఉంటుంది. పొడుగుకి కొలత మైళ్ళూ కిలోమీటర్లూనూ. "గరళమే" అన్న మాటను మైళ్ళతో కలపడానికి ఇది విలక్షణమైనదారి. ఈ దారి ఎంత విలక్షణమైతే అంత బాగా జ్ఞాపకం ఉంటుంది.

(4) $\sqrt{2} = 1.414213$

= గాదెకింద జగడం

వర్గమూలపు గుర్తు గాదె ఆకారంలో ఉంది అనుకో. దానికింద "రెండు" ఎలుకలు జగడమాడుకుంటున్నాయని వూహించుకుంటే ఈ మాట త్వరగా గుర్తుకు వస్తుంది.

(5) రసాయన శాస్త్రంలో తరుచు "ఎవగాడ్రో స్థిరాంకం" అనేది వాడబడుతూ ఉంటుంది. దీని విలువ 6.019×10^{23}


'ఎవగాడ్రో యక్షగానంలో వేటు'

అనే వాక్యంతో దీనినంతనూ గుర్తుంచుకోవచ్చు. ఇందులో "ఎవగాడ్రో" అనేది సంబంధాన్ని తెలియ చేయడానికే గాని ఆ అక్షరాలకు విలువలు లేవు.

యక్షగానం = 6.019

వేటు = 23

(64 వ పేజీ చూడండి)



కృంగిపోతున్న రవిని చూసి సంధ్యాకాంత విలపిస్తున్నట్లు పశ్చిమాన్ని ఆకాశమంతా ఎర్రగా ఉంది

తెల్లటి మబ్బు తునకలు ఒకదాన్ని ఒకటి తరుముతూ ఆడుకొంటున్నాయి ఆటలు చాలించి ఇంటికి జేరుకోండని హెచ్చరిస్తూ నల్లని మబ్బు తునకలు, పరుగులతో వస్తోంది దాన్నిచూసి భయపడ్డ తెల్ల మబ్బుతునకలు దూరంగా పారిపోతున్నాయి

ప్రకృతిలోని అందం పసివాళ్ళ మనస్సులా నిర్మలంగా ఉంటుంది

కిటికీ దగ్గర నిలుచున్న రమ శోక దేవతలా ఉంది ఆలోచనల ఆవేగంతో మరుగుతున్న మనస్సులోంచి లేచిన ఆవిరి కంటినుంచి నీరుగా కారుతోంటే ఆపటం రమకు చేతకావడంలేదు

సంధ్యారాగంలోని ప్రకృతికాంత అందంగాని, పరుగుపందాలు వేసుకొని ఆడుకొంటున్న మబ్బు తునకల చిలిపిదనంగాని రమ దృష్టిని ఆకర్షించలేకపోతున్నాయి

"మమత కెలాఉంది?" రమ మనస్సును పీడిస్తున్న సమస్య దానిచుట్టూ తేనెటీగల్లా జాయ్యమని రొదచేస్తూ అనేక ప్రశ్నలు అలముకొంటున్నాయి

"మమతతో తనకేమిటి సంబంధం మమతకోసం తనెందుకు బాధపడాలి?" ఎంత సరిపెట్టుకొందామని ప్రయత్నించినా రమ మనస్సు ఊరట చెందటంలేదు

ఆ రోజు జరిగిన ఒకే ఒక్క సంఘటన మమత తనకు దూరంచేసింది ఎంతమరచిపోదామని ప్రయత్నం చేస్తున్నా ఆ సంఘటన తాలూకు ఛాయలు కేన్సరు వ్యాధిలా శరీరంలోని అణువణువుకు అలముకొంటున్నాయి మమత దగ్గరకు వెళ్లాలని మనస్సు ఆరాటపడుతున్నా అడుగు ముందుకు పడటంలేదు ఆగలేక, వెళ్లలేక సతమతమవుతోంది రమ.

"మమతకు దూరంగా తను బతకగలదా?" ఈ ఇంటిలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల లోను కొన్నివేలసార్లు వేసుకొన్న ప్రశ్న అది కాని సమాధానం ఒక్కటే "మమత లేకపోతే తాను బతకలేదు" మరి తనమీదవచ్చిన అపవాదెలా భరించాలి ఒకవేళ అది అపవాదు కాకుండా నిజమే అయితే? రమ మనస్సు చలించిపోయిందా ప్రశ్నతో

మమత చిలిపిచేష్టలు తలచుకొంటూ రమ ప్రమేయం లేకుండా మనస్సు గతంలోకి జారిపోతుంది తన జీవితంలోని రెండే రెండు మలుపులు రమ కళ్ళముందు నిలుస్తాయి

చిన్నపిల్లల్ని ప్రేమించలేనివారు మానవులు కారని రమ భావించేది చిన్నపిల్లలతో కలిసిపోయి, వాళ్ళ ఆటపాటల్లో భాగం పంచుకొంటే ఎంత పెద్దవాళ్ళనైనా వాళ్ళు మనస్ఫూర్తిగా ప్రేమించగలరు ఆ ప్రేమకు వయో తారతమ్యంలేదు నిస్వార్థమైన ఆ ప్రేమను పొందటం అందరికీ సాధ్యంకాదు

చిన్నతనంనుంచీ పిల్లలంటే వెర్రిప్రేమ రమకు తనకంటె చిన్నపిల్లలతో గిల్లులు, గిచ్చుట్లు పెట్టి బొమ్మలాటలు ఆడుకొనేది ఆ ఆటలలో రోజులు క్షణాలలా గడిచిపోయేవి

"రమ పిల్లలు రమతోతప్ప ఎవ్వరితోను ఆడరు" అనేది అమ్మ నవ్వుతూ యుక్తవయస్సు వచ్చాక కూడా రమ ఆటలు అలాగే సాగేవి పెళ్ళి జరిగిం తరువాత తను పిల్లలతో ఎలా ఆడుకోవాలో ఊహించుకొంటూ మురిసిపోయేది రమ

రమ ముచ్చట చూసిన భగవంతుడు వరం ప్రసాదించాడు ప్రసవవేదన పొందుతోన్న రమ హృదయం ఆనందంతో గంతులు వేసింది. తల్లి కాబోతున్నానన్న ఆనందంలో ప్రసవవేదన చిరునవ్వుతో భరించింది. తనపాప, తన రక్తంలోనిభాగం మనస్సులో మనస్సు, కొన్ని క్షణాలలో కళ్ళు తెరిచి మిరుమిట్లు గొలిపే ఈ లోకాన్ని చూస్తుంది. ప్రకృతివైపు వింతగాను, ప్రాణం పోసిన తనవైపు ఆశ్చర్యంగాను చూస్తుంది చిన్నారి చేతులతో తన హృదయాన్ని పులకరింపజేస్తుంది

కలలలో కరిగిపోతున్న రమకు కాలం ఒక్కసారి స్తంభించిపోయింది కాన్పు కష్టమైంది ఆపరేషను చేసి పాపను పైకితీసారు

రమ కలల పంట ప్రకృతివైపు వింతగా చూడలేదు చిన్నారి చేతులు కదిలించలేదు

వరమిచ్చిన భగవంతుడే శాపం ఇచ్చాడు. చలన రహితంగా పడిఉన్న మాంసపు ముద్దను చూసి ఘోరున విలపించింది ఇచ్చిన పాపను క్షణాల్లో పుచ్చుకొన్న భగవంతుణ్ని నిందించింది.

రమ హృదయంలోని వెలుగు పూర్తిగా డాక్టరు చెప్పిన విషయం వినగానే ఆరిపోయింది రమకు ముందు ముందు సంతానం కలుగకూడదు కలిగితే తల్లి ప్రాణానికే ప్రమాదం సంతాన యోగ్యత లేని జీవితంకంటె చావే మేలనుకొంది రమ

"కాదు మాకోసం నీవు జీవించాలి" అంటు న్నారు కన్నతల్లీ, తండ్రీ, కట్టుకొన్న భర్త

రమ తనకోసం కాకపోయినా జీవిస్తుంది మూగబాధ ననుభవిస్తుంది.

అది రమ జీవితంలోని మొదటి మలుపు జీవితంలో ఒక మలుపు తిరిగితే మనకు కష్టంగాఉన్నా, ఇష్టంలేకపోయినా ముందుకే పోవాలి వెనక్కి వెళ్లి మరొకమార్గంలో ప్రయాణం చెయ్యటం సాధ్యం కాదు

మూడు సంవత్సరాల తరువాత రమ జీవితం మరొక మలుపు తిరిగింది చీకట్లో అలమటిస్తున్న రమకు విద్యుల్లత ఎదురైంది

అద్దెయింటికోసం తిరుగుతోన్న రమకు ఇంటితోపాటు మమతకూడా దొరికింది

"అద్దె ఎక్కువ చెపుతున్నారురమా" శ్రీవారి మాటలు చెవుల్లో జేరటంలేదు మూడు సంవత్సరాల వయస్సులో ముద్దులు మూట కడుతోంది మమత రమ చూపులన్నీ మమత మీదే నిలిచాయి

"పాపా నీ పేరేమిటమ్మా?" శ్రీవారడుగుతున్నారు

"నేను చెప్పనుపో" అంటూ ముఖం తిప్పుకొంటూ రమవైపు చూసి నవ్వింది

"నాకు చెపుతావా?" నవ్వుతూ రమ చేతులు చాపింది ఆచేతుల్లో యిమిడిపోయింది మమత మెల్లగా రమ చెవిలో చెప్పింది తనపేరు రమ సావ చెవిలో చెప్పింది 'మనిద్దరం జంటని' ఆమాట విన్న మమత కిలకిలా నవ్వింది ఆ నవ్వులోని అమృతం బీడువారిపోయిన రమ మనోసీమల్లో జల్లుగా వర్షించింది

"అద్దె కాస్త తగ్గిస్తే నా కభ్యంతరంలేదు" అంటున్నారు శ్రీవారు

"ఇప్పుడు ఖాళీ చేసినవారు అదే అద్దె యిచ్చేవారు" అంటోంది తలుపుచాటున నిలుచున్న యింటి యజమానురాలు

"నువ్విక్కడే ఉండిపో మనం బొమ్మలాట్లు ఆడుకొందాం" అంటోంది మమత రమతో రహస్యంగా

"అలాగే సామానుతో రేపొస్తాం! అంటోన్న భార్యవైపు ఆశ్చర్యంగా చూసాడామె భర్త "అద్దె ఎక్కువ" అన్నాడు నసుగుతూ 'పరవాలేదు' అంది రమ చిరునవ్వుతో

"అత్త మా యింటికొస్తుందోచ్ మేమిద్దరం బొమ్మలతో ఆడుకొంటామోచ్" అంటూ మమత గుమ్మంవెనక నిలుచున్న తల్లి దగ్గరకు తుర్రుమంది

రమ జీవితంలో రెండవ మలుపది మొదటి మలుపులో చీకటి, రెండవ మలుపులో వెలుతురు

మరునాడా యింటిలో దిగారు మమత సూటిగా రమ హృదయంలోకే దిగింది ఆ యింటిలో దిగిన తరువాత రమ ఏనాడు మమతకు దూరంగా ఉండలేదు

"అత్తా ఫలహారం పెట్టవు" ఉదయాన్నే రమ దగ్గరకు జేరేది మమత మమత వచ్చేవరకూ సూర్యోదయం కానట్లే రమకు లెక్క.

"బుజ్జిగాడికి పాలుపత్తవ్వా?" తను ఎత్తుకొన్న బొమ్మ జారిపోతున్నా, అతి కష్టంమీద మోస్తూ వంటగది గుమ్మం ముందుకు వచ్చేది మమత

'ఎవరే మమతా బుజ్జిగాడు?' మమతను ఏడిపించాలని రమ అడిగేది మమత బుంగమూతి పెడితే దాన్ని గట్టిగా గుండెలకు హత్తుకోవాలని రమ కోర్కె

'నా కొడుకు' ఆ మాట అంటూ బొమ్మను ముద్దుపెట్టుకొంటున్న మమతనుచూస్తే రమకు పొట్ట చెక్కలయ్యేది

మమత తల్లి పిలిస్తే వెళ్లేదికాదు తనుట్రిని మాలి క్రిందకు తీసుకువెళ్లాలి కాకమ్మ కథలు చెపుతూ బువ్వ తినిపించాలి జోలపాడుతూ నిద్రింపాలి ఒక్కక్షణం రమ కనిపించకపోతే ఇల్లంతా కలియ తిరుగుతుంది మమత

పోయిన దీపావళికి తాను పుట్టింటికి వెళ్లింది తనవాళ్లంతా దగ్గరఉన్నా ఏదో లోపం కనిపించింది రమకు చెప్పుకోలేని వెలితి మనస్సంతా శూన్యంగా ఉన్నట్లనిపించేది అమ్మావాళ్లు ఎంత బ్రతిమాలుతున్నా వినకుండా దీపావళి వెళ్ళిన మరునాడు తిరిగి వచ్చింది

కిటికీలో దీనంగా కూర్చొన్న మమతను చూసే సరికి రమ గుండెలు తరుక్కుపోయాయి కారులో నుంచి దిగుతూనే ఒక్క పరుగులోవెళ్లి మమతను గుండెల కదుముకొంది మమత రెండుచేతులతో రమ మెడను పెనవేసుకొంది అలా ఒకరిలో ఒకరు లీనమైపోతున్నవాళ్ళను విడదీసేశక్తి ఎవ్వరికిలేనట్లు అంతా అలా నిలబడి చూసారు

"ఏనాటి అనుబంధమమ్మా యిది నీవలా వెళ్లావు మమత మా ఎవ్వరితోనూ మాట్లాడలేదు దిగులుగా అలా కిటికీలో కూర్చొనేది ఏకారు వస్తున్నా నీ వస్తున్నావని గుమ్మంలోకి పరుగుతీసేది అది నిరాశగా వెనక్కి తిరిగివస్తుంటే చూసే వాళ్ళకు జాలివేసేది వాళ్ళనాన్నగారు ముచ్చటపడి, ఎంతో డబ్బుపోసి దీపావళికి మందు సామాను కొంటే ఒక్కటీ ముట్టుకోలేదు నిన్ను చూడగానే దాని ముఖంలో ఎంత కళ వచ్చిందో చూడు" వారం రోజుల కథ ఒక్క గుక్కలో ఏకరువుపెట్టింది మమత తల్లి

"అత్తా టపాకాయలు కాలుద్దామా?" ఉత్సాహంగా అడిగింది మమత

విజానికి మమత, రమ దీపావళి ఆ రోజే చేసారు తలంటిపోసుకొన్నారు కొత్తబట్టలు కట్టుకొన్నారు మమత కిష్టమైన పిండివంటలు చేసింది రమ మమతతో చిన్నపిల్లలా గెంతుతూ మందు సామాను కాల్చింది రమ

'మమతను విడిచి తా నెక్కడికీ వెళ్లలేదు వెళ్ళినా ఉండలేదు' ఆరోజే నిశ్చయించు కొంది రమ

రమకు చిన్నతనంమంచీ బొమ్మలంటే పిచ్చి రమ నాన్నగారు ఎక్కడికి వెళ్లినా రక రకాలబొమ్మలు తెచ్చేవారు రమ పెళ్లినాటికి బొమ్మలతో ఒక బీరువా నిండిపోయింది కాపురానికి వచ్చేటప్పుడు బొమ్మలు తెచ్చుకోవడానికి కాస్త సిగ్గుపడింది రమకు సంతానం కలుగుతుందని తెలియగానే ఆ బొమ్మల బీరువా పంపారు నాన్నగారు సంతానం దక్కకపోయినా బీరువా చిహ్నంగా నిలిచిపోయింది.

మమతకు ఆ బీరువా అంటే ప్రాణం ఆ బీరువా లోని బొమ్మల్నిచూస్తూ తనూ ఒక బొమ్మలా నిలిచిపోతుంది ఆ బొమ్మలతో మాట్లాడుతుంది. వాటిని పలకరించి తాను నవ్వుతుంది

'అత్తా . మరీ కోతిబొమ్మ ఆ పాపను కరవదూ" అంటుంది బొమ్మవైపేచూస్తూ.

'నీలాంటి మంచి పాపల్ని కోతి కరవదు' అని రమ చెపితే తెలిసినట్లు కళ్లెగరేస్తుంది

ప్రస్తుతానికి బీరువా మమతదే ఏ బొమ్మ కావాలన్నా తీసిస్తుంది రమ ఇద్దరూ బొమ్మలతో ఆడుతూ ప్రొద్దేమర్చిపోతుంటారు.

ఒక ముసలి బొమ్మ బీరువా మూలగా పడుకొన్నట్లుంది. దానివైపు చూసిన మమతకు ఏమీ అర్థంకాదు

'అత్తా ఆ బొమ్మ కేమైంది?" అందొకసారి మమత

'జబ్బు చేసింది'

'అంటే'

"జ్వరం వచ్చిందన్నమాట

"వస్తే ఏమవుతుంది"

"చచ్చిపోతుంది."

"పాపం" అంటూ విపరీతంగా జాలిపడింది మమత నాలుగైదుసార్లు ఆ బొమ్మవైపు జాలిగా చూసింది

ఒకసారి రమకు జ్వరం వచ్చింది ఒక రోజు మరీ ఎక్కువైంది. తన వళ్ళు తనకే తెలియలేదారోజు. రమకు భయంకూడా వేసింది మమత నుంచి దూరం చెయ్యడానికి భగవంతుని వస్తాగమేమో అనుకొంది

మగతగా నిద్రపోతోంది రమ చిన్నారి చేతులు తన హృదయంమీద పడినట్లు లీలగా తెలుస్తోంది రమకు వెక్కి వెక్కి ఏడుస్తున్న శబ్దంవిని రమ త్రుళ్ళిపడిలేచింది. రెండు చేతులు ఎత్తి గదిలో ఉన్న దేముడి పటానికి దణ్ణంపెడుతూ ఏడుస్తోంది మమత

ఆ దృశ్యం చూసిన రమ మనస్సు వెన్నలా కరిగింది

"మమతా నిద్రలో ఎందుకు లేచావు? ఎందుకేడుస్తున్నావమ్మా?" మమతను లాలిస్తూ అడిగింది

"నువ్వలా పడుకొంటే నాకు భయం వేసింది. ముసలి బొమ్మలా నువ్వు కూడా చచ్చిపోతావా?" బావురుమని ఏడ్చింది మమత

మమతను గాఢంగా గుండెల కదుముకొంది. తనంటే మమత కెంత ప్రేమ తనకు జ్వరం వచ్చిందని ఆ చిన్నిహృదయం ఎంత కుమిలిపోయిందో ఆ పాప ప్రార్థన విన్న భగవంతుడు చల్లని చూపు తన మీదకు ప్రసరించాడు రమకు మరునాడు జ్వరం దిగజారిపోయింది

గతంలోంచి త్రుళ్లిపడి వర్తమానంలోకి వచ్చింది రమ

ఆ రోజు తనకు జ్వరంవస్తే తన ఆరోగ్యం కోసం భగవంతుడ్ని ప్రార్థించింది మమత కాని తను ఒక్క పరుగులో వెళ్లి వెంకటేశ్వరుని పటము ముందు నిలిచింది రమ

మమత

"మమతను ఒళ్లంతా కాలిపోతుంటే కళ్ళ నుంచి నీళ్ళు కారుతుండగా ప్రార్థించింది

"మమతకు మూడు రోజులనుంచి జ్వరం ఇప్పుడెలా వుందో?" ఆ ప్రశ్న రమ మనస్సును వేరు పురుగులా తొలిచివేస్తుంది

మమత దగ్గరకు వెళ్లాలి ఏమైనా, వెనకే మనుకొన్నా తను ఆగలేదు అడుగు ముందుకు వేసి ఆగిపోయింది రమ ఉదయం జరిగిన సంఘటన ముల్లులా మనస్సులో గుచ్చుకొంటుంది

రాత్రంతా మమత మంచం దగ్గరే కూర్చొంది ఉదయం పైకి వచ్చి తిరిగి మమత దగ్గరకు వెళ్ల బోయింది. గదిలో నుంచి వినిపిస్తున్న మాటలు మాటగా రమ హృదయంలో నాటుకొన్నాయి అడుగు ముందుకు పడలేదు

"ఒక్కొక్క తల్లి చూపటువంటిది అందు లోను పిల్లల్లేని గొడ్రాలి చూపు మహా చెడ్డది రమాదేవి దృష్టిలో ఎంతలోపం లేకపోతే పువ్వు లాయిలా ఆడుకొంటున్న పిల్ల మంచం ఎక్కు తుంది?" వెంకాయమ్మగారి గొంతు కంచులా మ్రోగుతోంది

"అలా అనకండి రమకు మమతంటే ప్రాణం" మమత తల్లి మెల్లగా అంటోంది "పైగా ఆ పిల్ల కోసం నిద్రాహారాలు మాని సేవ చేస్తోంది రమ"

"ఆ మంచి నంబడమే ఈ పిల్లను వెనకేసు కొంటే ఇంటి అద్దె కాస్త తగ్గిస్తారని వాళ్లప్లాను అమాత్రం గ్రహించ లేవటమ్మా" ఇంకా వెంకాయమ్మగారు చెప్పుతూనే ఉంది పై మాటలు రమ వినలేక పోయింది పెనుగాలికి వూగులాడే లతలా వణికిపోయింది తన కాళ్లమీద నిలవలేననే భయం పుట్టింది కాళ్ళు తేలిపోతున్నట్లు, తల తిరిగిపోతున్నట్లు అనిపించింది దడదడలాడే కాళ్ళతో వెనక్కి తిరిగి తూలుతూ మేడమీదికి జేరుకొని మంచంమీద వాలిపోయి వెక్కి వెక్కి ఏడ్చింది ఎంత ఏడ్చినా ఆవేదన తీరలేదు

"తన దృష్టి తగలటంవల్లనే రమకు జ్వరం తగిలిందా? తన దృష్టి మంచిదికాక మమతకు ఏదైనా ప్రమాదం జరిగితే? ఆపైన వూహించలేకపోయింది పిల్లలులేక కుమిలిపోతున్న తనకు దక్కిన వెలుగు మమత— తనలోపంవల్ల ప్రమాదానికి లోనైతే?"

'భగవాన్ ఆ శిక్ష వెయ్యకు నేను దూరంగా ఉంటాను ఆ పాప నా మమతను చల్లగా చూడు నా చూపు పాపమీద పడనివ్వను'

'భగవంతుడు తన మొర ఆలకించకపోతే? తన చిన్నారి పాపను పుట్టుకలోనే త్రుంచినట్లు, తనతో స్నేహం చేస్తుందని, మమతను కూడా నిజమే నా చూపు మంచిది కాదు అందుకే నా పాప నేను చూసేసరికి ప్రాణాలతో లేదు మరి మమత? అలా జరిగితే ఈ అపవాదు జీవితాంతం మాసిపోదు తన్ను నీడలా వెంటాడుతుంది బ్రతికినంతకాలం చిత్రహింస పెడుతుంది తను ఎదురుగా వస్తే ప్రతి తల్లి తమ బిడ్డల్ని దూరంగా తీసుకుపోయి తలుపులు మూసుకొంటారు చిన్నారి పాపలు తనని చూసి భూతం వస్తుందని పారిపోతారు భయంతో తన మీదకు రాళ్ళు రువ్వుతారు. వద్దు వద్దు నాకీ జీవితం పసిబిడ్డల పాలిట యమదూతలా బతకలేను నేను నన్ను నీలో ఐక్యం చేసుకో భగవాన్ మోడువారిన జీవితాలలో ఆనందం చిందించే ఈ పసిపాపలు సుఖంగా వర్ధిల్లాలని దీవించు' కిటికీ వూచలకు తల బాదుకొంది రమ ఆవేగం చల్లారటం లేదు

'తాను వెళ్లిపోవాలి ఎక్కడికి? ఎక్కడికైనా దూరంగా తను కనిపించకపోతే మమత ఏమను కొంటుంది? కొంతకాలం తరువాత మరచిపోతుంది ఈ బొమ్మలన్నీ మమతకే ఇచ్చి పెడతాను మమతను నేను చూడకపోయినా ఆ పాప సుఖంగా ఉంటే చాలు' అంటూ బీరువాలో బొమ్మలన్నీ నేల మీద పేర్చింది బొమ్మల మధ్యలో విలపిస్తూ కూర్చుంది

గదిలో అడుగుపెట్టిన రమ భర్త ఆమెను చూసి ఆశ్చర్యపోయాడు

'రమా' అన్నాడు మెల్లగా

'ఏమండీ వచ్చారా? మనం ఈ యింటిలోంచి వెళ్లిపోవాలి' భర్త గుండెల్లో తలదాచుకొంటూ ఏడ్చింది రమ

'ఏం జరిగింది రమా? అద్దె ఎక్కువ, యిల్లు మారదామని ఎన్నిసార్లు చెప్పినా అడ్డు చెప్పే దానివి?'

"నన్నేమి అడక్కండి ఈ యింటి నుంచి దూరంగా తీసుకుపోండి మీకుదణ్ణం పెడతాను." అంటూ విలపిస్తున్న రమను అర్థం చేసుకోవడం ఆ భర్తకు సాధ్యంకాలేదు

క్రిందినుంచి సన్నగా ఏడ్పు వినిపించింది రాను రాను స్వరాలు పెరుగుతున్నాయి ఆ ఏడ్పులు విన్న రమ నిలువెల్లా వణికిపోయింది

"భగవంతుడికి నా మొర వినిపించలేదు అను కొన్న శిక్ష విధించాడు" తలబాదుకొంటున్న రమను పట్టుకోవడం ఆమె భర్తకు అసాధ్యమైంది

"రమా ఏమిటిది? నాతో చెప్పు?" ప్రశ్రి మాలుతూ అడిగాడు

"నేను పాపిష్టిదాన్ని నా దృష్టిలో లోపం వుంది. అది తగిలిన ఏ ఎవ్వరూ బతకరు పాపలమీద నా నీడైనా పడకుండా నన్ను దూరంగా తీసుకు పోండి అపవాదు నేను భరించలేను ఏమండీ మీ కాళ్లు పట్టుకొంటాను నన్ను ఈ అపవాదు నుంచి రక్షించండి అదుగో చప్పుడు విని పిస్తోంది ఎవరో వస్తున్నారు నన్ను ముళ్ళతో పొడిచి చంపుతారు నన్ను కాపాడండి వాళ్ళు వచ్చేలోపుగా నా ప్రాణాలు తీసుకో భగవాన్" పెద్దగా అరుస్తూ అచేతనంగా భర్త చేతిలో వాలి పోయింది

రమకు చల్లని చేతులు తగిలేసరికి మెళకువ కలిగింది మమత తన కళ్ళు తుడుస్తోంది ఇది కల కాదు నిజమే తన మమతే మమతను తన హృదయంలో కరిగించుకోవాలని మీది మీదికి లాక్కొంది

"ఏమమ్మా ఏమైంది" మమత తల్లి అడుగుతోంది

"కళ్ళు తిరిగాయండి" అంది మమత ముఖంలోకే చూస్తూ

"రాత్రిపగలు నిద్రలేకుండా మమతకోసం పాటుపడ్డావు నీ చేతి చలవల్లే ఈ పూట జ్వరం దిగజారింది కళ్ళు తెరిచిన దగ్గరనుంచీ అత్తా కావాలి ఒకటే పాట" చెప్పుకుపోతుందామె


"ఇందాకటి ఏడ్పులు" మాట పూర్తి చెయ్యలేకపోయింది రమ

"అది పాపం వెంకాయమ్మ మనవడు ప్రొద్దుట వాళ్ళ మామ్మ వెనకే వచ్చాడు ఏంజబ్బో పాపం ఆడుకొంటున్న కుర్రాడు రక్తం కక్కుతూ పడి పోయాడట క్షణాల్లో పోయింది ప్రాణం కలి కాలం ఒక్కసారి వెళ్లిచూసొస్తాను గుండెలు పగిలేలా ఏడుస్తున్నారు నీ కోడల్ని నీ కప్పజెప్పి నేను వూరంతా తిరిగినా ఫరవాలేదు వస్తా" మమత తల్లి నవ్వుకొంటూ వెళ్లిపోయింది

"అత్తా నువ్వు కనిపించకపోతే ఎక్కడికైనా వెళ్లిపోయావని భయంవేసిందత్తా నన్ను విడిచిపెట్టి ఎక్కడికీ వెళ్లిపోకే అత్తా" మమత రమ కౌగిలిలో యిమిడిపోతూ అడిగింది

"వెళ్లను మమతా నిన్ను విడిచి ఎక్కడికీ వెళ్లలేను" అంటూ మమతను మరింత గాఢంగా తన హృదయానికి హత్తుకొంది మరిగిన హృదయం చల్లబడేసరికి కళ్లనుండి నీరు జల్లులా కురిసింది

రమ ఎందుకు వెళ్లిపోదామందో, అంతలోనే మనస్సెందుకు మార్చుకొందో అర్థంకాక అలా వాళ్ళిద్దర్ని చూస్తూ నిలబడ్డాడామె భర్త. ●





రామనాథం కాలుగాలిన పిల్లిలా అటూ యిటూ తిరుగుతున్నాడు అతని మనస్సు నిలకడగాలేదు దీపంలో పడ్డ మిడతలా ఆందోళనతో కొట్టుమిట్టాడుతున్నాడు ఇంత రాత్రయినా లీల ఇంటికి చేరుకోకపోవటం చాలా విచిత్రంగా వుంది ఇంతకుముందెపుడు ఇలా జరగలేదు మరి ఇవాళ యింత ఆలస్యమైనా రాకపోవటానికి కారణం ఏమిటి?

పచార్లు చెయ్యటం మినహా మరేమీ చెయ్యలేక పోతున్నాడు రామనాథం ఎంత నిభాయించుకొందామన్నా, మనసు కలవరపాటుకు లోనవుతూనే వుంది

కాలేజీలో ఏదేనా ఫంక్షన్ వుందేమో అందుచేత ఆలస్యం అయి వుండవచ్చు ఈ ఆలోచన వచ్చినా మనోనిబ్బరం కలగలేదు అతనికి కాలేజీలో ఏదేనా ఫంక్షన్ వుంటే లీల ముందుగా తనతో ఆ విషయం అనివుండేది ఆఖరుకు దేవాలయానికి వెళ్ళినా ఇంట్లో చెప్పకుండా వెళ్ళదు లీల

గబగబా బయటికి నడిచాడు రామనాథం పిట్టగోడకు ఇవతలగా నిలబడి ఎక్కిరింటి సూర్యాన్ని కేకేశాడు అయిదు నిముషాలకిగాని రాలేదు సూర్యం

“బాబూ ప్రక్క వీధిలో శ్యామలా వాళ్ళ ఇంట్లో మా లీల వుందేమో, చూసి వస్తావూ?” దీనంగా ధ్వనించింది రామనాథం కంఠం

ఏ కళనున్నాడో సూరి వెంటనే ఒప్పేసుకొన్నాడు మరుక్షణంలో కనుమరుగయ్యాడు పిట్టగోడను ఆనుకొని భారంగా నుంచుండిపోయాడు రామనాథం అలా ఎంతసేపున్నాడో తెలీదు సూరివాళ్ళ ఇంట్లో గోడగడియారం పదికొట్టడం వినిపించింది పిట్టగోడకు ఆన్చిన చేతులు నెప్పులు పుడుతున్నాయి గరుగ్గా తగులుతోంది గోడ ఎడమకాలు తిమ్మిరి పట్టింది అయినా రామనాథం కదలలేదు ఎదురుగుండా వీధిలోకి రివ్వున ఓ లారీ వెళ్ళింది దాని వెంట మరోటి వాటివేగం చూస్తుంటే రామనాథం గుండెలవిసిపోయాయి కొంపదీసి లీలకు ఏ ప్రమాదమూ సంభవించలేదు కదా?

సూరి వచ్చాడు “లీల అక్కయ్య అక్కడ లేదు మామయ్యా” అన్నాడు

“మరి శ్యామలి అక్కయ్య?”

“వుంది మామయ్యా”

“లీలని గురించి అడగలేదూ మరి?”

“అడిగాను మామయ్యా కాలేజీ వదిలేశాక తను చూడలేదంది”

ఎటుగుండా వీధిలోకి మరోలారీ దూసుకుపోయింది హెడ్‌లైటు కాంతి రామనాథం మొహం మీదపడి కాసేపు అంధుడిని చేసింది భారంగా వెనుదిరిగాడు

కాలేజీలో ఏదైనా ఫంక్షన్ వుంటే శ్యామలి మాత్రం ఇంట్లో ఎందుకుంటుంది? అవుతే లీల ఎక్కడికి వెళ్ళినట్లు?

వాతావరణమంతా వింతగా, అసహజంగా వుంది అతనికి రివ్వున గాలి వీస్తున్నట్లు, ఆకాశం ఉరుముతున్నట్లు వూహించుకుని గజగజలాడి పోయాడు

లాభంలేదు తనే బయటికి వెళ్ళి వెతకాలి ఇంట్లోకి నడిచి జోళ్ళు వేసుకుంటూంటే గుమ్మంలో అలికిడి అయింది వేగంగా నడుస్తూ లీల లోపలికి వస్తుంది.

రామనాథం గురిడిలా కూడియాదన్నాడు "శాస్త్రీ
లీలా!'' అన్నాడు

రామనాథం స్థితిని అర్థం చేసుకో గలిగింది లీల
"ఏంనాన్నా'' అంది

"ఇంతవరకూ ఎక్కడికి వెళ్ళావమ్మా?'' అన్నాడు

"కంగారు పడ్డావు కదునాన్నా! నేను అనుకుం టూనే వున్నాను ఎంత చెప్పినా మిసెస్ రావు విన లేదు ఎలవంతాన సినిమాకి తీసుకవెళ్ళింది ఇంటకి చెప్పి పంపుదామన్నా ఎవ్వరూ కనబడలేదు అను నేనూ ఎనిమా చూడలేక పోయాను నాన్నా మన సంతా ఇక్కడే వుంది '' వేంగా చెప్పుక పోతోంది లీల

రామనాథం మంచం మీద కూర్చున్నాడు అతని మనసు తేలికపడింది ఏ తండ్రి అయి వుంటే చీవాట్లు వేసేవాడేమో పల్లెత్తుమాట అనలేదు రామనాథం లీల మటుకు ఇలా ఎపుడేనా ప్రవర్తించిందా ఏదో ఇలా జరిగిపోయింది పసదానికి తనమనసేం తెలుసు! అయినా సాయం కాలం కాలేజి వదిలేశాక ఇంట్లో ఒక్కముక్క చెప్పి వుంటే బాగుండేది ఈ మిసెస్‌రావు ఎవరో బాగా దొరికింది రామనాథాని కెందుకో మిసెస్‌రావుమీద కోపం ముంచుక వచ్చింది

అప్పటి కప్పుడు కుంపటి రాజేసి, నిముషంలో అన్నం దింపింది లీల రామనాథం వంటింట్లో వుండి, ఆమెకు కావలసినవి అందిస్తున్నాడు

"ఎవరమ్మా ఈ మిసెస్‌రావు? ' అన్నాడు కుతూ హలంగా అప్పటికే చాల మార్లు లీల నోటమ్మట మిసెస్‌రావుని గూర్చి పొగడ్తలు విని వున్నాడు ఈ ం జుదాకా తనకా విషయంలో ఆసక్తిలేదు కాని నేడు మిసెస్‌రావు తనకే ఓ సమస్యయి కూర్చుం టున్నట్లుంది

'నాకూ సరిగ్గా తెలీదు నాన్నా నెలరోజుల క్రితం మా కాలేజీలో బహుమతి ప్రదానానికి వచ్చింది ఆ రోజు అన్ని బహుమతులూ నేనే అందుకుం టూంటే నాపేరు, తలితండ్రులు ఎవరూ యిత్యా దులు విచారించింది అప్పుడే ఆవిడతో పరిచయం నలభై ఏళ్ళు దాటినా మిసెస్‌రావు ఎంతో హుందాగా వుంటుంది నాన్నా నేనంటే ఎందుకో ఆవిడికి చాలా యిష్టం రెండు రోజుల కోమారేనా, కాలేజికి కారువేసుకుని వస్తుంది నాకోసం ''

రామనాథానికి మిసెస్‌రావుని గురించి కుతూ హలం అధికం అయింది మాతృమూర్తిని జార విడుచుకొన్న లీలకి పెద్ద వయసులో గల స్త్రీ పట్ల ఆకర్షణ ఎందుకో అతనికి తెలుస్తూనేవుంది

' రావుగారు ఏం చేస్తూంటారమ్మా?'' అన్నాడు

"రావుగారు లేరు నాన్నా పెళ్ళయిన క్రొత్త ల్లోనే చనిపోయారుట పాపం మిసెస్ రావుని చూస్తే నాకు జాలేస్తుంది నాన్నా అంత పెద్ద బంగళాలో ఒంటరిగా వుండాలి నా అనేవార లేరు మిసెస్‌రావు విషాదంలో వున్నట్లు కనిపిస్తుంది నాన్నా '' అలా సాగిపోయింది లీల ధోరణి భోజనం చేస్తూన్నంతసేపూ మిసెస్‌రావుని గురించే చెప్పింది తన నామె బంగళాకి తీసుక వెళ్ళిందట వూపిరి తిరగకుండా మర్యాదలు చేస్తుందిట!

"ఈ పూటయితే అక్కడే భోజనంచేసి పడుకో మంటే నాన్నా నేనే రాక వెళ్ళేదు చెప్పకుండా వెళ్ళినందుకు క్షమించు నాన్నా ...''

నిర్ణయాలు నిర్బంధాలు

"ఫరవాలేదు లేదమ్మా'' అన్నాడు రామనాథం

భోజనాలు అయ్యాక ఇంటి ముందు ఆవరణలో మంచాలు వేసుకొని పడుకున్నారు ఇందాక తనకి భయం కలిగించిన వాతావరణమే ప్రశాంతంగా గోచరిస్తోంది రామనాథానికి పాల వెన్నెల వెదజల్లు తున్నాడు శశాంకుడు ప్రక్క మంచం మీద లీల పడుకొని, దిండుమీద మోచేయి ఆని, కబుర్లు చెబుతోంది ఆ కబుర్లనిండా మిసెస్‌రావే నిండి వుంది ఆ అమ్మాయి మనస్సులో అతిత్వరగా అంత నిండు ముద్ర వేసుకొన్న మిసెస్‌రావు, తండ్రియైన అతనికే అసూయ గలిగిస్తోంది

"ధనవంతులతో స్నేహం అంత మంచిది కాదమ్మా!'' అనకుండా వుండలేకపోయాడు

"మిసెస్‌రావు అలాంటిది కాదునాన్నా లేశ మాత్రమేనా గర్వంలేదు ఇవాళ తనని 'అమ్మా' అని పిలవమంది ''

"ఏమిటీ?''

"అవునునాన్నా తనని 'అమ్మా' అని పిలవ మంది'' అంది లీల

రామనాథం మాట్లాడలేదు శరవేగంతో అతని మనస్సు గతాన్ని ఛేదించుకుంటూ వెనక్కు వెళ్ళింది లీల అన్న మాటలతో అతనికి వసుంధర గుర్తుకు వచ్చింది మళ్ళీ మనస్సు కలుషితం అయింది అనవసరపు ఆలోచనలు వ్యధల ఉచ్చులని మానసం చుట్టూ అల్లసాగాయి వ్యధలుంచి పోయినసముద్రలా పదునాలుగేళ్ళ క్రిందటి సంఘటనలు ఒకటమ్మట ఒకటి గుర్తు రాసాగాయి

ఇల్లు దొరక్క తను మోహనరావు క్వార్టర్సు దగ్గిరిగావున్న అతని స్వంత ఇంట్లో చేరినప్పుడు మొదలైంది అంతా అప్పటికి తనకు, వసుంధరకి పెళ్ళయి అయిదారేళ్ళు అవస్తూవుంది లీల నాలు గేళ్ళ పిల్ల మోహన్ అద్దె అడిగేవాడే కాదు అస లతనికి అడగాల్సిన అవసర మేమిటి? లక్షలు గడించి పెట్టిపోయారు పెద్దలు పైగా చేస్తున్నది పోలీసు సూపరింటెండెంట్ పనాయె! హోదా, ఆస్తి అన్ని హంగులూ వున్న మోహన్, చిన్ననాటి పరిచయాన్ని విడనాడకుండా తనని అంటిపెట్టు కోవటం ఎంతో అదృష్టంగా అగుపించింది తనకి రోజూ మోహన్ తమ ఇంటి వసార్లో కూర్చొని కబుర్లు చెప్పేవాడు అతని కబుర్లు భలేగావుండేవి వసుంధర తత్వం ఎప్పుడూ ఏ విశిష్టతనో ఆశించేది అందుచేత అతను దొంగలని, హంతకులని గురించి చెబుతోంటే తదేకంగా వినేది మోహన్ తనను తనకార్లో సినిమాలకి తీసుకెళ్ళేవాడు తను లేక పోయినా వసుంధర వెళ్ళేది ఒక్కోమాటు కాని కొద్ది రోజుల్లోనే యీ అనుభవాలు అంత రుచి కలిగించటం మానేశాయి మొదట్లో ఏదో వెలితి కనిపించి ఆ తరువాత వెగటుగా మారసాగాయి వసుంధర మాటల్లో తమ దారిద్ర్యము, మోహన్ ఐశ్వర్యము అగుపించేది వసుంధర చేతల్లో తన ఖద్దరు లాల్చీకి, మోహన్ ట్వీడ్ ప్యాంటుకి హెచ్చు తక్కువలు అగుపించేది తన బడిపంతులు ఉద్యోగం, మోహన్ డి ఎస్ పి హోదా, తన అణకువ, మోహన్ హుందా, తన బేలతనం, మోహన్ పలుకు బడి అన్నీ వసుంధర ప్రవర్తనలో విస్పష్టం కాసా

గాయి మొదట్లో ఓర్చుకొన్నాడు ఇదంతా క్షణికం అని సరిపెట్టు కొన్నాడు కాని రానురాను తమ ఇద్దరి మధ్య రుసరుసలు బయలుదేరాయి

వసుంధర కూడా చిన్నపిల్లే అనుభవం తక్కువ ఐశ్వర్యం, అధికారాల మీద ఆకర్షణ హెచ్చు పైగా తను తెలివైనదనుకొనే మూర్ఖపు అభిప్రాయం ఆమెను అంటిపెట్టుకొని యీ భావాలని మరింత జేసింది

వసుంధరకి ఆదర్శనీయుడైన మోహన్ తనకి కంటకమైపోయాడు అతని నీడకడ తనకి అభావ మైంది అతను కనిపిస్తే తను కుంచించుక పోయే వాడు అతని ప్రతిమాటా తన తక్కువ తనాన్ని చూపుతున్నట్లు అనిపించింది ఈ మానసిక మధన భరించలేక పోయాడు ఇల్లు మార్చెయ్యాలను కున్నాడు తన నిర్ణయాన్ని వసుంధరకి తెలియ జేశాడు— ఆ రాత్రి తమ ఇద్దరిని ఏ పిశాచాలు ఆవహించాయో తెలీదు వసుంధర అగ్గిపై గుగ్గిలం వేసినట్లు మండిపడింది ఇద్దరూ బిగ్గరగా అరచు కొన్నారు ఒకరి నొకరు దూషించుకొన్నారు ఎప్పుడూ చెయ్యని పొరబాటు తనా రాత్రి చేశాడు— వసుం ధర బుగ్గ కందిపోయింది!

ఆ మరునటి సాయంత్రం తనకి బాగా గుర్తు. తన నరాలని నిర్వీర్యం చేసి, ప్రపంచంలోని విషాదా న్నంతా తన నెత్తిన క్రుమ్మరించి, జీవితాన్ని అంధ కార బంధురంచేసిన సాయంసంధ్య అది! తను బడి నుండి వచ్చి హాల్లో పడకకుర్చీలో కూర్చునివున్నాడు వసుంధర వచ్చి తన ఎదురుగా నిలబడింది క్రితం రాత్రి చేసిన పొరబాటువల్ల తనామె కళ్ళలోకి చూడ లేక తలదించుకొన్నాడు

"నాకు విడాకులు కావాలి '' లంది వసుంధర

ఉదిరి పడ్డాడు తను ఏదో దుస్వప్నంలోని మాటల్లా వినిపించాయి వసుంధర పలుకులు

"ఏమిటి!'' అన్నాడు

"నాకు విడాకులు కావాలి'' అంది తాపీగా ఆమె కంఠంలో ఆందోళనగాని, కంగారుగాని లేవు

రెండో మాటు విన్నా నమ్మలేకపోయాడు తన కాళ్ళు, చేతులు వణికాయి వసుంధర వాక్యం తన ఆత్మగౌరవాన్ని ఛేదిస్తూ, హృదయంలో బల మైన కత్తిపోటు వేసింది చుట్టూవున్న వస్తువులు గిరగిరా పరిభ్రమిస్తున్నట్లు తోచాయి ఆఖరికి గొంతు పెకలించుకొని "నీకు మతిపోయిందా వసూ! నువ్వు మాట్లాడేదేమిటో తెలుసా?'' అన్నాడు

"నాకు మతిపోయే స్థితేమీ రాలేదు నేను మాట్లాడే దేమిటో కూడ నాకు బాగా తెలుసు ఒక సామాన్యమైన విషయాన్ని, ప్రపంచంలో తరచుగా జరుగుతున్నదాన్నే అడుగుతున్నాను నాకు విడా కులు కావాలి '' అంది

మతి స్థిమితం తనకు లేనట్లయింది ఎగాదిగా పచార్లు మొదలెట్టాడు రాత్రి అనవసరంగా తాము మూర్ఖపు ఆవేశాలకి పోయారు వసుంధర ప్రవర్తనకి అది కారణం కావచ్చు

"రాత్రి విషయం మర్చిపో వసూ నిన్ను క్షమా ర్పణ వేడుకొంటున్నాను ''

"రాత్రి విషయంకాదు నేను మాట్లాడేది నాకీ జీవితమే నచ్చలేదు ఇలాంటి బ్రతుకు నేను బ్రతకలేను ''

"ఏమైంది వసూ మన ఈ జీవితానికి? కొద్దిపాటి ఒంపెదన అయినా తృప్తిగా, హాయిగా వున్నాం లోకంలో ఎందరికం లేనో ఏమ వందపాళ్లనయం"

"నయం!" వ్యంగ్యంగా నవ్వింది వసుంధర "మీ మాటల్లో నిజానిజాలు మీ ఆత్మనే ప్రశ్నించుకోండి ఆరేళ్ల వైవాహిక జీవితంలో ఒక్క సరదా జరుపుకొన్నామా? ఆరేళ్లలో ఎన్ని సినిమాలు చూశాం చెప్పండి వేళ్లమీద లెక్క పెట్టవచ్చు ఒక్క వూరెళ్లామా? మంచి బట్ట కట్టామా? ఏమిటి మనం జీవించేది? ఇది ఓ జీవితమేనా? తినటం, నిద్రపోవటం తప్పనిస్తే మనకి పశువులకి భేధం ఏమిటి చెప్పండి?"

"వసూ!"

"కోపం ఎందుకూ? ఉన్నమాట చెప్పాను అయినా అవన్నీ త్రవ్వుకొని ఏంలాభం? నాకుమాత్రం విడాకులు కావాలి" నిక్కచ్చిగా చెప్పింది వసుంధర

"నీ మనసు బాగులేదు వసూ సరిగ్గా ఆలోచించలేక పోతున్నావు విడాకులంటే తమాషా అనుకొన్నావా? వివాహబంధం అంత తేలికగా తెగిపోతుందా? అమ్మా వాళ్లు ఏమనుకొంటారు! నలుగురూ నవ్విపోరూ"

"అదిగో! అది మీ ధోరణి అమ్మా వాళ్లు ఏమనుకుంటారు, నలుగురూ ఏమంటారు ఈ అనుకొనే నలుగురికోసం బ్రతకటం నాకిష్టం లేదు నా జీవితం జీవించే హక్కు నాకు కావాలి నా జీవితాన్ని, హాయిగా ఆనందంగా మలచుకొనే అవకాశం నాకు లభించాలి మీరు చెప్పే ఆనందం, తృప్తి ఎంత తరచి చూసినా నాకీ దారిద్ర్యంలో గోచరించవు బహుశా మీరు మానవాతీతులు కావచ్చు ఆనందానికి, ఆశలకి బహుదూరం వుండ వచ్చు పోతే అది అలవర్చుకోమని నిర్బంధించే అధికారం మీకులేదు!"

వసుంధర మాటలు ఒక్కొక్కటి ఒక్కొక్క సమ్మెట పెట్టులా తన హృదయకుహరాన్ని బద్దలు చేయసాగాయి విషాద భూయిష్టమైన మౌనం అలుముకొంది వసుంధర మాటలు అప్పుడే తమ ఇద్దరి మధ్య బాంధవ్యాన్ని త్రెంచేసే అడ్డుగోడ కడుతున్నట్లనిపించింది అతనికి

"మనిద్దరి పెళ్లి అలానే జరిగింది బొమ్మలాటలా! పెద్దలు చూశారు, మాట్లాడారు, మనిద్దరినీ వివాహపు బలిపీఠం మీదికి తోశారు నాకు అప్పుడు తెలివి లేదనుకొంటాను లేక ప్రపంచంలో నాకు కావలసిం దేమిటో తెలుసుకోలేని పరిస్థితిలో వున్నాననుకొంటాను మీరు కూడ భార్యవుంది కాబట్టి ప్రేమించారు మీ ప్రేమలో ఏ విశిష్టతా లేదు క్షుణ్ణంగా ఆలోచించండి మన వివాహం విఫలంకాదూ? దాన్నుంచి ఏమైనా సాధించామా మనం? ఏమాత్రమేనా మానసికానందాన్ని పొందామా? భార్యగా నేను నా విద్యుక్తధర్మాన్ని నిర్వర్తింప ప్రయత్నించాను అది నావల్ల కావటం లేదు వీలుకానప్పుడు ఆచారాల ముసుగుల క్రింద రోజుకోవటం ఎందుకూ? మనం ఒకర్నొకరు వదలి వెళ్లటమే మంచిది"

తనకీ కోపం వచ్చింది "అవును! నా ఇంట్లో రేడియో లేదు కారులేదు సిల్కు చీరలు ముట్టచెప్పలేను నీకు! వెళ్లు ఆ మోహన్‌గాడు, ఆ కృతజ్ఞత లేని మిత్ర ద్రోహి నీకు ఆనందం కలిగిస్తాడు" కేకలు వెయ్యసాగాడు

"మోహన్ సంగతి మనిద్దరి మధ్య ఎందుకూ? నేను అడిగిన విషయం చెప్పండి"

కుప్పలా కూలిపోయాడు తను విషాదంతో గుండె బద్దలైంది రాత్రంతా బ్రతిమాలాడు వసుంధరని సరిగ్గా ఆలోచించమన్నాడు

కానీ

వసుంధర తనమాట లెక్కచెయ్యలేదు ఫలితంగా తను, వసుంధరా విడిపోవాల్సి వచ్చింది వసుంధర కారు, బంగళా, హోదా, పలుకుబడి వున్న మోహన్ జీవితంలో అడుగుపెట్టింది అవేవీలేని తను, నాలుగేళ్ల లీలతో, ఆ వూరు వదలి, పాత జ్ఞాపకాలకి దూరంగా సుదూరంగా ప్రశాంతిని వెతుక్కుంటూ ఇక్కడికి వచ్చేశాడు

—రామనాథం బుగ్గల మీద నీరు జారసాగింది

"ఏమిటనాన్నా! ఏడుస్తున్నావు?" కంగారు పడుతూ లేచి కూర్చుంది లీల

రామనాథం ఒగ్గాడు "ఏమీ లేదమ్మా మీ అమ్మ గుర్తుకు వచ్చింది" అన్నాడు

"చనిపోయిన అమ్మ ఎక్కడ నుంచి వస్తుంది నాన్నా నువ్వు అవన్నీ ఆలోచించకూడదు అసలే నీ ఆరోగ్యం బాగా లేదు పడుకో నాన్నా చాలా ప్రొద్దుపోయింది" లీల మాటలతో కన్నీరు తుడుచుకొని దిండుమీద వాలాడు రామనాథం పిచ్చితల్లి! వాళ్లమ్మ నిజంగానే చనిపోయిందనుకొంది ఎక్కడో మోహన్‌తో కారులో తిరుగుతోంటుందని తెలీదు ఆ సంగతి తెలిస్తే లీల మనోభావాలు ఎలా వుంటాయో! తల్లడిల్లిపోదూ? రూపురేఖల్లో వసుంధర పోలికలు కొట్టవచ్చినట్లు కనుపించినా, స్వభావంలో మటుకు లీల విభిన్నమైంది అల్ప సంతోషి అతిశయాలు, డాబులూ లేశమాత్రమైనా లేవు తను ఎంత చెబితే అంత లీల జీవితమేనా బాగుపడాలి తనకి కనీసం ఆత్మ సంతృప్తైనా వుంటుంది ఆలోచనలతో సతమతమవుతూ నిద్రలోకి జారుకొన్నాడు రామనాథం!

* * *

ప్రశాంతంగా తెల్లవారింది బాలభానుని లేత కిరణాలు మొహంమీదపడి నిద్రాదేవిని తరిమికొట్టాయి బద్ధకంగా లేచి కూర్చున్నాడు రామనాథం ఇంట్లోంచి శ్రావ్యంగా మంగళారావం వినవస్తోంది లీల పూజ చేస్తోంది కాబోలు తొందరగా లేచి దంతధావనం ముగించుకున్నాడు స్నానంచేసివచ్చేటప్పటికి లీల హారతిపళ్లెం తీసుకవచ్చింది భక్తితో హారతి పళ్లెంలోని దీపశిఖవైపు చేతలు పోనిచ్చి, ఆహస్తాలని కళ్లకద్దుకున్నాడు రామనాథం కాఫీ తెచ్చియిచ్చింది లీల త్రాగుతూ ఆమెకేసి పరికించి చూశాడు తలంటుపోసుకొనివుంది లీల

"ఏమిటమ్మా విశేషం?" అన్నాడు కూతురిని పరికించి చూస్తూ

"ఇవాళ నాపుట్టిన రోజునాన్నా" అందిలీల

"అవునమ్మా! నేను మర్చేపోయాను" అన్నాడే గాని రామనాథం మనసు అదోలా అయింది లీల ప్రతి పుట్టిన రోజుకీ ఏదో ఒకబహుమతి తెచ్చేవాడు తను కాని ఇవాళ చేతులో దమ్మిడీలేదు నెలాఖరు రోజులు అప్పుమాత్రం ఎక్కడనుండి తేగలడు?


"నీస్నేహితురాళ్లనందరినీ పిలిచావా అమ్మా? స్పెషల్స్ ఏంచేస్తున్నావు మరి?" అన్నాడు

"అందరూ ఎవరున్నారునాన్నా శ్యామలీ వాళ్ళు, సూరి, అన్నట్లు మిసెస్‌రావుని కూడా ఆహ్వానించాను నాన్నా" అంది

"అలానా" అన్నాడు ఆలోచనలోంచి తెములలేక పోతున్నాడు రామనాథం ఎందుకో యీమాటు లీల పుట్టినరోజు సంగతే గుర్తులేదు ముందుగా తెలిసి వుంటే ఎంత బాగుండేది?

"సాయంకాలం బడినుండి తొందరగా వచ్చెయ్యి నాన్నా మర్చిపోకేం"

మౌనంగా తలూపాడు పదింటిదాకా ఆలోచిస్తూనే కూర్చున్నాడు ఏమిటో జీవితం చాలీచాలని జీతాలు, పెరిగిపోతున్న ధరలు! అమ్మాయిని చదివించటానికే తలప్రాణం తోకకివస్తుంది రేపుదాని వివా



కాం చెయ్యాలంటే ఎలాగ? మొన్నవచ్చి చూసిపోయిన డాక్టరీ చేస్తున్న అబ్బాయి ఏమంటాడో! కట్నాలు పుచ్చుకోకూడదని శాసనాలు చేశారేకాని ఆచరిస్తున్న వాళ్ళెవరు? వేనకువేలు పోయాలి అదిచేతకాక పోతే లీలని తనలాంటి ఏబడిపంతులుకో అంటగట్టాలి తనజీవితమే దరిద్రంతో నిండిపోయింది చూస్తూ చూస్తూ దాని జీవితాన్ని కూడా నాశనం చెయ్యట మేమిటి?

ఆపూట బడిలో పాఠాలు యాంత్రికంగా చెప్పాక పోయాడు రామనాథం లీలకి ఏచీర కొందామన్నా పాతికరూపాయలు కావాలి ఎవర్నడగాలి అప్పు? అప్పుఅడగటమే వో నేరంగా భావింపబడుతోంది ఈరోజుల్లో అడగ్గానే, యివ్వరుకదా పైగా ఏవో మాటలంటారు వారి దృష్టిలో తను అమాంతంగా అధ పాతాళంలోకి ఎడిపోతాడు ఛీ ఛీ! రానురాను ప్రపంచం ఇలా మారిపోతోందేమిటి? డబ్బుకున్న విలువ వ్యక్తిత్వానికి లేకపోతోంది

వ్యక్తిత్వం!— నవ్వొచ్చింది రామనాథానికి తన వ్యక్తిత్వం ఎవరికి కావాలి? ఇతర్లకి అందువల లాభంవేదేమిటి? కట్టుకొన్న భార్యే తన వ్యక్తిత్వాన్ని గడ్డిపరక్కు సమానంగా ఎంచింది లవును మరి వ్యక్తిత్వం డబ్బులు సంపాదించలేదుగా! ఆత్మాభిమానంతో రూపు చేసుకొన్న యీ వ్యక్తిత్వం, ప్రతి పనికి అడ్డువస్తూ తనకే విసుగుపుట్టిస్తోంది అయినా అలాంటి వ్యక్తిత్వాన్ని కూడ చంపుకోదల్చుకోలేదు రామనాథం జేబులోని రెండు రూపాయల చిల్లరతోనే నోజాకెట్ గుడ్డకొని ఇంటికి బయలుదేరాడు

ఆవరణముందు కారు ఆగివుంది మిసెస్‌రావుది కాబోలు గేటుతీసి లోపలికి నడిచాడు గుమ్మంలో నిలబడివున్న లీలమొహంలో ఆనందం వెల్లివిరిసింది

"వచ్చావానాన్నా నీకోసమే కాచుకొని వున్నాను" అంది

ఒకక్షణం లీలని గుర్తుపట్టలేక పోయాడు రామనాథం లేత ఆకుపచ్చ టెర్లిన్‌చీరలో, జరీజాకెట్‌లో లీల మెరిసి పోతోంది

కాటుక అలమినకళ్ళలో, మెరసిపోయే లోలాకులతో క్రొత్త అందాల సంతరించుకొని లక్ష్మీదేవిలా అగుపించింది అతనికి

తదేకంగా వీక్షిస్తున్న తండ్రిని చూసి, సిగ్గుతో అందిలీల "మిసెస్‌రావుగారు బహూకరించింది నాన్నా నేను కట్టుకొనేదాకా వదలేదు నడు నాన్నా"

లోపలికి నడచిన రామనాథం మిసెస్‌రావుని చూసి స్తంభీభూతుడై నిలుచుండి పోయాడు

కుర్చీలో రీవిగాకూర్చొని వసుంధర నవ్వుతోంది!

పరిచయ వాక్యాలు పలికింది లీల కాసేపు నోట మాటరాలేదు రామనాథానికి వసుంధరలో ఏమాత్రమూ ఆశ్చర్యంలేదు ఆమెకీవిషయాలు ముందుగానే తెలిసినట్లున్నాయి రామనాథానికి సంభ్రమం కలిగిస్తున్న సన్నివేశాన్ని ఆమె తేలిగ్గా తీసుకుంది పైగా నవ్వుకొంటోంది

శ్యామలీవాళ్ళు వచ్చారు లీల అటుకేసి పరుగు తీసింది

"కూర్చోండి" అంది వసుంధర

సంభ్రమం నుంచి తేరుకొని కుర్చీలో కూర్చున్నాడు రామనాథం క్షణకాలం మౌనం ఆవరించుకొంది వసుంధర ఎప్పటిలా నిండు మందహాసంతో వుంది.

నిశ్చయాలు నిర్బంధాలు

౯

"ఆశ్చర్యంగా వుందా మీకు?" అంది

"ఆసంగతి అటుంచు ముందీ విషయం చెప్పు మనసంగతి లీలకు తెలుసా?"

"వూహూఁ!"

"బ్రతికించావు ఇకముందు కూడా చెప్పకు"

"ఏం?" కళ్ళు త్రిప్పుతూ అడిగింది

"అవన్నీచెప్పటానికి టైంలేదు లీలకు మాత్రం తెలియ నివ్వకు" అన్నాడు రామనాథం

వసుంధర చిన్నగా నవ్వింది!

శ్యామలీ, మరో యిద్దరమ్మాయిలతోపాటు లీల లోపలికి వచ్చింది నమస్కారాలు అందుకొని, కుశల ప్రశ్నలు వేశాడు రామనాథం

యధావిధిగా తతంగం జరిగిపోయింది 'హేపీ బర్త్‌డే టుయూ' అంటూ పాటలు పాడారు శ్యామలీ తదితరులు లీల కేక్ కట్ చేసింది రామనాథం దృష్టంతా వసుంధర మీదేవుంది మిసెస్‌రావు అంటే మిసెస్ మోహనరావు అన్నమాట వసుంధర ఏమీ మారినట్టు లేదు కొంచెం లావయింది జుత్తు అక్కడక్కడా నెరిసింది కానికళ జోడు వెనకాల విప్పారివున్న నయనాల్లో మాత్రం జీవం ఏ కోశానా వున్నట్టు అగుపించలేదు రామనాథానికి ఎందుకో ఆమె చాలా విషాదానికి గురియై వుండాలనిపించింది అతనికి అవునుమరి అసాధారణ జీవితాలు గడిపేవారికి ఆనందం ఎలా లభిస్తుంది?

శ్యామలి ఏదో పుస్తకం బహూకరించింది మరో అమ్మాయి టేబుల్‌లైట్, వసుంధర వ్యానిటీ బ్యాగ్ లోంచి వో లేడీస్ రిస్టువాచి తీసి లీలకు అందించింది

విచిత్రంగా చూశాయి లీల నయనాలు "రెండు బహుమతులా! అందులోనూ ఇంత ఖరీదైనవి నా కొద్దండీ" అంది

"ఖరీదైనవేమిటి నామొహం! వందరూపాయలు కూడా చెయ్యదు" లీలని బలవంతాన అంగీకరింపజేస్తూ, స్వయంగా ఆమె హస్తానికి అలంకరించిందా రిస్టువాచిని వసుంధర

"లాభసాటి పుట్టినరోజు లీలా" అంది శ్యామలి మరో లమ్మాయి కొద్దిగా యీర్ష్య పడ్డట్టు అగుపించింది

నిస్తేజంగా చూస్తున్నాడు రామనాథం వాళ్ల బహుమతులముందు తను తెచ్చిన జాకెట్‌గుడ్డ ఏపాటిది? వసుంధర బహుమతిని, సందిగ్ధంగా అందుకొన్నా లీల కళ్ళలో వెలుగు అతన్ని బాధించింది లీలకూడా ఆ ఆకర్షణలవేపు మొగ్గుతోందా? వసుంధర మళ్లీ తన జీవితంలో కల్లోలం లేపటానికే వచ్చిందా?

"ఏదీనాన్నా నీబహుమతి?" అంది లీల

అప్రయత్నంగా చేతిలోని ప్యాకెట్‌ని అందించాడు వేగంగా కవర్ తొలగించింది లీల చీటీగుడ్డ వెలవెలబోతున్నట్టు అనిపించింది రామనాథానికి వసుంధర హాస్యం, చెప్పబడ్డ శ్యామలి ఉత్సాహం లతన్ని కలవరపరిచాయి ఆత్రుతగా లీలమొహంలోకి చూశాడు

లీల విశాలనయనాలు మరింత విశాలమైనాయి "చాలా బాగుందినాన్నా నీకు నా టేస్టేమిటో బాగా తెలుసు ఇలాంటిది కొందామని చాలరోజులుగా అనుకొంటున్నాను"

రామనాథం సంతృప్తిగా నిట్టూర్పు వదిలాడు. అయినా అనుమానం మెదలుతూనే వుంది లీల నిజంగా అందా, లేక తనని చిన్న బుచ్చటం ఇష్టం లేక అందా?

స్వీట్ తీసుకవచ్చి అందించింది లీల "స్వయంపాకమండోయ్ ఎలావుంటుంగోమరి" అంది వసుంధర నుద్దేశించి

"దీనికేం, దివ్యంగా వుంది చిన్నతనంలో నేనిలా కూడ చెయ్యలేక పోయేదాన్ని" అంది వసుంధర

అవును పెళ్లయిన క్రొత్తల్లో వసుంధరకి వంటే చేతనయ్యేదికాదు నేర్చుకోటానికి ఎర్నకం ఆ బద్ధకమే తమ జీవితాలని వింత పరిణామాలకు దారి తీయించింది

కారప్పూస నోట్లో వేసుకొని, కాఫీ అందుకున్నాడు రామనాథం వసుంధర లీలప్రక్కన కూర్చొని కబుర్లు చెబుతోంది అప్రయత్నంగా రామనాథం కళ్ళు చెమర్చాయి తనని వదలి వెళ్ళకుండావుంటే, రోజూ ఇలానే కబుర్లు చెప్పేదికదూ లీలకి ఎంతైనా తల్లీ కూతుళ్ళు వూహూ ఆ బాంధవ్యం ఇప్పుడెక్కడుంది? తనకి, వసుంధరకి వెయ్యి ఆమడల దూరమిప్పుడు

కాలంగడచిపోతోంది శ్యామలీ వాళ్ళు వెడతామంటూ లేచినుంచున్నారు

"వీధిలో దాకా రరాదూ లీలా" అంది శ్యామలి

లీల రామనాథంవంక వోమాటు దృక్కులు చరచి, వసుంధర వేపు తిరిగింది

"ఫరవాలేదు వెళ్లిరామ్మా, మీ నాన్నగారితో మాట్లాడుతుంటానులే నేను" అంది వసుంధర ఆమె ఆ అవకాశం కొసమే వేచివున్నట్లు అనిపించింది రామనాథానికి లీల మవునంగా తన స్నేహితురాళ్లతో పాటు బయటికి నడచింది

హాల్లో వంటరిగా మిగిలిపోయారు రామనాథం, వసుంధరాను ఎందుకో కళ్లెత్తి ఆమెకేసి చూడలేక పోతున్నాడు రామనాథం కొద్దిగా అసహ్యం కూడ వేస్తోంది

"కులాసాగా వున్నారా?" అంది వసుంధర

"ఆ!"

"మీరు ఏమీ మారలేదు"

లది ప్రశ్నో, లేక మరేదో సంభాషణకి నాందో తేల్చుకోలేక, ఏసమాధానము యివ్వలేద రామనాథం

"మాట్లాడరేం! నామీద ఇంకా కోపంపోలేదా?"

"కోపం ఏముంది?" అన్నాడు పొడిగా

"కోపంకాకపోతే అసహ్యం అన్నమాట మీరు చెప్పకపోయినా మీ ముఖభావాలే వ్యక్తీకరిస్తున్నాయిలెండి పోనీ కనీసం కుతూహలమైనా లేదూమీలో?"

"కుతూహలమా? ఎందుకూ?"

"ఎందుకేమిటి? న గురించ తెలుసుకోవాలని లేదూ? ఇన్నేళ్ళ ఎలావున్నానో, ఎలా జీవించానో అవేనా అడగాలనిలేదూ మీకు?" అంది

"ఎలావుంటావు! చాలా ఆనందంగా వుండి వుంటావు"

నవ్వింది వసుంధర "నిజంచెప్పండి నానుండి ఆ సమాధానం ఆశించారా మీరు? మీనుండి విడిపోయాక బాధలుపడి వుంటానని, ఆశించినవి అందుకోలేక విషాదం పాలై పశ్చాత్తాప పడి వుంటాననుకున్నారు కదూ? అబ్బే! అదేంలేదు.

వ్యాపార్ పోయాక కూడా అంత బాధ వెయ్యలేదు. డబ్బుందిగా. అన్ని బాధలు కప్పి పెడుతోంది. చూస్తున్నారుగా— క్రొత్తగావచ్చినా నాకీ వూళ్లో సభలు, సన్మానాలు కూడా చేస్తున్నారు."

"ఇంకేం! ఆశించిన జీవితాన్ని అందుకొన్నావు. నువ్వు హాయిగా వుంటే అదేచాలు." నిర్లిప్తంగా అన్నాడు రామనాథం.

కుర్చీ చేతి మీద వ్రేళ్లను విలాసంగా తాటిస్తూ, మందస్మితం చేసింది వసుంధర, "అదీ పూర్తిగా నిజంకాదు. ఏదో వెలితి మాత్రం అగుపిస్తూనే వుంది. లీలని గుర్తించాక అదీ తీరిపోయింది."

"వసుంధరా" గంభీరంగా అన్నాడు రామనాథం. "దయచేసి దాని జీవితంతో మాటుకు ఆడుకోవద్దు."

"ఆడుకోవటమా!"

"ఆ! ఆడుకోవటమే. జీవితాలని బొమ్మలాటల్లా ఆడించటం నీతత్వం. నీ డాబు, దర్పా, డబ్బు చూపించి దాని మనసు కూడ అటువేపు త్రిప్పుతా వేమోనని భయంగా వుంది. నాకు ఒక్కగాని కూతురది. దానికోసమే జీవిస్తున్నాను. దాని ఆనందం తోనే నా జీవితం ముడిపడివుంది. ఆ అమాయక హృదయంలో నీ పిచ్చితలంపులు ప్రవేశపెట్టా వంటే దాని జీవితమూ భగ్నం అవుతుంది. అతిశయాలకి పోయి, అందని మ్రానిపళ్లకి అర్రులు చాచి జీవితాన్ని అపహాస్యం చేసుకుంటుంది నీలాగ..."

మధ్యలోనే ఆపింది వసుంధర. "నా జీవితాన్ని నేను అపహాస్యం చేసుకోలేదు. పైగా మీరు లీల నా కూతురన్న విషయాన్ని విస్మరిస్తున్నారు."

"ఆ బంధం ఎన్నడో తెగిపోయింది. పదునాలు గేళ్ల క్రితం అక్కర్లేని లీల నీ కిప్పుడెందుకూ? నన్నింకా నాశనం చెయ్యదల్చుకొన్నావా?"

"మీరు పొరబడ్డారు. మిమ్మల్ని నేనెందుకు నాశనం చేస్తాను? ....అయినా మాతృహృదయం మీకు అర్థంకాదు లెండి.........."

"హృదయం అంటూ వుంటేగా?"

సమాధానం ఇవ్వలేదు వసుంధర. మౌనంగా కూర్చుంది. రామనాథానికి తన ఆవేశానికి తనకే సిగ్గేసింది. ఆమెని శాసించటానికి, కనీసం సూటి మాట అనటానికి కూడా హక్కులేదు ఈనాడు తనకు. ఇవేమాటలు అప్పట్లో అనివుంటే వర్రుకు లేచేది వసుంధర. కానీ నేడుమాత్రం విషాదమూర్తిలా తలవంచుకొని తన అభిభాషణని మన్నిస్తోంది ఎందు చేతనో!

కాసేపాగి అంది వసుంధర: "మీ ఆర్థిక పరిస్థితి ఏమీ మారినట్లు లేదు." అని.

ఏమని సమాధానం యివ్వగలడు?

"వంట అమ్మాయితోనే చేయిస్తున్నారా?"

"చూడు వసుంధరా— నువ్వేదో బాధపడి పోతున్నట్లు, అమ్మాయంటే నీకు ప్రేమ ఒలికి పోతున్నట్లు నటించకు. లీల సంరక్షణ బాధ్యత లేహో నాకు సంపూర్తిగా తెలుసు. అది కాలేజీలో అడుగు పెట్టేదాకా నేనే వంటచేశాను. ఆఖరుకి కొన్ని సమయాల్లో దానికి తలదువ్వి జడకూడా వెయ్యాల్సి వచ్చేది. ఇప్పుడు పెద్దదైంది. తన బాధ్యత ఏమిటో, వున్న పరిస్థితులేమిటో ఆకళింపు చేసుకొంది. నాచేత ఇంటి పని ఒకటీ చేయించదు. నేను వంట పనికి దిగితే తను ఛోంచేయనంటుంది. ఇహ పోతే వంటవారిని పెట్టుకొనే తాహతా— లేదు."

"ఏమీ ఆదా చెయ్యలేకపోయారా?"

వసుంధర కంఠంలో సానుభూతి రామనాథాన్ని బంధించింది. తల వంచుకొని సమాధానం ఇచ్చాడు. "బడిపంతులు ఏమాత్రం ఆదా చెయ్యగలడు చెప్పు?"

మళ్ళీ కాసేపు నిశ్శబ్దం అలుముకొంది. ఆ నిశ్శబ్దపు అలల్లో వసుంధర నిట్టూర్పులు కలిసిపోయాయి. ఆఖరుకి అంది. "లీల నాతో వుంటే బాగుండేది. ఈ కష్టాలు దానికేనా తప్పేవి. మాణిక్యములాంటి పిల్ల ఆ ముతక చీరల్లో వెలవెలా బోతోంది. నాతోవుంటే కార్లలో తిరిగేది. కులాసాయైన జీవితాన్ని గడిపేది. ఏమీ ఆదా చెయ్యలేదంటున్నారు. రేపు దాని పెళ్లి ఎలాచేస్తారు? మళ్లీ ఏ గుమాస్తాకో యిచ్చి దాని గొంతుకోస్తారు. అవునా?"

"వసుంధరా!" గర్జించాడు రామనాథం. "నీమాటలతో నన్ను అవమానిస్తున్నావు తెలుసా!" అన్నాడు. కోపంతో అలా అన్నాడే కాని వసుంధర మాటల్లోని చేదు నిజం బాణంలా గ్రుచ్చుకొంది అతని హృదయానికి. నిజమే. లీల తన దగ్గరకన్నా వసుంధర దగ్గరే హాయిగా వుండేదేమో!

రామనాథం కోపాన్ని వసుంధర చిర్నగవుతో స్వీకరించింది. "మీ ఆత్మాభిమానం ఏమీ తగ్గలేదు. ఈ జన్మలో మారరనుకుంటాను మీరు. అయినా కొద్దిగా ఆలోచించండి. కోపతాపాలకి పోవటానికి, తరగని అహానికి లోనుకావటానికి ఇది కేవలం మీ స్వవిషయం కాదు. లీలకి సంబంధించింది. సలహా యివ్వడానికి ఇవాళ నాకు హక్కు లేకపోవచ్చు. కాని లీల నా కూతురన్న విషయం మాత్రం మర్చిపోలేను. నేను జీవితంలో పడ్డ బాధకి, అసంతృప్తికి అది లోను కాకూడదని తల్లిగా నేను అభిలషిస్తాను. నేను జీవితంలో చేసిన పొరబాట్లని అది చెయ్యకూడదని, నాకు అనుభవం నేర్పిన పాఠాలని అదీ గ్రహించాలని ఆశిస్తాను. ఇది తప్పంటారా?"

"వసుంధరా. డొంక తిరుగుళ్లు మానేసి నీ ఉద్దేశ మేమిటో సూటిగా చెబితే సంతోషిస్తాను."

ఒకక్షణం వసుంధర తలఎత్తి రామనాథంకేసి సూటిగా చూసింది. తరువాత నెమ్మదిగా "లీలను నా దగ్గిర ఎందుకు వదిలెట్టకూడదు మీరు" అంది.


"లేదు— లేదు! నేనాపని చెయ్యలేను." బిగ్గరగా అరిచాడు రామనాథం. "నువ్వు అసంభవమైన విషయాన్ని అడుగుతున్నావు. లీలను వదలి ఒక్క క్షణంకూడా వుండలేను నేను."

"అంటే స్వార్థానికి పోతున్నారన్నమాట" అంది వసుంధర.

"స్వార్థమా?"

"కాకపోతే మరేమిటి? లీలని వదలి క్షణం వుండలేరు కాబట్టి దాన్ని నా దగ్గిర వదలరు. లీల లేకపోతే మీకు ఆనందం వుండదు. అంతేగా మీదు అనేది! కాని అది ఆడపిల్ల. ఏ నాటికేనా అత్తవారింటికి వెళ్లాల్సిందే. అప్పుడుమాత్రం బాధ పడరూ మీరు. ఆ బాధేదో యిప్పుడే ఎందుకు పడరాదు. లీల వివాహం ఏ పెద్ద ఉద్యోగస్తునితోనో అవుతుంది. అది సుఖంగా వుంటుంది. దాని సుఖమేగా మీరు ఆశించేది.........."

రామనాథం తల గిర్రున తిరిగిపోయింది. తనది స్వార్థమా? స్వార్థం వల్లనే లీలని చిన్నప్పటి నుండి పెంచి పెద్దజేశాడా? స్నానాలు చేయించి,



గొన్ను కట్టబెట్టి, తలదువ్వి బడిదాక వదలి రావటం స్వార్థంకోసమేనా? ఆర్థిక పరిస్థితి దుర్భరంగా వున్నా అన్ని బాధలూ వోర్చి లీలని కాలేజీలో చేర్పించాడే అది స్వార్థమేనా?— వసుంధర అంటున్న విషయాలని తనీనాటి దాకా ఆలోచించలేదు లీల వివాహమై, అది అత్తవారింటికి వెళ్ళిపోతే తన గతేమిటి? జీవితంలో ఏం చూసుక బ్రతకాలి తను? నిజమే— లీల సుఖంగా వుండటమే తన ఆశయం కావచ్చు అంతమాత్రాన వసుంధర దగ్గిర లీలను వదిలెట్టలేడు వసుంధర తల్లే కావచ్చు నేడు

నిర్ణయాలు నిర్బంధాలు

ప్రపంచంలో లీల ఆమెకి ప్రాణప్రదమైందే కావచ్చు కాని తనుమాత్రం లీలని ఆమె దగ్గిర వదలలేడు తల తాకట్టు పెట్టయినా సరే లీల జీవితం తనే స్వయంగా ఆనందమయం చేస్తాడు

వసుంధరతో అన్నాడు "నువ్వు చాలా అసహజంగా మాట్లాడుతున్నావు వసుంధరా నాలుగేళ్ల కూతురుని లెక్కచెయ్యక నీ సుఖం చూసుక వెళ్లిపోయిన నువ్వు స్వార్థాన్ని గురించి నాకు చెబుతున్నావు! అయినా అప్రస్తుత విషయాలను గురించి చర్చ అనవసరం లీల విషయంలో నేను సంపూర్ణమైన బాధ్యతను వహించగలను ఇన్నాళ్ళ్లు ఎలా నిశ్చింతగా వున్నావో ఇప్పుడూ అలానేవుండు"

నవ్వింది వసుంధర "నన్ను దెప్పి పొడవటం తప్పిస్తే మరేమీ చెయ్యటం లేదుమీరు అసలింతకీ దాని వివాహ విషయం ఏమైనా తలపెట్టారా?"

"ఆ! మొన్ననే ఎవరో పెళ్లిచూపులకి వచ్చి వెళ్ళారు కూడ"

"ఏం చేస్తున్నాడు అబ్బాయి?"

"డాక్టరీ పాసయ్యాడు"

"ఏమన్నారు?"

"సమాధానం కొద్దిరోజుల్లో తెలుపుతామన్నారు"

"కట్నం అడిగితే ఏంచేస్తారు?"

రామనాథం చిరాకెత్తిపోయాడు "దయచేసి కాసేపు వూరుకో వసుంధరా నన్ను విసిగించి చంపేస్తున్నావు" అన్నాడు

"మీ ఇష్టం అమ్మాయిని నా దగ్గిర వదిలితే బాగుంటుందని"


మధ్యలోనే ఆపాడు "అమ్మాయిని నీ దగ్గిర వదలను లీల నా దగ్గిరే చక్కగా పెరగగలదు. నువ్వా విషయం ప్రక్కకునెట్టి, మాట్లాడదలిస్తే మరేదేనా మాట్లాడు"

వసుంధర ఇక ఆ విషయమై వత్తిడి చెయ్యలేదు మరేదేనా మాట్లాడటానికి యిద్దరికీ తోచలేదు మౌనంగా కూర్చున్నారు ఆ మౌనంలో ఎంతో బాధ! ఎన్నో భావాలు! సతమతం చేసే ఆలోచనలు! వసుంధర కళ్ళు ఇంట్లో చౌకబారు ఫర్నిచర్ని, కోటుస్టాండుకు తగిలించి వున్న తన చిరిగిన చొక్కాలని పరికించటం రామనాథానికి రుచించలేదు ఎప్పుడూ దారిద్ర్యాన్ని ఓ వెరితిగా ఎంచనివాడు వసుంధర ముందు న్యూనతకు లోనవుతున్నాడు

"చాలా ఆలస్యమైంది క్షమించండి మిసెస్ రావ్"— విచిత్రమైన నిశ్శబ్దతని విడదీస్తూ లీల ప్రవేశించింది రామనాథం హాయిగా వూపిరి పీల్చుకొన్నాడు

*　　*　　*

రోజులు గడుస్తున్నాయి వసుంధర, లీలల మధ్య అన్యోన్యత పెరగటం రామనాథం గమనిస్తూనే వున్నాడు కాని ఏమీ చెయ్యలేక పోతున్నాడు వాళ్ళిద్దరి మైత్రిని విచ్ఛిన్నం చెయ్యటానికి తనకి అధికారం వుందో లేదో, అలా చెయ్యటం న్యాయమో, అన్యాయమో తేల్చుకోలేక పోతున్నాడు పదునాలుగేళ్ల క్రితం తనని వదలిపోయిన వసుంధర నేడు యిక్కడ అవతరించటం, లీలమీద ఎనలేని ప్రేమ కలిగించుకోవటం కాకతాళీయంలా అగుపించలేదు రామనాథానికి ఈ హఠాత్ సంఘటన ఎలాంటి పరిణామాలకి దారితీస్తుందోనని అవ్యక్తమైన భయం ఒకటి పీడించసాగింది అతన్ని వసుంధర రాకపోకలు హెచ్చవుతున్నాయి అడపా దడపా వసుంధర లీల విషయం కదుపుతూనే వుంది ఒక్కొక్కమాటు కళ్ల నీళ్ళు పెట్టుకొనేది వసుంధరికి తను యిస్తున్న సమాధానంతో ఎలాంటి మార్పూ



రక్తాన్ని శుద్ధిచేసి బాధ కలిగించే వాటినుంచి కాపాడుతుంది కాళ్ల పగుళ్లు, ఇంకా అనేక రకాలైన చర్మవ్యాధులు ఎగ్జిమా మొటిమలు చెమటకాయలు, పెచ్చు లేవడం, పుండ్లు మున్నగునవి చాలావరకు రక్తంలోని దోషంవల్లనే సంభవిస్తవి

ఇలాంటి వ్యాధులు ఏదో పైపూతలు పూసినంత మాత్రాన తగ్గిపోగలవనుకుంటే చాలా సందర్భాలలో అలా జరగదు ఒకవేళ పూతలకు తగ్గినట్టు తగ్గినా, వెంటనే మళ్లీ అవి వస్తూ వుంటవి అందుచేతనే కొంతమంది ఏటేటా ఎగ్జిమా, చెమటకాయలు మొటిమలు కాళ్లపగుళ్లు, పుండ్లు మున్నగువాటితో బాధపడుతూ వుంటారు. ఇలాంటి వ్యాధులన్నింటికి అసలు కారణం రక్తదోషమే

రిచెలెస్ బ్లడ్‌ప్యూరిఫైయర్ సేవిస్తే అది ఎంత చక్కగా పనిచేయగలదో మీకే ఆశ్చర్యం కలిగిస్తుంది శరీరం అడుగున వుండే గ్రంథులన్నింటినీ పరిశుభ్రం చేయడమేగాక మీ రక్తం అత్యంత పరిశుభ్రమౌతుంది శరీరంపైనవుండే మచ్చలు, ఇతరత్రమైనవన్నీ కూడా అదృశ్యమైపోయి మీ శరీరం తిరిగి ఆరోగ్యప్రదమైన కాంతులీనుతూ వుంటుంది

రిచెలెస్ లాక్సటివ్‌ను, గ్లాస్ ఆయింట్‌మెంటునుకూడా వాడండి కెమిస్టులందరివద్ద, స్టోర్‌లలోను కలవు వివరాలు తెలిపే కరపత్రాన్ని అడిగి తీసికోండి

రిచెలెస్
బ్లడ్ ప్యూరిఫైయర్

ఇండియా అంతటా ఏజెంట్లు కావాలి ఈ విలాసానికి వ్రాయండి :
ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్స్
మహేశ్వరీ జనరల్ స్టోర్స్
19/35, పెద్దబజారు, కోయంబత్తూరు-1

EP MG 1

లేకపోయినా లీల అసలు విషయాన్ని పసికడుతుం దేమోనని అనుమానం వేసేది అందుకనే అంటీ అంటనట్లుగా వుండటం మొదలుపెట్టాడు

రెండు మూడు రోజులుగా లీల ఎందుకో అదోలా వుంది కూతురు తత్వం బాగా తెలుసు రామనాధానికి ఏ సంగతీ నోరు మెదపదు తను అడిగేదాకా బయట పడదు ఆఖరుకి వుండలేక అడిగేశాడు

"అబ్బే— ఏం లేదునాన్నా" అంది

తప్పించుకో జూస్తోందని తెలుస్తూనే వుంది చెప్పమని బలవంతం చేశాడు

'కాలేజీ ఫీజు కట్టాలినాన్నా" అంది ఆఖరికి

"మరి ముందుగా ఎందకు చెప్పలేదమ్మా ఆ మాట?" అన్నాడు

లీల సమాధానం యివ్వలేదు

రామనాధానికి బాధేసింది డబ్బులేదని దానికీ తెలుసు ఎలా అడుగుతుంది మరి?

"కడదాంలేవమ్మా రెండు మూడు రోజుల్లో" అన్నాడు

"అలానే నాన్నా" లంది లీల

రెండు మూడు రోజులు తొందరగా గడచి పోయాయి నయాపైసా అప్పు దొరకలేదు రామ నాధానికి తన ప్రావిడెంట్‌ఫండ్‌లోంచే అప్పు తీసుకోవ టానికి ప్రయత్నించాడు నెల రోజులవుతుం దన్నారు అధికారులు

'ఆఖరు తేదీ ఎప్పుడు తల్లీ?" అనడిగాడు

"దాటిపోయింది నాన్నా ఇప్పుడే ఫైన్‌తో పుచ్చుకొంటున్నారు ఇంకా కొద్దిరోజులవుతే "

అవును ఇంకొద్ది రోజులవుతే అటెండెన్సు రిజిస్టరులోంచి పేరు కొట్టేస్తారు ఏమీ తేల్చుకో లేక పోతున్నాడు రామనాదం

'నాన్నా, మిసెస్‌రావ్‌ని అప్పు అడగనా?"

"మిసెస్‌రావ్‌నా! ఛీఛీ! వద్దమ్మా" అన్నాడు

"ఏం నాన్నా? నెలలోగా ఇచ్చేస్తామని చెబు తాను నేను అడిగితే తప్పకుండా యిస్తుంది నాన్నా ఆమె"

రామనాధం సమాధానం వెంటనే యివ్వలేక పోయాడు లీలకు ఎలా తెలియజెప్పాలో అతనికి అర్ధంకావటం లేదు

లీలే అంది "తప్పేం చేయటం లేదుగా నాన్నా మనం"

రామనాధం నవ్వాడు "తప్పు కాదమ్మా నేటి నాగరికతలో అప్పు చేయటం హత్యాపరాధానికన్నా ఘోరమైన నేరం"

"కానీ ఆమె నా స్నేహితురాలు"

"కావచ్చు కానీ స్నేహితులని వదిలించుకో టానికి అప్పు ఉత్తమమైన సాధనం అన్నారు"

"అవుతే ఆపదలో ఆదుకోలేని స్నేహితులెందుకు నాన్నా? కులాసాగావున్న రోజుల్లో మన ఇంటికి వచ్చి కాఫీలు త్రాగిపోవటానికా?"

రామనాధం నవ్వలేదు గంభీరంగా "అలానే కనిపిస్తోందమ్మా" అన్నాడు

"మిసెస్‌రావు అలాంటిది కాదునాన్నా నేనడిగితే తప్పకుండా యిస్తుంది నేనంటే ఆవిడకి చాలా ఇష్టంనాన్నా

"నా మాటవిను లీలా నేనే ఎక్కడేనా చూస్తాను నువ్వు మిసెస్‌రావుని మటుకు అడగవద్దు' అన్నాడు

రెండు క్షణాలు సందిగ్ధంగా నుంచుంది లీల

"పోనీ యీ రిస్టువాచీని అమ్మేస్తేనో?" అంది

"లీలా!" కోపంగా అరిచాడు రామనాధం "పిచ్చి పనులు చెయ్యక ఆమె ఏమనుకుంటుంది? మన దరిద్రాన్ని చాటి చెప్పుకొందుకి ఆ పని ఒకటే చాలు నీకెందుకూ నువ్వూరుకో నేను ప్రయత్నిస్తాగా" అన్నాడు

తలవంచుకొంది లీల తండ్రికి అంతకోపం రావటం ఆమె ఏనాడూ చూడలేదు మిసెస్ రావుని ఎందుకడగ కూడదో అసలామెకి బోధపడ లేదు పోతే శ్యామల! శ్యామల మటుకు ఎక్కడ నుండి తేగలదు? అడిగి పరువు పోగొట్టుకోవటం తప్పనిస్తే బాధంతా లోనికి దిగమింగు కొని వంటింటివేపు దారితీసింది లీల

మళ్లీ రెండు రోజులు గడిచాయి రామనాధం స్థితిలో మార్పేమీలేదు కన్నవారినల్లా అప్పు లడిగి రాత్రి ఎదింటికి ఇంటికి చేరుకొన్నాడు ఆలస్యానికి కారణం అడిగిన లీలపై విసుక్కు న్నాడు రాత్రంతా కంటిమీద కునుకు లేదు రామ నాధానికి పరిస్థితు లెందు కిలా వక్రిస్తున్నాయో, తననింత తీవ్రంగా దురదృష్టదేవత ఎందుకు వెంటాడుతోందో అర్ధంకావటం లేదు ఈ విషమ పరిస్థితులన్నీ తన నేదో బలవత్తరమైన నిర్ణయం తీసుకునేందుకు, ఏ పనియైతే చెయ్యకూడదని మనసా, వాచా కర్మా ప్రయత్నిస్తున్నాడో ఆ పని చేయించేందుకు, తన ఆత్మాభిమానాన్ని ముక్కలు ముక్కలుగా తరిగెయ్యటానికి సిద్దమైన విధి అనే భయంకర ఖడ్గంగా వూహించుకొని వణికి పోయాడు రామనాదం

ఉదయం లీల కాలేజికి వెళ్లలేదు కారణం తెలిసినా అడక్కుండా వుండలేకపోయాడు అటెం డెన్సు రిజిష్టర్లో అప్పుడే పేరు కొట్టేశారేమోనని అనుమానం వేసింది అందుచేత అడక్క తప్పలేదు

"కాలేజి మానేద్దామనుకుంటున్నాను నాన్నా" అంది లీల


"లీలా!"

"అవునాన్నా మన ఆర్థిక పరిస్థితులు బాగు లేనపుడు మరం ఏంచేస్తాం? పైగా నేను చదివి సాధించే దేమిటో అర్ధంకావటం లేదు ఉద్యోగా లంటూ చెయ్యాలేను నీకిష్టంలేదు నాకు అలాంటి తలంపూలేదు మరెందుకు నాన్నా చదవటం?"

ఒక నిమేషకాలం నిరుత్తరుడై నుంచుండి పోయాడు రామనాధం ఎంత బాధపడి ఆ పసి హృదయం అలాంటి నిర్ణయానికి వచ్చివుంటుందో వూహించుకోవటం తేలిక కాదు రెండో ఏడు చదువుతూ మధ్యలో ఆపెయ్యటమూ సమంజస మైన కార్యం కాదు లీల ఉద్యోగాలు చేసి తన నుద్ధ రించాలనే తలంపు తనకేనాటికీ లేకపోవచ్చు కాని చదువు అందుకోసమే కాదుగా విజ్ఞత పెరిగితే విశాల దృక్పథంతో జీవితాన్ని వీక్షించగలదు కష్ట సుఖాలని నిర్లిప్తంగా స్వీకరించగలదు ఆ మాటే అన్నాడు లీలతో చదువు మానేద్దామన్న తలంపు ఎప్పుడూ పెట్టుకోవద్దన్నాడు లీల అంతా విన్నది కానీ ఆమెకు చెబుతుంటే తనకే తనమాటల్లో ఏదో వెలితి అగుపించింది తను మాటలు చెప్పాడే కాని, పరిస్థితుల కేదేనా పరిష్కార మార్గం చూపాడా?

పోస్టుమ్యాన్ రావటంతో రామనాధం దృష్టి మళ్లింది కవరు తీశాడు పెళ్లి చూపులకి వచ్చిన వారి దగ్గర నుండి ఆరువేల రూపాయలు కట్నం కావాలిట! ఇస్తే చేసుకోటానికి ఎలాంటి అభ్యం తరమూ లేదని సారాంశం భగభగా మండిపోయింది అతని హృదయం అమ్మాయి అందంగా అప్సరసలా వుండాలి, చదువు సంధ్యలుండాలి, పైగా కట్నం కావాలి! ఆవేశంగా ముక్కలు చేశాడు ఆ ఉత్త రాన్ని కిటికీలోంచి ఎగిరిపోతున్న కాగితం ముక్కలు తన ఆశల్లా అగుపించాయి ఆ దృశ్యాన్ని వీక్షించిన లీల తలవంచుకొని లోపలికి వెళ్లిపోయింది

ఆపూట ఆఫీసుకు వెళ్లలేదు రామనాధం సెలవు చీటీ కూడా పంపలేదు ప్రపంచం మీద అంతులేని రోత కలిగింది అవకాశం దొరికితే కన్న బిడ్డ వారినల్లా చిత్రవధచేసి వదలాలని పించింది ఆవేదనంతా చల్లబడాక తన మీద తనకే అసహ్యం వెయ్యసాగింది ఏమిటి సాధించాడు తను జీవి



తంతో? తను అడుగడుగూ తప్పటడుగులా ధ్వని స్తోంది పెద్ద ఉద్యోగంచేసి అమ్మని సంతోష పరచాలన్న తలంపు ఆదిలోనే వమ్మైంది ఉన్న ఉద్యోగంలో సంతృప్తిగా సంసారిక జీవితాన్ని నెట్టుకు రావాలన్న తలంపు తనమీదికే తిరగబడింది ఏవో ఆశయాలంటూ ఇవతలికి వచ్చి లీల జీవితాన్ని సరిదిద్దుతామన్న తలంపులు యిలా పరిణమిస్తు న్నాయి! ఇందుకు కారణం ఏమిటి? తన వ్యూహాలన్నీ తల్లక్రిందులు కావటానికి ఆలవాలమైన ఆ లోటు ఎక్కడుంది? తన మొండితనమా? వసుంధర అన్నట్లు తరగని తన ఆత్మాభిమానమా? జీవితాన్ని గురించి తను అల్లుకొన్న వ్యూహాలన్నీ తప్పులతడకలేనా? డబ్బు ముందు ఆ వ్యూహాలన్నీ పనికిరావా? తన ఇన్నేళ్ల జీవితపోరాటం ఈ 'డబ్బు' ముందు తలఒగ్గక తప్పదా?

ఇంటిముందు వేగంగా కారు వచ్చి ఆగింది వసుంధర కంగారుగా లోపలికి వచ్చింది రామనాథం లేచి నుంచున్నాడు

''ఏమండీ ఇలాంటి అవకాశం మరోటి రాదు దయచేసి ఈ మాటైనా నా మాట వినరూ?'' వసుంధర ఆయాసపడుతోంది

''నెమ్మది వసూ లోపల లీల వుంది''

''వుంటే వుండనివ్వండి ఎన్నాళ్లని మనిద్దరం ఒకప్పటి భార్యాభర్తలని దాని ముందు దాచివుంచ గలం ఈ మాటూ మీరు మొండితనమే చూపా రంటే నేను దాని తల్లినని లీలకు నేనే చెబుతాను ''

''ఇంతకీ నువ్వనే దేమిటి?''

''ఐ ఏ ఎస్ పాసయిన అబ్బాయి ఒకతను వున్నాడు లీల ఫోటో అతనికి చూపించాను నచ్చిం దన్నాడు లీలని అతనికి చూపెడతాను నచ్చిం దంటే వివాహం చెయ్యవచ్చు ''

రామానాథం మాట్లాడలేదు

''కట్నం గురించి మీరు వ్యథనొంద నక్క ర్లేదు నా దగ్గిర ఇంత డబ్బు వుంది తగ లెట్టుకోనా? ఏమండీ ఆలోచించండి నా మీద కోపంతో దాని బ్రతుకును నాశనం చెయ్యవద్దు మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను ప్లీజ్!''

రామనాథం నిరుత్తరుడై నుంచున్నాడు అతని మనసులో ఒక తులాదండం ప్రత్యక్షమైంది ఒక వేపు తన ఉద్దేశాలు, మరోవేపు లీల భవిష్యత్!

నిర్ణయాలు నిర్బంధాలు

ఎటు ఎటువేపు మొగ్గాలి? వసుంధర బ్రతిమాలుతోంది ఆత్మ అంగీకరించటంలేదు మేధ మాత్రం ఇలాంటి అవకాశం జారవిడుచు కోవటం తెలివిహీనత అంటోంది లీల కాలేజీ మానేస్తాననటం, ఆ అనటంలో కంఠంలోని దీనత్వం, తను చించేసిన ఉత్తరం కాగితం ముక్కలు మనసులో ప్రత్యక్షమై వికట అట్టహాసం చెయ్య సాగాయి హఠాత్తుగా వో నిర్ణయానికి వచ్చాడు రామనాథం

''అమ్మా లీలా'' అన్నాడు

''ఇక్కడే వున్నాను నాన్నా''

రామనాథం వెనుదిరిగి చూశాడు వంటింటి తలుపుని ఆంటిపెట్టుకొని నుంచొని వుంది లీల ఆమె ముఖకవళికలు చూడగానే జరిగిన తతంగా న్నంతా ఆమె వీక్షించిందని అర్థమైంది అదీ ఒకందుకు మేలే అనిపించింది!

మొహం ప్రక్కకు త్రిప్పుకొని ''మిసెస్‌రావు ఎవరో కాదమ్మా నీ తల్లే వెళ్లమ్మా ఇవాళ మీ అమ్మతో వెళ్లిపో '' అతని కంఠం బొంగురుపోయింది

లీల నిశ్చలంగా నుంచుని వుంది

వసుంధరలో ఆనందం ప్రస్ఫుటమైంది రామ నాథం అంత తొందరగా అంగీకరిస్తాడని ఆమె అనుకోలేదు లీలని ఉద్దేశిస్తూ ఆప్యాయంగా మాట్లాడిందామె గొక్కి పట్టిన మాతృత్వం ఒక్క సారి పెల్లుబికింది జరిగిన కథనంతా టూకీగా చెబుతూ, లీలని కౌగలించుకొని రోదించిందామె

లీల నిశ్చలత్వంలో మార్పులేదు

రామనాథం కొద్దిగా తేరుకొని, తల పైకెత్తాడు ''నా గురించి నీకు విచారం వద్దమ్మా నేను ఎక్క డైనా సుఖంగా వుంటాను నా భయమల్లా నీ భవి ష్యత్తుని గురించే నీ సుఖాన్నే నేను, వసుంధరా కోరుతున్నాము వెళ్లమ్మా! ఇవాళదాకా నాతో వున్నావు నేడు నేనే మీ అమ్మతో వెళ్లమని చెబు తున్నాను నాకన్నా, నీ భవిష్యత్‌ని మీ అమ్మ చక్కగా దిద్ది తీర్చగలదన్న నమ్మకం నాకుంది '' అన్నాడు

లీల నిశ్చలత్వం చెదరలేదు స్థాణువులా నుంచుని వుందామె. ఆమె మౌనం వసుంధరని బాధిం చింది

''ఏమమ్మా లీలా'' అంది

''నన్ను క్షమించండి మిసెస్‌రావ్!''

''లీలా నేను నీ తల్లినమ్మా''

''కావచ్చు నాకు మటుకు మీరు మిసెస్‌రావు గారే సహృదయులైన ఒక మిత్రురాలిగా మీరు నా మనః ఫలకంలో నిలుస్తారే కాని, ఎన్నాళ్టికీ మీరు మాతృస్థానాన్ని సంపాదించుకోలేరు ఈ రోజు నాన్న నుండి నన్ను విడదీస్తూ ఆ గౌరవం కూడ పోగొట్టుకుంటున్నారు మీలా నేను అవకాశ వాదిలా మారలేను ''


''అవకాశవాదా?''

''నిస్సందేహంగా! ఒక రోజు మీ సుఖంకోసం నాన్న నొదిలి పోయారు ఇవాళ నా మీద ప్రేమ చేత నన్ను ఆయన్నుండి విడదీయ ప్రయత్ని స్తున్నారు నన్ను పెంచి పెద్ద జేసిన నాన్నని నా సౌఖ్యంకోసం ఈనాడు ఏకాకిని చేసి వదలిపోయే మూర్ఖత్వం నాలో లేదు నాన్న మనస్సు ప్రస్తుత పరిస్థితులవల్ల కలతబారి వుండవచ్చు నేను కాలేజీకి పోకపోవటం, నా వివాహ విషయం ఆయనను ఈ నిర్ణయం తీసుకొందుకు నిర్బంధించి వుండవచ్చు కానీ నాకే ఆశలు లేవు నా పెళ్లి ఏ గుమాస్తాతో నైనా ఫరవాలేదు నన్ను, నాన్నని ప్రేమపూర్వ కంగా చూసుకునే ఏ అమృతమూర్తో, దరిద్రు డైనా, హోదా, అంతస్తూ లేనివాడైనా ఫరవా లేదు అలాంటి దయామయుడు, విశాల హృద యుడు ఎదుర్పడేదాకా నా వివాహానికి ఏ తొందర లేదు అందని ద్రాక్షపండ్లకోసం అర్రులు చాచే స్వభావం, అందుకోసం ఆత్మని చంపుకొని మరొక రిని దేహీ యనటం నాకు రుచించదు అతి సామాన్య జీవితమే నాకు చాలు అందులోనే తృప్తిని వెతుక్కో గలను నేను కష్టమేనా, సుఖమేనా నాన్నతోనే పాలు పంచుకొంటాను ఇది నా నిర్ణయం ఈ నిర్ణయాన్ని ఎవరూ మార్చలేరు ఇదుగో మీరు ఇచ్చిన రిస్టువాచి ఇలాంటి పరిస్థితుల్లో దిన్నుంచు కోటానికి సైతం నాకు మనసంగీకరించదు దయచేసి మీరు మరోమాటు ఇటువేపు రాకండి ''

''లీలా!'' అన్నాడు రామనాథం

''నువ్వూరుకో నాన్నా పరిస్థితులకి తలవంచి ఆత్మగౌరవాన్ని కించపరచుకొనే హీనత్వం మనకి వద్దు కష్టసుఖాలని మనమే ఎదుర్కొందాం మరొకరికి ఇందులో తలదూర్చే అవకాశం యివ్వ వద్దు దయచేసి మిసెస్ రావుగారిని వెళ్లిపొమ్మని చెప్పండి '' చేతి గడియారాన్ని స్టూలు మీద వుంచి విసవిసా నడిచిపోయింది లీల అటునుండి

నిశ్చేష్టురాలై నుంచుండిపోయింది వసుంధర రామనాథం కళ్లమ్మట నీటి బిందువులు జలజలా రాలాయి అవి ఆనంద బాష్పాలో దుఃఖాశ్రువులో ఆయనకే తెలీలేదు వసుంధర ఒక క్షణం రామ నాథంవంక చూసింది ఆమె నయనాలు చెమ్మ గిల్లి వున్నాయి నెమ్మదిగా స్టూలుమీది రిస్టు వాచి అందుకొంది భారంగా అడుగులు వేస్తూ బయటికి నడిచింది రామనాథం పైపంచతో బుగ్గల మీది కన్నీటిని తుడుచుకుంటూండి పోయాడు ●





జమునారమణరావు

5

ప్రెసిడెంట్‌గారి దగ్గర సెలవు తీసుకోవడానికి తిరిగి స్టూడియోకి వెళ్లాం. మేము పట్టుకెళ్లిన చిన్న చిన్న బహుమతులు యిచ్చాం. వారినందర్నీ వదిలి వచ్చేటపుడు ఏమిటో బాధ అనిపించింది. మన ఆప్తుల్ని, స్వంతవార్ని వదిలి వెళుతున్నట్లు కళ్లల్లో నీళ్లు గిర్రున తిరిగాయి నాకు. “మా భారతీయులు, అందులోనూ స్త్రీలు ఎంతోసున్నిత హృదయం కలవారు. ముఖ్యంగా మా అమ్మాయి మరీను” అని గుమ్మడిగారు నవ్వారు. ఆ ప్రెసిడెంట్‌గారికి కూడా కళ్లలో నీళ్లు తిరిగాయి. అందులోనూ వయసులో పెద్దవాడేమో, నా ఏడ్పుచూసి ఆయనకూ నీళ్లు వచ్చాయి.

హోటల్‌కి వచ్చి, భోజనాలు గబగబ ముగించుకొని మూడు గంటల ప్లేన్‌లో ‘యారవాన్’ వెళ్లేందుకు సిద్ధం అయి ఎయిర్‌పోర్ట్ చేరాం. విమానం యింకా గంటకు కాని బయలుదేరదని చెప్పగా— మాకు వీడ్కోలు యివ్వడానికి వచ్చిన ప్రజల్ని, అంతసేపూ ఎందుకు యిబ్బంది పెట్టడం అని పంపివేశాము. మరో గంటసేపు ఎలా గడపటం?...... అక్కడే లాంజులోవున్న టెలివిజన్‌లో మాకు ఒక సినిమా చూపించారు. డాక్యుమెంటరీ చిత్రం అది. 45 నిమిషాలు ఉంది.

మళ్లీ వేరే కార్యక్రమం వచ్చింది. తిరిగి మరొకటి. ఇలా ప్రోగ్రామ్ మీద ప్రోగ్రామ్స్ వస్తూనే వున్నవి. మేము చూస్తూనే వున్నాం. అప్పటికి ఎంత టైమ్ గడచిందీ అని చూస్తే దాదాపు రెండు గంటలని తేలింది. అసలు విమానం వెళుతుందో లేదోనని సందేహం వచ్చి, వారినే అడిగాం. అనుకున్నట్టుగానే ‘పొగమంచు దట్టంగా వున్నందున ఆ రోజు ఎయిర్‌పోర్ట్ మూసి వేస్తున్నాము’ని చెప్పారు.

రామానందసాగర్ ఎగతాళి చేశారు “జమునాజీ! మీరు కన్నీరు కార్చారు. ఆ కన్నీటి బిందువులు హిమబిందువులుగా మారి మన ప్రయాణాన్ని ఆపివేశాయి....... ఇక ఎప్పుడూ ఏడవకండి!” అని. మా బృందంలో అంతా ఘొల్లున నవ్వేశారు. అది ఎగతాళిగానే వినిపించినా— నా కన్నీటికి అందమైన నిర్వచనం యిచ్చారని అనిపించింది.

మొదటిరోజు ప్రయాణంలా మళ్లీ యీసారి ‘కీవ్’ లోనే వుండిపోవలసి వచ్చింది. ఆవాళ రాలేకపోతున్నామని ‘యారవాన్’కి ట్రంక్‌కాల్ చేశారు. ఆరున్నరకిఅందరంఉనూరుమంటూహోటల్‌కిచేరాము.

మరునాటి ఉదయాన కాలకృత్యాదులు పూర్తి చేసుకుని సైట్ సీయింగ్‌కి బయలుదేరాం. ఎయిర్‌పోర్ట్‌నుంచి ఫోన్ రావలసి ఉండటంచేత అలా చూసేందుకు వెళ్లాము. చాలా పురాతనమైన ‘కెథెడ్రల్’కి తీసుకు వెళ్లారు. లోపల చాలామంది ప్రార్థనలు చేసుకొంటున్నారు. మాకు ఎంతో ఆశ్చర్యం అనిపించింది. ఎందుకంటే కమ్యూనిస్టులకు దేవుడు లేడని, మతంలేదని చెప్పుకుంటారు కదా! మరి యీ దేశంలో ప్రార్థనలు ఎలా జరుగుతున్నవి?........ ఉండబట్టలేక అడిగేశాం.

వాళ్ల దేశంలో ప్రతివారికి వ్యక్తిగత స్వాతంత్ర్యం ఉన్నదని, వారి వారి అభీష్టాలకు వ్యతిరేకంగా ప్రభుత్వము ఏ పనీ చేయించదని, దేవుడిపైన నమ్మకం వున్న ప్రతివ్యక్తికి వారి ప్రార్థనలకు వీలుగా ప్రతిచోట ‘చర్చి’లు వున్నాయనీ— వారు చెప్పారు. ఇక్కడ ఒక్క ప్రదేశంలోనేకాక, మేము దర్శించిన ప్రతి నగరంలోను ‘కెథెడ్రల్స్’ చూపించారు. ప్రతిచోటా ప్రార్థనలు జరుగుతూనే వున్నవి.

ఈ చర్చికి కొద్ది దూరంలో ‘అండర్‌గ్రౌండ్ గ్రేవ్‌యార్డ్’ ఉన్నది. అది సామాన్యంగా అందరికీ



రష్యాలో రచయిత్రి

చూపించరు. ప్రభుత్వపు అతిథులం కనుక మమ్మల్ని తీసుకు వెళ్లారు. గ్రేవ్‌యార్డ్ అంటే ఏదో గోరీలు కట్టబడివుంటాయనుకుని నేను ధైర్యంగా వెళ్లాను. తీరా లోపలికి వెళ్లి చూస్తే— గాజు శవపేటికల్లో 800 సంవత్సరాల క్రిందటి మత గురువుల కళేబరాలు భద్రపర్చబడి వున్నవి. ఈ శవాలకు ఏ విధమైన రసాయనిక ద్రవ్యాలు ఉపయోగించలేదు. చనిపోయిన వెంటనే పేటికల్లో పెట్టేసి ఆ భూగృహంలో ఉంచేశారుట! అక్కడి శీతోష్ణస్థితి ద్వారా ఆ శవాలు కుళ్లకుండా, వాసన రాకుండా, అలానే ఆ శరీరం ఎండిపోయి, ఎముకలు మాత్రం బయటపడతాయిట!

ఆ అస్థిపంజరాలను తిరిగి ప్రజలు చూడటానికని గాజు పేటికల్లో భద్రపరిచారు. ఇంకా కొన్ని అస్థిపంజరాలకు శరీరం అక్కడక్కడ పూర్తిగా వూడిపోలేదు. పద్మవ్యూహంలావున్న ఆ భూగృహంలో అడుగడుగునా వున్న ఆ శవపేటికల మధ్య నాకు ఉండ బుద్ధికాలేదు. ఇక రాత్రి అంతా ఆ శవాలు కలలోకి వస్తాయోమోనని భయం వేసింది. ఒకటీ రెండూ అయితే పరవాలేదు. మరచిపోవచ్చు. యాభయ్‌కి పైగా ఉన్నాయి. అడుగుతీసి అడుగు కదిపితేచాలు— గోడల మధ్య యీ అస్థిపంజరాలు ఎటుచూసినా కనిపిస్తున్నవి.

నాకు భయంవేసి గట్టిగా కళ్లు మూసుకుని, గుమ్మడిగారి చెయ్యి పట్టుకుని తొందరగా నన్ను బయటకు తీసుకు వెళ్లమని గొడవపెట్టాను. ఆ పద్మ వ్యూహంలోకి ఒంటరిగా నాలాటి వార్నివదిలేస్తే, తిరిగి బయటకు దారి తెలియకపోగా— ఆ శవాల మధ్య వారూ శవాలు అయిపోవలసిందే! పైగా ఆ శవపేటికలలోపల ఎర్రటి కాంతివంతమైన దీపాలు అమర్చారు. అది మరీ భయం కలుగజేస్తుంది నాలాటి వారికి. ఏమయినా అతి విచిత్రమైన ఆ భూగర్భ స్మశానం చూడవలసినదే!

అక్కడి నుంచి ‘లెనిన్ మ్యూజియమ్’కి వెళ్లాం. లెనిన్ జీవితానికి సంబంధించిన తైలవర్ణచిత్రాలు, పాలరాతి శిల్పాలు ఆయనకు అన్వయించిన ప్రతి వస్తువు, ఆయన నివసించిన గృహాలయొక్క నమూనాలు, స్వహస్తలిఖితమైన అనేక భాషల లేఖలు, ఇంగ్లీషులో రాసిన లేఖలు కూడా వాటిలో ఉన్నవి. ఇవన్నీ చూస్తూవుండగా మాకు ఎయిర్‌పోర్ట్ నుంచి పిలుపువచ్చింది, మూడు గంటలకి ప్లేన్ బయలుదేరుతుందని. (ఇంకా ఉంది)

అవీ - యివీ...

మద్రాసులో 'చెమ్మీన్' శతదినోత్సవం

కన్‌మణీ ఫిలింస్‌వారు మలయాళంలో నిర్మించిన చెమ్మీన్ మద్రాసు నగరంలో 100 రోజులు విజయవంతంగా ప్రదర్శింపబడింది ఆ సందర్భంలో నిర్మాత శ్రీ బాబు, దర్శకుడు శ్రీరాము కరియత్‌లు తమ చిత్ర విజయానికి ప్రముఖంగా తోడ్పడిన పత్రికలవారికి కృతజ్ఞతలు తెలుపుకొ డానికి యిటీవల మద్రాసులోని అశోకా హోటల్‌లో సమావేశాన్నొకదాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి అన్ని పత్రికలనుంచి ప్రతినిధులు వచ్చారు ఆహూతులందరికీ నిర్మాత శ్రీ బాబు స్వాగతం పలికారు తేనీటి విందు తర్వాత దర్శకుడు శ్రీ రాము కరియత్ మాట్లాడుతూ తమ చిత్రం విజయవంతంగా ప్రదర్శింపబడటానికి పత్రికలవారు అందించిన సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెల్పుకున్నారు తదుపరి తాము నిర్మించబోయే చిత్రంలో చాలామంది కొత్తవారికి అవకాశం యిస్తామని తెలియజేశారు చెమ్మీన్‌లో పనిచేసిన సాంకేతిక బృందం ఈ చిత్రంలో ఉంటుందని కూడా అన్నారు.

చెమ్మీన్ చిత్రాన్ని ఆంధ్ర రాజధాని అయిన హైదరాబాద్‌లో విడుదల చేసేందుకు సంకల్పించినట్లు నిర్మాత శ్రీ బాబు తెలియజేశారు

'మాజిక్'

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీవారు కొత్తగా రూపొందించిన 'మాజిక్' వాషింగ్ పౌడర్‌ని యిటీవల మద్రాసులోని అశోకా హోటల్‌లో వ్యాపార ప్రతినిధులకు, పత్రికలవారికీ పరిచయం చేశారు వచ్చిన వారందరికి మద్రాసు బ్రాంచి మేనేజర్ శ్రీ జార్జి స్వాగతం పలికారు

తేనీటి విందు అనంతరం టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ డిప్యూటీ ఏజంట్ శ్రీ సి ఎస్ గోపాలియా మాట్లాడుతూ ఆహార సంబంధమైన నూనెలతో గాకుండా రసాయనికంగా రూపొందించబడిన ఈ 'మాజిక్' వాషింగ్ పౌడర్ దేశంలోని నూనె కొరతపై వత్తిడిని చాలావరకు తగ్గించగలదని అన్నారు టాటావారి వివిధ ఉత్పత్తులలో మాజిక్ మరో మెట్టు అని కూడా అన్నారు ఈ నెల 1వ తారీఖున దీని మద్రాస్ మార్కెట్‌లో విడుదల చేశారు

కంపెనీ ప్రతినిధి కుమారి పంజాబీ 'మాజిక్' ఏ విధంగా భారతీయ గృహిణికి ఉపయోగపడుతుందో వివరించారు మాజిక్ నీటిలో వెంటనే కరిగి ఉద్భవించే స్వచ్ఛమైన నురుగువల్ల తెలుపు, రంగులు కల ఏ రకమైన వస్త్రాలైనా శుభ్రంగా, ప్రకాశవంతంగా తయారవుతాయని అది బట్టలకు ఏ మాత్రమూ హాని చేయదని చెప్పారు తర్వాత టాటావారి 'మాజిక్'తో ఇంద్రజాలికుడు శ్రీ హమీద్ సయాని మాజిక్ ప్రదర్శన చేశారు శ్రీ జార్జి వందన సమర్పణ చేశారు

మద్రాసులో 'టెరీన్ ఫర్ విమెన్' ప్రదర్శన

ఈనెల నాలుగైదు తేదీలలో మద్రాసు మెరీనాలోని 'యూనివర్సిటీ ఎగ్జామినేషన్ హాల్' లో 'టెరీన్ ఫర్ విమెన్' ప్రదర్శన జరిగింది

ఈ ప్రదర్శన మహిళలకు ప్రత్యేకించబడింది కాబట్టి వారికి పనికొచ్చే వివిధరకాల, రంగుల, డిజైనులుగల టెరీన్, ఉన్ని, నూలు, మొదలైన వాటితో టెరీన్‌కలిపి తయారుచేసిన వస్త్రాలను 100కు పైగా ప్రదర్శించారు ఈ వస్త్రాలకు ఇస్త్రీ అవసరంలేదు ప్రదర్శన మొదటిరోజు ఉదయం పత్రికలకు ప్రత్యేకంగా వో ప్రదర్శన ఏర్పాటు చేశారు విలేఖరుల ప్రశ్నలకు ఆ ప్రదర్శనకు రూపకల్పన చేసిన శ్రీ అవినాష్‌గుప్తా సమాధానాలను చెప్పారు అందమైన ఆరుగురు 'మోడల్'అమ్మాయిలు వివిధ రకాల టెరీన్ వస్త్రాలలో మరింత ఆకర్షణీయంగా కన్పించారు వారిని ప్రదర్శనకు వచ్చే మహిళలకు వస్త్రాలను గురించి, వాటిఉపయోగం, మన్నికల గురించి వచ్చచెప్పడానికి ఏర్పాటు చేశారు ప్రదర్శనలో ఉన్న వస్త్రాలన్నీ అందంగా, ఆకర్షణీయంగా ఉన్నాయి కెమికల్స్ అండ్ ఫైబర్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు

—మాధవ్

యమ్ జి యమ్ చిత్రాల ప్రమీక్షా చిత్రం

'మెట్రోగోల్డ్విన్ మేయర్' సంస్థ ప్రపంచ ఖ్యాతి నార్జించుకొన్న చలన చిత్ర నిర్మాణసంస్థలో ఒకటి 1966— 67 లో వీరి చిత్రీకరణలను 'ప్రొడక్ట్ రీల్' అనే పేరుతో అరగంట వ్యవధిలో పూర్తయ్యే 70 యమ్ యమ్ చిత్రాన్నొకదాన్ని తయారు చేశారు సాహసోపేతమైన చిత్రం 'డా జ్శివాగో' ఇది త్వరలో మన దేశంలో విడుదల కానున్నది 'గాన్‌విత్‌దివిండ్', '2001 ఎస్పేస్ ఒడిస్సీ ఇన్ సినిరమా' భారీ ఎత్తున తయారయ్యే చిత్రం సోఫియాలారెన్, ఓమర్ షరీఫ్, అలెక్ గిన్నెస్, జినా లొల్లా బ్రిజీడా, డెబొరాకెర్, డేవిడ్ నివీన్, హెన్రీ ఫోండా మొదలైన ప్రపంచవిఖ్యాత నటీనటులు ఈ సంస్థ చిత్రాల్లో ఎక్కువగా కన్పిస్తూ వుంటారు కామెడీ, ఎడ్వెంచర్, సస్పెన్స్ చిత్రాల నిర్మాణంలో పేరుమోసిన యమ్ జి యమ్ సంస్థ తీయబోయే చిత్రాల వివరాలను కూడా అద్భుతంగా ఈ 'రీల్'లో చిత్రీకరించారు

ఈ చిత్రంతో పాటు స్థానిక ఆనంద్ థియేటర్‌లో 'అరేబిస్క్' అనే పూర్తి సస్పెన్సు చిత్రాన్ని కూడా చూపించారు ఇందులో గ్రెగరీపెక్ ఆర్కియాలజీ ప్రొఫెసర్ వూహించని సంఘటనలో ఇరుక్కుపోతాడు సోఫియాలోరెన్ అతనికి మిత్రురాలిగా వ్యవహరిస్తుంది అరబ్ ప్రధానమంత్రిని ఇంగ్లాండులో చంపుదామని కొందరు దుండగులు ప్రయత్నిస్తారు ప్రధానమంత్రిని వీరిద్దరూ కాపాడతారు పానావిషన్, కలర్‌లో నిర్మించిన ఈ చిత్రం మంచి సస్పెన్సులో నడిచింది

పిల్లల పుస్తకాలపై శిక్షణ

ఇటీవల దక్షిణభాషా పుస్తక సంస్థ, పిల్లల పుస్తకాల అభివృద్ధి కోసమని ఒక శిక్షణ తరగతిని ఏర్పాటు చేసింది ఇది 'యునెస్కో' సంస్థ సహాయ సహకారాలతో నిర్వహింపబడింది ఈ శిక్షణలో 21 మంది రచయితలు, 16 గురు చిత్రకారులు బాలల రచనల మీద, చిత్రలేఖనం మీద కృషి చేశారు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ యమ్ భక్తవత్సలం, కోర్సులో పాల్గొన్న అభ్యర్థులకు యోగ్యతాపత్రాల సమర్పించారు ముఖ్యమంత్రి మాట్లాడుతూ పిల్లలు బుద్ధిమంతులుగా చదువుకునేట్టు చేయాలంటే వాళ్ళను ఆకర్షించగల మంచి పుస్తకాలు కావాలని, అందుకు రచయితలు, చిత్రకారులు పరస్పర సహకారంతో పిల్లల మనస్తత్వానికి తగిన పుస్తకాలను వెలువరించాలని అన్నారు దక్షిణభాషా పుస్తక సంస్థ చైర్మన్ శ్రీ యస్ గోవిందరాజులు ద భా పు సంస్థ చేస్తున్న భాషా సేవను వివరించారు ఈకోర్సుకు డైరెక్టర్లుగా వున్న శ్రీయుతులు పెరియసామి థూరన్, యం వి దేవన్ ప్రసంగించారు శ్రీ కున్ని క్రిష్ణన్ (లైజన్ ఆఫీసర్, ద భా పు సంస్థ) అభివందనా లర్పించారు సభానంతరం పిల్లలలో పఠనాభివృద్ధిని పెంపొందించడానికి సూచనలిచ్చే రెండు చలనచిత్రాలు చూపించబడ్డాయి


—సీత రాజు.

శ్రీమంతులు నాటకప్రదర్శనం

శ్రీగీతానృత్య కళామందిర్, విజయనగరం వారు యిటీవల శ్రీ గోవిందరాజన్, ఐ ఏ ఎస్ అధ్యక్షతన నాటక ప్రదర్శనలు జరిపారు శ్రీ ఆర్ నారాయణ స్వామి, డి ఐ జి శ్రీమంతులు నాటకంతో నాటక శాఖను ప్రారంభించారు శ్రీ కొడాలి గోపాలరావు కొత్తరచన యీ నాటకం నృత్య ప్రదర్శకుడు శ్రీసంపత్‌కుమార్ సారథ్యంలో తయారైన ఈనాటకం విజయనగరంలో వరుసగా నాలుగుసార్లు ప్రదర్శించారు రంగనిర్మాణం శ్రీ జి వి ప్రసాద్ చేశారు సంగీతం శ్రీవాల్మూరు వెంకటరావు సమకూర్చారు శ్రీయుతులు ఏ బి సుబ్బారావు, శాస్త్రీ, జ్యోతి అప్పారావు, కుమారి పద్మరత్న, శ్రీమతి సరస్వతి ముఖ్యభూమికలలో ఉన్నారు

(జి వి ●




మధు పిక్చర్స్
ఇద్దరు మొనగాళ్లు
దర్శకత్వం బి. విఠలాచార్య నిర్మాత మల్లిఖార్జునరావు
రచన వీటూరి సంగీతం కోదండపాణి కెమెరా వరదరాజన్
నవయుగ



[illegible]లో సావిత్రి

చిత్రలహరి

తమిళదేశంలో నాటకరంగం ఎంతో అభివృద్ధిని సాధించింది నిత్యమూ సినిమాలవలె నాటకాలను ప్రదర్శిస్తున్నారు ప్రజలు చూసి ఆనందిస్తున్నారు ఆదరణ కనపరుస్తున్నారు తమిళనాటక రంగంతో పోల్చిచూస్తే నిజానికి మనం ఎంతో వెనక బడి వునామని చెప్పక తప్పదు మన నాటక రంగం కూడా అభివృద్ధి చెందే సూచనలు యిప్పుడిప్పుడే కనిపిస్తున్నవి "నేఫ్కా"వారు స్థానిక శ్రీకృష్ణ గానసభ హాలులో నాటక కళాపరిషత్ నిర్వహించారు గత నెల చివరి వారంలో ఈసందర్భంలో జనవరి 30న ప్రసిద్ధ నటి శ్రీమతి సావిత్రి అధ్యక్షస్థానమునుంచి ప్రసంగిస్తూ తాను ఒక నాటక సమాజాని, నిర్వహించ బోతునానని,తన బృందంతో ఆంధ్ర అంతటా ప్రదర్శనలు యివ్వనున్నానని తెలియ జేశారు ఇది అందరూ హర్షించదగిన సంగతి ప్రఖ్యాత నటీ నటులు ముందుకు వచ్చి పూనుకుంటే తెలుగు నాటకరంగం కూడా మూడు పువ్వులూ, ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది.

* * *

'మనం నాటకరంగంలో ఎందుకు వెనకబడి వున్నాం? మన నాటకాలకు సరియైన ఆదరణ ఎందుకు లభించటం లేదు?'అనే ప్రశ్న ఉదయించినపుడల్లా కొత్తనాటకాలు కావాలి అంటున్నారు కొందరు కొత్తవి ఎప్పటికపుడు రాస్తూనే వున్నారు రచయితలు వాటిని వివిధ సమాజాలు ప్రదర్శించటం జరుగుతూనే వున్నది అయితే మరిలోపం ఎక్కడ, ఏమిటి? అనుకుంటే మూడు అంశాలు స్పష్టపడుతవి ఒకటి రంగస్థలాలంకరణ, రెండో ప్రదర్శించే విధానం, మూడు రచనల్లో 'కొత్తదనం నటన విషయంలో ఎలాగూ జాగ్రత్తపడే వుంటారు గనుక, యీ మూడు అంశాల్లోకూడ శ్రద్ధ కనపర్చ గలిగితే మన నాటకాలూ రసవంతంగాను, ప్రేక్షకుల్ని ఆకర్షించేవిగాను ఉంటవి


* * *

సామాజిక చిత్రాల నిర్మాణంలో చక్కని పేరు



'నువ్వే'లో జయలలిత

గాంచిన ప్రసాద్ ఆర్ట్‌పిక్చర్స్ సంస్థ తమ "ఇల్లరికం" తెలుగు చిత్రాన్ని అరవంలో పునర్నిస్తున్నది జయలలిత, రవిచందర్, నాగేష్ రమాప్రభ ముఖ్యభూమికలు పోషిస్తున్నారు ఇటీవల గోల్డెన్‌లో యీ చిత్రం షూటింగ్ జరుగుతున్నపుడు నిర్మాత శ్రీ ఏ వి సుబ్బారావు గారిని కలిసి "తెలుగు చిత్రం ఎపుడు ప్రారంభిస్తారు?" అని అడిగాను అందుకాయన "ఏప్రిల్‌లో ప్రారంభిస్తా"మనీ ముఖ్యవభూమికల్లో నాగేశ్వరరావు, జయలలిత ఉండగలరనీ "నవరాత్రి" చిత్రానికి దర్శకత్వం వహించిన తాతినేని రామారావు యీ చిత్రానికి దర్శ



'పిడి పూజ' లో కాంతారావు, వాణిశ్రీ

కుడుగా ఉంటా"రని చెప్పారు. తమిళ "ఇల్లరికం" తమిళ ఉగాది రోజున విడుదల చెయ్యాలనుకుంటు న్నామని కూడా శ్రీ ఏ. వి. సుబ్బారావు తెలియ జేశారు.

*   *   *

అన పూర్ణావారి "పూలరంగడు" చిత్రం షూటింగ్‌లో పాల్గొనేందుకు జమున, విజయ నిర్మల యీనెల 3 న హైదరాబాద్ వెళ్ళారు. తిరిగి 12 న మద్రాసుకు వస్తారు. పూలరంగడు చిత్రానికి యింతవరకు నాలుగు షెడ్యూల్స్‌లో పని జరిగింది. మరొక రెండు షెడ్యూల్స్‌లో చిత్ర నిర్మాణం పూర్తి కాగలదని తెలుస్తున్నది.

*   *   *

మారుతీ ప్రొడక్షన్స్‌వారు "ద్రౌపదీ వస్త్రాప హరణం" చిత్రాన్ని నిర్మించే సన్నాహాలలో ఉన్నారు. గతనెల 27 న సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి, స్వర్ణలత పాడిన రెండుపాటలను విజయా గార్డెన్స్‌లో సంగీత దర్శకుడు టి. వి. రాజు ఆధ్వర్యాన రికార్డ్ చేశారు. రచన: గబ్బిట వెంకటరావు, గీతాలు. సముద్రాల (సీనియర్), శ్రీ శ్రీ, కెమెరా, దర్శకత్వం: బాబూభాయిమిస్త్రీ. నటీ నటుల ఎన్నిక జరుగుతున్నది. ఫిబ్రవరి చివరివారంలో సెట్స్‌కు వెళ్ళగలరని తెలుస్తున్నది.

*   *   *

చంద్రశేఖర ఫిలిమ్స్‌వారి "మూగ జీవులు" చిత్రానికిగాను యిటీవల రెండు పద్యాలను, ఒక పాటను విజయా గార్డెన్స్ రికార్డింగ్ థియేటర్‌లో రికార్డ్ చేశారు. వాటిని శ్రీ శ్రీ రాశారు. పద్యాలను కొత్త గాయకుడు యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పాటను మాధవపెద్ది సత్యం పాడారు. సంగీత దర్శకుడు: యస్. పి. కోదండపాణి, జి. వరలక్ష్మి, రాజకుమార్, ప్రసన్నలక్ష్మి, నాగయ్య,



'కంచుకోట'లో ఎల్. విజయలక్ష్మి



'మామంచిఅత్తయ్య'లో విజయలలిత.

రమణారెడ్డి, రాజబాబు, సుందరరాజు, త్యాగరాజు, ఏడిద నాగేశ్వరావు, స్వీడిష్ కాబరెట్ డాన్సర్ సెర్మ్రాపెట్ ముఖ్యభూమికలు ధరిస్తున్న యీ చిత్రం యింతవరకు మూడువంతులకుపైగా పూర్తి అయింది. కథ, మాటలు, నిర్మాణం, దర్శకత్వం: జి. వరలక్ష్మి.

*   *   *

"ఇల్లాలు" చిత్రాన్ని కొత్త పద్ధతుల్లో, సర్వజనాకర్షణీయంగా చిత్రీకరించిన దర్శకుడు, ప్రసిద్ధ ఫిల్మ్ ఎడిటరు శ్రీ అక్కినేని సంజీవరావు, శ్రీ గణేష్ పిక్చర్స్‌వారి చిత్రానికి దర్శకత్వం నెరపబోతునారు. ఇల్లాలు చిత్రానికి పని చేసిన సాంకేతిక నిపుణులు దీనికి పని చేస్తారు. కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకట రమణ రాశారు. నూటికి నూరుపాళ్ళు యీ చిత్రం అవుట్‌డోర్‌లో నిర్మించబడుతుంది. గోదావరి నదీతీరాన నిర్మించబడే యీ చిత్ర నిర్మాత కె. నారాయణరావు.

*   *   *

"సుకు సుకు సుఖాల గుమ్మ, సుకు సుకు రొమాన్స్ రెమ్మ" అనే గీతం—సి. నారాయణరెడ్డి రాసినది—యీనెల మొదటి తేదీన వాహినీలో ఐదవ ఫ్లోర్‌లో గీతాంజలిపై, గౌతమీ పిక్చర్స్‌వారి "నిర్దోషి"కి గాను చిత్రీకరించారు. ఎల్. ఆర్. ఈశ్వరి పాడింది. ఈ నృత్య చిత్రీకరణలో గీతాంజలితోపాటు మరో యాభై మంది అమ్మాయిలు, అబ్బాయిలు పాల్గొంటున్నారు. ఈ పాటతో "నిర్దోషి" చిత్ర నిర్మాణం ముగిసింది. ఈనెల 16 న ఆంధ్రఅంతటా విడుదల అవుతున్న యీ చిత్రంలో యన్. టి. రామారావు, సావిత్రి, అంజలీదేవి, పద్మనాభం, గీతాంజలి, సత్యనారాయణ, బేబి శాంతికళ, జగ్గారావు ముఖ్య భూమికలు పోషించారు. రచన: డి. వి. నరసరాజు. సంగీతం: ఘంటసాల, కెమెరా: జాగీర్దార్, కథ, దర్శకత్వం: దాదా మిరాసి, నిర్మాత: యన్. రామబ్రహ్మం.

—మోహన్‌కుమార్



'హంతకునిహత్య'లో మనోహర్, కె. ఆర్. విజయ.

వీనస్ ట్యుటోరియల్ కాలేజి, మద్రాసు—17

స్థాపితము: **1960** (**53-A**, ఉస్మాన్‌రోడ్డు, త్యాగరాయ నగరు) ఫోన్: **42941**

ఆంధ్రా మెట్రిక్యులేషన్ (మార్చి 1968)

(1) ఆంధ్రా మెట్రిక్యులేషన్ జూనియర్, సీనియర్ తరగతులు జూన్ 1967 మొదటివారములో ప్రారంభించ బడును. (2) కాలేజి ప్రవేశ పరీక్షలో వచ్చు మార్కులనుబట్టి ఆయా తరగతులలో సీట్లు ఇవ్వబడును. (3) క్లాసులు ఉదయం 10 గం. ల నుండి సాయంత్రం 4 గం. ల వరకు జరుగును. (4) హాస్టలు ట్యూషన్ లేదు. లేబొరేటరి వసతికలదు. (5) అప్లికేషన్ ఫారం, ప్రాస్పెక్టసు 50 పై.


Y. RAMOJIRAO, M. Ed., Principal.

ధర పెంచబడ లేదు!

ఎపిక్ టూత్‌పేస్టు దరను నిలిపి ఉంచింది.
ఇదివరలో ఎంత చెల్లిస్తూన్నారో అంతే చెల్లించండి.
ఎక్కువ చెల్లించవద్దు.

ఎపిక్

హెక్సాక్లోరోఫిన్ చేర్చినది



**సంపూర్ణమైన,
శాశ్వతమైన
దంత ఆరోగ్యానికి**

3 సైజుల్లో
లభిస్తుంది
లార్జ్, జెయింటు,
ఎకానమి.

పళ్ళపొడికూడా
2 సైజుల్లో
లభిస్తుంది.



OP ఓరియంటు ఫార్మ ప్రైవేటు లిమిటెడ్ మద్రాసు 43

పుస్తకాలు

మారిన విలువలు

నవల రచన శ్రీమతి ద్వివేదుల విశాలాక్షి క్రౌను 234 పుటలు వెల సాదాప్రతి రు 3—00 మేలుప్రతి రు 4—00 ప్రచురణ విశాలాంధ్ర ప్రచురణాలయం, ఏలూరురోడ్డు, విజయవాడ—2

ఇందులో కథ సమగ్రంగా లేదనీ, ప్రకాశం, జానకి, సూర్యారావు, సుందరమ్మల పాత్రలను గురించి పూర్తిగా చెప్పకుండా మధ్యలోనే ఆపివేశారనీ ఒకాయన విమర్శించిన సంగతి వ్రాస్తూ దానికి రచయిత్రి జవాబుగా కాకుండా వివరణంగా తన అభిప్రాయాన్ని వివరించారు ఒక కుటుంబం చరిత్రకు అంతం అంటూ ఉండదనీ, కొన్ని తరాలు అటూ ఇటూ తీసుకున్నా ఇంకా అసమగ్రంగానే నిలిచి పోతుందనీ, ఒక కథగాని, నవలకాని వివాహం లేక మరణంతో ముగుస్తే సమగ్రం అనుకోవడం సరికాదనీ, మరణం కూడా మనిషి జీవితానికి ముగింపంటే చాలా మంది ఒప్పుకోరనీ, వివాహంతో వారి జీవిత చరిత్రలో చెప్పుకోవలసింది యింకేమీ మిగలనట్టు కథ పూర్తి చేస్తే నిజంగా ఆ పాత్రలకు అన్యాయం చేసినట్లే అని ఆమె తెలియజేశారు జీవితానికి అంతం లేక పోవడం వాస్తవమే! అయినా కథనుగాని, నవలనుగాని వ్రాసేటప్పుడు ఒక అవధి ఉండడం అవసరమే! అని యీ నవలలో స్పష్టంగానే కానవస్తున్నది కథ మధ్యలోనే ఆపి వెయ్యబడిందని అనుకోవడం పొరపాటు

తన రెండవ భార్య చనిపోయిన తర్వాత రాజారావు చేసిన రాజీ ప్రతిపాదనలకు సమ్మతించక జానకి తన జీవితాన్ని పూర్తిగా బాలవిహార్‌కే అంకితం చేసింది. దానితోటే ఆమెకు తృప్తి. ప్రకాశం పేపర్లు అమ్ముకోవడంతో జీవితం ప్రారంభించి, క్రమంగా వృద్ధికి వచ్చి ఒక పుస్తకాల షాపునకు యజమానియై కూచున్నాడు స్వేచ్ఛాభావాలు కల ఖచ్చితమైన మనిషి ప్రకాశం తనవారి పరిస్థితులు బాగా ఆకళించుకొన్న అతనికి పెళ్లిని గురించిన ఆలోచనయే కలగలేదు. తన వాళ్లకు చేతనైన సహాయం చెయ్యడంలోనే అతనికి సంతృప్తి

సూర్యారావు తన స్వల్పజీతంలో సమష్టి కుటుంబం పోషణ బాధ్యతను వహించి, శాంతా సాంబశివాల చదువుల విషయంలోనూ శ్రద్ధ చూపాడు. సోదర సోదరీమణుల యెదిరింపులు సహించాడు. ఎవరి దారి వారు చూచుకునే స్థితి వచ్చాక లోకుల హేళనల్ని సహించలేక కొంతదూరంగా వున్నాడంటే అది సహజం అతని భార్య కనకం అందరికీ తలలోని నాలుక. ఉత్తమురాలు సుందరమ్మ, అన్నికష్టాలలోనూ పెద్ద కొడుకు సూర్యారావు దగ్గరే వుంటున్నది ఆమె జీవిత శేషం అలా గడపవలసినదే! అందువల్ల యీ పాత్ర ను గురించి మధ్య ఆపివెయ్యబడిందని అనుకో నక్కరలేదు

'మారిన విలువలు' ఒక సమస్యకు నివారణోపాయం సూచిస్తూ వ్రాసిన నవల కాదని రచయిత్రి అభిప్రాయం అయినా, పేరును బట్టి విలువలు మారినట్లూ, అది సహజమైనట్లూ తెలుస్తుంది కట్నాలు తీసుకోవడం, లాంఛనాల కోసం లేనిపోని పట్టుదలలు వహించడం కూడదనీ, స్త్రీ విద్య అవసరమనీ, స్త్రీలకున్నూ స్వాతంత్ర్యం ఉన్నదనీ, జీవనానికి ఉపయోగించే ఏవృత్తినయినా చేపట్టవచ్చుననీ, వృత్తులలో ఎక్కువ తక్కువ భేదాలు కూడవనీ, నమ్మించి మోసగించే వాళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలనీ యిందలి సన్నివేశాలు తెలుపుతున్నవి అక్కడక్కడ వేర్వేరు వ్యక్తుల వల్ల కొంత విసుగును కూడా కలిగించే ఆలోచనలను వెల్లడింపజేసి రచయిత్రి కొన్ని ఆశయాలను లోకానికి అందజేశారు కూడా

ఈ నవలలోని పాత్రలన్నీ చక్కగా పోషించబడ్డాయి సుందరమ్మ వాత్సల్యం, సూర్యారావు కుటుంబ ప్రేమా, కనకం కలుపుకోలుతనం, జానకి పట్టుదల, ప్రకాశం కార్యదీక్ష మెచ్చదగినవి రాజారావు దూరాలోచనలేని వివేకశూన్యుడైన పిరికివాడుగా చిత్రింపబడ్డాడు జానకి హృదయాన్ని గ్రహించలేక, ఆమెను అపార్థం చేసుకున్నాడు

కుటుంబంలోని పరిస్థితులు మారిపోవడానికీ, చిక్కులు కలగడానికీ జానకి సాహసం కొంత కారణంగా కానవస్తుంది పెళ్లినాడు అలిగి స్టేషనుకు పోగా ఆమె సాహసించి అర్ధరాత్రి సమయంలో రాజారావు దగ్గరకు వచ్చి ఖండించి అడగడం వల్లనే అపోహలు ఏర్పడినటు కథాంశం వల్ల స్పష్టమవుతూ ఉన్నది



రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఢిల్లీ ఆంధ్రసంఘం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమంలో కథక్, భరతనాట్య ప్రదర్శనలిచ్చి ప్రేక్షకుల ప్రశంసలనందిన కుమారి ఆషా కృష్ణమూర్తి.

సాంబశివం ఆత్మహత్య కథకు అంత ఉపయోగకారిగా కానరాదు కిళ్లీకొట్టు పెట్టుకున్న అప్పన్న ప్రకాశం గురించి శ్రద్ధ తీసుకోడానికీ, అతనికి ధన సహాయం చెయ్యడానికీ తగిన సన్నివేశం వుంటే బాగా ఉండేది గోవిందబాబు శాంతను పెళ్లాడడంతో జానకి హృదయంలో దృఢత్వం ఏర్పడి, బాలవిహార్‌కే తన జీవితం ధారపోయడం చక్కగా ఉన్నది

రచన నిరాటంకంగా సాగి, పాఠకులకు కుతూహలాన్ని కలిగిస్తున్నది సామాన్య జనుల జీవితాన్ని, సాంఘిక పరిస్థితులనూ, విభిన్న వ్యక్తుల మనస్తత్వాలను వివరించడంలో రచయిత్రి కృతార్థురాలైనదనే చెప్పవలసి ఉన్నది

— ఆంగీరస

దిగినమెట్లు (నవల)

రచన శ్రీ కందుకూరి లింగరాజు, 1/8 క్రౌన్ 184 పేజీలు రు 4 లు, ప్రతులకు నవజ్యోతి పబ్లికేషన్స్, ఏలూర్ రోడ్డు, విజయవాడ—2

ఒకానొక మానవుడు కళ్లు తెరిచి తనను తను తెలుసుకుంటాడు తల్లి అతని తల్లే కాని తండ్రి అతని తండ్రి కాదు మరి?—

అతని తండ్రి ఎవరు?— అతన్ని కన్నతండ్రి ఎవరు?—ఇదీ ప్రశ్న

'నా తండ్రి మీరు కాదటగా?'—అనె ప్రశ్నతో పదహారేళ్ల కథానాయకుడు రవి వేసిన ప్రశ్నతో ప్రారంభమవుతుంది నవల

అన్వేషణ—

ఇందులో తారసపడే— సంఘంలో దిగజారిన మరికొందరు వ్యక్తులు రాంగోపాల్‌ను వదిలేసిన ఉమ, ఉమను అన్యాయం చేసిన చలపతి, వయసుతో మనసులకి ఉచ్చులు వేసిన మంగళ, రసిక శిఖామణి కవి, ప్రేమ అనుకుని భ్రమపడి పారబడిన రజియా బేటా,— ఈ అందరితో బాటు రవి

తన జీవిత రహస్యం తెలుసుకుందామని బయల్దేరిన రవికి దోవలో వీళ్లంతా ఎదురయ్యారు, వెంటబడ్డారు. చివరికి రవి వేదాంతిలాగా వీటన్నింటనీ వదిలేస్తాడు.

తరువాత ఉమ కాపరం చక్కబడుతుంది రాంగోపాల్ మనసు కుదుటబడుతుంది మంగళ ఉరేసుకుంది, కవి, మణి సరేసరి

రజియా సంగతి?—ఒక ప్రశ్న

రవి వేదాంతి. నవలలో వచ్చే ఒక్కొక్కళ్ళకీ రవి ఎలా పరికల్పం అయ్యాడో, ఒక్కొక్కళ్ళూ, రవికి ఎలా పరికల్పం అయ్యారో—అదే ఈ 'దిగిన మెట్లు'

శ్రీ లింగరాజుగారి ఈ నవల మరొక పేరుతో యిదివరకే పత్రికా పాఠకుల నాకర్షించింది పెచ్చ వర్ణనలు లేకుండా, ఇంపు సొంపులతో ధారావాహికంగా నడిచింది.

చలం ఫక్కీలో నడిచిన ఈ నవల—కైపు, జావళీ, మత్తు, ఉన్మత్తత, ఆశ, పిపాస, కోర్కె, యవ్వనం విజృంభణ, పువ్వుల సువాసన, సౌందర్యార్చన, స్వర్గారోహణలతో ఒక 'ముద్దు పళని' అయింది.

—శివకుమారి

ప్రధాన మంత్రి కరువు సహాయక నిధికి విరాళ మివ్వండి

తపాలా, రైల్వే, విమాన రవాణా ఖర్చులు చెల్లించ నక్కరలేదు ఆదాయపన్ను, తన్నుము రాయితీలు వుంటాయి



శుభవార్త

మొండి వ్యాధులకు, కడుపునొప్పి, తలనొప్పి, చర్మవ్యాధులు, పండ్ల వ్యాధులకు ప్రత్యేక చికిత్స నాడీ పరీక్షతో వ్యాధిని నిర్ణయించుతురు ప్రతినెల జిల్లా ముఖ్య కేంద్రాలలో మా నాడీ ప్రవీణుతో సలహాల మీ జిల్లా తేది కొరకు వ్రాయండి

రావూస్ ప్రోడక్ట్సు,
ఖైరతాబాద్, హైదరాబాద్-4 (H O)

రు 8/-లకు మాత్రమే



నవీన డిజైనులలో, రంగులలో మిక్కిలి అందమైన చీరలు ఒక చీర ధర రు 8/-, 2 చీరలు రు 15/- 3 చీరలు రు 21/- డీలక్స్ రకం రు 10/- 2 చీరలు రు 19/- 3 చీరలు రు 27/- స్పెషల్ రు 16/- 2 చీరలు రు 31/- 3 చీరలు రు 45/- 2లేక ఎకువచీరలుకొను వారికిబ్లౌస్‌పీసుమరియు ఇయర్‌టాప్స్‌ఉచితం

AMBICA SAREE
BHANDAR (PTW)
6815 Mandelia Road Delhi 7

రు. 700 సంపాదించండి

మీ విరామకాలంలో రు 165 విలువగల ప్రపంచ ప్రఖ్యాత "ఒమీగా" ట్రాన్‌సిస్టర్ (ఆల్ వరల్డ్ 3బ్యాండ్) విరివిగా విక్రయించి, రు 700 సంపాదించుకొనండి నేడే షరతులకు శాంపిల్ ట్రాన్‌సిస్టర్‌కు వ్రాయండి

REGENT RADIO CORPORATION
23, Feadonpura, (WAP-Z) Delhi 5

న్యూఢిల్లీలేఖ

(వ 7 పేజీ తరువాయి)

సర్. సి పి రామస్వామి అయ్యర్ సంఘం వీటిని సూచించింది. హైందవ మఠాధికారులు తలచుకున్నట్టయితే వారి ఆదాయాల్ని కూడగట్టి వధశాలలకు పయనించే ప్రతి ఆవును వారు కొనగల్గుతారు ఆదాయాన్ని సద్వినియోగం చేసుకో గల్గుతారు. ఆవులమేతకు సరిపడా పచ్చికబయళ్లను, చేకూర్చ గల్గుతారు. ఈ ఆవుల సేవచేయడానికి సాధుసమాజాలు కొందరు సాధువుల్ని నియోగించవచ్చు మఠాధికారులు, సాధుపుంగవులు గోసేవ చేయాలన్నప్పుడు గౌరవనీయులైన పాఠకులు నేరమాపాదిస్తారా? వారు కొన్ని జట్లను ఏర్పాటు చేయాలి. కలకత్తా, బొంబాయి, ఢిల్లీనగరాల్ని పరిశోధింపజేయాలి హిందువులు గోవును ఎంత క్రూరంగా హింసిస్తున్నారో చూసి తెలుసుకోవాలి

మరో మహత్తరమైన ప్రశ్న మనముందున్నది మాతృదేశం గొప్పదా? గోమాత గొప్పదా? ఏది ముఖ్యమైంది, అని మనం విచారించాలి చరిత్ర ప్రసిద్ధమైన ఒక సంఘటనను ప్రస్తావిస్తాన

మహమ్మద్ ఘజనీసుల్తాను భారతదేశంమీద పదిహేడు సార్లు దండయాత్ర సాగించాడు కథియవార్‌లోని సోమనాథ దేవాలయం మీద అతని ఆఖరి దండయాత్ర మొదటి రోజు సంగ్రామంలో రాజపుత్రులు అఖండంగా ప్రతిఘటించారు మహమ్మద్ ఓడిపోతాడనే అందరూ అనుకునారు మహమ్మద్ ఓటమికి సహించలేడు అతను ఒక పనాగం పనాడు సైన్యం ముందు ఒకవరుస ఆవుల్ని నిలిపి నడిపించాడు రాజపుత్రులు ఏమి చేయాలో తెలియక పండితుల్ని ఆశ్రయించారు ఆవుల్ని రక్షించాలా, సైన్యాని చెండాడాలా? అని అడిగారు గోసంరక్షణ ప్రధానం అని పండితులు ఆజ్ఞాపించారు హైందవ సైన్యం గోవుల్ని ఉద్ధరించాలనుకున్నప్పుడు మహమ్మద్ సోమనాథ దేవాలయాని ముట్టడించాడు విగ్రహాని పగలగొట్టాడు దేవాలయ సమీపంలోవున్న గోవులని టనీ సంహరించాడు దేవాలయాలలోని సమస్తం దోచుకునాడు హైందవులైన మగవాళ్లనీ, ఆడవాళ్లనీ పిల్లల్నీ అందర్నీ ఈడ్చుకుపోయాడు తల ఒకటికి రెండు రూపాయల చొప్పున వారందర్నీ కాబూల్‌లో అమ్మేశాడు జునాగఢ్ నవాబు ఎస్టేటులోకి చేరిపోయింది సోమనాథ దేవాలయం! ముసల్మానులు ఆ దేవాలయాని పాయిఖానాగా ఉపయోగించుకున్నారు! సర్దార్ పటేల్ ఆ దేవాలయాన్ని కాపాడి, తిరిగి భారతీయుల చేతుల్లో పెట్టారు ఇది చారిత్రకమైన యదార్థం గౌరవనీయులైన పాఠకులు ఏ చరిత్ర పుస్తకాన్ని తిరగేసి అయినా ఈ నిజాని గ్రహించవచ్చు మాతృదేశం పతనావస్థలో పడిపోతే గోమాత గతి ఏమిటి? ఇది ఘన భారతీయులు అందరి మధ్య ఉన్న ప్రశ్న!

వెడడుకివేత

(45-వ పేజీ తరువాయి)

“తో” అనేది పదియొక్క ధనఘాతాంకాన్ని సూచిస్తుంది

“తా” అనేది పదియొక్క ఋణఘాతాంకాన్ని సూచిస్తుంది

(6) ప్లాంక్‌స్థిరాంకం $6\ 62 \times 10^{-27}$

‘ప్లాంక్ రారాజుతో చెల్మి’

ఇక్కడ “ప్లాంక్” అనేది సంబంధాన్నిమాత్రమే సూచిస్తుంది రా రా జు = 6 62

తో = పదియొక్క ఋణఘాతాంకం

చెల్మి = 27

ఈవిధంగా ఏ శాఖలో పనిచేసేవారు ఆ శాఖలో తరుచు వాడుకునే సంఖ్యలను ఈవిధంగా అక్షరాలలోకి మార్చి గుర్తుంచుకోవచ్చును

ఈ గోలకొండ గుర్తులకు మరో ఉపయోగం కూడా ఉంది అష్టావధానం చేసేవారు పృచ్ఛకులు అప్పుడూ అప్పుడూ ఇచ్చిన అనేక సంఖ్యలను గుర్తుంచుకుని అవధానాంతంలో వరుసగా చెప్పడం ఒక ప్రక్రియగా పెట్టుకోవడం కద్దు అవధానులు తమ తీక్ష్ణమైన జ్ఞాపకశక్తితో ఈ పని చేస్తారు కాబోలు సరదాకి దీనిని అభ్యాసం చేయదలచినవారు ఈ గోలకొండ గుర్తులతో వంద అంకెలదాకా సులభంగా గుర్తుంచుకోవచ్చు! పృచ్ఛకుడు ఒక్కొక్కసారి రెండేసి అంకెలచొప్పున ఇవ్వాలని నియమంపెట్టుకో ఇచ్చిన రెండు అంకెలనూ ఏదో ఒక మాటలోకి మార్చి గుర్తుంచుకో ఆ మాటలు రెండు అక్షరాలవిగాని, అంతకన్నా పెద్దవిగాని అయివుండవచ్చు కాని, మొదటి రెండు అక్షరాలకే విలువ లివ్వాలి ఉదాహరణకి 97, 58,21,62, 46, 91, 17, 13, 91, 18 . అనే అంకెలు ఇచ్చారనుకుందాం “నల్ల, పిశాచాన్ని, చీకట్లో, రావ, దయ్యం, మింగితే, కాలువ, గట్టున, నక్కలు, కూశాయి” అని మాటలు వాక్యాలు తయారు చేయవచ్చు వాక్యాలకు అర్థం ఉండనవసరంలేదు గుర్తుంచుకోడానికి వీలుగా ఉంటే చాలు కొంతకాలంపాటు అభ్యాసంచేస్తే మాటలు వేగంగా స్ఫురిస్తాయి ప్రయత్నించి చూడండి

Edited, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras 1. Chief Editor. S.Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA



మృదుత్వమునకు. నునుపైన సున్నిత చర్మానికి

రెమి ®

స్నో

ఉపయోగించండి.

Manufacturers: REMY PERFUMS PRIVATE LIMITED,
263, Thambu Chetty St., Madras-1.

జయ భారతి